# గొప్ప ఉజ్జీవ సత్యాల నీతి కథలు

శ్రీమతి గ్రేస్ విజయ



# అశ్రుతాంజలి



ప్రభువు సన్నిధి చేరిన నా స్వకీయులు నా భర్త ప్రథమసోదరి
శ్రీమతి భారతిదేవి పెండెం ఉత్తమ మహిళగా, మంచితల్లిగా,
బిడ్డలు ఘనురాలని ప్రశంసించదగిన స్త్రీగా నిలిచింది.
2012 డిసెంబరు 17వ తేది ఒక వర్ధంతికి హుబ్లీలో
వారి కుటుంబసభ్యులలో ఆమెకు జ్ఞాపకార్థకూటమిలో
నేను నాభర్త మా ప్రేమను కనపర్చు భాగ్యం పొందాము
ఆమె ధన్యజీవి సహనశీలి, ఆమె మరణం
మాకు తీరని లోటు ఆమెను గౌరవిస్తూ
ఈ పుస్తకరూపంలో ప్రశంసిస్తున్నాను
వారి బిడ్డలు దివెనలు పొందాలని నాప్రార్థన.






నాభర్త సుందరరావుగారి రెండవసోదరి
శ్రీమతి వర్జీనియా సుగుణగారు
కొన్ని సంవత్సరముల క్రితం అకాల మరణానికి గురయ్యారు.
2013వ సంవత్సరములో భర్తగారు
శ్రీప్రసాద్‌జున్నకూటి గారు ప్రభువు సన్నిధి చేరారు.
వీరిరువురు సాత్వికులు. ప్రేమపాత్రులు బిడ్డలను
ఐశ్వర్యవంతులను చేసి స్థిరపర్చిన ధన్యజీవులు
వీరు మమ్ములను వీడిప్రభువు చేరిన అనుభవం
మమ్ములను దు:ఖసాగరంలో నిలిపింది. ప్రభువు
వీరి బిడ్డలకు మెండైన దివెనలందించగలరని మా ప్రార్థన.
భారతి, వర్జీనియా నా ఆడపడుచులుగా
అపార ప్రేమనందించిన కృతజ్ఞతలో
నా ప్రేమను ఈ పుస్తకరూపంలో అందించుటకై
దేవుని స్తుతిస్తున్నాను. భక్తుల మరణము దేవుని ప్రీతిపాత్రము.

# గొప్ప ఉజ్జీవ సత్యాల
# నీతి కథలు

సేకరణ

**శ్రీమతి గ్రేస్ విజయ టి.యస్**

ప్రచురణ

**ఫిలిప్ పబ్లికేషన్స్**

27-2-7, లూర్దునగర్, గుణదల, విజయవాడ - 520 004.

ఫోన్ : 0866 2451783

**GOPPA UJJIVA SATYALA NEETHI KADALU - TELUGU**

By

**Mrs. Grace Vijaya Ts**

Donation 50/-

For Copies

**PHILIPS PUBLICATIONS**

D.NO. 47-2-7, Lourdu Nagar,

Gunadala, Vijayawada - 520 004

Printed at :

**SPANDANA OFFSET PRINTERS**

Vijayawada 520 002.

Phone : 2430148

# ముందు మాట

## SANTHWANA COUNSELLING CENTER, Kakinada

శ్రీమతి Y. మాధురీ శంకర్ M.Sc; M.S
కౌన్సిలింగ్ సైకోథెరపిస్ట్
దిశ మార్చుకోండి విజయం వైపు
విజయానికి నిచ్చెన పుస్తకాల రచయిత్రి.



కథ అనే మాట ఎంత కమ్మగా ఉంటుందో కదా ! నా చిన్నపుడు మా నాన్నగారు నన్ను, తమ్ముడిని చెరోవైపు వేసుకుని జో కొడుతూ కథలు చెప్పేవారు. నేను పదవ తరగతి దాటే వరకూ కథలు వినకుండా ఎపుడూ నిద్రపోలేదు. సెలవులొచ్చాయంటే చాలు పెద్ద బేగ్ నిండా కథల పుస్తకాలు తెచ్చి ఇచ్చేవారు. చూడగానే మేం ఎంతగా కేరింతలు కొట్టేవాళ్ళమో ! ఆ జ్ఞాపకాలన్నీ నా మనసులో ఇంకా తాజాగానే ఉన్నాయి. ఇక మా అమ్మమ్మ వచ్చిందంటే పక్కింటి పిల్లలు కూడా వచ్చేసేవారు. సాయంత్రం వేళ అమ్మమ్మ కథలు చెపుతుంటే అందరం చుట్టూ చేరి ఊ కొడుతూ ఎంత ఆనందంగా వినేవాళ్ళమో !

ఈ రోజుల్లో కథలు చెప్పే అమ్మమ్మలు, అమ్మలు, నాన్నలు కరువయ్యారు. మాకు సమయం కరువయ్యింది అనే మాటతో నేను అంగీకరించను. మనసంటూ ఉంటే సమయం ఖచ్చితంగా ఉంటుంది. పిల్లలు ఎంతగా టి.విలో కార్టూన్ కథలు చూసినా మమకారంతో చెప్పబడే కథలకు ఖచ్చితంగా సాటిరావు. పిల్లలపై, పెద్ద పిల్లలపై (పెద్దవాళ్ళపై) మమకారం ఉంది గాబట్టి గ్రేస్ విజయ ఆంటీకి అంత బిజీ జీవితంలోనూ సమయం దొరికింది. అమ్మ పాత్రనూ, అమ్మమ్మ పాత్రనూ తానే వహించి నీతి కథలకు ఉజ్జీవ సత్యాలను జోడించి "గొప్ప ఉజ్జీవ సత్యాల నీతి కథలు" అనే పుస్తకాన్ని రచించడం హర్షణీయం.

కథ కమ్మగా వినిపిస్తుంది. ఊహా లోకపు తలుపులు తెరిచి రంగు రంగుల్లో కనుల ముందు రూపుదాల్చి మనసులో చెరగని ముద్ర వేస్తుంది. అనేకులను ప్రభావితం చేయడం ద్వారా ప్రచురణలను నిర్దేశిస్తుంది. కథ విలువ యేసయ్యకు తెలుసు కాబట్టి తాను చెప్పే విలువైన విషయాలకు కథలు లేదా ఉపమానాలను జోడించి బోధించాడు.

గ్రేస్ ఆంటీ కూడా అనేకులకు ఆశీర్వాదకరంగా గొప్ప ఉజ్జీవ సత్యాలకు, నీతి కథలను చేర్చి, మార్గనిర్దేశకత్వపు జోడింపుతో మమకారపు తాలింపు వేసి తయారుచేసిన గొప్ప ఉజ్జీవ సత్యాల నీతి కథల ఘుమఘుమలను ఆస్వాదిస్తూ, శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను.

శ్రీమతి Y. మాధురీ శంకర్

# మంచిమాట

## స్పందన



**బ్రదర్ డా॥ దేవ సహాయం గారు దండల**
స్పందన, డైరెక్టర్

క్రీస్తునందు ప్రియ పాఠకులకు,

యేసు క్రీస్తు ప్రభువు దివ్యనామమున శుభాకాంక్షలు.

'గొప్ప ఉజ్జీవ సత్యాల నీతి కథలు' అనే ఈ మంచి పుస్తకాన్ని చదవటానికి ఆరంభించిన మిమ్మును నేను ప్రత్యేక అభినందిస్తున్నాను.

సోదరి శ్రీమతి గ్రేస్ విజయ గారు ఆధ్యాత్మిక గ్రంధాల ప్రచురణలో అలుపెరుగని ప్రార్ధనా యోధురాలు. అనేక మంచి ఆత్మీయ సత్యాలను, సాక్ష్యాలను సేకరించటంలో ప్రజలకు అందించటంలోను వారిది అందె వేసిన చెయ్యి! ఉద్యోగాలకు పదవీ విరమణ చేసి, అమెరికాలో పిల్లల వద్ద నివసిస్తున్నా దేవుని కోసం, ఆయన రాజ్య విస్తరణ కోసం పుస్తకాలు ప్రచురించాలనే తపన ఎంతో అభినందించతగింది. అందుకు కృపచూపుతున్న దేవునికి స్తుతులు సమర్పిస్తున్నాను.

సోదరి గ్రేస్ విజయ గారు, వారి భర్త గారైన శ్రీ సుందరరావు గారి కలం నుండి మరిన్ని పుస్తకాలు వెలువడాలని, ప్రభువు నామానికి అత్యున్నత మహిమ రావాలని ప్రార్ధిస్తూ.....

ప్రభువు సేవలో సోదరుడు

**దేవ దండల**

# పుస్తక పరిచయము

ప్రభువు నాకు మరొక అవకాశమిచ్చి అనేక ఆత్మీయ సత్యాలు ప్రకటించు ధన్యత నిచ్చినందుకు నిండుమనస్సుతో కృతజ్ఞతా స్తుతులు సమర్పిస్తున్నాను. ప్రతి కథలో గొప్ప ఆత్మీయ సత్యాలు దాగివున్నాయి. ఆత్మీయ ఉజ్జీవాన్ని మేల్కొలుపును కల్గిస్తాయని నా నమ్మిక. అన్నీ వాస్తవ గాథలు. రెండవ భాగంలో కొందరి ఆత్మీయుల సాక్ష్యాను భావాలను పొందుపర్చాను. చార్లీగారి అనుభవాలు, నిధి,నీనా ఆటోమెన్ మొదలగు సాక్ష్యాలు అందరూ చదివి తీరాలని నా ఆకాంక్ష. ప్రతి కథలో అంతరార్థాన్ని క్లుప్తంగా మీకు తెలియజేయుట నా కర్తవ్యము.

1). చిన్న దేవదూత - కరపత్రము:- అనే కథ నిజముగా జరిగినది. పాస్టరు గారి మంచి పెంపకంలో ఆత్మల జాలరిగా పసిబాబు త్యాగంతో కూడిన కరపత్ర సేవ ఒక ఆత్మహత్య చేసుకొనబోవు వృద్ధ మహిళను రక్షించిన రీతి ప్రతి వ్యక్తి క్రీస్తు కొరకు సేవచేయు ఆసక్తి కల్గించగలదు.

2). పాలపేకెట్టు - ప్రభు స్వరము:- ఆత్మీయ స్థితిలో ఆరంభస్థాయిలో నున్న వ్యక్తులు ప్రభువు చిత్తమును ఆయన మెల్లని స్వరాన్ని ఎట్లు గ్రహించగలరో వాస్తవగాధ ప్రభుని ప్రేమ అవసరంలో నున్న పేదలకు సహాయమందుకొను ఆశ్చర్య సంఘటన విశ్వాసాన్ని అభివృద్ధి చేస్తుంది.

3). కుక్కపిల్ల విశ్వాసము :- యీ కథ అనేక పత్రికలలో వెలువడింది. అంగవైకల్యం గలవారిపట్ల శ్రద్ధ, ఆసక్తి గల మహిళ రెండే కాళ్ళు గల కుక్కను అనేకులును ఆకర్షించే రీతిగా అలరిస్తుంది.

4). ఏమి విత్తుతామో అదికోస్తాము :- నీ ఆహారము నీళ్ళ మీద వేస్తే చాలా కాలం తర్వాత కన్పిస్తుందని ప్రసంగిలో వాక్య భాగాధారంగా ఒక పేద వనితకు చేసిన చిన్న సహాయము చేసిన హొటలు పనివాడు చాలా పేదవాడై లేవలేని అసహాయతలో నుండగా గొప్ప ఆస్తిపరురాలైన ఆ వనితలో కృతజ్ఞత నిలిచి ఆ వ్యక్తిని ఆదరించిన సంఘటన మానవవత్వంతో ఆదరించిన సంఘటన మానవత్వాన్ని మేలుకొల్పుతుంది.

5). అభాగ్యుల నాదరించే దేవుడు :- అంగవైకల్యము గల చిన్న బాలుడు తన ప్రేమను సాధుజంతువుగా నున్న కుంటి కుక్కను ప్రేమించుట దయను నేర్పుతుంది.

6). 503 నంబరు గల గదిలో రోగి స్వస్థతానుభవము :- నీతిమంతుని ప్రార్థన బహు బలము గలదై అద్భుత ఫలితాలనిస్తుందనియు, కోమాలోనున్న యజమాని

కుటుంబీకుల ఆరాధన క్రమాన్ని పాటించుటలో పొందిన ఆశ్చర్య కరమైన ప్రార్ధనా జవాబు ద్వారా విశ్వాసి నేర్చుకొను పాఠవేదనగా అంకిత భావంతో సబ్బాతునాచరించుట, ప్రార్ధనలు కోరుట అత్యవసరము.

7). నాణెము విలువ :- నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించాలని నేర్పిన క్రీస్తు బోధనలో ఆకలి గొంటిని ఆహారం పెట్టారని తెలుపగా ఎప్పుడు ఆకలి గొన్నారు? అని అడుగగా మీలో ఎవరికైనా చేస్తే నాకిచ్చిన ఫలముందని నేర్పిన పాఠం కన్పిస్తుంది. ఆయన నామంలో గిన్నెడు చల్లని నీటికి కూడా ప్రతిఫలము లభిస్తుంది.

8). నీవు ఒంటరిగా లేవు :- ఆపత్కాలములో మొఱ్ఱపెట్టువారికి ఉత్తరమిచ్చువాడు దేవుడే. గాడాంధకారపు లోయలో సంచరించిన విశ్వాసికి కృపాక్షేమాలు వెన్నంటి వస్తాయని తెల్పే అనుభవ గాథ మనకు ధైర్యమిస్తుంది. అన్ని సమయాల్లో ప్రార్ధించే నేర్పు నిస్తుంది.

9). ప్రార్ధనలకు జవాబుంది :- ప్రీతి గల మన యేసు గొప్ప మిత్రుడు. ప్రతి ప్రార్ధనను ఆలకిస్తాడు. ఒక కుమారుడు తండ్రి రక్షణకై ప్రార్ధించి ఫలితమాలస్యమైనదని దు:ఖపడగా అద్భుత జవాబు పొంది ఆనందాన్ని చవిచూచిన గొప్ప అద్భుతవాస్తవ గాథ ఆశ్చర్య పర్చగలదు.

10). ఏ సమస్య కయినా జవాబు దేవుడిస్తాడు :- దేవుని వాగ్దానాలను నమ్మిన వ్యక్తులకు శరీరంలో అద్భుత స్వస్థత లభిస్తుందని తెలియపర్చు వాస్తవ అనుభవం మనలో వాగ్దానాల శక్తికి గ్రహించు వివేకాన్నిస్తుంది.

11). ప్రార్ధించే చేతులు :- దైవజనుడైన దినకరన్ గారి ప్రార్ధనా గోపురం వద్ద నిలిపిన ప్రార్ధించే చేతులు అనేకులకు ప్రార్ధించాలనే ఆశను కల్గించగలదు. అనేక గృహాలలో యీ జోడించిన హస్తవాలను గమనిస్తాము. యీ హస్తాల వెనుక గంభీరమైన త్యాగము కన్పించగలదు. పేదకుటుంబంలో తెలివిగల యిద్దరి సోదరుల కలలను నెరవేర్చుటలో చేతులను కళాఖండాలుగా రూపమిచ్చిన సోదరుని ప్రేమ అద్భుతం.

12). నీ స్థానమెక్కడ :- ప్రభువు మనలను నిర్ధేశించి నిల్పిన స్థానంలోనె నిలిచి ఫలించాలి. మనమే మూలలో నున్ననూ ఆయన కనుదృష్టి సంచారము చేస్తూ గమనించి ప్రోత్సహించునని వేణు అనుభవము నేర్పుతుంది.

13). సరుకుల చీటీ :- పేదస్త్రీ ప్రార్ధన విలువ ఎంత గొప్పదో తెల్పు సంఘటన అనేకులకు కనువిప్పు కల్గిస్తుంది.

14). ఖాళీ కుర్చీ దైవసన్నిధి :- మరణము చాలా వాస్తవమైనది. విశ్వాసి కది నిత్యవిశ్రాంతి. క్రీస్తుతో అతిసన్నిహితంగా జీవించిన వ్యక్తి అనుభవం ద్వారా మరణించుట విశ్వాసికి భాగ్యమని భయం లేదని గుర్తించు ధన్యత నిస్తుంది.

15). గ్లాసునిండుగా యిచ్చిన పాల విలువ :- ఒక పేదబాలుడు అలసిపోయిన వేళలో ఒక తల్లి సేదదీర్చి ఒక గ్లాసుపాలు నందిస్తుంది. ఆ బాలుడు గొప్ప డాక్టరుగా దీవించ బడి రోగులను దర్శించువేళలో గతంలో సహాయము చేసిన మేలు గుర్తుంచుకొని ఎన్నో లక్షల ఖరీదుగల వైద్యాన్ని ఉచితంగా చేసాడు. ఒక గిన్నెడు పాలు అప్పును తీర్చిన రీతి గొప్పది. గతంలో చేసిన ఉపకారాలను మరువరాదని నేర్పుతుంది.

16). ఎవరి సిలువ వారే మోయాలి :- ఒక బాలుడు సిలువ మోయుట అనే మాటలు అనుభవం ద్వారా విలువైన అర్ధాన్ని తెలియజెప్పాడు. లోకంలో హింసకల్గుతుంది తప్పదు. నా సిలువ మోయాలి. నా కాడి సుళువైనది. నానుండి నేర్చుకోవాలనే బోధలు చిన్న బాబు అర్ధం చేసుకొన్న తీరు గొప్ప పాఠం నేర్పుతుంది.

17). యాపిల్ పండ్ల బుట్ట ఏసుక్రీస్తు :- లోకంలో స్వార్ధపరులే ఎక్కువగా వుంటారు. దేవుని కార్యాలెవ్వరూ శ్రద్ధగా చేయుటకు సమయం తీసుకోలేరు. ఎవరి స్వంతపనులలో వారుంటారు గానీ ఒక విశ్వాసి పేదగ్రుడ్డి వనితకు యాపిల్ బుట్ట పడిపోయినప్పుడు సహాయపడగా నీవు క్రీస్తువేనా అని ప్రశ్నించింది. ఈ లోకంలో మనలో క్రీస్తును చూడాలని నేర్పగలదు.

18). ఆత్మ విలువ-నలుగురు భార్యలు :- ఈ జీవిత యాత్రలో, లోకసంబంధ బాంధవ్యాలు, యిహలోక భోగాలు స్వంత బాధ్యతలు యివన్నీ తప్పవు గాని ఆత్మను వర్ధిల్లజేసికొని స్వంతరక్షణ కొనసాగించాలని, మన జీవిత గమ్యాలు ప్రాధాన్యతలు ఎట్లుండాలో అందమైన కథ ద్వారా బోధిస్తుంది.

19). క్రీస్తుప్రేమ- తల్లిప్రేమ :- క్రీస్తు ఒక తల్లివలె ఆదరిస్తానని వాగ్దానం చేసారు. ముదిమి వరకు ఎత్తుకొను వాడను నేనే. భయపడకు నీకు సహాయం చేస్తూ కుడిచేయి పట్టి నడిపిస్తానన్నా క్రీస్తు ప్రేమను గుర్తించాలని నేర్పించే చక్కని విలువైన భావాలు ఆత్మీయ మెళుకువల నందిస్తాయి.

20). పరలోక మెట్లుంటుంది :- శృంగార నగరంలో కన్నీరు వుండదు. దు:ఖము బాధ కన్పించవు. దూతల పరిచర్య స్తుతి గానాలుంటాయి. విజ్ఞాపనలు, కోరికలు అడిగేవారు ఈ లోకంలో ఎక్కువగా వుంటారు. మేలుపొంది కృతజ్ఞత తెల్పాలని నేర్పిస్తుంది.

21). వినయము విలువ :- పనివారి పట్ల దయ కల్గి ఉండాలనియు ఐక్యతతో పనిచేయుట నేర్పించే వాస్తవ అనుభవం గొప్ప వ్యక్తిగానున్న జార్జి వాషింగ్‌టన్ గారు నేర్పారు.

22). దేవుని స్వరం వినాలి :- గ్రుడ్డి గుఱ్ఱము తోటి గుఱ్ఱము సహాయంతో సంచరించు వైనము మానవులకు బుద్ధిని నేర్పగలదు. మంచికాపరి స్వరాన్ని గొర్రెలు వినుట అవసరమని క్రీస్తు బోధించారు. ప్రతి క్షణము ఆయన నడిపింపులో జీవించుట ఆవశ్యకము.

23). పగిలిన తొట్టె :- గొప్ప భక్తుని పాటలో
"ప్రభూ పగిలియున్న పాత్రన్ నేనూ....
పారవేయకుమా.... పొంగి
పొరలు పాత్రగా నన్ను మార్చుమా
సువార్తలోని పాత్రలన్నీ శ్రీ యేసున్ పొగడుచుండగా
సాక్షిగానుండు పాత్రగా నన్ను మార్చుమా....
అని పగిలిన తొట్టె నీటి ద్వారా తోటమాలి ఉపయోగించిన విధము గొప్పది.

24). అవరోధాలే నా సోపానాలు :- ఎన్ని అటాంకాలు జీవితంలో ఎదురైనా ఆగని విజయాలతో జీవించాలని నేర్పించే కారు తుఫాను ప్రయాణం సంఘటన బోధిస్తుంది.

25). సరియైన హృదయమెట్లుంటుంది :- గుండెలో మచ్చలు గాయాలుగలదిగా నుండుటలో పరమార్ధమేమనగా యితరులను ప్రేమించి, ప్రేమతో చిన్న ముక్క గాయము చేసి ఆనందించుట మంచిదని వృద్ధుడు అనుభవం. యవ్వనస్తుని అహంకారమును అణిచింది. యితరులను ప్రేమించుట దేవుని ఆజ్ఞగా గ్రహించాలి. అదే సరియైన హృదయమగును.

26). చిరునవ్వు :- భాష తెలియని వారితోను, అపరిచితులతోను మాట్లాడకనే పరిచయం కల్గించే అందమైన భావం ఒక చల్లని చిరునవ్వు.

ఒక తరగతిలో యింటిపనిగా కొందరి చిరునవ్వును అనుభవాలతో తెల్పాలని ఉపాధ్యాయిని కోరింది. అభాగ్యులైన పేదవారిని పలుకరించి ఆతిధ్యమిచ్చి చిరునవ్వు అందించుటలో ఆనందముంది.

27). మంచి స్నేహం :- ఉపాధ్యాయినులంతా గొప్ప పేరుగల వారు కాలేరు. సృజనాత్మక శక్తితో, అంకిత భావంతో ప్రేమించేవారు, వినూత్న కార్యక్రమాలతో విద్యార్ధులను అలరించాలి. ఒక ఉపాధ్యాయిని తోటి విద్యార్ధులలో నున్న మంచి

లక్షణాలను పేపరులో సేకరించిన అనుభవాలు ప్రతివారు దాచుకున్నారు. కాలక్రమంలో ఒక విద్యార్థి మరణముతో జ్ఞాపకార్థ కూటములో వారంతా బాల్యంలో టీచరును చూచి వారి పూర్వ స్మృతులను స్నేహాన్ని గూర్చి ముచ్చటించి ఆనందించిన అనుభవాలు గొప్ప మానసికానందాన్ని కల్గిస్తాయి.

28). సంచిగల బాలుడు :- సమయోచితంగా పలుకబడిన మాట గొప్ప విలువగలదని ఆ సామెతలు తెల్పుచుండగా ఒక విశ్వాసియైన బాలుడు, అంత తెలివిలేనివాడై తృణీకరించ బడగా, తనమంచి మాటవల్ల తాను నేర్చుకున్న భావయుక్తమైన మాటల్ని అతను పనిచేసే దుకాణంలో పంపిణీ చేసే సంచిపై వ్రాయించగా అనేకుల జీవితాలు ప్రభావితమయ్యాయి.

29). ఎడారిలో మూడురాళ్ళు :- సమయము పోనీయక సద్వినియోగం చేయాలనియు, సమయము, సమర్ధత తలాంతులు, సంపదను ప్రభువు మహిమార్ధం వాడాలని జ్ఞానులు నేర్పించగలరు. విలువైన రాళ్ళు ఐశ్వర్యాన్నిస్తాయి. అంతకు మించిన విలువైన సమయాన్ని దేవుడు మనకు బహుమతిగా నిచ్చుచున్నాడని గ్రహించాలి. వివేకంతో జీవితాన్ని సుఖమయం చేసుకోవాలి.

30). అల్పజీవులు నేర్పించే జీవిత సత్యాలు :- మన మధ్య జీవించే అల్ప జీవులు చీమ, కుందేళ్ళు, కుక్క, సాలీడు, మిడతలు వింతైన పాఠాలు నేర్పించగలవు. 'వి' ఆకృతిలో ప్రయాణించే పక్షులు శత్రు విమానాల ప్రయాణానికి స్ఫూర్తిగా చెప్పారు. చీమలు జ్ఞానంతో వేసవిలో ఆహారాన్ని దాచినట్లు నిత్యత్వంకై సిద్ధపడాలి. కుందేలు బండసందుల్లో దాగినట్లు క్రీస్తునే బండనాశ్రయించాలి.

31) తల్లిదండ్రుల ప్రేమ కోరే చిన్నారులు:- పిల్లలకు తల్లిదండ్రుల ప్రేమ వారి సమయం చాలా కోరుకుంటారు. చిన్నారుల హృదయ బాధ గ్రహించాలి.

32). మారిన దొంగ :- గొప్ప భక్తుడు దొంగను క్షమించి ప్రేమించిన తీరు ఆదర్శణీయాలు.

33). యేసు మనకు మారుగా మరణించెను:- క్రీస్తు ప్రేమతో ప్రభావితమైన భక్తుల అనుభవాలు ఆత్మీయ కనువిప్పు కల్గిస్తాయి.

34).ప్రార్థన సంరక్షించును:- క్రీస్తు ప్రేమ ద్వారా నిజాయితీ లక్షణము అలవడుతుంది.

35). క్షమ-ప్రేమ-దయ ఎట్లుండును:- ఒక సైనికుడు మరొక సైనికుని రక్షించగా తండ్రి చూపిన ప్రేమ ఆశ్చర్యం కల్గిస్తుంది.

36). జీవిత యాత్రలో గురి క్రీస్తే:- మన ఆదర్శాలు మన మూడురకాల హృదయాల తీరు ఆత్మీయంగా బలపర్చబడిన విశ్వాసాన్ని కల్గిస్తాయి.

37). పుచ్చుకొనుట కన్నా యిచ్చుటలో ఆనందముంది:- నిజమైన ప్రేమ ఎట్టిదో తెలుపుతుంది. స్నేహితుని ప్రేమించిన విధము గొప్పది.

38). నీ పాపము నిన్ను పట్టుకొనును:- తల్లిదండ్రులను సన్మానించాలి లేనిచో కల్గు ఫలితం కనువిప్పు కల్గిస్తుంది.

39). ఆత్మవిలువ ఎంత:- తల్లిదండ్రుల పెంపకము వారి బోధలు ఎంతో విలువైనవి. తల్లి ప్రార్ధనా ప్రవాహంలో కొట్టుకొనిపోయి రక్షింపబడి సాక్షిగానున్న యువకుని అనుభవాలు స్ఫూర్తినిస్తాయి.

40). బాబీ, బాతు కథ:- బాబీ తప్పుచేసి కప్పిపుచ్చి నందులకై పడిన మానసిక క్షోభను, తప్పు ఒప్పుకొనగానే పొందిన ఆనందము ద్వారా అతిక్రమములు దాచిపెట్టువాడు వర్ధిల్లడు. ఒప్పుకొని విడిచిపెట్టు వాడు కనికరం పొందగలడని నేర్పుతుంది.

41). నిదానమే ప్రధానము:- ఆ క్షణములో దారిలో కుర్రవాడు బుద్ధిహీనుడే కాదు, కాని నిదానంగా జాగ్రత్తాగా వెళ్ళినచో బండి దేనికి తగలకుండా చేరవచ్చుననియు, విలువైన బైబిలు వాగ్ధానాలను అనుసరించి జీవించుటకు నేర్చుకోవాలి. స్వంత జ్ఞానాన్ని ప్రయోగించరాదు.

42). నిజమైన సేవకుడవా:- విశ్వాసుల మాట క్రియను లోకస్తులంతా గమనించి, వారు పత్రికలై యుండగలరని తెలుసుకొని జాగ్రత్తగా జీవించాలనే మెళుకువ కల్గిస్తుంది.

43). కళాఖండము విలువ ఎంత:- క్రీస్తు ఈ లోకంలో జీవించుటలో పరమార్ధము ఏమనగా మానవులను పాపము నుండి రక్షించి పవిత్ర జీవితము ద్వారా పరలోకం చేరి ఆయన మహిమలో పాలివారగుటకే.

44). కారు చీకట్లో కారుదీపం:- ఒక పనివాడైన యోసుబు చిన్న క్రొవ్వొత్తి దీపాన్ని పట్టుకొని జాగ్రత్తగా ఎతైన లైట్ హౌస్ ప్రాంతానికి ఎక్కి వెళ్ళుచుండగా ఆ దీపం ఆడిగంది. ఎక్కడికీ పయనము అని.

45). క్యారెట్, గ్రుడ్డు, కాఫీ పాఠాలు నేర్పించగలవు:- ప్రతి వస్తువును బట్టి సృష్టిలో క్రొత్త పాఠాలను నేర్చుకొనగలము. పెద్దవారు పొందిన అనుభవాలిన్ని చిన్నవారికి ఆదర్శముకాగలవు.

46). దయగల చేతులు:- చాలా సంవత్సరాల చరిత్రగల ఈ చేతిని చూచి ప్రేమ త్యాగాన్ని శ్లాఘిస్తూ అనేకులు దానధర్మాలు చేయుటకు సాహసించేవారట.

47). గ్యాస్ స్టేషను పనివాని భక్తి:- ప్రసంగాన్ని ముగించుకుని తిరిగా ఆరాధన పూర్తికాగానే యిల్లు చేరుటకు త్వరపడి, అతని దగ్గర ఉన్న సొమ్ము దేవునికి చందాగా యిచ్చేసాడు. అతని దగ్గర సొమ్ములేదు. దేవుని ప్రార్ధించగా, గ్యాస్ దగ్గర పనిచేసే ఒక కుర్రవాడు  పెట్రోల్ నింపి, అతని దగ్గర దాచుకున్న దేవుని పదవభాగము కష్టార్జితమన్నా యివ్వాలని బైబిలులో చెప్పబడింది. మీకవసరమైన పెట్రోలు ఖరీదు నేనే చెల్లించగలను అని చెప్పి మరి కొంతసొమ్మును పాస్టరు గారి జేబులో పెట్టేసాడు.

48). రహస్య చెవులు:-  చేవులు లేని కుందేలు అని ఎగతాళి చేసేవారు కాని తల్లి అందించే మంచి స్ఫూర్తితో మంచి బాలుడుగా పేరిగాడు. ఆ తరగతి నాయకుడయ్యాడు. బైబిలు కథలు అధిక ధైర్యాన్నిచ్చాయి.

49). విహార యాత్ర దేవుని సన్నిధి :- పేరాశగల వ్యక్తులకేమీ లాభము దొరకదు. ఆలోచన తక్కువ, ఆత్రం ఎక్కువ. ఒక పిసినారి ఓడప్రయాణంలో విదేశాలు పర్యటించు వేళలో భోజనముతో టికెట్టు కొన్నాడు గాని తెలుసుకొనలేక తన వద్దనున్న బిస్కట్టులతో 10 రోజులు ఆహారం లేక బాధపడ్డాడు. చివరిరోజు ఓడయజమాని ద్వారా నిజం తెలిసి దు:ఖపడిన సంఘటన ద్వారా దేవుడిచ్చే ఉచిత బహుమతులైన కుటుంబము, నీరు, గాలి, వసతులు అనుభవిస్తూ కృతజ్ఞతతో దేవుని స్తుతించాలి.

50). 24 గంటలు కూడా దేవుని భద్రత ఉంటుంది :- విమాన ప్రయాణంలో విశ్వాసి ప్రార్ధనల ద్వారా అద్భుత సహాయము లభించుట ఆశ్చర్యం కల్గిస్తుంది.

51). జేబురుమాల కథ :- ప్రతిచోట నీ సాక్షిగా ప్రభువా నేనుండునట్లు, ఆత్మాభిషేకము నిమ్ము. ఆత్మీయ రూపుండా.... అంటూ పాటలు పాడు విశ్వాసులు అద్భుతాలు చేయగల ప్రార్ధనాత్మతో కొందరుంటారు. వారియింట్లో, పనిచేయు ప్రాంతంలో, ప్రయాణాల్లో వారు క్రీస్తును గూర్చి సంభాషించుటకు సంశయము లేనివారై దేవుని మహిమ పర్చగలరు. విమాన ప్రయాణంలో తోటి ప్రయాణీకునికి అవసరత కనుగొని, చేతిరుమాలిచ్చి ప్రార్ధించగల్గితే బిడ్డలు లేని ప్రక్క ప్రయాణీకుని కుమార్తె ఒక్క నెలలో గర్భం దాల్చిన వింత అనుభవం ప్రార్ధనలకు జవాబుందనే విశ్వాసం కల్గిస్తుంది.

52). మూడు బొమ్మల కథ :- చిన్న కథలు, సంఘటనలు నిజానికి గొప్ప ఆధ్యాత్మిక సత్యాలు నేర్పిస్తాయి. మూడు బొమ్మలు చెవులలో నుంచిన తీగ, మరొక చెవిగుండా

వస్తుంది. రెండవది నోటిలోనుండి వస్తుంది. మూడవది రానేరాదు. చెడు వినకు, చెడు మాట్లాడకు గానీ సాక్ష్యమివ్వాలి. మూడవ తీగ రాకుండుటకు కారణమేమనగా చెడు విన్నప్పుడు మౌనంగా ఉండి దేవునితో విజ్ఞాపన చేయాలనే జీవిత పాఠాల్ని నేర్పుతుంది.

53). నీవు ధైర్యంగా కలలు కంటూ సాధించు :- బాల్యం నుండి గొప్పవారితో వేదికలెక్కి ప్రశంసలందుకోవాలనే తపన కల్గిన రాయ్ అనే వ్యక్తికి అద్భుతంగా వాలంటీరుగా ఉన్న సందర్భంలో ప్రముఖులతో పరిచయం కల్గుట, గొప్ప వ్యక్తులతో విదేశాలు సందర్శించుట ద్వారా కలలు ఫలిస్తాయి.

54). చిన్న బన్నీ కథ :- ఒక స్త్రీ పెగ్గీ జీవితంలో గర్భవతిగా నుండగా వింతైన వ్యాధి, బిడ్డబలహీనంగా జన్మించుట, ప్రతి స్టేజీలో ప్రమాదాల నెదుర్కొనుట, ప్రార్థనా గోపురంలో విజ్ఞాపన ప్రార్థనలు కోరుట అద్భుతంగా బిడ్డబ్రతుకుట ద్వారా గొప్ప విశ్వాసంతో స్థిరపడిన సంఘటనలన్నీ సంకట సమయాల్లో ప్రార్థించుట నేర్పిస్తుంది.

55). ఆత్మచే నడిపించబడుటఎట్లు:- ఎందరో త్రాగుడు వ్యసనాలు లోక మాలిన్యాలతో గడిపే యువతీ యువకుల మధ్య సువార్త సత్యాలు బోధించి వారిని మార్చగలనన్న దృడనిశ్చయం నాలో కల్గింది.

56). దేవుడిచ్చిన బహుమతి :- ఒక కుటుంబంలో ఒక బిడ్డ మరణ00ం ద్వారా దు:ఖంలోనుండగా చాలా కాలానికి అనుకోని రీతిగా లభించిన గర్భఫలం ఎంతో ఆశీర్వాదాన్ని ఆనందాన్ని అందించింది. ముగ్గురు బిడ్డలను దేవునికప్పగించి ప్రార్థించుట ద్వారా గొప్పగా స్థిరపడి దేవుని స్తుతించారు.

57). నరకమును గూర్చి తెలిసికో:- నరకము తప్పించు కొవాలనే ప్రయత్నంగా హెచ్చరించి క్రీస్తును నమ్మి నిత్యత్వం చేరమని సువార్త బోధించుటకు త్వరపడు నేస్తమా! నరకము వాస్తవమైనది జాగ్రత్తగా జీవించండి.

58). క్రీస్తును గూర్చిన పాతనిబంధన లేఖనాలు:- బైబిలులో పాత నిబంధన పుస్తకాల్లో క్రీస్తును గూర్చిన ప్రవచనాలు నెరవేర్పు ద్వారా క్రీస్తు ఔనత్యాన్ని గుర్తించగలము. దైవ దీవెనలే వాగ్దానముల సంపుటి. తరతరాలకు సరిపోగల అద్భుత ఉత్తమ దివ్యగ్రంధము.

59). బైబిలు లోని వ్యక్తులు ప్రత్యేకతలు :- దేవుడు ప్రతివ్యక్తిని విభిన్నంగా సృష్టించాడు. దేవుని గొప్ప సంకల్పము నెరవేర్చుకై ప్రత్యేక తలాంతులను యిచ్చి కనిపెట్టి కాపాడువాడు మానవ మాత్రులము గనుక తప్పక తొట్రిల్లు

అవకాశాలున్నాయి. కాని ప్రతి వ్యక్తిలో లోపాలన్నీ సరిచేసి సమర్ధతతో వాడుకొను సమర్ధుడు గనుక రక్షకుడు క్రీస్తే.

60). పాపము చేయకుండుటెట్లు :- ప్రభువు క్షమించగలరని తెలిసినను పదేపదే పాపాలు చేయుట మంచిది కాదు. పాపమునకు జీతం మరణము. పాపాలు క్షమించబడిననూ, దాని ఫలితముగా గుర్తులు మిగులునని గోడపై కొట్టిన మేకు తీసినప్పుడేర్పడు రంధ్రము బోధిస్తుంది. మరొక సందర్భంలో యితరుల క్షేమము కాంక్షిస్తే మనకు మేలు లభిస్తుందని తెలుస్తుంది.

61). బైబీలులోని జంతువుల జీవితాలు నేర్పే జీవిత పాఠాలు :- ఒక్కొక్క జంతువులో గల ప్రత్యేకత ఆశ్చర్యం కల్గించి ఆత్మీయ మేలులు అందించగలవు.

62). దేవుడందించు క్షమాపణ :- గొప్ప వ్యక్తులకు గొప్ప మనస్సు వుంటుందని అబ్రహామ్ లింకన్ గారు చూపిన దయ తెలుపుతుంది. తండ్రి లేని బాలునిపట్ల చూపిన దయ పనివారికి ఆశ్చర్యం కల్గించింది. అంతటి గొప్ప మనస్సు క్రీస్తును ప్రేమించుటను బట్టి లభించిందని మనకు బోధ కల్గిస్తుంది. భర్త, బిడ్డను హింసకు గురిచేసి మరణానికి కప్పగించిన వారిపట్ల క్షమ ప్రేమ చూపిన స్త్రీ సైఫను క్రీస్తు ప్రేమను సూచిస్తుంది.

63). దేవుడు ప్రధమస్థానంలో మన జీవితాల్లో స్థిరపడాలి:- నీ పిల్లలతో గడుపుటకు సమయాన్ని వెచ్చించాలి. ఆరోగ్యము సరిచేసుకొని డాక్టర్ల చెకప్‌కు వెళ్తూ వుండాలి. నీ శరీరమే దేవుని ఆలయమని గుర్తించాలి.

64). జీవిత విలువలు ఎట్లు పాటించాలి :- తల్లి దండ్రులను స్వకీయులను గౌరవించి ప్రేమించాలి. సంఘ నీతి, పాపభీతి దైవప్రీతి అందరికీ కావాలి. ఎంత ఆస్తి సంపదలున్ననూ రక్త బంధాలు విలువైనవి. ప్రతి భారాన్ని భరించే క్రీస్తును ఆశ్రయించి ఆయన ప్రేమపై ఆధారపడాలి.

65). మానవ మనస్సు ఎట్లుండాలి? :- అబద్ధాలు మానుకొనుట ఎంత క్లిష్టమైన అనుభవమో ఒక బాలుని అనుభవం నేర్పిస్తుంది. ఎన్నో సంఘటనలు, కథలు అనుభవాలు జీవిత విలువల్ని నేర్పిస్తాయి. మానవ మనస్సు ఎట్లుండాలో మెళు కువలు చదివి మెళుకువలను సంపాదించుకోవాలి. యీ గొప్ప సత్యాల సంపద అందరికీ గొప్ప వివేకాన్ని కల్గించగలదు.

# INDEX


| | | |
|---|---|---|
| 1. | చిన్న దేవదూత - కరపత్రము | 1 |
| 2. | పాలపేకెట్టు | 5 |
| 3. | కుక్కపిల్ల విశ్వాసము | 7 |
| 4. | ఏమి విత్తుతామో అదికోస్తాము | 9 |
| 5. | అభాగ్యుల నాదరించే దేవుడు | 14 |
| 6. | 503 నంబరు గల గదిలో రోగి స్వస్థతానుభవము | 15 |
| 7. | నాణెము విలువ | 18 |
| 8. | నీవు ఒంటరిగా లేవు | 20 |
| 9. | ప్రార్థనలకు జవాబుంది | 22 |
| 10. | ఏ సమస్య కయినా జవాబు దేవుడిస్తాడు | 25 |
| 11. | ప్రార్థించే చేతులు | 27 |
| 12. | నీ స్థానమెక్కడ | 30 |
| 13. | సరుకుల చీటీ | 32 |
| 14. | ఖాళీ కుర్చీ | 35 |
| 15. | గ్లాసునిండా పాల విలువ | 37 |
| 16. | ఎవరి సిలువ వారే మోయాలి | 39 |
| 17. | యాపిల్ పండ్ల బుట్ట | 41 |
| 18. | నలుగురు భార్యలు | 43 |
| 19. | క్రీస్తుప్రేమ - తల్లిప్రేమ | 45 |
| 20. | పరలోక మెట్లుంటుంది | 49 |
| 21. | వినయము విలువ | 50 |
| 22. | దేవుని స్వరం వినాలి | 52 |

23. పగిలిన తొట్టె 53
24. అవరోధాలే సోపానాలు 55
25. సరియైన హృదయమెట్లుంటుంది 57
26. చిరునవ్వు 59
27. మంచి స్నేహం 61
28. సంచిగల బాలుడు 65
29. ఎడారిలో మూడురాళ్ళు 66
30. అల్పజీవులు నేర్పించే జీవిత సత్యాలు 67
31. తల్లిదండ్రుల ప్రేమ కోరే చిన్నారులు 70
32. మారిన దొంగ 72
33. యేసు మనకు మారుగా మరణించెను 74
34. ప్రార్థన సంరక్షించును 76
35. క్షమ, ప్రేమ, దయ ఎట్లుండును? 78
36. జీవిత యాత్రలో దారి క్రీస్తే 81
37. పుచ్చుకొనుట కన్నా యిచ్చుటలో ఆనందముంది 84
38. నీ పాపము నిన్ను పట్టుకొనును 88
39. ఆత్మ విలువ ఎంత? 93
40. బాబీ, బాబు కథ 97
41. నిదానమే ప్రధానము 99
42. నిజమైన సేవకుడవా? 101
43. కళాఖండము విలువ ఎంత? 104
44. కారుచీకట్లో చిరుదీపము 106
45. కారెట్, గ్రుడ్డు, కాఫీ, పాఠాలు నేర్పించగలవు 108
46. దయగల చేతులు 110

| | | |
|---|---|---|
| **47.** | గ్యాస్ స్టేషన్ పనివాని భక్తి | **111** |
| **48.** | రహస్య చెవులు | **113** |
| **49.** | విహారయాత్ర దేవుని సన్నిధి | **115** |
| **50.** | 24 గంటలు కూడా దేవుని భద్రత ఉంటుంది | **116** |
| **51.** | జేబురుమాలు | **118** |
| **52.** | మూడు బొమ్మల కథ | **120** |
| **53.** | నీవు ధైర్యంగా కలలు కంటూ సాధించు | **122** |
| **54.** | చిన్న బన్నీ కథ | **124** |
| **55.** | ఆత్మచే నడిపించ బడుట ఎట్లు | **125** |
| **56.** | దేవుడిచ్చిన బహుమతి | **127** |
| **57.** | నరకము గూర్చి తెలిసికో | **129** |
| **58.** | క్రీస్తును గూర్చి పాతనిబంధన లేఖనాలు | **132** |
| **59.** | బైబిలులోని వ్యక్తులు వారి లోపాలు - దేవుని కృప | **135** |
| **60.** | పాపము చేయకుండుటెట్లు | **139** |
| **61.** | బైబిలులోని జంతువుల జీవితాలు | **141** |
| **62.** | దేవుడందించు క్షమాపణ | **143** |
| **63.** | దేవుడు ప్రథమ స్థానంలో మన జీవితాల్లో స్థిరపడాలి | **146** |
| **64.** | జీవిత విలువలు ఎట్లు పాటించాలి | **147** |
| **65.** | మానవుని మనస్సు ఎట్లుండాలి | **153** |
| **66.** | లారీ డ్రైవర్ సువార్త | **156** |
| **67.** | తండ్రిపై భక్తి | **158** |
| **68.** | నిధి | **159** |
| **69.** | నీనా ఆటోమెన్ | **167** |
| **70.** | దేవదూతల రెక్కల స్పర్శ లేదా సవ్వడి | **175** |

# 1. చిన్న దేవదూత - కరపత్రము

## *(Little Angle and tract)*



మత్తయి 19:26 "దేవునికి సమస్తము సాధ్యము కాగలదు" దేవుని చిత్తములో వ్యక్తిని మార్చుటకు గానీ బ్రతికించుట గానీ నడిపించుట గానీ సమస్తము సాధ్యమగును.

ఒక వ్యక్తి మరణపు అంచుల్లో నుండగా ఒక చిన్న కరపత్రము అందించిన చిన్న బాలుడు ఆమెను రక్షించు ధన్యత లభించిన సంఘటనను బట్టి దేవుని అద్భుత సంకల్పం గ్రహించి దేవుని స్తుతించుట మానుకోలేము. నిరంతరము ఆరాధించుట ధన్యమైనదని గ్రహిస్తాము. దేవుని ప్రేమ, లక్షణాలను రక్షణ నిరీక్షణ నరకము పరలోకము వివరించే సందేశాలు గల కరపత్రాలు బోధకులు చేయగల్గిన పని కనబడని రీతిగా చేస్తాయి దాని విలువ చాలా గణనీయ మైన ఫలితాలనిస్తుంది.

ఒక పాస్టరుగారు చాలా శక్తివంతమైన సేవ చేస్తూ తన చర్చిలో నున్న వారికి కరపత్రాల సేవ చేయగలరని ప్రోత్సహించేవారు. ఆయన కూడా విరామ సమయంలో అటువంటి సేవచేస్తూ వుండేవారు. అమెరికాలో చలికాలంలో ఒకరోజు పాస్టరు గారు చర్చిలో మంచి సందేశాన్నిచ్చారు. మనము దేవునిపై ఆధారపడి నిరీక్షణ కల్గియుండాలి. మనము వర్ధిల్లుట ఆయన చిత్తము. దేవుని ఆత్మ కల్గిన వారిలో అద్భుత శక్తిదాగి యుంటుంది.

నిరాశ నుండి నిరీక్షణలోనికి రావాలి అద్భుత విజయాలు సాధించగలరు నిరీక్షణ గలవారై ప్రార్థనల యందు పట్టుదల కల్గియుండాలి. ఆత్మకు జ్ఞానం కావాలి. భయం భక్తులు కల్గి యుంటే జ్ఞానము లభించు అవకాశాలుంటాయి. పెద్దవారు చిన్నవారు కూడా జ్ఞానము గలవారు ఆత్మలను సంపాదిస్తారు. కరపత్రాలు అందించినపుడు ఆ సందేశాలు ప్రజలలో ఎన్నో సత్ఫలితాల నిస్తాయి.

నిరాశలో నిరీక్షణ కల్గిస్తాయి. ఆర్థిక అవసరాలు తీర్చు భక్తి నిస్తాయి. రోగులు స్వస్థత ఎలా పొందగలగాలో మెళుకువ నిస్తాయి. ఆత్మీయంగా ఎలా ఫలించాలో ఆత్మ ఫలాలు ఎలా ఫలించాలో జ్ఞానావగాహన నిస్తాయి. ఆశగలవారి ప్రాణము తృప్తి పొందుతుంది.

సంఘమంతా ఆసక్తితో వాక్యం విన్నారు. పాస్టరుగారి కుమారుడు 11 సంవత్సరాల వయసున్న డానీ నాన్నగారి సేవలో పాల్గొనే ఆసక్తి కనపర్చేవాడు. పాస్టరుగారు తన కుమారుని తీసికొని వీధులలో కరపత్రాల నందించాలని బయలు దేరారు. వారి చేతులలో చేతికి తగిలించిన సంచులలో అన్ని రకాల కరపత్రాలు వివిధ సందేశాలతో నుండగా వీధిలో ప్రయాణించే జనాలకు అందించుట వారికి పరిపాటి. అకస్మాత్తుగా వర్షము ఆవరించింది. ఆ రోజు పాస్టరుగారికి జలుబు భారంతో జ్వరము వచ్చే సూచనలున్నాయని గ్రహించి, బాబూ డానీ ఈ రోజు కరపత్రాల పని మానుకుందామా? అన్నారు. డాడీ, మీరు యింటికి వెళ్ళి విశ్రాంతి తీసుకోండి. నేను ఎముకలు కొరికే చలిగా నున్ననూ భరించే మంచి ఉన్నికోటు వేసుకొన్నాను.

ఈ ఆదివారం పంచవలసిన కరపత్రాలు నేను పంచేస్తాను. నన్ను వెళ్ళనీయండి అని అడిగాడు. ప్రభువు రాకడ సమీపంగా ఉందన్నారు. ఈ రోజే క్రీస్తు రాకడదినమైతే నరకము లోనికి వెళ్ళే వారిలో కొందరైనా ఈ కరపత్రాలు చదివి రక్షణాను భవము పొందవచ్చును కదా! మీరే మంచి వర్తమానమిచ్చారు కదా! మనము చేసే పని ఆపరాదు. నేను మీ పనిలో కొంతైనా సహకరిస్తాను. వెళ్ళనీయండి డాడీ అని డానీ అడిగాడు.

సరే డానీ, జాగ్రత్తగా వెళ్ళు. నిజమే కోత విస్తారంగా ఉంది పనివారు కొద్దిమందిగా వున్నారు కనీసము కరపత్రాలు సేవను కొనసాగిస్తాయని నా నమ్మిక. వెళ్ళు బాబూ, దేవుని దీవెన నీతో వుంటుంది. సువార్త ప్రకటించే వారి పాదాలు సుందరాలు. డానీ ఎంతో ఉత్సాహంగా తన పని కొనసాగించాడు. ప్రతి వీధి తిరుగుచూ యింటింటి దగ్గర ఆగి తలుపుతట్టి కరపత్రాలు అందిస్తూ, కొన్నిసార్లు కిటికీగుండా లోనికి విసిరివేసేవాడు.

నమ్మకంతో ప్రేమతో ఆసక్తితో చేసే సేవలో తప్పక ప్రతిఫలము దేవుడుంచగలడు. దేవుని కనుదృష్టి లోకమంతా సంచారము చేస్తుంది. ప్రతి పనికి దేవుడు ప్రతిఫలము దాచివుంచుతారని నమ్మాలి. పెద్ద వర్షములో రెండు గంటలుగా కరపత్రాలు పంచే పనిలో లీనమైనందున కాస్త తడిచాడు. అలసి పోయి వుండి చివరిగా తన చేతిలోనున్న ఆఖరి కరపత్రాన్ని పట్టుకొన ఒక వీధి చివర నున్న యిల్లు చేరి తలుపు తట్టాడు. యింటికి కాలింగ్‌బెల్లు వుంది. పదే పదే మ్రోగించాడు. చాలాసార్లు తట్టిన తర్వాత జవాబు లభించింది. ఆ యిల్లు నెమ్మదిగా తెరచుకున్నది. ఆ వృద్ధురాలు నెమ్మదిగా నడిచి వచ్చి తలుపు తీసింది. బాబూ, నేను నీ కొరమేమి చేయగలను? ఎందుకు పిలిచావు? ఏమికావాలి? అని ప్రశ్నించింది.

“మామ్మగారు మిమ్ములను చిరాకు పెట్టాను. క్షమించాలి నేను ఒక పాస్టరు గారి అబ్బాయిని. ఈ రోజు నాన్న గారి పనిని నేను చేయుట కిష్టపడ్డాను. కరపత్రాలు పంచు బాధ్యత వహించానండీ అన్నాడు.

క్రీస్తు ప్రేమ గలవాడని రక్షించే వాడని తెలుపు కరపత్రాన్ని మీకిస్తున్నాను. మీరే చదివి సంతోషిస్తారనే ఆశతో యీ వర్షంలో చాలా దూరం నుండి వచ్చానండి అని వినయంగా వివరించాడు. ఆమె ధన్యవాదాలు తెల్పింది. పిల్లవాడి ఆసక్తి చూచి ముచ్చట పడింది. తిరిగ్గా డేనీ యిల్లు చేరి తన అనుభవాలన్నీ తల్లి దండ్రులతో చెప్పాడు.

ఆదివారం రానే వచ్చింది. పాస్టరుగారు ఉత్సాహంతో అందరినీ ఆహ్వానిస్తూ మంచి వాక్యాన్ని బోధించుటకు సంసిద్ధులయ్యారు. ప్రసంగమునకు ముందుగా సాక్షమునకు సమయము కేటాయించగా ఎవరైనా నూతనముగా సాక్ష్యము పంచుకొనువారు వేదిక చేరండని పాస్టరుగారు ఆహ్వానించారు. ఆఖరు బెంచీలో కూర్చున్న వృద్ధురాలు మెల్లగా లేచి నిలబడింది. ఆమె ముఖము చాలా ప్రశాంతంగా ఉంది. “అయ్యా పాస్టరు గారూ, సంఘసభ్యులారా, నేనెవరినో మీకెవరికీ తెలియక పోవచ్చును. ఈ చర్చి కేనాడూ రాలేదు. నా భర్త మరణించిన తర్వాత చాలా ఒంటరితనంతో ఏకాకిగా బ్రతుకుచూ చాలా నిరాశతో కృంగిపోవుచున్నాను. నన్ను ప్రేమించే వారెవరూ నాకు లేరు. గత ఆదివారం వరకు క్రీస్తును నా రక్షకునిగా స్వీకరించుట ఎట్లో నాకు తెలియని అజ్ఞాన స్థితిలోనె వున్నాను. నేను ఇక ఈ లోకంలో జీవించుట కిష్టం లేక ఆత్మహత్య చేసుకొన దలచాను. నా అటక పై నున్న కుర్చీని, త్రాడును సిద్ధం చేసుకొన్నాను.

ఇక కుర్చీ ఎక్కి త్రాడును పై సీలింగు రాడ్‌కు కట్టుకొన్నాను. మెడకు త్రాడు తగిలించి కుర్చీ త్రోయుటకు సంసిద్ధమయ్యాను. త్రాడుకు వ్రేలాడే చివరిదశలో నుండగా తలుపు శబ్ధమయింది. ఒక్క క్షణం నేనా శబ్దం విననిచో నరకము చేరేదాననే. నా కొరకు తలుపు తట్టి పిలిచే వారెవరున్నారు? అని ఆలోచిస్తూ తలుపు తీసాను.

నేను  చూచిన చిన్నబాలుడు చిన్న దేవదూతవలె ప్రకాశ వంతమైన ముఖంతో నాముందు నిలిచాడు. అతని నవ్వు అతి మనోహరంగా కన్పించింది. దేవుని ప్రేమ ఆప్యాయత కలిసినట్లు తోచింది. ఆ ప్రసన్న వదనాన్ని చూచేసరికి నాలో నిరాశ చింత తొలగి శాంతితో నిండిన హృదయంతో ఆహ్వానించాను,. గతమంతా శూన్య జీవితం జీవించిన నేను ఆ చిన్న బాబు మాటలు విన్నవెంటనే పునరుజ్జీవం కల్గింది.

దేవుడే నన్ను ప్రేమించి నా కొరకు పంపిన దైవదూతగా నాకు కన్పించాడు.

అమ్మా, మా నాన్నగారు పాస్టరు గనుక దేవుడు చాలా ప్రేమిస్తారని ఒంటరిగా మీవలె దిగులుతో జీవించే వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ కల్గి వుంటారని కరపత్రాలు సహాయ పడతాయని చెప్పారు. ఈ కరపత్రంలో దేవుని ప్రత్యేక ప్రేమను గూర్చిన వివరణ చదవండి అన్నాడు. నేను ఆత్మహత్యా ప్రయత్నాన్ని విరమించాను. కరపత్రాన్ని అతి శ్రద్ధతో చదివాను.

నేడే రక్షణ దినము మిక్కిలి అనుకూల సమయము. దు:ఖితులను ఓదార్చుటకు కన్నీరు తుడిచి ఆదరించే క్రీస్తు ఆహ్వానాన్ని అంగీకరించాను. క్రీస్తును రక్షకునిగా స్వీకరించుటకు ముందు కరపత్రంలో ప్రార్ధన పశ్చాత్తాపంతో నేర్చుకొని మోకరించి ప్రార్ధించాను. గొప్ప సంతోషము శాంతి నా హృదయంలో నిలిచింది. రక్షణ అంటే యిదేనని నమ్మాను. కరపత్రం పై నున్న అడ్రసును బట్టి ఈ చర్చిని చేరాను.

మీ రెవరూ నాకు తెలియదు నన్ను మార్చిన కరపత్రమిచ్చిన చిన్న దేవదూత ఎక్కడున్నాడు? అని వెదకింది. ఈ బాలుడు నిజమైన ఆత్మల జాలరి. అతని తండ్రి నిజమైన సంఘ కాపరి. ఆత్మల భారం గల గొప్ప విశ్వాసి. ప్రభువు సేవను నమ్మకంతో చేయు దైవజనుడు. మీరంతా వీరి ఉపదేశాలు పొందుచున్న వారైనందున ధన్యులు. ఆ వృద్ధురాల్ని చూచి సంఘమంతా చాలా ఆనందించారు. పాస్టరు గారు యీ సాక్ష్యం విని వేదిక దిగివచ్చి ఆ వృద్ధురాలిని ఆహ్వానించి ప్రార్ధించారు.

తన కుమారుని పిలిచి కన్నీటితో ఆలింగనము చేసికొని ధన్యవాదాలు తెల్పారు. ఏ తండ్రికైనా యింతటి భాగ్యం పొందు ధన్యత వుండునా అని తలస్తూ దేవుని స్తుతించి ఘనపర్చాడు. సంఘమంతా ఆ బాలుని ప్రత్యేక సేవకై ప్రశంసించి అభినందించారు. ప్రతి వ్యక్తి ఆత్మల జాలరిగా నుండునట్లు ప్రభువు తన కృప సదా కాలము నిల్పి దీవించును గాక ఆమెన్.

# 2. పాల పేకెట్టు ప్రభుని స్వరము
## *(A gallon of milk and Voice of God)*



ఫిలిప్పీ 4:19 "ప్రభువు తన ఐశ్వర్యముతో ప్రతి అవసరతను తీర్చును"

చాలామంది క్రైస్తవులు చర్చికి వెళ్ళి ఆదివార సమయాల్లో వాక్యం వినుటలో ఒక గంట గడిపిన చాలని తృప్తిపడి వూరు కుంటారు. దేవునితో అతి సన్నిహిత బాంధవ్యము కల్గియుండి, ఆయన మెల్లని స్వరము వినుట కాశపడువారు చాలా కొద్దిమంది మాత్రమే. వారము రోజులలో ఒకటి రెండు సార్లు బైబీలు స్టడీ ద్వారా దేవుని వాక్యాన్ని స్పష్టంగా నేర్చుకొని ధ్యానించేవారు ధన్యులు. కొందరు సహవాసము ద్వారా మంచి తలంపులను గ్రహించి ఆత్మీయ మేలు పొందేవారుంటారు.

జోనాతాన్ అనే యువకుడు క్రీస్తును రక్షకునిగా అంగీకరించాడు. దేవుడు స్వరం ద్వారా మాట్లాడగలడు పరిశుద్ధాత్మ వ్యక్తులను నడిపంచగలదనే సత్యాన్ని తెలిసికోవాలని చాలా ఆశించాడు. ఆ రోజు తరగతిలో సమూయేలు బాలుడై యుండగా దేవుని స్వరాన్ని విన్నాడనే వాక్యంను ధ్యానించారు.

పరిశుద్ధాత్మ నడిపింపు ద్వారా సందేశాలను గ్రహించవచ్చుననే సత్యాన్ని అందరూ గ్రహించారు. జోనాతానుకు ఆ వాక్యభాగం చాలా నచ్చింది. కానీ అనుభవం ఏ రీతిగా వుంటుందో తెలిసికోవాలనే ఆసిక్తి ఎక్కువగా ఉండేది.

ఒక హెూటలులో కూర్చుని కాఫీత్రాగే సమయంలో కొందరు విశ్వాసులకు చర్చనీయాంశముగా ప్రభుని స్వరం ఎలా వినగలము? ఆత్మనడిపింపు ఎట్లుండును? అని ఆలోచించగా ప్రతి వ్యక్తి కూడా చాలా స్పష్టంగా ప్రభువు చిత్తము తెలిసికొన వచ్చుననే ఆశాభావాన్ని వెల్లడి చేసారు. అనుభవాలను కూడా తెల్పారు. జోనాతాను తీవ్రంగా ఆలోచించాడు. అతని విశ్వాసం చాలా పెరిగింది. ఏ రీతిగానైనా ప్రభువు మెల్లని మధుర స్వరం వినే భాగ్యం కావాలని మౌనంగా ప్రార్థించసాగాడు.

ఆ రాత్రి హెూటలు నుండి యింటికి చేరే సమయంలో "ప్రభువా నీవు నాతో మాట్లాడినచో నేను బ్రతికెదను, నా విశ్వాసాన్ని అభివృద్ధి పర్చులాగున నీవే నీ చిత్తంతో

నా విశ్వాసాన్ని మెరుగు పర్చు అవకాశంగా నీ స్వరం వినే భాగ్యము ప్రసాదించండని అడిగాడు.

ఆ క్షణంలో "నీ కారు ఆపు పాలపేకెట్టు కొను" అనే మాట నుండి వినిపించింది. ప్రభువా, యిది నీ పరీక్షలో ఒక భాగమేనా? తప్పక గ్యాలను పాలపేకెట్టు కొంటానన్నాడు. రెండవ తలంపుగా కారును ఏడవ వీధివైపు త్రిప్పాలని మరొక మెల్లని స్వరం విన్న తలంపు కల్గింది. సరే నేను అడిగిన అనుభవం దేవుడు నెరవేర్చుట కాశిస్తే లోబడతానని ఎంచి వెంటనే కారు త్రిప్పాడు.

పాలు కొనుట, 7వ వీధి చేరుట రెండు పనులు చేయుట కేవలము ఆత్మ నడిపింపు వలననే నని నమ్మాడు. మూడవ పనిగా ఏమి చేయగలనో నేర్పండి ప్రభూ అని అడిగాడు. తాను చేరిన క్రొత్త ప్రాంతంలో మధ్య తరగతి వారు నివసించే కాలనీగా ఉంది. చీకటి పడింది గనుక చాలా మంది పడకలు చేరివుంటారు. అయిననూ పట్టుదలతో దేవుని స్వరం మూడవ సారి ఏమి చేయమని నిర్ధేశిస్తుందో కనిపెట్ట సాగాడు. సరిగ్గా నీ కారున కెదురుగా నున్న పసుపు తలుపు గల యింటిముందు చేరి తలుపు తట్టు అని తెల్పారు.

వెంటనే మూడవ సందేశాను సారము తలుపుతట్టి కనిపెట్టాడు. లోలోపల జోనాతాను ఆలోచించ సాగాడు" నన్నొక మతి భ్రమించిన వ్యక్తిగా రాత్రివేళ యింటి తలుపుతట్టి అభ్యంతరం కల్గించే దెవరని ఆ క్రొత్త యింటివారు తలంచవచ్చు. అయిననూ నేను అడిగిన అనుభవం కొరకెదురైన అవమానాన్ని భరించుటకు సిద్ధమేనని తలంచాడు. ఆ పాలువారి కిచ్చిన వెంటనే యిల్లు చేర వచ్చునని ఆశించాడు. తలుపుతట్టి ఆందోళనతో కనిపెట్టసాగాడు. అంతలో టీ షర్టు వేసుకున్న వ్యక్తి అనుమానాస్పదంగా ఎదురయ్యాడు. ఎగాదిగా చూస్తూ "నీ కేమి పని మాతో ఉందయ్యా ! రాత్రివేళ నిద్ర పోగొట్టావు అని ప్రశ్నించాడు.

మాతో ఏమైనా మాట్లాడాలా? అని అడుగగా చేతిలోని పాలు వెంటనే అందించి, "మీ కోసమే యీ పాలు తెచ్చానండీ" అని వినయముగా జవాబిచ్చాడు. ఆ పాలు తీసుకొని వెంటనే లోనికి వెళ్ళిపోయాడు. తిరిగి వచ్చేసమయంలో వెంటనే అతని భార్యతో పాటు చిన్నబాలుడు ఏడుస్తూ కన్పించారు. బాబు చాలా నీర్సంగా ఏడుస్తున్నాడు.

"అయ్యా, యింత రాత్రివేళలో మా యిల్లు చేరి మాకు అత్యవసరమైన పాలు ఆకలితో నున్న మా బాబు కొరకు అందించిన మీ రెవరు? అని ప్రశ్నించారు?"

"అమ్మా, ప్రభువే మీకు సహాయము అవసరమని పాలుకొని ఫలానా యింట్లో యివ్వాలని బోధించారు. నాకు కూడా యీ అనుభవం చాలా నూతనమైనది. మీ అవసరత కొరకు నన్ను సిద్ధపరిచి ప్రేరేపించారు. దేవుని స్వరం ఎలా వినాలో ప్రార్థించిన నాకు మూడు సార్లు మూడు రకాలుగా బోధించి పంపారు. మొదటిగా పాలు కొనాలని, 7వ వార్డు వరకు కారు నడపాలని, పసుపు తలుపు ఎదురుగా నా కారు నిలిచింది, అక్కడ తలుపు తట్టి పాలు యిచ్చేయ్యాలని వివరంగా తెలుపుట వలననే మీ దగ్గరకు వచ్చానండి. నేనొక క్రీస్తు విశ్వాసిని. దేవుడు మిమ్ములను బాబును దీవించాలని నా ప్రార్థన అని తెల్పాడు.

ఎదురుగా నిల్చిన ఆ చిన్న కుటుంబము కన్నీటితో అతని చేతులు పట్టుకొని ధన్యవాదాలు తెల్పారు. "అయ్యా, మేము పాపకు పాలు అందించలేని స్థితిలో నిలిచాము ఎందుకనగా నాకు ఉద్యోగము లేదు. దేవుని ప్రార్థించి "ప్రభూ, ఎవరినైనా మా యొద్దకు పంపి పసిబాబు ఆకలి తీర్చండని కన్నీటితో ప్రార్థిస్తున్నాము. మీరేనా ఆ దేవుడు పంపిన దేవదూత? అని ప్రశ్నించాడు. ప్రభువు స్వరంతో మాట్లాడు సజీవుడు అని అంతా స్తుతించారు.

# 3. కుక్కపిల్ల విశ్వాసము

## *(Dogs Faith)*



హెబ్రీ 11:1 "విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూపము"

క్రీస్తును ప్రేమించుచున్నామనుటలో విశ్వాసము కనపర్చుట ప్రత్యేక భాగమై యున్నది. ఒక ప్రాంతంలో సరిగ్గా 2002వ సంవత్సరములో ఒక కుక్క జన్మించింది. ఎన్నో జంతువులు జన్మించగలవు. ప్రత్యేకంగా యీ కుక్క జన్మము గూర్చి ఎందుకు చెప్పబడినదనగా దీనికి రెండు కాళ్ళే వున్నాయి. రెండు కాళ్ళు లేవు.

ప్రతి కుక్కకు 4 కాళ్ళుండాలి. అందరూ కుక్క పిల్లల్ని విదేశాల్లో ప్రేమగా పెంచుకుంటారు గానీ యీ కుక్కను పెంచుకొనుటకెవరూ ముందుకు రాలేదు. అది సరిగ్గా నడువలేని పరిస్థితిలోనే ఉంది. దానిని బ్రతికించుట వ్యర్థమని అందరూ

తలంచారు. భూత దయగల ఒక స్త్రీ ఆ జంతువు ప్రాణము గలది అని తలంచి, దానిని బ్రతికించాలని ఆశించి ధైర్యంగా పెంచుకోవాలని ఆశించింది. క్రైస్తవ జీవితంలో అతి విలువైన క్షణము దేవుడిష్టపడేది విశ్వాసమే గనుక విశ్వాసము (Faith) అనే పేరు పెట్టి ముద్దుగా పిలుచుకోవాలని జూడెస్ట్రింగ్‌ఫిలో (Jude String fellow) చాలా ప్రేమతో ఆ కుక్కను మంచి ఆహారము కొనిపెట్టి ఆదరించింది. ఆ కుక్క మనిషివలె రెండు కాళ్ళతో నడిస్తే బాగుంటుందని ఆలోచించి, నెమ్మదిగా నడిపించి నడక నేర్పింది. తెలివిగల కుక్క అయినందున, యజమాని చూపిన ప్రేమకు ప్రతిగా వెంటనే నడక నేర్చుకొని యజమానురాలికి ఆశ్చర్యము కల్గించింది. ఆ కుక్కతో పాటు మరొక కుక్కను కూడా ఆమె పెంచింది. అది కూడా విశ్వాసమనే కుక్కకు మంచి తోడుగా నుండి ప్రోత్సాహంను మౌనంగా కనపర్చగా యజమానురాలు సంతోషించింది.

దైవ నిర్ణయము గొప్పది సరిగ్గా 6 నెలలు గడిచే సరికి రెండు కాళ్ళతో మనిషివలె నడుచుట కారంభించింది. అది రోడ్డుమీద యజమానితో పాటు మనిషివలె నడుచుట చూచిన ప్రజలంతా వింతను చూచి ఆశ్చర్యపడేవారు ఆ విశ్వాసం అనే కుక్కకు యితరుల ప్రోత్సాహాన్ని బట్టి మరింత ఆనందం సంతోషం కల్గేది. ఆమె యజమాని చిన్న చిన్న ప్రదర్శనలలో పాల్గొనే అవకాశాన్ని కల్గించింది. ఆ కుక్క విన్యాసాలన్నీ గమనించి అంతర్జాతీయ ప్రదర్శనలో పాల్గొనుట మంచిదని తలంచి దూర ప్రాంతాలు ప్రయాణము చేస్తూ విశ్వాసం అనే కుక్క అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందింది.

ఆ కుక్క పేరు అనేక పుస్తకాల్లో వివరాలు ఫొటోల ద్వారా గుర్తింపు పొందింది. హ్యారీపాటర్స్ గారు తీసిన ఒక చలన చిత్రంలో విశ్వాసం అనే కుక్కకు నటించే అవకాశాన్నిచ్చారు. జూడె అనే యజమానురాలు మంచి వక్త, మంచి వ్యక్తి. క్రీస్తు సుబోధలు ప్రచారం చేయు ప్రసంగాలలో విశ్వాసము అనే కుక్కను చూపించి,

మానవులంతా కుక్కను చూచి నేర్చుకోవాలి. అంగవైకల్యము సాధారణ జీవితానికి అవరోధం కారాదు. నిరాశతో కృంగిపోక, ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగిపోవాలని తెల్పేది.

అవరోధాలన్నీ సోపానాలుగా జీవితాన్ని సవాలుగా తీసుకొని ధైర్యంగా ప్రార్థనాత్మలో ప్రతి వ్యక్తి విశ్వాసమునకు కర్తయు దాని కొనసాగించు యేసువైపు చూచుచు మన ముందు వుంచబడిన పందెములో ఓపిగ్గా పరుగెత్తుటకు సాహసించాలి.

యెషయా 26:3 "దేవుని యందు ఆనుకొని విశ్వాసముంచు వారికి పూర్ణ శాంతి

లభిస్తుంది. నేను చేసే అద్భుతాలన్నీ నాయందు విశ్వాసముంచు వాడు కూడా చేయగలడని క్రీస్తు తెల్పారు. విశ్వాసమనే కుక్కను చూచి ధైర్యంగా జీవించుట నేర్చుకో నేస్తమా!

యజమాని చేతుల్లో ముద్దుగా ఒదిగిపోయిన ఈ కుక్కపిల్ల పేరు షిజు బబూ. పేరు చూస్తే అర్థమైపోయిందిగా మన కుక్క గారు ఉండేది జపాన్‌లో అని! 2011లో ఓ రోజు బబూ తన యజమానురాలు టమీ అకునుమా దగ్గరకు పోయి, బయటికి తీసుకెళ్లమని బాగా మారాం చేయసాగింది. తీరా కాస్త దూరం తీసుకెళ్లాక ఆమె చేతిని విదిలించుకుని ఓ కొండ మీదికి పరుగు తీసింది. దాన్ని తీసుకొద్దామని అకునుమా కొండమీదికి వెళ్లింది. కొన్ని క్షణాల తర్వాత ఏదో పెద్ద శబ్దం వినిపించి చూస్తే, సునామీ అలలు తమ ఇంటిని లాక్కెళ్లిపోతున్నాయి. షాకైపోయింది అకునుమా. తన ప్రాణాలు కాపాడ్డానికే బబూ తనను తీసుకొచ్చిందని ఆమెకు అర్థమైంది. ఇప్పుడు చెప్పండి బబూ గ్రేటా కాదా !

# 4. ఏమి విత్తుతామో అదే కోస్తాము



మత్తయి 25:35 " నేను ఆకలి గొంటిని. మీరు నాకు భోజనము పెట్టితిరి".

క్రైస్తవ విశ్వాస జీవితంలో యితరులను నిన్నువలె పొరుగువారిని ప్రేమించాలి, ఆపదలో నున్న వార్ని ఆదుకోవాలి, ఆకలిగా ఉంటే భోజనం పెట్టాలి, వస్త్రహీనులై వుంటే వస్త్రాలివ్వాలి, పరదేశులను పరామర్శించాలి. యీ రీతిగా చేసినపుడు అది క్రీస్తునకు చేయు కర్తవ్యమనియు క్రీస్తు సంతోషించు ప్రతిఫలము దాచియుంచగలరని విశ్వాసిస్తాము. క్రీస్తు ప్రేమను అనుభవించిన వారంతా ఆ ప్రేమను తోటివారికి ప్రదర్శించుటలో ఆసక్తి కనపర్చు వారెందరో వుంటారు. కొన్ని అనుభవాలు యితరులకు స్ఫూర్తి నిస్తాయి. వారు ప్రేమించే విధానము నేర్చుకొని అనుకరించి మంచి విశ్వాసులగుట గమనిస్తాము.

ఒకరోజు అమెరికా దేశంలో ఒక సంఘటన జరిగింది. ఒక హొటలు ప్రాంతంలో ఒక నిరుపేద వ్యక్తి లేవలేని స్థితిలో కూలబడియుండి చింతాక్రాంతుడై యుండగా ఒక ధనవంతురాలైన స్త్రీ అతనిని గమనించి చూచింది. చాలా ప్రేమతో

సమీపించి పలుకరించింది. "బాగున్నారా?" అని పిలువగానే ఆశ్చర్యంగా తలఎత్తి చూచాడు. ఆమెను చూడగానే, అరె ఎంతో గొప్పస్థితిలో నుండి ఏనాడూ ఆకలి తెలియని ఒక ధనవంతురాలు నన్ను పలుకరించుట నిజమేనా? అని చాలా ఆశ్చర్యపడ్డాడు.

ఆమెకు పెద్దయిల్లు, ఆస్తి ఉండి వుంటుందని ఆమెను చూస్తేనే అర్థం కాగలదు. అట్టివారు పేదవారినెన్నడూ పట్టించుకోరు. గర్వంతో మాట్లాడి హీనంగా చూచుట అనుభవంలో చూచాడు. ఎప్పటివలె గొప్పవారు ఎగతాళి చేసేవారిగా నుంటారులె అని తలంచి అతనిని ఖించ పర్చుటకే పలుకరించిందని తలంచి, వెంటనే "అమ్మా, నాతో నీకేమి పని? నన్ను వదిలెయ్యి" అన్నాడు. ఆమె మరింత ప్రేమ ఆప్యాయతలతో అతనిని సమీపించింది. ఆమె మరింత సన్నిహితంగా చేరి భుజంపై చేయి నుంచి ఆప్యాయంగా స్పర్శించగా, "అమ్మా, నన్ను ఎందుకిలా వెంబడిస్తున్నావు? నన్ను వదిలి వెళ్ళమని అడిగాను కదా తల్లీ అని విసుగ్గా చెప్పాడు. వీరిద్దరి సంభాషణలను గమనించిన ఒక పోలీసు ఆఫీసరు వీరిని సమీపించాడు. "అమ్మగారూ, ఈ వ్యక్తి మిమ్ములను విసిగిస్తున్నాడా? నేనేమయినా సహాయ పడగలనా? అని ప్రశ్నించాడు".

"అరె, నాకేమీ శ్రమలేదండి. ఈ వ్యక్తి చాలా అసహాయస్థితిలో నున్నాడు. నాకు చాలా జాలి కల్గింది. చాల ఆకలితో పేదస్థితిలో నున్నాడు. ఏ రీతిగానైనా నేను నా సహాయాన్ని అందించాలని వేచియున్నానని తెల్పింది.

ఒకవేళ మీరు చేయినందిస్తే యిద్దరము ఈ పేద వ్యక్తికి ఆసరానిచ్చి లేపి లోనికి ప్రవేశపెట్టి తినుటకు ఆహారమిప్పించాలని నా తీవ్ర ప్రయత్నమని తెల్పింది. "అమ్మా, నాకీవ్యక్తి చాలాకాలంగా తెలుసును. చాలా దీనస్థితిలో కొంతకాలంగా యిదే ప్రాంతంలో వుంటున్నాడు. యితనితో మీకేమి పని? అని ప్రశ్నించాడు.

ఆస్త్రీ ఆఫీసరుతో "అయ్యా మనకు సమీపంలో నున్న హెూటలులో భోజనము యిప్పించి, ఈ భయంకర చలిలో నా స్వెటరు నిచ్చి చలినుండి అతనిని కాపాడాలని ఆశిస్తున్నాను." అని తెల్పింది. "అమ్మా మీకిక వేరే పనులేమీ లేవా? ఎందరో పేదవారుంటారు యీ రీతిగా సహాయం చేయుటలో మీకు ఏమి లభిస్తుంది? వ్యర్థమైన పనులు ఎందుకు తలపెడ్తున్నారు? మీ దారిన మీరు వెళ్ళవచ్చు కదా!" అని నిరుత్సాహ పర్చాడు. అంతలో ఆ పేద వ్యక్తి" అయ్యా, నాకు అక్కడకు వెళ్ళాలని లేదండి అనగా ఆస్త్రీ ఆఫీసరుగారిని ప్రాధేయపడి సహాయము కోరి బలవంతం చేయగా యిద్దరూ

కలిసి ఆ బలహీన పేదవ్యక్తిని ఎత్తుకు తీసుకొని వెళ్ళసాగారు.

ఆ పేద వ్యక్తి వెంటనే దు:ఖంతో అరుస్తూ, ఆఫీసరుగారూ, నేనేమీ అపరాధం చేయలేదండి నన్నెందుకు బలవంతంగా మోసుకొని తీసుకొని వెళ్తున్నారు? అని ప్రశ్నించాడు. యీ మంచి అవకాశాన్ని వదులుకోవద్దు. నీ పట్ల ప్రత్యేక దయ, ప్రేమ కనపరుస్తూ నీకు ఆహార మందించాలనే ప్రయత్నం చేస్తుంది అని ఆఫీసరు తెల్పాడు.

సరిగ్గా ఉదయము అల్పాహారము దించే సమయము ముగిసింది. మధ్యాహ్నాము లంచ్ అందించే సమయమాసన్నమయింది. అప్పటికి ఎవరూ జనాల ఒత్తిడి లేదు. హెూటలంతా ఖాళీగా ఉండి తర్వాత అరగంటలో జనాలు ఆహారం కోసం ప్రవేశించగలరని గ్రహించారు. ఆ గొప్పగా నున్న స్త్రీ, ఆ పేదవానిని తన ప్రక్కనె కుర్చీలో కూర్చొన బెట్టింది. ఆఫీసరు గారు సమీపంగా కూర్చున్నారు.

ఆ హెూటలు యజమాని వీరిని సమీపించి, పోలీసు వారెందుకున్నారు? ఏదైనా సమస్య వుందా? అని ప్రశ్నించి ఈస్త్రీ, ఒక పేదవాడిని వెంట బెట్టుకొని తిరుగుచున్నదేమి? మతిలేదా? వేరే పని లేదా? చాల్లెండి యింత ఖరీదైన శుభ్రమైన హెూటలులో ఈ మురికిగా నున్న అడుక్కునే పేదవారికి ప్రవేశము మా స్టేటస్‌కు చెడ్డపేరు వస్తుంది. మా పరపతి దెబ్బతింటుందని కోపంతో అరిచాడు. ఆ మాటలు విన్న పేదవాడు "అమ్మా, నేను మీతో చెప్పుచూ వచ్చాను, నాతో మీకేమి పని? నాజోలు తీయవద్దు, నన్ను వదిలిపెట్టండని తెల్పాను కదా! మీకీ యిబ్బంది కల్గుతుందని తలంచి నేను రానని తెల్పాను. యిప్పటికైనా నన్ను బయటకు పోనియ్యండి. మీ పని మీరు చక్కగా చూచుకో తల్లీ అని దీనంగా తెల్పాడు. అంతేకాదు నా వల్ల మీకెవరికీ యిబ్బంది కలుగరాదు అన్నాడు.

ఆస్త్రీ ఆ హెూటలు యజమానితో "అయ్యా ఎడ్డీ మరియు ఆమె అనుచరులు నిర్వహించే పెద్ద బ్యాంకు వివరాలు మీకు తెలుసునా? ఈ వీధి చివర్లోనె ఉంటుంది. ఆ ఆఫీసు స్టాఫ్ అందరికీ ప్రతి శుక్రవారం సాయంత్రం అందరికీ భోజనము యీ హెూటలు నుండి తెప్పించుట పరిపాటి. ఎంతో ఖర్చు వ్యయము చేసే సొమ్ము గూర్చి మీకు తెలుసు. ఆ బ్యాంకు యజమాని ఎడ్డీని నేనేనండి. ఆఫీసరుగా నేను దయతో ఒక పేదవాడికి భోజనము యిస్తుంటే ఆటంకపర్చుచున్నారు. ఈ పని నా యిష్టతతో చేస్తున్నాను. "పోలీస్ ఆఫీసరుగారూ, మీరు నాకు సహకరించినందులకు కృతజ్ఞతగా నా ఆతిథ్యాన్ని స్వీకరించండి. కాఫీ కావాలా? భోం చేస్తారా? అని మర్యాదతో అడిగింది.

“అమ్మా, నేను ఆఫీసు పనిలోనె వున్నాను. నాకు చాలా పనులున్నాయి. సెలవియ్యండి అన్నాడు. కాఫీ త్రాగుతానులెండిఅన్నాడు. ఆ తర్వాత ఆ గొప్ప స్త్రీ పేదవాడిని తేరి చూస్తూ “నన్ను ఎప్పుడైనా చూచావా?” అని ప్రశ్నించింది. అమ్మా, నేను మిమ్ములను చూచిన అనుభవం ఉంది. అన్నాడు. పోలీసు ఆఫీసరు వినుచుండగా బ్యాంకు అధికారి ఎడ్డీ మాట్లాడసాగింది.

“అయ్యా, గతంలో నేను చాలా ఆకలితో నున్న చలిరోజు జరిగిన సంఘటన. నేను విద్యాభ్యాసము ముగించిన ఆరంభ దినాల్లో ఉద్యోగము కోసం ఈ ప్రాంతము చేరాను. నేను నివసించిన యింటివారు అద్దె చెల్లించని నేరము వల్ల నన్ను యింటినుండి తరిమి వేసారు. నా దగ్గరున్న చిల్లరతో యిల్లు వదలి వీధిన పడ్డాను. ఆఖరి ప్రయత్నంగా ఆకలి తీర్చుకోనుటకీ హెూటలు చేరాను. యిదే ద్వారం గుండా లోపలికి ప్రవేశించి దీనంగా ఆకలితో నిలిచి ఆలోచిస్తూ వున్న నన్ను యీ వ్యక్తి జాక్ నన్ను ఆప్యాయంగా పలుకరించాడు. ఆదరణ నిచ్చే రీతిగా ఆహ్వానించి నాకేమి కావాలో అడిగాడు. అతను కౌంటరు వెనుక చిన్న పనివానిగా నుండేవాడు.

అయ్యా, నా దగ్గర చిల్లరమాత్రమే ఉంది. నాకు ఆకలిగా ఉంది. నేను ఏదైనా పనిచేస్తా తినడానికి తగినంత ఆహారము యివ్వగలరా? అని అడిగాను. “అమ్మా, యీ రీతిగా సహాయ పడుటకు రూల్స్ లేవమ్మా కానీ నీవు ఆకలితో నున్నావు చాలా జాలివేస్తుంది. నీకు తినడానికి నా వద్దనున్న పెద్దరొట్టె, మాంసము వేపుడు యిస్తున్నాను. తినుతల్లీ అని ప్రేమతో అందించాడు.

దగ్గరలోనున్న బల్లపై కూర్చోమని దగ్గరుండి కూర్చుని తృప్తిగా తినేవరకు నా దగ్గరనె ఉండి సపర్యలు చేసాడు. నేను అనామకురాల్ని, దీన స్థితిలో నుండగా, ఆ వ్యక్తి ఎంతో ప్రేమ జాలి చూపించుట నేనెన్నడూ మరువలేను. నాకు చూపిన దయకు హెూటలు అధికారులు జాక్‌ను నిందించి బాధించగలరని చాలా భయపడ్డాను. కానీ ఏ నింద కూడా రానీయక నా కొరకు ఖర్చయిన సొమ్ము బిల్లు రూపంగా తన స్వంత డబ్బిచ్చి బిల్లు కట్టేసాడు.

జాక్, వివరాలన్నీ విన్న తర్వాత ఆ రోజు నా భోజనం అందుకున్న యువతివి నీవేనా? అందుకే, నిన్ను చూచిన జ్ఞాపకం నాకు గర్తు వచ్చింది సుమా అన్నాడు. ఆరోజు హెూటలు నుండి వచ్చాక ఆరోజు సాయంత్రమే నాకు దేవుని మహాకృపవల్ల ప్రార్థనకు ఫలితంగా ఉద్యోగము లభించింది. చిన్న వ్యాపారము ఆరంభించాను.

నమ్మకంగా చేస్తున్న పనిని దీవించిన ప్రభువు ఆశీస్సులతో నా వ్యాపారం అభివృద్ధి కాసాగింది. పేదవారికి ఉద్యోగాలిచ్చి పేదలకు ఉచితంగా ఆహారమందించుటలో ఆనందము సంతృప్తిని పొందుచున్నాను. యిదిగో జాక్ నా విజిటింగ్ కార్డు తీసుకో. జాక్ నీవు నా ఆఫీసుకు వచ్చి నా ఆఫీసు మేనేజరును కలిసికో. నీకు ఏ అవసరము వచ్చినను నేను సిద్ధంగా ఉండి నీ అవసరాలన్నీ చూచుకోగలము. నీకు కొంత సొమ్ము అడ్వాన్సుగా తీసుకో. బట్టలు భోజనము నీకు అందించాలని మేనేజరుకు నీ బాధ్యత అప్పగించాను. నీవు చేయగల్గిన పని కూడా నీకు యిప్పించగలడు. నా ద్వారాలు నీకు తెరిచే వుంటాయి. ఇక నీవెన్నడూ ఇబ్బంది పడి ఆహారము లేకుండా ఆకలితో ఉండరాదు అని చెప్పగా జాక్ చాలా ఆనందించి నిండు హృదయంతో కృతజ్ఞతలు తెల్పాడు.

జాక్ కళ్ళు అవిరామంగా వర్షించాయి. కన్నీళ్ళతో ఆమెకు కృతజ్ఞత తెల్పాడు. “జాక్, నీవు నాకు కృతజ్ఞత చూపనవసరము లేదు. మనమంతా మనల్ని ప్రేమతో కనిపెట్టి చూస్తున్న దేవునికి కృతజ్ఞత తెల్పాలి. ఆయన దయ ఎల్లప్పుడూ మనపట్ల ఉంటుంది. ఆయన యిచ్చిన అవకాశం బట్టి మనము తిరిగి కలిసాము. పోలీసు అధికారి యీ వివరాన్ని విని చాలా ఆనందించాడు.

దేవున్ని ప్రేమిస్తే దయగల స్వభావముంటుందా? అని ఆశ్చర్య పడ్డాడు.

ప్రసంగి 11:1 “ నీ ఆహారము నీళ్ళ మీద వేయుము. చాలా దినములైన తరువాత అది నీకు కనబడును.ఆయన నామములో గిన్నెడు చల్లని నీరు యిస్తే దానిప్రతిఫలము నిష్ఫలము కాదు. ఎన్నో గంభీర సత్యాలు వాగ్దానాలు క్రీస్తు బైబీలులో మన కొరకు దాచియుంచారు. ధనవంతురాలైన స్త్రీలో పేదలను ప్రేమించగల మంచి మనస్సు దాగియుండుట దేవుడు కనిపెట్టి చూచుట వలన గొప్ప అధికారిని చేసి దీవించి పేదలపై ప్రేమను పెట్టిన దేవుని హృదయము ఆకాశమంత ఎత్తైనది సముద్రమంత లోతైన వింత ప్రేమను నీవు నేను గుర్తించి దయగలవారమై జీవించుటకు సంసిద్ధమగుటకు దేవుడే దీవించుగాక ఆమెన్.

# 5. అభాగ్యులనాదరించే దేవుడు



ఒకరైతు చిన్న పెంపుడు జంతువులను పెంచేవాడు. ఒకసారి తనకు నాలుగు కుక్కపిల్లలను పెద్ద కుక్క ద్వారా పొందాడు. వాటిని మంచి ధరకు అమ్మాలని ప్రయత్నించాడు. అవి బొచ్చు కల్గి చాలా ముద్దుగానున్నాయి. అమ్మకానికి పప్పీలు నాలుగున్నాయని బోర్డు పెట్టాడు. అతని యింటి ముందున్న తోటచివర పెట్టిన బోర్డుచూచి ఒక చిన్న బాలుడు చేరి ఆ రైతు ప్యాంటు పట్టుకొని లాగి అడిగాడు.

“అయ్యా, మీ వద్దనున్న చిన్న పప్పీని కొంటాను నా కిస్తారా? దాని ఖరీదెంత? అని అడిగాడు. యీ పప్పీలు మంచి తల్లి తండ్రులకు పుట్టిన జాతి కుక్కలు గనుక చాలా ఖరీదు గలవని తెల్పాడు. వెంటనే ఆ బాలుడు తల వంచేసాడు. ఎందుకంటే ఆ బాలుని వద్ద ఎక్కువ సొమ్ములేదు. అతని జేబులో నున్న 39 సెంట్లు లెక్క పెట్టి తీసి వుంచాడు. ఆ రైతు ఈలవేసి లోపలనున్న వ్యక్తిని పిలిచాడు. నాలుగు పప్పీలు వరుసగా రైతున్న ఫెన్సును చేరాయి. వాటిలో ఒక పప్పీ విభిన్నంగా నున్నదని చూచాడు.

ఒక కాలు మిగిలిన కాళ్ళకన్నా చాలా చిన్నదిగా నున్నందున కొంచెము కుంటుకుంటూ వారిని చేరింది. బాబూ, యీ చిన్న పప్పీ అన్నిటివలె నీతో పరుగెత్తి ఆడుకోలేదు. అది నీకు పనికి రాదని తెల్పాడు.

ఆ బాలుడు వెంటనే తన కాళ్ళలో ఒక కాలును ప్యాంటులోనుండి చూపించాడు. అతనికి ఒకకాలుకు స్టీలురాడ్లు వుంచబడి ప్రత్యేకముగా తయారు చేసిన బూట్ల మధ్యనుండగా చూపించాడు. అయ్యా, నేనుకూడా అందరివలె పరుగెత్తలేను. నా కాలు కూడా సరిలేదు చూడండి అని చెప్పి చూపించాడు.

ఆ రైతునకు జాలికల్గింది. కంటిలో నీరు నిండగా ఆ కుంటి పప్పీని చేతిలో నుంచుకున్నాడు. ఎంతో జాగ్రత్తగా ఆ పప్పీని కుంటివాడైన బాబున కప్పగించాడు.

అయ్యా, దీని ఖరీదెంత ఉంటుందండీ అని అడిగాడు.

బాబూ ప్రేమకు ఖరీదు లేదని తెలికో. యీ ప్రపంచంలో విలువైన ప్రేమను గుర్తించి గ్రహించే వ్యక్తులు చాలా అదనంగా కావాలి.

అని తెల్పి ఉచితంగా ఆ పప్పీని యిచ్చి ఆ బాబును ఆనందపర్చాడు. ఉచిత బహుమతులనిచ్చి ఆనందపర్చుట కూడా ప్రేమకు గుర్తులని గుర్తించాలి.

విశ్వాసము, దైవికశక్తి ప్రేమ అందరి హృదయాంతరంగాల్లో ప్రవహించాలి. దేవుని ప్రేమ చూపిస్తూ కొన్ని అనుభవాల గూర్చి సాక్ష్యమిచ్చినపుడు ఆశీర్వాద కరంగా మారగలము.

ఆధ్యాత్మిక యాత్రలో దేవుని ప్రేమ మనహృదయాల్లో పనిచేసినట్లు ఏదీ పనిచేయదు. దేవుని ప్రేమతో జీవించే వారి హృదయాల్లో దాతృత్వం దయ జ్ఞానము అవగాహన శాంతి సదా నిలుస్తాయి. అట్టి కృప మీకు నాకు దేవుడు నిండుగా అందించుగాక. ఆమెన్.

# 6. 503 నంబరు ఆస్పత్రి గదిలో జరిగిన అద్భుతం.



మార్కు 16:17 "నమ్మిన వారి యెడల ఈ సూచక క్రియలు కనబడును. నానామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు. మరణకరమైన దేది త్రాగినను అది వారికి హానిచేయదు. రోగులమీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత పొందెదరు".

ప్రభువును నమ్మిన అనుచరులు క్రీస్తువలె అద్భుతములు చేయాలని నిర్దేశించారు. గొప్ప విశ్వాసంతో దేవుని నమ్మి సాహసంతో ప్రార్థించి గొప్ప కార్యాలు సాధించిన భక్తుల అనుభవాలు నమ్మాలి ఆచరించాలి.

రీడర్స్ డయాజస్ట్‌లో ఒక అద్భుత సంఘటన గూర్చి వివరించారు. అమెరికాలో ఒక ప్రాంతంలో సాయంత్ర సమయంలో చర్చి నిర్వహించగా అనేకులు పాల్గొన్నారు. పాస్టరుగారు సంఘస్తులందరినీ ఒక్కసారిగా కలయజూచాడు. తన వేదిక కెదురుగా కూర్చున్న ఒక కుటుంబము కన్పించింది. ఒక దీనురాలైన స్త్రీ తన బిడ్డలతో ఎదురుగా కూర్చుని ఉంది. నిజానికి ఆస్త్రీభర్త చాలా భయంకర స్థితిలో చావుకు దగ్గరయి కోమాలోనున్నాడు.

అంత బాధకరమైన స్థితిలో కూడా వారు చర్చికి రావడంలో దేవుని ఆరాధించు క్రమాన్ని చూస్తూ ఎంతో ఆనందించినను, హృదయము బాధతో ద్రవించింది. క్రీస్తు ఆకలితోనున్న జనసమూహాన్ని చూస్తూ కొండమీద ప్రసంగసమయంలో వారి

హృదయము ప్రేమ జాలితో కదిలిపోయింది. ఈ రోజుల్లో పాస్టర్లు మంచి గొర్రెల కాపరివలె అతిసున్నితమైన ప్రేమతో ఆదరించి వారి అవసరతలు కనిపెట్టేవారిగా నుండాలి.

1 కొరింధీ 4:15 "క్రీస్తునందు మీకు ఉపదేశకులు పదివేలమంది యున్నను తండ్రులు అనేకులు లేరు. భక్తిగల భారముపెట్టి ప్రార్థించు కాపరులు విజ్ఞాపనా పరులై ప్రార్థిస్తే నీతిమంతుల ప్రార్ధన బహుబలము కలదిగా నుండి రోగులను స్వస్థపర్చునను అద్భుత జవాబులు లభించుట గమనించగలము. అట్టి కాపరుల ప్రార్ధన సూటిగా క్రీస్తు కృపాసనాన్ని తాకుతుంది. ఆయన హృదయము స్పందించి తక్షణ జవాబులిస్తుంది.

ఇతర విజ్ఞాపన కర్తల ప్రార్థనకును భక్తిగల పాస్టర్ల ప్రార్ధనకు చాలా వ్యత్యాసముంటుంది. ఆ సంఘ కాపరి మొదటి ప్రసంగము ఆరంభించలేదు. "ప్రియు లారా, మనమధ్య బాధలోనున్న కుటుంబ యజమాని నేడు కోమాలోనే ఉన్నారు. కొన్ని నెలల నుండి ఏ మార్పులేదు. ఆ కుటుంబము చాలా దీనస్థితిలో భారంతో వున్నారు. ముందుగా ఆయన స్వస్థతకై ప్రత్యేక ప్రార్ధన చేసినపిదప నేను ప్రసంగాన్ని ఆరంభిచగలను అని తెల్పారు. "పాస్టరు గారు ఆకాశము వైపు చేతులుంచి, "దయగల ప్రభువా, మీరీక్షణములో ఆస్పత్రిలో పడకపై కోమాలోనున్న ఈ కుటుంబ యజమానిని నీ అద్భుత గాయాల ద్వారా స్వస్థత లభించులాగున తాకండి. ఈ క్షణమే మాతోకూడా ఆప్రాంతం రండి. మానసికంగా మేము ఆయన తలంపులతో అక్కడే ఉన్నాము.

ఈ కుటుంబము యజమానికి దూరమై తీవ్ర బాధతో నలిగిపోతున్నారు. వారి దు:ఖాన్ని దిగమ్రింగుకొని నీ దయకోరుచు నీ ఆలయములో ముందు సీటులో కూర్చుని నీవిచ్చు స్వస్థతకై వేచియున్నారు. దయామయుడా దయచూపి రక్షించు. స్వస్థపర్చు. యేసునామములో ప్రార్థిస్తున్నాను" అమెన్.

యాకోబు 5:11 "సహించిన వారిని ధన్యులనుకొనుచున్నాము కదా ! యోబు చరిత్ర ద్వారా సహనముతో ఎంతో జాలియు కనికరము గల వాడని తెలిసుకొనియున్నారు". పాస్టరు గారు చక్కని వాక్యాన్ని బోధించారు. ఆయన ప్రసంగాన్ని పూర్తిచేసిన వెంటనే ఆయనకొక ఫోనుకాల్ వచ్చింది. ఆఫోను చేసిన వ్యక్తి ఎవరో పాస్టరు గారికి తెలియదు. అయ్యా పాస్టరుగారూ, ఇది రూము నెంబరు 503 నుండి మాట్లాడుచున్నానండీ. ఫలానా ఆస్పత్రిలో ఫలానా వార్డులో కోమాలోనున్న రోగిని గూర్చి తెల్పుచున్నానండీ అన్నాడు.

“అయ్యా, 503లో నున్నా కోమాలోవ్యక్తి క్షేమమేనా? బ్రతికే ఉన్నారా? లేదా ఏదైనా దు:ఖవార్త తెల్పుటకు సిద్ధంగా ఉన్నారా? తెలుపండి అని తిరిగి ప్రశ్నించాడు.

అయ్యా, మీరు అడిగిన కోమాలోనున్న వ్యక్తి చాలా ఆశ్చర్యంగా 503వ గదిలో బెడ్‌మీద ప్రశాంతంగా లేచి కూర్చున్నాడు. ఎన్నో నెలలనుండి కోమాలోనే వున్నారు. ఆయన మొదటిసారిగా నోరుతెరచి తన భార్య బిడ్డలెట్లున్నారని ప్రశ్నించారండీ, ఆస్పటల్ స్టాప్ అందరమూ చాలా ఆశ్చర్యంతో నున్నామని తెల్పారు. భార్యాబిడ్డలు నేడు మీ చర్చి ఆరాధనలో నున్నారని తెలిసికొని పాస్టరుగానున్న మీకీవార్త తెలుపుటకు సంతోషించుచున్నాము అని తెల్పారు.

పాస్టరుగారు కూడా ఆశ్చర్యంతో ప్రశ్నించారు “అయ్యా, సరిగ్గా ఏ సమయానికి ఆయన లేచి కూర్చున్నారో చెప్పగలరా? సరిగ్గా పాస్టరుగారు “ప్రభువా దయచేసి యింట ి యజమానికి స్వస్థతనీయండి అని ప్రార్థించిన వేళలో అందించారని తెలిసికొన్నారు. కేవలము దైవభీతితో నమ్మకమైన సేవచేస్తూ యితరుల క్షేమంకోరి ప్రార్థించే నీతిమంతుని ప్రార్థన బహుబలము గలదై యుండి సత్ఫలితాలనిస్తుందని సంఘమంతా గ్రహించారు. స్వస్థత లభించిన యజమాని కుటుంబము సంఘముతో కలిసి కన్నీటితో ప్రార్థించారు. చర్చి మొత్తము అర్థవంతమైన పాటపాడారు.

“కన్నీరు తుడుచును
కనికరించి కాపాడున్
కారు మేఘమువలె కష్టములు
వచ్చినను కనికరించి
నిన్ను కాపాడును. రమ్మనుచున్నాడు
నిన్ను ప్రభుయేసు ప్రేమతో తన కరములు చాచి
రమ్మనుచున్నాడు హల్లెలూయ.

# 7. నాణెము విలువ

## *(Valui of Coin)*



మత్తయి 21:22 "నా నామము పేరున మీరు ఏది అడిగినను పొందుకొందురని క్రీస్తు అభయమిచ్చారు"

చాలామంది క్రీస్తును నమ్మిన వారిలో యిబ్బందులు ఎదుర్కొనకుండా వుండరు. ఉద్యోగము లేని వారిగా నుండి శ్రమతో దు:ఖంతో నలిగిపోయేవారు కూడా ఉంటారు. ఒక యవ్వనస్తుడు పట్టభద్రుడైనను ఉద్యోగములో నుండే వాడు. జేబులో చిల్లర డబ్బులన్నీ ఖర్చయి పోయాయి. చివరకు అడుగున గమనించగా 10 డాలర్లు కనిపించాయి. ఏదైనా మంచి భోజనము కొని తినాలని ఆశించాడు. ఆ తర్వాత ఆత్మహత్య చేసికొని తన జీవితాన్ని ముగించాలని తలంచాడు. ఎవరినైనా అడుక్కొని వారినుండి పొంది జీవించడం చాలా సిగ్గుగా భావించాడు. వెంటనే హొటలు చేరి భోజనము కొనుక్కోడానికి సిద్ధమయినప్పుడు అతనికి ఎదురుగా ఒక పేద వృద్ధుడు కన్పించాడు. అతనితో యిద్దరు పిల్లలున్నారు. ఒక వారం నుండి ఆకలితో అలమటిస్తునట్లున్నారు. వారు ఆ యువకుని చూచి ఏదైనా సహాయము లభిస్తుందో లేదోనని చాలా ఆశతో ఎదురు చూచారు. ఎదురుగా నున్న వృద్ధుడికి కేవలము ఎముకల గూడుగా నున్న శరీరముంది. అతి బలహీన దశలో నున్నాడు. కళ్లల్లో ఆకలి కొట్టొచ్చిన్నట్లుండగా జాలి కల్గింది.

వెంటనే తన వద్దనున్న 10 డాలర్లు ఖర్చుచేసి వృద్ధునికి తనవద్ద నున్న యిద్దరు పిల్లలకు భోజనము పెట్టించాడు. వారికి చాల ఆనందం కల్గింది. గబగబా వారు భోజనము కొనుక్కొని తృప్తిగా తిన్న తర్వాత ఆ యువకుని సమీపించి "బాబూ నీవు చాల దయగలవాడవు. దేవుడు నిన్ను దీవించు గాక అని ప్రార్థించి వారివద్ద నున్న పాతకాలము నాటి నాణెమును యిచ్చి నీకు ఉపయోగపడుతుంది ఉంచుకో అని చెప్పి వెళ్ళిపోయారు. ఇప్పుడా యవ్వనస్తుని వద్ద డబ్బులేదు, ఉద్యోగము దొరికే అవకాశాలు లేవు ఆకలిగా ఉంది ఇక తీరిగ్గా ఒక వంతెన చేరాడు. చనిపోవుటకు ముందుగా తలవాల్చి నిద్రపోవాలని నడుము వాల్చే సరికి సమీపంలో ఒక దిన పత్రిక కన్పించింది. ఆ పత్రికలో ప్రకటన అతనిని ఆకర్షించింది. ఆ ప్రకటన చాలా వింతగా తోచింది.

ఎవరి వద్దనైన పాత నాణెములున్నచో పారితోషికము లభిస్తుంది. వారీ నంబరునకు ఫోను చేసి సంప్రదించండి లేదా యీ క్రింది అడ్రస్‌కు చేరి సంప్రదించండి". వెంటనే వృద్దుడిచ్చిన నాణెము గురించి జ్ఞాపకము వచ్చింది. ప్రయత్నం చేస్తే మంచిదని తోచింది. అడ్రసు వివరంగా ఉన్నందున నడిచి ఓర్పుతో గమ్యం చేరాడు. వెంటనే నాణెము తీసి చూపించాడు. అది చూచిన వెంటనే ఆ షాపులో నున్న వ్యక్తి ఆశ్చర్యంతో ఆనందంతో అరిచాడు.

అతని వద్ద పెద్ద ఫైలులోని వివిధ కాలాలలో వివిధ నాణాల పటాలు దానికి సంబంధించిన విలువ వివరాలు వ్రాసి వున్నాయి. తన వద్దనున్న నాణెమున్న పేజీ తీసిచూడగా ఆ నాణెము అసలు విలువ 3మిలియన్ల డాలర్లని తెలిపాడు. కొన్ని లక్షల విలువ గలది. ఒక్క గంటలో చెక్కు రూపంలో సొమ్ము అందించాడు. అవాక్కయిన యువకుడు ఆనందంతో గంతులు వేసాడు. వెంటనే పేదవృద్ధుడు ఏ ప్రాంతంలో కన్పించాడో ఆ ప్రాంతం చేరుటకు పరిగెత్తి వెళ్ళాడు. ఆ ప్రాంతమంతా వెదికాడు. ఎటుచూచినా వృద్దుడు కన్పించలేదు. అతను భోజనము కొన్న హెూటలులో వెదికాడు. హెూటలు యజమానిని సంప్రదించాడు. అరగంట క్రితము నాతో నున్న వృద్దుడిన చూడలేదా? అని అడుగగా నీకీచీటీ యివ్వమని యిచ్చాడు అని అందించాడు. చిన్న కాగితములో వ్రాసిన మాటలు చాలా ఆశ్చర్యం కల్గించాయి.

"బాబూ, నీకున్న సొమ్మంతా నాకిచ్చేసావు. దాని బదులుగా నీవు బహుమతిని పొందావు దేవుని దీవెన యిదే" క్రింద నున్న సంతకం చూచి మరి ఎక్కువ ఆశ్చర్యం కల్గించగా చేతులెత్తి దేవుని స్తుతించాడు. "ఇట్లు సర్వశక్తుడగు దేవుడు" నిజముగా దేవుని నమ్మిన వారికి ఎల్లప్పుడూ తోడుగా నుంటాడు. బీదలను కటాక్షించువాడు దేవునికి అప్పిచ్చువాడని సామెతలలో వ్రాయబడి వుంది.

1రాజులు 17:10-18 ఏలియా కాకులచే ఆశ్చర్యముగా పోషింపబడుట గమనిస్తాము

మత్తయి 11:28లో ప్రయాస పడి భారము మోయువారలారా నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి నిస్తాననే వాక్యము నమ్మదగినది. ఆపత్కాలములో మనము నమ్ముకొనదగిన సహాయకుడు ఆయనయే. యవ్వనస్తుని జీవితంలో సంభవించిన అద్భుతము అవసరమైన విశ్వాసులపట్ల ప్రభువు చేయగలడని నమ్ముచున్నావా? అట్టి విశ్వాసిగా నుండుటకు ప్రార్థించు.

# 8. నీవు ఒంటరిగా లేవు

## *(You are not alone)*




కీర్తనలు 91:1 " మహోన్నతుని చాటున నివసించువాడు సర్వశక్తుని నీడను విశ్రమించును."

రెక్కల క్రింద ఆశ్రయమిచ్చి రెక్కలతో కప్పు దేవుడు తనను నమ్మిన వారిపట్ల ప్రత్యేక భద్రత నిస్తాడు. ఎందరో జీవితాల్లో ఎన్నో విధాల అనుభవాలు దాగియుంటాయి.

డయానా, లిజి మంచి స్నేహితులు. వారు మరొక స్నేహితురాలైన సుజి యింటికి వెళ్ళి ఆనందంగా పార్టీలో పాల్గొని ఆలస్యంగా యిల్లు చేరాలని త్వరపడసాగారు. వారి యిండ్లు మరీ దూరంలో లేవు. మూడు బ్లాకులు దాటితే చేరు దూరముగా ఉంది.

సుపరిచితమైన ప్రాంతమయినా దగ్గర త్రోవలో వెళ్ళాలని త్వరపడి నడిచి డయానా ఒంటరిగా బయలు దేరింది. ఆమె చాలా మంచి భక్తిగల యువతి. ప్రతి అవసరములో ప్రార్థించుట అలవాటు చేసుకొన్నది.

ప్రభూ, చీకటిలో నడుస్తున్నాను ఏ ప్రమాదమూ రాకుండా నన్ను సంరక్షించండి. ఇమ్మాను యేలుగా నాతో నుండండి అని ప్రార్థించి చక చకా నడుస్తున్నప్పుడు ఆమె వెనుకగా ఎవరో వెంబడిస్తున్నట్లుగా గమనించింది.

రెండవ సారి ప్రార్థించింది. గతంలో సండే స్కూలులో నేర్చుకున్న 23వ కీర్తన 91వ కీర్తన కంఠతగా జ్ఞాపకం చేసుకొన్నది. కృపా క్షేమాలు నావెంట వస్తున్నప్పుడు ఎవరు నా వెనుక నున్ననూ భయపడకూడదని ధైర్యం తెచ్చుకున్నది. ఆక్షణం దేవుని సన్నిధి తనతో నున్నదనే భావంతో బహు ధైర్యముగా నిలచింది. దేవుని ఆరాధించుట మంచిదని పరలోక ప్రార్థన పదేపదే మననము చేసుకొని నడక హెచ్చించి యిల్లు చేరిపోయి దేవుని స్తుతించింది.

ఉదయాన్నే లేచి దేవుని ప్రార్థించి వాక్యం చదువుకుంటున్నప్పుడు యెషయా 41వఅధ్యాయములో నీ కుడిచేయి పట్టుకుని నడిపిస్తాను. భయపడకు అనే అభయవాక్యాలు లభించగా స్తుతిస్తూనే ఉంది. అక్కడనే వార్తాపత్రిక పడియుండగా కనపడిన వార్తను చదివి అవాక్కయింది. అదే రోడ్డు, రాత్రి తాను ప్రయాణం చేసి చేరిన

ప్రాంతంలో ఒక యువతిని మానభంగం చేసి పారిపోయిన వార్త చదివింది. సరిగ్గా తన స్థానంలో ఆ అమ్మాయి బలి అయిందని గ్రహించింది. తానెలా తప్పించబడిందోనని అద్భుతమని నమ్మింది. తనను వెంటాడిన వారే ఆ అమ్మాయిని అత్యాచారానికి గురి చేసి యుంటారని గ్రహించింది.

వెంటనే ఆమె పోలీస్ స్టేషన్ చేరి, రాత్రి తాను కూడా అదే దారిలో వచ్చినపుడు కొందరు దౌడీలు వెంబడించారనియు, వారిని తప్పక గుర్తు పట్టగలనని స్పష్టంగా చెప్పింది. ఆమె పట్టుబడిన రౌడీలను వరుసగా నిలబెట్టగా యిద్దరిని గుర్తుపట్టింది. వారు తమ తప్పును ఒప్పుకున్నారు.

పోలీసు ఆఫీసరు ఆమెకు కృతజ్ఞత తెల్పగా డయానా పట్టుబడిన వారిని ప్రశ్నించుటకు అనుమతి అడిగింది. వారిని ప్రశ్నిస్తూ "నన్ను కూడా వెంబడించారు గాని ఏమీ హానిచేయలేదు ఎందుకని?

"అమ్మా, నీవు ఒంటరిగా లేవు నీవు నడుస్తుండగా నీప్రక్క యిద్దరు బలమైన వ్యక్తులు నీకు అండగా నుండుట చూచామన్నారు. ఆమె చాలా ఆశ్చర్యపడింది. నిజముగా ఆమె ప్రార్థించిన రీతిగా కృపాక్షేమాలు వెంటవచ్చును అన్న మాట ప్రకారము యిద్దరు కాపలాగా నిలిచారు. ఆయన యందు భయభక్తులు గలవారి చుట్టూ దేవదూతల కాజ్ఞాపించి వారిని రక్షించు సమర్ధుడు దేవుడే.

శ్రమలో మొఱ్ఱపెట్టగా ఉత్తరమిచ్చు దేవుడు నమ్మదగిన వాడు మనకున్నాడు. యెహోవా దేవుడు గలవారు ధన్యులు నీకా ధన్యత కావాలా? దేవుని ఆశ్రయించు నేస్తమా !. మరొక సందర్భములో ప్రార్ధనలకు జవాబుందనే సందర్భము ఏదనగా ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటీష్ సైనికుడు ప్రత్యేక అడవి ప్రాంతంలో పాకుతూ గుడారము చేరుట అదికారులు చూచారు. అడవి ప్రాంతాలకు వెళ్ళుట సైనికులకు నిషిద్ధము. ఆ సైనికుడు విశ్వాసి గనుక ఏకాంత ప్రాంతంలో ప్రార్థించుటకు వెళ్ళేవాడు. అధికారి ఆ సైనికుని పిలిచి "అబద్ధాలు చెప్పుచూ ఆజ్ఞను ఉల్లంఘిస్తున్నావే నిజంగా ప్రార్థించుచున్నావని చెప్పుచున్నావు గనుక ఇప్పుడే, ఇక్కడే ప్రార్థించి చూపు అని తుపాకీ గురిపెట్టి బెదిరించాడు. వెంటనే హృదయం క్రుమ్మరిస్తూ కన్నీటితో ప్రార్థించసాగాడు. గంటల కొలదీ మోకరించి కన్నీటితో ప్రార్థించిన ప్రార్థనను గమనించిన ఆఫీసరు హృదయము ద్రవించింది.

నేను అపార్థము చేసికొన్నానని పశ్చాత్తాప పడి ఆ సైనికుని నమ్మి క్షమించి

నిజముగా నీవు ప్రార్ధనా వీరుడవయ్యా అని అభినందించాడు. ప్రార్థించేవారు ఎంత పట్టుదలగా ప్రార్థించగలరో గమనించి సిగ్గుపడి ప్రార్ధన చేయుట నేర్చుకున్నాడు. క్రైస్తవుడెన్నడు ఒంటరి వాడుకాడు. నిన్ను విడువను ఎడబాయను సదా కాలము మీతో వున్నానని అభయమిచ్చిన క్రీస్తు శక్తిని ఆశ్రయిస్తే సైనికుని వలె సాక్షిగా నుండగలరు. శిక్ష తప్పించు దేవుడు దానియేలు షద్రక్ మేషక్ అబెద్నెగోల జీవితాల్లో చివరి క్షణంలో రక్షించి అనేకులకు సాక్షిగా నిలిచిన రీతిగా ప్రతి వ్యక్తి శోధనలలో దేవుడే అండగా నుంటారని నమ్మి విశ్వాసములో సాగిపో. దేవుడు సదా తోడుండును గాక ఆమెన్.

# 9. ప్రార్ధనలకు జవాబుంది

## *(God answer Prayers)*



కీర్తన 91:1 "మహోన్నతుని చాటున నివసించువాడే సర్వశక్తుని నీడను విశ్రమించువాడు."

దేవుని అద్భుత భద్రత తనను నమ్మిన వారి పట్ల ఆశ్చర్య కార్యాలు చేయగలదు. నిజముగా మొఱ్ఱపెట్టు వారికి ఆయన అతి సమీపంగా నున్నారు. ప్రతి అవసరాన్ని ఆయన సమయంలో తీర్చు దేవుడు. ఒకసారి అమెరికాలో సంభవించిన దుర్ఘటన ప్రజల్ని భయాక్రాంతుల్ని చేసింది. శత్రుదాడికి గురైన అమాయక ప్రజల జీవితాలను బలిగొన్నది. ఆ నిజగాధలను ఎవ్వరూ మరువలేరు. 2001లో జరిగిన సంఘటన తర్వాత గడచిన రెండు సంవత్సరాల తర్వాత తన స్వీయ అనుభవాన్ని 2003వ సంవత్సరములో వివరించగా అందరూ ఆశ్చర్యముతో ఆనందించారు. వర్జీనియా ప్రాంతములో రాబర్ట్ మాత్యుగారి అనుభవ సాక్షము.

సాక్ష్యానుభవం:- సెప్టెంబరు 11, 2001 నాటికి కొన్ని వారాలలో నా భార్య గర్భవతిగా నుంది. అది మా ప్రధమ సంతానము. ఎన్నో ఊహలతో ఆనందంగా నిరీక్షించే రోజులు. నా భార్య తన సోదరి కాలిఫోర్నియాలో నుండగా ఆమెను చూడాలనే కోరిక కల్గింది. విమానాశ్రయంలో ప్రభుని ప్రార్థించింది. ఏ విధమైన ఆటంకాలు లేక సవ్యంగా గమ్యం చేరాలని ఆశించి ఆమెన్ అని ప్రార్ధన ముగించే సమయంలో మేము ప్రయాణించే కారు పెద్ద శబ్ధంతో ఆగిపోయింది. అకస్మాత్తుగా కారునుండి మంటలు వ్యాపించాయి. ఆ శబ్ధము చాలా భయానకంగా భీతిని కల్గించింది.

అది కారుటైరు పగిలిన శబ్ధముగా గ్రహించి కారు టైరును తిరిగి సమకూర్చే సమయము అధికమైనందున ఆమె ప్రయాణించు విమానమ దాటిపోయి ప్రయాణము ఆగిపోయింది. చేసేదేమీ తోచక వెనుతిరిగి మా యిల్లు చేరాము. నా తండ్రి న్యూయార్కులో నుండేవాడు. తరచూగా మా యోగక్షేమాలు అడిగేవారు. ఆ రోజు మేము ఎక్కవలసిన విమానము నంబరు అడిగి ఫోనులో మాట్లాడాడు. వెంటనే డాడీ, మేము ప్రయాణాన్ని మానుకున్నాము. కారు టైరు పాడయి విమానము ప్రయాణంచే సమయంలో అందుకోలేక పోయాము అని తెల్పాను. వెంటనె ప్రెయిస్ ద లార్డ్ అన్నాడు. ఎందుకని ప్రశ్నించగా ఈ రోజే రెండు విమానాలు ప్రమాదములో కూలిపోయాయి. గొప్ప ప్రమాదం తప్పింది. చాలా భయంకర ప్రమాదంలో చాలా మంది మరణించారని తెల్పారు. అవాక్కయ్యాము. మా నాన్న క్రీస్తును ఎరగని నామకార్ధ క్రైస్తవుడు గనుక మేము చాలా భారంతో ప్రార్ధించేవారము. మా నాన్న న్యూయార్క్‌లో నుండి ప్రమాదం జరిగిన ప్రాంతం చేరాడని తెలిసింది. ఆ విమాన ప్రమాదంలో మరణించిన వారిని సంరక్షించు డ్యూటీలో నుండగా మాకు ఫోను చేసి మాకు పుట్టబోవు బిడ్డ క్షేమం కోరుచూ మాట్లాడారు. దీవెనలు తెల్పారు. ఆ తర్వాత అనేకులను రక్షించే సమయంలో అకాల మరణము పొందారు. మేము చాలా దు:ఖపడ్డాము. కనీసము మా బిడ్డను చూడకుండగనే మరణించాడని బాధపడ్డాము.

నాకు బాబు పుట్టిన సంతోషం కన్నా మా నాన్న లేడన్న బాధ నన్ను చాలా బాధించింది. నా దేవుడు మంచివాడని నమ్మాను. నా బిడ్డను చూడకుండా ఎందుకు మరణించాడు? నా బిడ్డ తన తాతను చూడలేని దురదృష్టవంతుడయ్యాడా! మా నాన్న యీ లోకాన్ని విడిచేముందుగా కొంచెం సేపు మాట్లాడి వీడ్కోలు చెప్పలేక పోయానా? అని చాలా బాధపడేవాడిని. చాలా బెంగతో నలిగి పోయేవాడిని.

ఒకరోజు నా చిన్న కుటుంబము నేను నా భార్య క్రొత్తగా పుట్టిన బాబుతో మా యింట్లో నుండగా తలుపు తట్టిన శబ్ధం విన్పించింది. సాధారణంగా మా యింటికి ఎవరూ ఆ సమయంలో రారు. ఆశ్చర్యంతో తలుపు తీసాను. యిద్దరు వ్యక్తులు ఒక చిన్న బాబుతో కన్పించారు. నన్ను చూడగానే ఆప్యాయంగా పలుకరించారు. మీ నాన్న గారిపేరు జె.కె. మాథ్యూ గారేనా? అని ప్రశ్నించారు. మీ నాన్న గార్ని కలుసుకోగల భాగ్యం కల్గినందుకు చాలా ఆనందంగా ఉంది. కనీసము వారి కుమారుడైన మిమ్ములను చూచే భాగ్యం కల్గింది. రెండు సంవత్సరాల క్రితం నా భార్య వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ప్రమాదములో చిక్కుకున్నది. ఆ ప్రాంతంలో ఇనుప కడ్డీల మధ్య నలిగి పోయింది.

అసలే నిండు గర్భవతిగా నుంది. నా భార్యను గమనించిన మీ నాన్న అకస్మాత్తుగా చేరి ఆమెను ఆదుకొని చేయి పట్టుకొని లాగి ఆ తర్వాత ఆమెను మోస్తూ సురక్షిత ప్రాంతానికి చేర్చారంటూ ఆ మాటలు చెప్పి ఆ తర్వాత నా భార్య పండంటి బిడ్డను పోందింది. ఆమె బ్రతికిన పరిస్థితి మీ నాన్నగారి త్యాగము యొక్క ఫలితమే" అని చెప్పాడు.

నాకు చాలా దు:ఖం కల్గింది. నా తండ్రి తన జీవితాన్ని యితరులను బ్రతికించుటలో వినియోగించుట ఆహ్లాదాన్ని కల్గించింది. కన్నీటితో మాటరాని స్థితిలో నుండగా "అయ్యా, నా భార్య క్రీస్తును నమ్మిన గొప్ప విశ్వాసి గనుక నా భార్యను రక్షించే సమయంలో మీ నాన్న గార్ని ఒక ప్రశ్న కదిలించిందట.

"అయ్యా, మీరు మరణించే స్థితి కల్గినచో ఆక్షణము నిత్యత్వంలో చేరగలరా? క్రీస్తు మనకొరకై ప్రాణం పెట్టారు. ఆయనను నమ్మిన వారికి ఉచితంగా పరలోకాన్ని అందించారు. దానికి మీరు నేను వారసులం కావాలి నేనిప్పుడు మరణించిననూ నా ప్రభువు దగ్గర ఉంటానన్న స్థిర నిశ్చయం నా కుంది. అది మీకు కలదా? ఆ మాట ఆయనను దు:ఖంతో తల వంచే స్థితికి చేర్చింది.

"అమ్మా, నా కుమారుడు నీవు చెప్పిన మాటల్ని పదేపదే చెప్పి క్రీస్తును విశ్వసించి మారుమనస్సు పొందాలి డాడీ అనేవాడు. ఈ ప్రమాదం చూచాక నాలో నిజమైన మార్పు కల్గింది. నేనీక్షణంలో క్రీస్తును నమ్ముచున్నాను. నన్ను సూటిగా ప్రశ్నించి నా హృదయంలో చలనాన్ని కల్గించినందుకై వందనాలమ్మా అని చెప్పాడు. ఆ తర్వాత ఆయన కొద్ది సేపట్లో మరొక వ్యక్తిని రక్షించే పనిలో ప్రమాదము నెదుర్కొని ఆ క్షణం మరణించిన వార్తను టి.వి.లో చూచి అవాక్కయ్యాను. అని ఆ స్త్రీ కన్నీటితో తెల్పింది.

నాకు కనువిప్పు కల్గింది. నేను ప్రార్థించిన విన్నపాన్ని దేవుడు విన్నాడు. ఆలస్యంగానైనా నా తండ్రిని రక్షించారు. వారిని నాకు కనపరిచి ఆ వివరాన్ని నాకు తెల్పినందుకు చాలా ఆనందం, దు:ఖం కల్గాయి. నేను మరణించి ప్రభువుని చేరునప్పుడు నన్ను ఆహ్వానించుటకు ప్రభువుతో మా నాన్న వుంటారనే నిరీక్షణ మిగిలింది. మా యింటికి వచ్చిన దంపతులకు కృతజ్ఞత తెల్పి అల్పాహారమిచ్చి సంతోషాన్ని వెల్లడి చేసాను.నాకు సంతోషాన్ని కల్గించిన రెండవ విషయ మేమనగా వారు తమకు పుట్టిన బిడ్డకు మా నాన్న పేరు పెట్టారు. వారికి మా నాన్న ఆరాధించదగ్గ పూజ్యుడయ్యాడు. జేకబ్‌మాథ్యూను నేను ముద్దు పెట్టుకొని దేవుని స్తుతించాను.

దేవుడు మనపట్ల గొప్ప కార్యాలు చేసినందున నిరంతరము ఆరాధించ వలసి

యున్నాము. ఆయన కృప నిరంతరమూ నిలిచి యుంటుంది. మనము నమ్మిన దేవుడు మన విజ్ఞాపనలకు జవాబిస్తారు. అట్టి విశ్వాసము ప్రతి విశ్వాసికలిగి వుండాలి. నీకు అట్టి విశ్వాసము ఉందా? ఎక్కువ ప్రార్ధన ఎక్కువ శక్తిగలది. ప్రార్ధన లేనిచో శక్తిలేదు. నీవు ప్రార్ధనాపరుడిగా మారాలని నా ప్రార్ధన. ఆమెన్

# 10 . ఏ సమస్యకైనా జవాబు దేవుడిస్తారు

–పేట్రిషియా

మత్తయి 7:7 " అడుగుడి మీ కియ్యబడును. వెదకుడి మీకు దొరుకును. తట్టుడి మీకు తెరువబడును.



నాపేరు పేట్రిషియా దేవుని నమ్మిన విశ్వాసిని. చాలాసార్లు నేను బాధల నెదుర్కొనే పరిస్థితుల్లో నిరుత్సాహాలు, అపార్ధాలు, మానసిక గాయాలు కల్గిన వేళల్లో అవధులు లేని దేవుని ప్రేమను చవిచూస్తాను అప్పుడే నా గాయాలకు స్వస్థత లభిస్తుంది. క్షమ కూడా హృదయాన్ని తెరచి గ్రహించి నపుడు తెలుసుకోగలను. నేను నిబ్బరంతో శాంతితో మంచిభావాలతో నిలిచి సాక్షిగా జీవించుట కాశిస్తాను.

1966వ సంవత్సరములో నా గుండె అస్వస్థత కారణంగా ఆస్పత్రిని ఆశ్రయించాను. గుండెలో శబ్దాలు వస్తున్నాయి. క్రొత్తరకము ఎక్స్‌రే ప్రయోగించి పరీక్షించారు. శారీరకంగా బలహీనురాలినయ్యాను. నేను యింటి పనుల చేస్తూ 2 సంవత్సరాల కుమార్తె సంరక్షణ భారంతో, సాయంత్రం విద్యాభ్యాస తరగతులకు హాజరవుతూ చాలా నలిగి పోయాను. మేము మంచి ఆస్పత్రి దర్శించాలంటే 100 మైళ్ళ ప్రయాణము చేయాలి. మచ్‌గన్‌లో బట్టర్ వర్త్ ఆస్పత్రిని దర్శించాలంటే చాలా కాలమునకు ముందే ప్రయత్నించి దర్శించు కాలము నిర్ణయించాలి. పెద్ద పరీక్షలు చేసిన తర్వాత వారు కనుగొనిన సత్యమేమనగా నాకు బాల్యంలో పుట్టుకలోనె గుండెలో ఏదో లోపము కనుగొన్నారు. (Tetralogy of Fallot)

నా బాల్యం నుండి ఒకబిడ్డ తల్లి నగువరకు సజీవంగా నున్నానంటే అదిదేవుని అద్భుత కార్యమని దృఢంగా నమ్మగలను. నాకు పుట్టిన బిడ్డకూడా చాలా తక్కువ బరువుతో పుట్టింది. 3 పౌనుల లోపుగా 2 పౌన్ల 9 1/2 ఔన్సులే బరువు తూగింది. 9 నెలలు నిండక ముందే పుట్టింది. డాక్టర్లు చెప్పిన దేమనగా "అమ్మా, నీ గుండె

ఆపరేషన్ పూర్తి చేయనిచో మంచము మీద నీ జీవితాన్ని గడిపి మరణించగలవు. ఆపరేషన్ అవసరం. గుర్తుంచుకో అన్నారు. చివరకు ఆపరేషన్ చేయించుకొనుటకే నిర్ణయించుకున్నాను.

నేను నా ధైర్యం చెడకుండా నాతోటి విశ్వాసుల ప్రార్థనలు కోరాను. నేను కూడా గొప్పవిశ్వాసముతో దేవుని చిత్తానికి అప్పగించి భారంతో ప్రార్థించుకోగల్గాను. కీర్తన 27:14 "యెహోవా కొరకు కనిపెట్టుకొని నీ హృదయమును నిబ్బరముగా నుంచుకొనుము. యెహోవా కొరకు కనిపెట్టుకొని యుండుము".

ఈ వాగ్దానాలన్నీ నా హృదయములో భద్రపర్చుకున్నాను. ఇక భయము నాదరి చేరలేదు. డాక్టర్లు తమ ప్రతిభనంతా ప్రయోగించి 1966 ఏప్రిల్ 26న ఆపరేషన్ చేసారు. అది హృదయాన్ని తెరిచి చేసిన పెద్ద ఆపరేషన్ అన్నారు. మొదటి సారిగా నా శరీరము నీలిరంగు బదులు గులాబి రంగుగా మారింది. నాకు జరిగిన ఆపరేషన్ జయకరంగా జరిగింది. గానీ గుండె ఆకారము పెద్దగా ఉంది, పెరిగిందన్నారు. ఆపరేషను బాధనుండి కోల్కొన్న వెంటనే చాలా ఆరోగ్యంగా జీవించుట అందరినీ నన్ను కూడా చాలా ఆశ్చర్య పర్చింది.

దేవునికి కృతజ్ఞతగా సేవలో నుండాలని 1980వ సంవత్సరములో బైబిలు తరగతులు బోధించాలని ప్రయత్నంగా తీసుకోదలచాను. నార్మన్ వెన్సింట్ పీల్‌గారి పుస్తకము చదివి ఆరోగ్యంతో పాటు ఆశావాదంతో సేవకు కంకణం కట్టాను. గతంలో తరగతుల ట్రయినింగులో ఖాళీ సమయాల్లో బెడ్‌మీద విశ్రాంతి తీసుకుంటూ చాలా అలసి పోయేదాన్ని.

ఆ తర్వాత దేవుడు స్వస్థత నిచ్చాక నా రూములోనున్న స్నేహితురాలు గమనించి, నీవీమధ్య చాలా ఆరోగ్యంగా కన్పిస్తున్నావని తెల్పింది. అద్భుతంగా నా ఆరోగ్యం బాగుపడింది. 1984వ సంవత్సరములో ఎక్స్‌రే చూడగా నా గుండె చాలా సవ్యంగా ఏ వాపులేనిదిగా కన్పించింది. 2003లో నేనీ సాక్ష్యము వ్రాసాను. బలహీన స్థితిలో పుట్టిన నాకుమార్తె గ్రాడ్యుయేటు అవుతుంది.

నేను సంపూర్ణంగా దైవ సేవలో లీనమయ్యాను. నా ఆరోగ్యం పట్ల దేవుడు బాల్యం నుండి శ్రద్ధ వహించి బిడ్డనిచ్చి గుండె బాగుచేసి ఆయన సేవలో ఆనందంగా నా జీవితయాత్ర కొనసాగు ధన్యతనిచ్చారు.

ఏ రీతి స్తుతియింతునో
ఏ రీతి సేవింతునో ప్రభూ
నా రక్షణ పాత్రను చేబూని
అర్పించుచున్నాను నా నిండు కృతజ్ఞతలు ఆమెన్.

# 11. ప్రార్థించే చేతులు

## *Praying Hands*

**లూకా 18 : 1 "మీరు  ఎడతెగక ప్రార్థన చేయుడి"**



ప్రార్థన విశ్వాసికి ఊపిరి వంటిది. ప్రార్థనలేని వ్యక్తి ఎన్నటికీ విశ్వాసి కాలేడు. ఒక భక్తుడు వ్రాసిన పాట సుప్రసిద్ధమైనది. "ఓ ప్రార్థనా, సుప్రార్థనా – నీ ప్రాభవంబున్ మరతునా? నీ శక్తిన్ మరతునా – నా శైలమైన ప్రార్థన – నా శోకమెల్ల తీర్చెదు – వివేషంబైన ప్రార్థన" శరీరమును వదలి వెళ్లేవేళలో కరములు అనగా చేతులు జోడించి నిన్ను స్తుతించి ఘనపరుస్తాను అని వ్రాసాడు. మనము అనేక గృహాలలో చర్చివేదికపై ప్రార్థించే చేతులను చూస్తాము. మద్రాసులో దినకరన్ గారి ప్రార్థనా గోపురం వద్ద పెద్ద ఆకృతిలో యీ చేతులు ఉంటాయి. దీని చరిత్ర చాల గొప్ప గాథ అనేకులకు యీ అంతరార్థం తెలియదు. ఈ వివరాలు ఆశ్చర్యాన్ని కల్గించి హృదయము స్పందింపజేస్తుందని నా దృఢవిశ్వాసము.

15వ శతాబ్దములో ఒక చిన్న కుగ్రామంలో ఒక పేద కుటుంబము నివసించేది. ఆవూరు న్యూరెంబర్గ్ సమీపములో నున్నది. ఆ గృహంలో 18 మంది సభ్యులు నివసించేవారు. వారు సమీపగ్రామములలో పనులు చేసుకొని వారందరికీ బల్లమీద తినుటకు భోజనము సమకూర్చుటకు చాల కష్టపడి యిద్దరు సోదరులు చాల చురుకైనవారు, తెలివిగా ఆలోచించేవారు. వారికి ఒక దర్శనముండేది. కానీ వారి యింటిపరిస్థితులు వారిని చాల బాధించేవి. వారి తల్లిదండ్రులు వారికి మంచి విద్యనందించే స్థితిలో లేరని గ్రహించారు. వారికి తలాంతులున్నాయి. ఉన్నత విద్యనభ్యసించి యీ పేదరికాన్ని దూరం చేసుకునే ఉత్తమస్థాయికి రావాలనే తపన వుండేది. వారిద్దరూ రాత్రివేళ యిరుకైన మంచము మీద పండుకొని, ఆలోచనలన్నీ పంచుకొనేవారు. వారిద్దరూ కలిసి ఒక నిర్ణయానికి వచ్చారు. యిల్లు వదలి ఒకరు దూరప్రాంతాలు చదువుకోవాలనియు, రెండవవ్యక్తి బొగ్గుగనిలో కష్టించి పనిచేసి సంపాదించిన సొమ్ముతో దూరప్రాంతంలో విద్యను అభ్యసించు అవకాశం కల్గించాలనియు, యీరీతిగా పూర్తి 4 సంవత్సరాలలో ఒక కోర్సును ముగించాక

రెండవసోదరుడు గనిలో పనిచేయగా వంతులవారిగా విద్యను పొందగలరని తలంచారు. అయితే వారిలో ఎవరు పని చేయాలి? ఎవరు విద్యకై దూరము వెళ్ళాలో ఆలోచించారు. చివరకు ఒక నిర్ణయానికి వచ్చారు. ఒక నాణెము తీసుకొని బొమ్మ బొరుసు ఆడాలనియు, బొమ్మ వచ్చిన వారు విద్యకై దూరము వెళ్ళాలి. బొరుసు అందుకున్నవారు గనిలో పనిచేయాలి. సరేనని సమ్మతంతో వారికి కళలపై మక్కువ ఎక్కువ చిత్రలేఖనము కోర్సులో ఒక సోదరుడు చేరగా, రెండవవాడు గనిలో పనిచేయసాగాడు. వారు పనులను ఆరంభించగా ముందుగా చర్చికి వెళ్ళి వినయముతో ప్రార్ధించుకొని దీవెనలు కోరారు. అల్బర్ట్ దూరర్ అనే సోదరుడు బొమ్మభాగం గెలిచాడు. రెండవవాడు ఆల్బర్టు గనిలో పనిచేయవలసి వచ్చింది. నూరెంబర్క్‌లో విద్యాభ్యాసంలో చురుగ్గా రాణించసాగాడు. ఆల్బర్టు అతి ప్రమాదకరమైన బొగ్గుగనిలో చాలకష్టముతో పనిచేయుట వల్ల చేతులు గాయాలయ్యేవి. వారి నియమమును బట్టి చాల ఓర్పుతో తన సోదరునికి క్రమంగా సొమ్మునందించి చాల మంచి మార్కులతో ప్రగతిలో ప్రత్యేక తలాంతులను సమర్ధవంతంగా ప్రయాణిస్తూ రాణించుట విని గనిలో పనిచేస్తున్న ఆల్బర్ట్ ఆనందించి దేవుని ప్రార్ధించి స్తుతించేవాడు. వారి తల్లిదండ్రులు చాల భక్తిపరులుగా బిడ్డలను పెంచారు. వారి అంకితభావాలు బిడ్డల జీవితాలను ప్రభావితం చేసాయి. వారు కనిపెట్టిన 4 సుదీర్ఘసంవత్సరాలు గడిచాయి. కుటుంబసభ్యులంతా ఆతృతతో వీరిద్దరి రాకకై కనిపెట్టారు. అందరికంటె ఎక్కువ ఆపేక్షతో యిద్దరు సోదరులు వారు తలంచిన రీతిగా వారి నిబంధన పూర్తిచేయగల్గామని దేవునికి కృతజ్ఞతలు తెల్పారు. ఒకరోజు వీరంతా కలిసి గొప్పగా వేడుకగా సంబరము చేసికోదలచారు. ఆ గ్రామస్తులంతా వీరి కుటుంబమును దర్శించారు. పెద్ద విందు చేసారు. చర్చివారంతా ప్రార్ధించినంతట వారంతా విద్యావంతుడైన సోదరుని చూడాలని చాల ఆశించారు. భోజనమంతా సిద్ధంగానుండగా తనతోటి సహోదరుడైన ఆల్బర్టును కృతజ్ఞతలు తెల్పి నీ విలువైన త్యాగము నీ శ్రమ నన్ను ప్రతిభగల కళాకారుణ్ణి చేసింది. నేను గనిలో పనిచేస్తాను, నీవు వెళ్ళి విద్యాభ్యాసం ఆరంభించు అని వినయంతో తెల్పాడు. అంతలో మెల్లగా ఆల్బర్టు లేచి నిలబడ్డాడు. కంటినిండా అవిరామంగా కన్నీరు ప్రవాహంగా కారుచుండగా తనకరుకైన చేతులతో వణుకుచూ తుడుచుకున్నాడు. వణికే బొంగురుగొంతుతో మెల్లగా మాట్లాడసాగాడు. "సోదరుడా, నా కష్టంతో గొప్ప కళాకారుడివయ్యావు. చాల ఆనందంగా ఉంది. నేను నీవిచ్చిన మాటను బట్టి నిన్ను గనిలో పనిచేయమని అప్పగించి నేను చదువుకోవాలని దూరప్రాంతము వెళ్ళేస్థితిలో ఏమాత్రం లేను. నా చేతులు చూడు. నా పని గనిలో ప్రమాదకరమైన

పరిస్థితుల్లో చేసాను. ఎన్నో గాయాలతో నలిగిపోయిన చేతులు నిండా పుండ్లు, గాయాలతో నిండిపోయాయి. అసహాయస్థితిలో చేతుల్ని పైకి లేపలేని అసహాయుడనయ్యాను. నా చేతివ్రేళ్ళు విరిగిపోయాయి. నీ సంతోషము కొరకు సిద్ధపర్చిన కేకును పట్టుకొనేందుకు శక్తిలేని రీతిగా నా చేయి పాడయినందుకు బాధపడుతున్నాను. అనుకోనిరీతిగా కీళ్ళరోగము నన్ను చేరింది. ఒక్కగ్లాసును కూడ పట్టుకొని ఎత్తలేకపోతున్నాను చూడు." అన్నాడు. అంతేకాదు. ఏ పెన్నుగానీ పెన్సిల్‌గానీ పట్టుకొని నీవు అభ్యసించిన చిత్రకళ కోర్సును నేనేరీతిగా నేర్చుకొనగలనో చెప్పు. నావల్లకాదని తెలుసుకో అని ఆల్బర్ట్ చెప్పగా కన్నీళ్ళతో తనసోదరుని ఆలింగనం చేసికొని ఆప్యాయంగా ఆ సోదరుని చేతుల్ని గాయాల్ని తాకాడు. ఆల్బర్ట్ గాయపడి పాడయిన చేతుల ఆకృతిని తన సోదరుడు ప్రముఖ చిత్రకారుడు గనుక వాటిని అతి సౌందర్యంగా చిత్రించాడు. నేటికి 450 సుదీర్ఘ సంవత్సరాలు గడిచాయి. అవేచేతులు ఎన్నో రంగులతో విభిన్న పదార్థాలతో వెండి,వివిధ లోహాలు పదార్థాలతో రంగులలో నున్న కళాఖండాలుగా ఆ చిత్రపటాలు ప్రపంచంలోనే విఖ్యాతి గడించాయి. ప్రపంచంలో అన్ని ప్రాంతాలలో ఎక్కడ ప్రముఖ మ్యూజియము వుందో ఆ ప్రాంతాలలో నేటికి ఆ సోదరుని పేరున ఆల్బర్టు గీచిన చిత్రము నిలిపాడు. ఆ రెండు చేతులు జోడించినట్లున్న భంగిమలో పరలోకంవైపు సూచిస్తున్నట్లుంది. అతి సౌందర్యంగా భక్తిభావాన్ని కల్గించగలవు. క్రీస్తు ప్రభుని హృదయాంతరంగాల్లో ఆరాధనాభావం కల్గిస్తుంది.

ఆ రెండుచేతులు చేర్చి ప్రార్థించే విశ్వాసులంతా ఎంతో ఆత్మీయ మేలు పొందారు. ఈ చరిత్రద్వారా చదువరీ నీలో భక్తి భావాలు పొంగి పొర్లుచున్నాయా? నేడే నీ చేతులు కలిసి పరలోకం వైపు మరల్చి తలవంచి ప్రార్థించి కృతజ్ఞత చూపగలవా? నా ధైర్యమిచ్చు ప్రార్థనా సుధామధుర ప్రార్థనా.

# 12. నీ స్థానమెక్కడ?

**1 కొరింథీ 12 : 22 "శరీరము యొక్క అవయవములలో ఏది మరి బలహీనముగా కనపడునో అవి మరి అవశ్యములే."**



ప్రతివ్యక్తిని దేవుడు ఒక ప్రత్యేక ఉద్దేశ్యముతో సృష్టించి, వారికి ప్రత్యేక పనిని నిర్దేశిస్తారు. ఈ లోకంలో మనస్థానాన్ని గుర్తెరిగి, మన తలాంతులను అనేకులకు మేలుకు స్వార్ధాన్ని మరచి పరులకొరకు శ్రమించి క్రీస్తుకు ప్రధాన స్థానమివ్వాలని దేవుని సంకల్పము. ఒక ఊరిలో వేణు అనే బాలుడుండేవాడు. చాల పేదకుటుంబంలో జన్మించాడు. తండ్రి చిన్నవేణును తల్లిని వదలి మరొక స్త్రీని ప్రేమించి దూరప్రాంతాలకు వెళ్ళిపోయాడు. వేణు తల్లి అందరి యిళ్ళల్లో పాచిపనిచేసి ఆ సంపాదనతో వేణును చదివించి పైకి తేవాలని చాల నిరీక్షణతో ప్రేమగా పెంచుకొనేది. సమీపంలోనున్న చర్చికి వెళ్ళి ఆరాధనలో పాల్గొనేది. సండే స్కూలు ఆరాధనకు వేణును క్రమంగా పంపించేది. ఆ చర్చిలో పిల్లల కార్యక్రమాల్లో క్రమంగా పాల్గొనేరీతిగా ప్రోత్సహించేది.

మంచిదేవుడు మనకు అనే పాటలు, యేసూ నీదు బిడ్డను నేనయ్యా, అనుదినము క్షణము నీదు శక్తి నాకవశ్యము నీ బిడ్డను అనే పాటలు నేర్చుకొని యింట్లో పాడి వినిపిస్తే తల్లి మాణిక్యమ్మ ఎంతో సంబరంగా విని ఆనందించేది. ఒకసారి క్రిస్మస్ వేడుకలలో క్రొత్తపాటలు పాడాలని నేర్పించు కాలంలో వేణు ఎంతో ఆసక్తిగా నేర్చుకునేవాడు. మాణిక్యమ్మ సంవత్సరమంతా కష్టపడి పనిచేసినను క్రొత్తబట్టలు కొనే సొమ్ము సమకూరనందున క్వయిరులో నిలిచి యూనిఫారంగా ఎరుపు తెలుపు వస్త్రాలు కొనలేనందున వేణు చాల దుఃఖపడ్డాడు.

వేణు పేదస్థితిని బట్టి తోటివారిలో రాజు అనే కుర్రాడు చులకనగా మాట్లాడి నీ గొంతు బొంగురుగా వస్తుంది. మాతో పాటలు పాడుటకు నిలిచి ఉండడం ఈసారి కుదరకపోవచ్చునని తేల్చి చెప్పేసాడు. 24వ తేదీ ఉదయాన్నే పాటలు పాడుటకు అందరినీ పిలిచారు. వేణు ఏడుస్తూ యింట్లోనే ఉండిపోయాడు. 24 డిసెంబరు రాత్రి 7 గంటలకు క్రిస్మస్ ప్రోగ్రామ్ ప్రత్యేకపాటలు అని క్రిస్మస్ ప్రోగ్రామ్‌లో

అచ్చువేసిన ప్రోగ్రాము కాగితాలు అందరికీ పంచేసారు. ఆరోజు ఉదయం పాటలు పాడకుండా వేణు యింటిలో మంచంపై పరుండి ఏడుస్తూ అన్నంతినకుండా ఒంటరిగానున్న సమయంలో అకస్మాత్తుగా దూత ప్రత్యక్షమైంది. చిన్ని వేణూ, చిన్న వేణూ ఏం చేస్తున్నావు? ఉదయము నీ తోటివారంతా క్రిస్మస్ పాటలు ప్రాక్టీసు చేసేవేళలో నీ గొంతు వినబడలేదని దేవుడు గుర్తించారు. నిన్ను బొంగురుగొంతు అని నిరుత్సాహపరిచినవారి గొంతుకన్నా నీవు పాడే పాట నీ స్వరం నాకెంతో యిష్టం. నీవు పాడనిలోటు నాకు బాధిస్తుంది. రాత్రికి నీవు పాటలు పాడాలి నీకు అవసరమయిన డ్రస్ నీకొరకు ఏర్పాటు చేసాను. నీవు రావాలి. సాయంత్రము 7 గంటల ప్రోగ్రాములో నిలిచి పాడాలి. 6.30 గంటలకే నీవు చర్చికి రావాలి. అక్కడ పాస్టరు గారు నీకోసం ఎదురు చూస్తారు. నీకు అవసరమైన డ్రస్సు నీకు ఆయన ద్వారా అందించుటకు నిర్ణయించాను. మీ అమ్మ ఒంటరిగా నీకొరకు ప్రార్థించే ప్రార్థనలు విన్నాను. మీరు దిగులు పడవద్దు. నా క్రిస్మస్ ఆనందం మీకందించగలను.” దేవుని మాటలు దూత తెల్పింది. లేచి అన్నం తిను. వేణూ అని దూత దేవుడిని ప్రతినిధిగా నిలిచి ధైర్యం తెల్పింది. వేణు నెమ్మదిగా లేచి సంతోషంగా అన్నం తిని మోకరించి దేవుని స్తుతించాడు. డిసెంబరు 24 తేదీ సాయంత్రం 6.30 గంటలకు మాణిక్యమ్మ తన కుమారుడైన వేణుతో చర్చిప్రాంతం చేరింది.

అనుకోనిరీతిగా వేణును ఎగతాళి చేసి బొంగురుగొంతుతో పాడుచున్నావు. మాతో పాట పాడుటకు తగవని చెప్పిన రాజుకు అకస్మాత్తుగా జ్వరము వచ్చి లేవలేని స్థితిలో పడియుండగా అతనికై చర్చివారు కుట్టించిన క్వయిరు డ్రస్ పాస్టరుగారు వేణును ఎదుర్కొని రాజునకు బదులుగా ఈ డ్రెస్‌తో నీవు నిలిచి పాటలు పాడు వేణు అని క్రొత్తబట్టలు వేణుకు అందించారు. దూత తనతో చెప్పిన మాటలు దేవుని సంకల్పముగా గ్రహించిన వేణు తలవంచి ఆ వస్త్రాలు తీసుకొని కృతజ్ఞత తెల్పాడు. ఆనందంగా రెట్టింపు ఉత్సాహంతో శ్రావ్యంగా పాడిన పాటలు శ్రోతలు విని ఆహ్లాదంగా ఆనందించారు. అందరి పిల్లలలో వేణు ముఖం దివ్యకాంతితో వెలుగునిండినట్లుగా గమనించి ఆశ్చర్యపడ్డారు. ఆరోజు పాస్టరుగారి సందేశంలో ప్రతివ్యక్తికి దేవుని దృష్టిలో ప్రత్యేకస్థానముంది. ప్రతివారిపట్ల ఆయన దృష్టినుంచి ఎవరు ఏ పనిచేయాలో నిర్ణయించే వుంచుతారు.

ఈ పండుగలో ఎందరో ఎన్నో విభిన్నపనులు చేసారు. బెంచీలు కుర్చీలు అమర్చినవారు, వంట చేసినవారు, డ్రామా నిర్వహించినవారు, అభినయం చేసినవారు, ప్రతిఒక్కరి పని గమనించి వారిని బట్టి ఆనందించే దేవుని స్తుతించాలని తెల్పారు. వేణు తన మనస్సులో తలంచాడు. నా పాట, దేవునికిష్టమైనది. నన్ను తన బిడ్డగా అంగీకరించినట్లు నాకు సూటిగా తెల్పారని స్తుతించి అదే డ్రెస్‌లో రాజును చూడడానికి ఆస్పత్రి మంచంపై మూల్గుచ్నున స్నేహితుని దర్శించి తన డ్రెస్ యిచ్చినందుకు కృతజ్ఞత తెల్పి కన్నీటితో ప్రార్థించాడు. వేణును ఆలింగనము చేసుకున్న రాజు కన్నీటితో పశ్చాత్తాపపడ్డాడు. "వేణూ, యేసుక్రీస్తు అందరికీ ప్రభువని తెలిసింది. నిన్ను తృణీకరించుట తప్పని 23 తారీఖు రాత్రి కలలో దూత నాకు తెల్పింది. నా డ్రెస్ నీకిమ్మని చెప్పింది. పాస్టరుగారికి చెప్పి నీకు నేనే యిప్పించాను. నీవు పాడిన పాట నేను పాడినట్లే భావించాను. నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించాలని ప్రభువు చెప్పిన ఆజ్ఞ యిదేకదా! క్రిస్మస్ శుభములు మనకు కల్గుగాక! అన్నాడు. నిజమైన క్రిస్మస్ అంటే యీ సన్నిహిత అనుబంధమే. క్షమ ప్రేమకు నిలయమే క్రిస్మస్ ఆనందం. వేణు స్థానము గుర్తించినట్లే ప్రతివ్యక్తి స్థానము గుర్తించే దేవుడు మనకున్నాడు. ఎవరూ అతిశయించే పనిలేదు.

ఒక చర్చి నిర్మాణంలో చాల అందమైన షాండ్లియర్ అమర్చారు. విలువైన కార్పెట్, బెంచీలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయని అందరూ మెచ్చుకుంటున్న వేళలో వేదికపైన గాజుతో చేయబడిన అలంకరణతో పెద్దమేకు ఆధారంగా అది నిర్మించబడింది. ఈ అందమంతా నాదే, నా ఆధారంతో ఈ షాండ్లియర్ రంగుల బల్బులతో వెలిగిపోతూ వింతకాంతులిస్తుంది కదా, నేను నిర్లక్ష్యంగా ఉంటే నా విలువ అర్థమవుతుందని గర్వపడిన మేకు నన్ను గుర్తించుట లేదు అనే అసూయతో ఆ మేకు ఊడబెరుకుకొని వదలిపెట్టిన షాండ్లియర్ గొప్ప శబ్దంతో క్రిందపడి పగిలి ముక్కలయింది. మేకు కూడా క్రిందపడగా ఆ రంధ్రం నుండి వర్షం నీరు పడి ఆ మేకు తీవ్రంగా తుప్పు పట్టి నామరూపాలు లేక నాశనమయింది. దీనినిబట్టి సంఘంలో అందరూ ముఖ్యమైనవారే. ఆమేకువలె అందరూ గుర్తించలేదని తలంచవచ్చు. అది లేనిచో ఆరాధనలో క్రీస్తు శరీరం బాధపడుతుంది. మనమంతా ఆయన సేవలో పాలి భాగస్తులమే.ఒక తోటలో పూలమొక్కలన్నీ నాటబడ్డాయి. సన్నజాజులు, సంపెంగలు,

గులాబీలు, మల్లెలు, జాజిపూలు, వింతైన సువాసనలు విరజిమ్ముచుండగా ఒకరోజు మల్లెచెట్టు నన్ను చాలదూరంగా తోటి చివరగా వుంచారని బాధపడిందట. దానిని వ్రేళ్ళతో త్రవ్వి గుమ్మము ముందుగా తిరిగి పాతిపెట్టగా అది లోతు లేనందున చచ్చిపోయిందట. వెంటనే తోటిపూలమొక్కలు చెప్పుకున్న సత్యమేమనగా అది తోట చివరనుంటేనేమి? మల్లెలు మత్తెక్కే వాసనలతో తోటంతా వింత సువాసనలు విరజిమ్మి తోటలో ప్రవేశించినవారు తోట చివర మల్లెలు కోసుకొని ఆనందించేవారు కదా! ముందుండాలనే దురాశతో నాశనమయింది. Bloom where you are planted అనే మాట నిత్యసత్యము. తోటమాలి ఎక్కడ నాటితే అక్కడే నిలిచి ఫలించి పుష్పించాలి. తోటమాలైన దేవుని చేతితో మనలను నాటినచోటే పుట్టించినచోటే జీవించి ఫలించి విస్తరించి మన నీతి క్రియలనే సువాసనలు వెదజల్లి అనేకులకు ఆహ్లాదాన్ని ప్రేమను పంచాలి. మన స్థానాన్ని గుర్తించాలి నేస్తమా!

న్యాయాధిపతు 9 : 9 చెట్లు తమను ఏలుమని ఒలీవచెట్లు, అంజూరపు చెట్లు, ద్రాక్షచెట్లు చెప్పిన జవాబు ప్రతివ్యక్తి చెప్పాలి. ముళ్ళచెట్లువలె పెత్తనాలు చేస్తూ యితరులను బాధించక దేవుడు మానవులు సన్మానించే తైలమునిచ్చే ఒలీవ చెట్లు, మంచిఫలాల మాధుర్యాన్నిచ్చే అంజూరపు చెట్లు, దేవుని మానవులను సంతోషపెట్టే ద్రాక్షఫలాల వలె మన జీవితాలు మన మంచిక్రియలు, మన మాటలు యితరులకు ఆనందాన్ని దేవునికి మహిమనిచ్చేలా జీవిద్దామా? అట్టి ధన్యత లభించును గాక ఆమెన్.

# 13. సరుకుల చీటీ - ప్రార్థన

**లూకా 18 : 1** **“ఎడతెగక ప్రార్థన చేయుడి”**



ఒక ప్రార్థించే స్త్రీ ప్రార్థనకు ఎంత విలువ వుంటుందో దేవుడే క్రియాత్మకంగా యితరుల విశ్వాసాన్ని పెంచుటకు అవకాశమిచ్చి నిరూపించారు. ఒక పేద స్త్రీ పేరు లూయిస్ రెడ్డెన్. పేదవస్త్రాలు ధరించి చాల విచారంతో భిన్నవదనంతో లేక చేతిలో తన నిత్యావసర లిస్టు వ్రాసిన చీటీలో నిలిచి ఒక దుకాణం వద్ద ఆగింది.

ఆ షాపు యజమాని దగ్గర నిలిచి “అయ్యా నాకు కొంత అప్పుగా సరుకులు యిప్పించగలరా? నేను అతి పేదస్థితిలోనున్నాను. నా భర్త అనారోగ్యం వల్ల పనిచేయలేని అసహాయుడై మంచము పట్టాడు. నాకు ఏడుమంది పిల్లలు వారు తినుటకాహారమేమీ లేక ఆకలితో పస్తులుంటున్నారు. మీరు పెద్ద మనస్సుతో కాస్త అప్పుగా సరుకులిస్తే నేనే ఏదో కూలీపనికి వెళ్ళి అతిత్వరలో నా అప్పు తీర్చగలనండి. దయచూపండని అతిదీనంగా మొఱపెట్టింది. ఆ మాటలు వినగానే వెట్టికోపంతో నీవేమన్నా క్రమంగా వచ్చే పరిచితమైన కాతాదారురాలివి కానప్పుడు అప్పు ఎలా యిస్తాను? ఏ ఆధారంతో యివ్వగలను?” అరువు రేపు అని వ్రాసాను కదా! వెళ్ళవమ్మా అని చాల తృణీకరించి వెళ్ళమని కసురుకున్నాడు. వంచిన తలతో కళ్ళనిండా నీటితోనున్న ఆ స్త్రీని చూచిన ప్రక్కనే ఉన్న మరొక వ్యక్తి సరుకులు కొనుటకు నిలిచివుండగా, అతనికి జాలి కల్గింది. అయ్యా, నా సరుకులకు డబ్బు చెల్లించినపుడే ఆమె కొరకు నేను డబ్బులు కడ్తాను. ఆమెకు సరుకులు అత్యవసరమని అర్థమయింది.

ఆమెను లిస్టు అడిగి ఆ సరుకులు కట్టండని తెల్పాడు. వెంటనే జాన్ అనే షాపు యజమాని సరి, సరుకుల లిస్టు యివ్వవమ్మా అని అరిచాడు. ఆమె క్షణం ఆలోచించింది. అతను చాల ఎగతాళిగా నీ లిస్టు త్రాసులో పెట్టు. అది ఎంత బరువుందో అంత బరువు గల సరుకులిస్తాలే అన్నాడు. సరుకుల చీటీతో పాటు ఆమె తలవంచి పర్సులో కాగితం తీసి ఏదో వ్రాసి త్రాసులో ఉంచింది.

ప్రక్కత్రాసులో రెండవభాగంలో సరుకులుంచుటకు ఆరంభించాడు. చాల సరుకులు ఆ త్రాసులో బరువుగా తూగుట కారంభించగా అతిగా ఆశ్చర్యంతో జాన్‌తో పాటు ప్రక్కవ్యక్తి నోరు తెరచి చూస్తున్నారు. తీరా ఆమె ఆ చీటీలోనున్న అద్భుతమేమి? అని చూస్తూ వుండగా , జాన్ వింత కుతూహలంతో ఆ సరుకులు చీటి ప్రక్క ఆమె

వ్రాసి పెట్టిన కాగితాన్ని మడతలు విప్పి చదివి చాల ఆశ్చర్యపడ్డాడు. ఆమె వ్రాసినదేమనగా ఆమె నమ్మిన దేవుడికి ప్రార్థన "ప్రియ ప్రభువా నా అవసరతలన్నీ నీకు తెలుసు. యీ పరిస్థితి నీ చేతులలో ఉంచుతున్నాను. ఆమెన్.

ఆమెకు కావలసిన సరుకులన్నీ పెట్టగానే ఆ స్కేలు సమాన బరువుతో క్షణం ఆగిపోయింది. జాన్ చాల ఆశ్చర్యంతో అమ్మా నీ విశ్వాసం గొప్పది అన్నాడు. ప్రక్కవ్యక్తి తన జేబులో 50 డాలర్లు యిచ్చాడు. నేనిచ్చిన డబ్బు ఆమె విశ్వాసం నాకు చాలా తక్కువే. ప్రార్థన అద్భుతాలు చేస్తుంది. ప్రతి పెన్నీకి విలువ ఉంటుంది. ప్రార్థనకు ...

దేవునికే అర్థం కాగలదు. ఆ పేదస్త్రీ 50 డాలర్లు ఇచ్చిన దాతకు తలవంచి కృతజ్ఞత తెల్పింది. షాపు యజమాని ఆమెను తృణీకరించి మాట్లాడినందుకు సిగ్గుపడ్డాడు. ప్రార్థనకు ఎంత గొప్ప విలువగలదో అపుడే క్రొత్తగా షాపువానికి డబ్బు దానమిచ్చిన వారికి గ్రహింపు కలుగగా వారికి దేవునిపై విశ్వాసము అధికమైనది. ఆమె మౌనంగా వారికి గొప్ప సాక్ష్యమిచ్చింది. నీవెట్టి సాక్ష్యమిస్తున్నావో ఆలోచించు.

# 14. ఖాళీ కుర్చీ - దైవసన్నిధి

## *The Empty Chair*

**యోహాను 14 : 3 "నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరలవచ్చి నా యొద్దనుండుటకు మిమ్ములను తీసుకొనిపోదును."**



మానవుల జీవితంలో దైవస్మరణ చేసేవారు, దేవుని ఉనికి గుర్తించి ప్రేమించేవారు చాల కొద్దిమంది ఉంటారు. అత్యవసరాల్లో ప్రార్థించేవారు పండుగ సమయాల్లో ప్రార్థించేవారు. క్రైస్తవులలో కూడా గమనిస్తూనే వుంటాము. నమ్మకంగా దేవుని ఆరాధించి మనస్ఫూర్తిగా దేవుని స్తుతించి ప్రార్థించే ప్రార్థనా మందిరాల్లో దైవజనులను అవసరాలలో ప్రార్థించుటకు ఆహ్వానించి వారి గృహాల్లో ప్రార్థించుట కవకాశాలు కల్గిస్తారు. ఒక పెద్దాయన కుమార్తె అదేరీతిగా స్థానిక సంఘంలో పాస్టరుగారిని యింటికి వచ్చి వారి నాన్నగారికోసం ప్రార్థించమని అర్థించింది. పాస్టరుగారు ప్రవేశించిన నాన్నగారి గదిలో మంచముపై దిండ్లపై నీర్సంగా పండుకొన్న నాన్నగారి ప్రక్కనే జారెడు కుర్చీ (ఈజీ ఛైర్) ప్రక్కనే నిలిచి ఉండుట చూచి, పాస్టరుగారి కొరకు ముందుగా సిద్ధపరచి ఉంచారని తలంచాడు.

"నాకోసమే మీరు కనిపెట్టి ఈ కుర్చీ సిద్ధం చేసారా?" అని ప్రశ్నించాడు. పడక మీదనున్న వృద్ధుడు "ఎవరండీ మీరు?" అని ప్రశ్నించాడు. తన కుమార్తె పాస్టరును పిలిచినట్లు తెలియనందున ఆరీతిగా అడిగాడు. ఆ పాస్టరుగారు వెంటనే తనపేరు చెప్పి, "నాకోసం మీరు కుర్చీ ఉంచారని తలంచానండి." అన్నాడు. ఆ వృద్ధుడు మంచము మీద పరుండి వున్నాడు. లేవలేని స్థితిలోనున్నాడు. "ఒక్కసారి తలుపులు మూస్తారా? ఒక రహస్యం మీతో చెప్పాలి. నా కుమార్తెకు కూడా చెప్పలేదండి. నాకు నా జీవితంలో దేవుని తలంచి ప్రార్థించే విధానము తెలియదండి. నేను చర్చికి వెళ్ళి వాక్యము వినేవాడిని కాని, నామకార్థ క్రైస్తవునిగా తలలో పెట్టుకొని హృదయంలోనికి చొచ్చుకొని పోలేనిదిగా వున్నదండీ అన్నాడు. అంతేకాదు. నాలుగు సంవత్సరాల క్రితము నాకు అతి సున్నితంగా ఉండే స్నేహితుడు నన్ను సమీపించి ప్రార్థన అననేమో నీకు తెలుసా? దేవునితో ముఖాముఖిగా సంభాషించుటయే. నీవు ఒక కుర్చీలో కూర్చుని ఖాళీ కుర్చీ నీముందుంచుకోవాలి. విశ్వాసంతో క్రీస్తు నిజంగా ఆ కుర్చీలో కూర్చున్నట్లు ఊహించుకో. క్రీస్తు సదాకాలము మనతోడుగా నుంటాడు అని గుర్తించాలి. నా స్నేహితుని మాటలు సర్దాగా చెప్పినవి కాదు. గనుక నిజంగానే ఆ మాటల్ని నమ్మి పాటించుటకారంభించాను. ఆ రోజునుండి కొన్ని గంటలు ఎదురుగా క్రీస్తున్నాడు అని తలుస్తూ ప్రార్థించుట కారంభించాను. యిదేరీతిగా ఆకుర్చీలో మీరు కూర్చున్న వ్యక్తి క్రీస్తుగా భావించాననుకోవచ్చు.

ఒకసారి నేను గంటలకొలది ఖాళీకుర్చీతో మాట్లాడుట నా కుమార్తె గమనించింది. నాకు మతిభ్రమించిందని తలంచి యుండవచ్చు. అయ్యా నాకు ఆ రోజునుండి చాల మనస్సు ప్రశాంతంగా ఆనందంగా వుంటుంది. చాల ప్రోత్సాహకరంగా ప్రార్థించుట కలవాటు చేసుకోగల్గాను. అని చెప్పి వృద్ధుడు పాస్టరుగారిని ప్రార్థించమని అడిగాడు. పరలోకధ్యానం గూర్చి వివరించి శృంగార సరసంలో కన్నీరు, దుఃఖం చీకటి ఉండని చోటులో నిత్యనివాసం చేయుటకు మనలను ఎన్నుకున్నారనియు, క్రీస్తు తనతో మహిమతో పాలు పొందు ధన్యతనిస్తారని బైబిలు వాక్యాలు చూపించి ధైర్యం చెప్పి ప్రార్థించి "అయ్యా, యిదేరీతిగా రోజూ ప్రార్థించండని ప్రేరేపించి వెళ్ళిపోయారు. యాకోబు 5 : 15 వెళ్ళేముందుగా సంఘపెద్దలు నూనె రాసి ప్రార్థించుట మేలని ఎంచి పరిశుద్ధాత్మతోడు సదా వుండాలని భారంతో చేసిన ప్రార్థనను బట్టి వృద్ధుడు చాల నెమ్మది పొందాడు.

సరిగ్గా రెండురోజులు గడిచేసరికి ఆ వృద్ధుడు క్రీస్తునందు నిద్రించుట ఆయన కుమార్తె చాల ఆశ్చర్యపడి దుఃఖపడింది. పాస్టరుగారితో తండ్రి మరణవార్త చెప్పగానే

"అమ్మా, ప్రశాంతంగా మరణించారా?" అని అడిగారు. ఔనండి నన్ను మా నాన్నగారు నేను యింటికి రాగానే దగ్గరకు పిలిచారు. నన్ను చాల ప్రేమిస్తున్నానని ఆప్యాయంగా నన్ను ఆలింగనము చేసికొని బుగ్గమీద ముద్దు పెట్టుకున్నారు. ఆ తర్వాత నేను కొన్ని వస్తువులు తేవాలని షాపుయొద్ద ఒక గంట గడిపి, తిరిగి వచ్చేసరికి మా నాన్న చలనము లేకుండా పడివున్నారు. ఆయన మరణము చాల వింతగా జరిగింది. ఆయన తల మంచముపై దిండుపై లేదుగానీ ప్రక్కనేనున్న కుర్చీపై ఆనుకొని ఉంది. పాస్టరుగారు దీనిని బట్టి మీకేమి తోస్తుంది? ఒక్కసారిగా ఆయన కంటినిండా నీళ్ళు నిండాయి. కన్నీటితో దేవుని స్తుతిస్తూ, "ప్రభువా నాకు కూడా ఆయనకున్న విశ్వాసము, మరణము నాకిమ్ము" అని ప్రార్థించారు. ప్రభువు ఉనికిని కుర్చీలో కూర్చున్నట్లు భావించి ప్రార్థించిన పసిపిల్లలకున్న నమ్మిక క్రీస్తు విశ్వాసులందరికీ అవసరము. కుమార్తెకు తెలియని రహస్యమైన ప్రార్థనానుభవాన్ని పాస్టరుగారితో చెప్పుకున్నాడు గనుక ఆ పాస్టరుగారు వృద్ధుని మరణానంతరము జ్ఞాపకార్థ సమయంలో నీతిమంతులను జ్ఞాపకము చేసుకొనుట ఆశీర్వాదకరము. వారి విశ్వాసాన్ని అనుకరించుట మరింత శ్రేయస్కరమని కుర్చీ అనుభవాన్ని వివరించగా కుమార్తెతోపాటు సంఘస్తులంతా ఆశ్చర్యంతోపాటు విశ్వాసంలో స్థిరపడ్డారు. అట్టి విశ్వాసిగా ఉందామా?

# 15. గ్లాసు నిండుగా యిచ్చిన పాలవిలువ
## *A Full Glass of Milk*




**మత్తయి 10 : 2 "వెదుకుడి మీకు దొరుకును. ఈ చిన్నవారిలో ఒకనికి ఓ గిన్నెడు చన్నీళ్ళు మాత్రము త్రాగనిచ్చునో, వాడు తన ఫలము పోగొట్టుకొనడు"**

క్రైస్తవ విశ్వాసుల జీవితాల్లో సవాళ్ళు, ఇబ్బందులు తప్పవు. నీ ఆహారము నీళ్ళమీద వేయుము. అది ప్రతిఫలాన్ని తగిన కాలములో కన్పించే ధన్యత లభిస్తుంది. ఈ సత్యాన్ని సూచించే ఎన్నో జీవితానుభవాలు వుంటాయి. ఒకరోజు ఒక పేదకుర్రవాడు సంపాదించుకొని బ్రతుకుటకై చిన్న చిన్న వస్తువులను యింటింటికి వెళ్ళి అమ్ముతూ ఉండేవాడు. యింటింటికి వెళ్ళి మీరీ వస్తువులు కొంటారా తల్లీ అని అడుగగా ఎక్కువ అమ్మే స్థితిలేక ఆకలిగా ఉండి, ఎవరినైనా కొంచెము ఆహారము పెట్టమని అడగాలని ఆశించాడు. స్కూలునకు వెళ్ళేదారిలో ఒక యింటిలో ఒక యవ్వనస్త్రీ తలుపు తీసింది.

భోజనము అడుగుటకు బదులు ఒక గ్లాసు నిండా నీళ్ళు అడిగాడు. ఆ స్త్రీ చాల కనికరము గలది, మంచి క్రైస్తవ విశ్వాసి గనుక ఆకలిగొన్న వ్యక్తులను ప్రేమించలన్న క్రీస్తు సందేశానుసారము ఒక పెద్దగ్లాసు నిండా పాలు తెచ్చి యిచ్చింది. చాల సంతృప్తిగా త్రాగి నేను నీకు ఏమి యివ్వాలండీ సొమ్ము చెల్లించేలా? అని అడిగాడు. బాబూ, నీవేమి యివ్వనవసరము లేదు. బాబూ, అనగానే, అమ్మా, నా తల్లి నాకెపుడూ చెప్పే సత్యమేమనగా ఉచితంగా ఏమీ తీసికోరాదనియు కృతజ్ఞత తెల్పాలని చెప్పింది. మీకు నా నిండు కృతజ్ఞతలు.

ఆ తల్లి ఆనందంగా మంచి బాలుడవని ప్రశంసించి యింట్లోకి వెళ్ళిపోయింది. చాలాకాలము గడిచింది. ఒకసారి ఆ స్త్రీ చాల తీవ్రంగా వ్యాధిగ్రస్తురాలైంది. డాక్టరు ఆమె వ్యాధి నివారణకై పెద్ద ఆస్పత్రికి తరలించారు. ఒక ప్రత్యేక నిపుణత గల డాక్టరును సంప్రతించమని తెలిపారు. డాక్టరు హోవర్డ్ కెల్లీ ప్రముఖుడైనందున ఆమె ఆ డాక్టరును సంప్రతించదలచింది. ఆ తర్వాత ఆ డాక్టరు తన దగ్గరకు వచ్చిన రోగి ఫలానా ఊరికి చెందినది అని తెలుసుకున్న ప్రముఖ డాక్టరు వెంటనే ఆమెవున్న గది చేరాడు. డాక్టరు కోటుతో హుందాగా గదిచేరి ఆమెను గుర్తించాడు. ఆ తర్వాత తనగది చేరి ఆమెకు తన తెలివినంతా ప్రయోగించి ఉత్తమవైద్య సహాయము చేయదలచాడు. అతని ప్రత్యేకశ్రద్ధవల్ల చాల కాలానికి ఆరోగికి సంపూర్ణ ఆరోగ్యము లభించింది. చివరిగా బిల్లు చేరగా ఆమె అంతగా అధికంగానున్న బిల్లు చూచి కట్టలేనని భయపడి, జీవితమంతా సంపాదన వెచ్చించినా ఆ బిల్లు చెల్లించలేనని భయపడింది. ఆ బిల్లు చూడగా దానిప్రక్కనే వ్రాసిన మాటను గమనించింది. "Paid in full with one glass of milk" ఒక్క గ్లాసునిండా పాలకు ప్రతిగా పూర్తిగా గ్లాసునిండా పాలకు ప్రతిగా పూర్తిగా బిల్లు చెల్లించబడింది. యీ మాట చూచి ఆశ్చర్యము, కన్నీరు కళ్ళు నిండగా దేవా, నీవిచ్చిన మంచి మాటకై వందనాలు, నీ ప్రేమ మానవహృదయాన్ని నిండి చేతిని తాకాయి కదా! ఊహించని నీ దయకై ఏ రీతిగా కృతజ్ఞత తెలుపగలనయ్యా అని ప్రార్థించింది. ఆ డాక్టరుగారు ఎవరో కాదు. ఆకలితోనున్న బాల్యములో నీళ్ళు అడిగితే గ్లాసునిండా పాలు అందించిన మంచిదయగల క్రియకు ప్రతిఫలమే కృతజ్ఞత గుర్తుంచుకొని బిల్లు లేకుండా సహాయపడి ప్రాణభిక్షనిచ్చాడు. దయగల వ్యక్తులు తప్పక ప్రపంచంలో దాగి వుంటారని గ్రహించి దేవుని స్తుతించి ఆ డాక్టరుకు నిండు కృతజ్ఞత తెల్పి దీవించింది. బాల్యంలో ఆమె చదివిన మంచి జరిగిన కథను జ్ఞాపకం తెచ్చుకున్నది.

# 16. ఎవరి సిలువ వారే మోయాలి

**ప్రకటన 7 : 14 "వీరు మహాశ్రమలనుండి వచ్చిన వారు. గొఱ్ఱెపిల్ల. రక్తములో తమ వస్త్రములను ఉతుకుకొని వాటిని తలుపు చేసికొనిరి.**



దేవుని సంబంధులు విశ్వాస జీవితాన్ని శ్రద్ధతో కాపాడుకుంటూ శ్రమలో ధైర్యము తెచ్చుకుంటారు. లోకంలో శ్రమకల్గును. మీరు ధైర్యము తెచ్చుకొండన్న ఆ భయాన్ని స్వీకరిస్తారు. దేవుని చిత్తానుసారముగా యేమి అడిగినా యిస్తారన్నా అభయాన్ని పొందుతారు. ఎందుకనగా దేవుడెన్నడూ దూరంగా ఉండేవాడు కాడు. ప్రతివ్యక్తికి సమీపంగా నుండేవాడు. ఎందుకనగా మనము నమ్మిన దేవుడు దయ దాక్షిణ్యము గలవాడు. నిజముగా మొఱ్ఱ పెట్టువారికి సమీపంగా వుండువాడు. పిలిస్తే పలికేవాడు. యెహోవా దేవుడుగల వారు. నిజముగా ధన్యులు. శ్రమలో దేవుని బిడ్డలకు ప్రేమ సహనము ధైర్యమిస్తారని చిన్నబాలుడు నిరూపించాడు. పెట్రో అనే 8 సంవత్సరాలు వయస్సున్న కుఱ్ఱవాడు మెక్సికోలో జీవించేవాడు. అతనికి మంచి స్నేహితులుండేవారు. వారు క్రీస్తును గూర్చి ఆయన ప్రేమ, త్యాగము గూర్చిన వివరములు కథలుగా తెల్పేవారు. క్రీస్తంటే చాల యిష్టత కల్గేది. స్నేహితులతో సండేస్కూలుకు వెళ్ళేవాడు. మంచిపాటలు నేర్చుకొనేవాడు. అతని తల్లిదండ్రులు క్రైస్తవులు కారు. క్రీస్తు అనుచరులంటే చాల అసహ్యత కల్గియుండేవారు. కుమారుడు పాడే యేసు అందరికీ ఉపకారి. మంచిదేవుడు. దేవుడు లోకంను ఎంతో ప్రేమించెను. అనే పాటలు సర్దాగా యింటిలో పాడుచుండగా అసహ్యించుకొని పాడవద్దని నివారించేవారు.

ఒక ఆదివారము సండేస్కూలు క్రీస్తు గూర్చిన వివరాలు చెప్పు పాస్టరు ప్రసంగాలు శ్రద్ధతో వినేవాడు. క్రీస్తు శ్రమలగూర్చి వివరిస్తూ కురేనీయుడైన సీమోను సిలువను మోసిన సంఘటనను ఆకర్షణీయంగా వివరించాడు. మనలో ఎంతోమంది క్రీస్తు సిలువలు యిష్టతతో సీమోను కురేనీయుడు మోసిన రీతిగా మోయుట కిష్టపడుచున్నామా? క్రీస్తు సిలువను మోసే భాగ్యము ఎలా పొందగలమనగా క్రీస్తును నమ్మినవారు ఎదుర్కొనే శ్రమలన్నీ భరించుట వలననే ఆ అనుభవాన్ని పొందగలము అని తెల్పారు.

ప్రసంగము ముగిసాక ఆ చిన్నబాలుడు పెట్రో పాస్టరుగారిని సమీపించాడు. అయ్యా, నేను క్రీస్తు సిలువను మోయుటకు నేనిష్టపడుచున్నానండీ అని చెప్పగానే పాస్టరుగారు ఉలిక్కిపడ్డాడు. బాబు, నీవు చాల చిన్న బాలుడవు. శ్రమలు భరించుట నీకు సాధ్యమా? రోమను సైనికులు బాధించిన రీతిగా నిన్ను గాయపరిస్తే సహించగలవా? అని హెచ్చరించాడు. అంతేకాదు. శరీరము గాయమై ఎముకలు విరిగే శ్రమలు ఎదురైతే కూడా సహించే సాహసం నీకుందా? అయితే జాగ్రత్త బాబూ అని తెల్పాడు. ఏది ఏమైనా నాకు క్రీస్తుపట్ల చాలప్రేమ ఉంది. ఏ శ్రమ అయినా ఎదుర్కొనుటకు రెడీగానున్నానన్నాడు.  ఒక వారంరోజులు గడిచాయి. ఆదివారం రాగానే పెట్రోచర్చికి రాగానే పాస్టరుగారు ఆప్యాయంగా పలుకరించాడు. ఎలా ఉన్నావు బాబూ? బాగా ప్రార్ధన చేసుకుంటున్నావా? అని ఆప్యాయంగా వీపు నిమురుతూ పలుకరించారు. వీపుపై తగలనీయకండి. వీపంతా గాయాలున్నాయండి. మీరే చూడండి అని ప్రక్కగదికి తీసుకొనివెళ్ళి చొక్కావిప్పి చూపించగా బెల్టుతో వీపుపై కొట్టగా ఎఱ్ఱని రక్తపు వాతలు వీపునిండా కన్పించగా కన్నీళ్లతో చూచిన పాస్టరు హృదయం బాధతో మూల్గింది. ఆశ్చర్యంతో “బాబూ ఏమయ్యింది?” అని ప్రశ్నించాడు. గతవారంలో నేను క్రీస్తును ప్రేమిస్తూ చర్చికి వెళ్ళానని తెలుసుకున్న నా తల్లి నన్ను ఎముకలు విరిగేటట్లు కఠినంగా బెల్టు, కఱ్ఱతో కొట్టింది. యిదేనా, సీమోను వలె సిలువ మోయుట కిష్టపడుటయా? అని పాస్టరును ప్రశ్నించాడు. నేను మీతో చెప్పాను కదా! నేను సిలువ మోయుటకు సిద్ధపడ్డాను కదండీ” అని తెల్పాడు. నేను మీతో చెప్పినట్లే ఈ శ్రమను క్రీస్తుకొరకు యిష్టంగా ధైర్యంగా భరించాను.” అన్నాడు. ఆ బాలుని మాటలు విన్న పాస్టరు ఆశ్చర్యంతో నోరు తెరిచాడు. ఆప్యాయంగా కౌగిలిలోకి తీసుకొని ముద్దాడి, బాబూ, ఏదో సర్దాగా తొందరపాటులో ఆవేశంతో చెప్పావని తలంచాను గానీ యింత శ్రమను ఓర్పుతో ఎలా భరించావయ్యా అని కన్నీరు కార్చాడు. పరలోకంలో నీకు ప్రత్యేక బహుమానము గుర్తింపు ప్రభువు నీకు దాచి వుంచగలరు. అని ప్రోత్సహించి, ప్రార్థించి  పంపారు.

ప్రియ చదువరీ, నీవు నిజముగా క్రీస్తును ప్రేమిస్తున్నావా? నా సిలువను మోయాలి. నన్ను వెంబడించమన్న వాక్యం నిన్ను హెచ్చరిస్తున్నదా? క్రీస్తుకొరకు నిందలు, శ్రమలు, కత్తిపోటు వంటి మాటలు భరిస్తున్నావా? అవమానభారంతో కృంగిపోతున్నావా? శోధనలు, దూషణ, ఆర్థిక యిబ్బందులు, స్వకీయులు ఎడబాటు బాధిస్తున్నాయా? నీ కొరకై శ్రమపడిన క్రీస్తుప్రేమను తలపోయుము. అల్పకాలశ్రమల

పిదప నిన్ను ఆదుకొను దేవుని స్మరించు. ఆయనను బట్టి ధైర్యము తెచ్చుకున్న ఏలియా, దావీదు యేసేబు జీవితాలను జ్ఞాపకము చేసుకో. నిర్గ 14 : 13 ఊరక నిలిచి రక్షణకై కనిపెట్టు. యెహోవా నీ సమస్యలను తీర్చి నీ పక్షంగా యుద్ధం చేస్తాడు. నిబ్బరంగా ఉండు. ధైర్యము విడనాడకని యెహోషువాతో చెప్పలేదా? ఆయన కృప నీకు చాలు. వాగ్ధానములన్నియు నెరవేర్చువాడు క్రీస్తే. నమ్మకమైన దేవుని నిత్యము స్తుతించి కీర్తిస్తూ సాగిపో నేస్తమా? ఆయన  కృప నిరంతరము ఉంటుంది. ఆమెన్.

# 17. ఏపిల్ పండ్ల బుట్ట - ఏసుక్రీస్తు
## *Apple Cart*

**కొలసి 4 : 2 "ప్రార్ధనల యందు నిలకడగా నుండాలి."**

క్రీస్తును అనుసరించే భక్తులు క్రైస్తవులనబడతారు. ప్రార్ధనయందు పట్టుదల కలిగియుండాలి. ప్రతి స్థలమందు ప్రార్ధన చేయని ప్రతి విషయము ప్రార్ధన విజ్ఞాపనలచే కృతజ్ఞతా పూర్వకముగా మన విన్నపాలు దేవునికి తెలియజేయాలి. క్రీస్తు స్వభావము మనలో నిలిచి ఫలించాలంటే వాక్యాన్ని ధ్యానం చేస్తూ ప్రార్ధించాలి. బొగ్గునుండి ఉష్ణము విద్యుత్తు లభ్యము కాగలదు. అవి భూమిలో వాచబడి ఉంటుంది. అట్టే వాగ్ధానాలు హృదయంలో నిలిచి ఉండాలి. దేవుని వాక్యాలన్నీ మన ప్రార్ధనా జీవితాన్ని పోషించి బలపర్చు ఆహారము వంటివి. ద్వితి 8 : 3 యెహోవా సెలవిచ్చిన ప్రతిమాట వలన బ్రతుకుతారు.



యోహాను 14 : 14 నా నామమున మీరేమి అడిగినను పొందుదురని నమ్మి కనిపెట్టాలి. ఏపిల్ పండ్లు అమ్ముకునే పేదబాలిక ప్రతి అవసరంలో దేవుని ప్రార్ధించి పొందుకొను అనుభవంగల గొప్పవిశ్వాసి. దేవుడు సెలవిచ్చిన ప్రతిమాట వలన మానవులు జీవిస్తారని నమ్మిన స్త్రీ. ఒక సందర్భంలో చికాగోలో పండ్ల ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఏపిల్‌పండ్ల కొరకు ప్రత్యేకించిన ప్రదర్శనలో చాల దూరప్రాంతాల నుండి ప్రజలు రాసాగారు. వారము రోజులలో సోమ నుండి శుక్రవారం వరకు ప్రదర్శన ముగించి శుక్రవారం సాయంత్రం ఎవరి యిండ్లకు వారు చేరేవారు. ఒక వ్యక్తి జేమ్స్ తన భార్యకు ఫోన్ చేసి నేను శుక్రవారం రాత్రికి నీతో భోజన

సమాయానికల్లా విమానంలో వచ్చేస్తాను. చింతించవద్దు. దేవుడు వ్యాపారంలో చాల సహాయం చేసారు. అధికమైన సొమ్ముతో మీతో ఆనందంగా గడపగలనని తెల్పాడు. జేమ్స్‌తోపాటు అతని స్నేహితులు కొందరు యీ ప్రదర్శనలో పాల్గొని తిరిగి వారి ప్రాంతాన్ని చేరే ప్రయత్నంలో నున్నారు.

ఆ హడావుడిలో ఒకమ్మాయి ఏపిల్‌పండ్లు బండిలో నుంచుకొని ఖంగారుగా ప్రయాణిస్తూ జేమ్స్‌ను వారి బృందాన్ని తాకినందున ఆమె పండ్లన్నీ నేలకొరిగిపోయాయి. విమానము వెళ్లే సమయము ఆసన్నమైనందున జేమ్స్ స్నేహితులంతా త్వరపడి విమానం చేరు ప్రయత్నంలో సాగిపోయారు. జేమ్స్ ఒక్క క్షణము ఆగి ఆలోచించాడు. పాపము పేదస్త్రీ బుట్టలో పండ్లన్నీ వారి వల్ల క్రింద పడిపోయాయి. అవన్నీ తిరిగి బుట్టలో చేర్చుకోవాలంటే ఒక్క స్త్రీ చాల శ్రమపడాలి కదా! అనుచరులైతే యితరుల అవసరాల్లో సహాయపడాలి గనుక నేను ఆమెకు సహాయపడతానని నిర్ణయించుకొని వెంటనే తన భార్యతో “హనీ, నాకొక అర్జెంటుపని చేయవలసి వచ్చింది.

నేను మరొక విమానాన్ని తీసికొని కొంచెము ఆలస్యంగా యింటికి వస్తాను ఖంగారు పడవద్దని తెల్పాడు. వెంటనే ఏపిల్‌పండ్లు చెదరిపోయిన ప్రాంతంలో క్రిందికి వంగి ఆ పండ్లను తిరిగి బుట్టలోనికి చేర్చుట కారంభించాడు. చివరిగా గమనించగా ఆ పండ్లబుట్టగల బాలిక గ్రుడ్డిది. కండ్లు లేవని గ్రహించాడు. మరింత శ్రద్ధవహిస్తూ జాలితో కొన్ని పండ్లు పగిలాయి. కొన్ని క్రుళ్ళిపోయాయి. మంచిపండ్లు ప్రత్యేకించి పాడయిన పండ్లను విడిగా బుట్టలో చేర్చి ఆ బాలికకు సహాయపడ్డాడు. మంచి వ్యాపారము చేసుకోవలసిన నీకు నేను మా స్నేహితులు బుట్టను పడగొట్టి తొందరపాటువల్ల శ్రమను కల్గించాము. క్షమించాలి.

ఆనందంగా గడుపవలసిన రోజును దుఃఖమయం చేసినందుకు చింతిస్తున్నానని తెల్పాడు. వెంటనే జేమ్స్‌కు బైబిలు వాక్యము స్మరించాడు. మాటలతోకాక క్రియలతో ప్రేమించాలి. అవసరములో నున్న వారిని ఆదుకోవాలి. 40 డాలర్లు తీసి ఆమె చేతిలో వుంచాడు. 2500 రూ. విలువ గల సొమ్ము అందుకొని గ్రుడ్డిబాలిక కన్నీరు కార్చింది. “అయ్యా, మీరు యేసు ప్రభువుగారేనా? నన్నాదుకొని సహాయం చేసే మానవులుండరు కదా!” అని ప్రశ్నించింది. అమ్మా, నేను క్రీస్తును కానమ్మా. నీవు చెప్పిన క్రీస్తు చాల దయగల మంచి దేవుడు. అందరికీ ప్రభువు. అందరి అవసరాలు తీర్చుటకు ఎల్లప్పుడు మనకు తోడుగా నుంటారు. ప్రేమమయుడు. అని చెప్పి నేను క్రీస్తును ప్రేమించే ఒక సామాన్య వ్యక్తినే అని తెల్పాడు. ఆయన తగ్గింపు మాటల్ని వింటూ కృతజ్ఞత తెల్పింది. “అయ్యా, నేను ఈ రోజు ప్రార్థించిన

ప్రార్ధన ఏమనగా "ప్రభూ పొరపాటున నా ఏపిల్ పండ్ల బండిని పడవేసికున్నాను. యీ పండ్లన్నీ గ్రుడ్డిదాన్నయినందున చెదరిన పండ్లను ఏరి చేర్చుకోలేను గనుక ప్రభువా, మీ దూతల్ని పంపి సహాయం చేయండి." అన్నాను. దేవుడే నా ప్రార్ధనల ఫలితంగా దేవుని ప్రతినిధిగా దూతగా మిమ్ములను పంపారు. ఆ తర్వాత జేమ్స్ విమానాశ్రయం చేరు దారిలో "నీవు క్రీస్తువా" అని ప్రశ్నించిన గ్రుడ్డి బాలిక ప్రశ్నగూర్చి ఆలోచించాడు. క్రీస్తు అనుచరులమైన మనము పత్రికలము, లోకం మనల్ని మన ప్రవర్తనను గమనించునని జాగ్రత్తగా జీవించాలి. కుళ్ళిన పండ్లు మంచి పండ్లు ఏరినట్లు మనలను ప్రత్యేకించగలరని నమ్మాలి. అందరూ నాతో క్రీస్తును చూడ ఆత్మతో నన్ను నింపుము దేవా అని ప్రార్ధించి ప్రతిచోట నీ సాక్షిగా ప్రభువా నేనుండునట్లు ఆత్మాభిషేకము నిమ్ము. ఆత్మదేవా అని ప్రార్ధించు స్నేహితుడా!

# 18. ఆత్మ విలువ - నలుగురు భార్యలు

## *Four Wives*



ప్రతి క్రైస్తవుడు తన ఆత్మను పోషించుటలో తగిన కృషి చేయాలి. దానికి మూలాధారము బైబిలు పఠనము, ప్రార్ధన, సహవాసము, పరిశుద్ధాత్మ అనే నాలుగు ఆయుధాలు వాడాలి. పొలమనే లోకంలో మంచి విత్తనాలే వాక్కు. ప్రతి పుస్తకము కరపత్రమూ దేవుని విత్తనమే. ప్రార్ధించే వ్యక్తులు దేవుని రాజప్రతినిధులు. ప్రార్ధన చేయని వారిని దేవుడు వుపయోగించుకొనలేడు.

కొలస్సి 3 : 16 సమస్త విధములైన జ్ఞానముతో దేవుని వాక్యాన్ని మీలో సమృద్ధిగా నివసింపజేయాలి. ఆత్మీయాభివృద్ధి అత్యవసరమని అసలు ఆత్మవిలువ తెలిపే ఒక గాధ ఆత్మీయ నేత్రాలు తెరుస్తుంది. అనగా అనగా ఒకరాజుకు నలుగురు భార్యలుండేవారు. మొదటి మూడు భార్యలకు భిన్నంగా నాల్గవ భార్యకు సర్వ సౌకర్యాలు కల్గించేవాడు. అతి ఆప్యాయంగా చూచుకుంటూ అందమైన అత్యంత విలువైన వస్త్రాలు బహుమతిగా అందించేవాడు. అతి శ్రేష్టమైన వస్తువులతో సంతృప్తి పరచుటకు తన విలువైన సమయాన్ని వినియోగించేవాడు. మూడవభార్య పట్లకూడా అతి ఆపేక్ష కనపరుస్తూ వివిధ దేశాలు పర్యటిస్తూ తోడుగా తీసుకొని వెళ్ళి అనేక వింతలు చూపించి

ఆహ్లాదాన్ని కల్గించేవాడు. ఆ రాజునకెల్లపుడూ ఒకే భయం వెన్నంటి ఉండేది. ఆ రాజును పూర్తిగా వదిలిపెట్టేసి ఎవరితోనైనా లేచిపోతుందా? అని తలచి బాధపడేవాడు. ఇక రెండవభార్యను చాల నమ్మకముగ వెంబడించి ప్రేమించాలని ఆప్యాయంగా చూస్తూ ప్రేమకనపరుస్తూ సంతోషం కల్గించేరీతిగా మెలిగేవాడు. ఆమె కూడా రాజు హృదయాన్ని గ్రహించుకొని చాల దయతో అవగాహనతో, ఓర్పుతో రాజు మనస్సు గ్రహించి అవసరాలన్నీ సమకూర్చి ఆనందపెట్టుటకు తనకు తోచినరీతిగా సపర్యలు చేసేది. రాజునకు సంభవించిన సమస్యలలో అతి సమర్ధతతో చాకచక్యంతో నిర్వహిస్తూ కష్టసమయాల్లో ఆదుకొని తోడుగానుండేది. యీ ముగ్గురు భార్యలను మించి మొదటిభార్య అతి గౌరవమర్యాదలనందిస్తూ అంకితభావంతో కార్యేషు మంత్రి, చరణేసు దాసి, కంటే మిన్నగా రాజ్యభారం వహించేది. ధనవ్యవహారాలలో అమూల్య సలహాలనందించేది. యిక రాజ్యవ్యవహారాలన్నీ అతి సమర్ధతతో అతి స్వల్ప వ్యవధిలో అద్భుతంగా నిర్వహించే నేర్పు ప్రదర్శించేది. ఎందుకో మొదటి భార్యను గణనీయంగా అలక్ష్యము చేసేవాడు. నిర్లక్ష్యంగా ఉంటూ తప్పించుకొని తిరిగేవాడు. ఆమె వెంటబడినా తప్పించుకొని తిరిగేవాడు. ఎలాగూ నన్ను ప్రేమించావు. గనుక నీతో సమాధివరకు రాగలను. అంతే. అంతకుమించి మీతో నా సమయము వెచ్చించే తీరిక నాకేమాత్రమూ లేదని చెప్పుటకు చింతిస్తున్నానని తీయని మాటలు చెప్పి మెల్లగా దూరమైంది. రెండవ భార్య కూడా మూడవ భార్య, నాల్గవ భార్య చెప్పినట్లే నిర్లక్ష్యంగా జవాబిస్తూ నేను కూడా తిరిగి వివాహం చేసుకోవాలని నా వాళ్ళంతా నన్ను హెచ్చరించారు. మీరెలాగూ మరణించక తప్పదు. మీతోపాటు ఏడుస్తూ గడిపితే నా ఆనందమైన సమయం వృధా చేయగలనా? సరే, మొదటి భార్యను ఎన్నడూ ఆదరించకపోయినా నాకెంతో సహాయపడింది గనుక అడిగి ప్రయత్నించాలని ఆరాజు చాల ఆశతో ఆమెను అడిగాడు. “నాకీసమయంలో ఎవరూ లేరు. ముగ్గురు భార్యలూ నన్ను తూలనాడి విడిచివెళ్ళారు. నాకు చాల ఒంటరి జీవితము పరిమితమయింది. నాకు ఎవరైనా నా బాధలో రోగములో తోడుండాలి గనుక నీవైనా నాకు సహాయపడగలవా? నీవు నాకెంతో సహకరించి ప్రేమించావు గానీ నేను నిన్ను, నీ ప్రేమను, నీ పరిచర్యను గుర్తించలేదు. క్షమించు. అని పశ్చాత్తాపంతో ప్రాధేయపడి అడిగాడు. మొదటి భార్య వెంటనే ఆయన అభ్యర్ధనను అంగీకరించి మీతోనే వుంటాను. మీ సంరక్షణ నా బాధ్యత అని చేరి సపర్యలు చేయసాగింది. వెంటనే రాజు, నా జీవితంలో ప్రాధాన్యతనిచ్చి ప్రేమించి గౌరవించవలసినది మొదటి భార్యనేనని గ్రహించి మంత్రిని పిలిపించి మొదటిభార్య విలువను బట్టి ప్రతివ్యక్తి మొదటి భార్య విలువను చాటించి గౌరవించాడు.

దీని భావమేమనగా రాజు ప్రేమించిన నాల్గవభార్య మనము పోషించే శరీరమే. దీనిని విలువైన వస్త్రాలు కొని అలంకరిస్తాము. ఎంతో సమయాన్ని వెచ్చించి దానిని గొప్ప ఆహారపదార్థాలనందించి పోషించుటలో కాలయాపన చేస్తాము. చివరకది మట్టిగా మారిపోతుంది. నిన్ను వదలిపోతుందని గ్రహించి ఆలోచించలేము. శరీరాశ, నేత్రాశ జీవిత డంభమే ఆదర్శముగా జీవిస్తాము. వీటికతీతంగా జీవించాలి. ఇక మూడవభార్యను ప్రేమించుటలో అర్ధమేమనగా మనజీవిత గమనంలో ఆస్తి, పరపతి, వస్తుసంపద, వేదికలెక్కి జనాల్ని చప్పట్లు, అభినందనలు కోరే పేరాశలు. అవి కూడా ఒకేరోజు శూన్యమని మోసం చేస్తాయి, దూరమవుతాయి. రెండవ భార్య ఉనికి ఏదనగా జీవితాంతం వెన్నంటి ఉన్నట్లు భ్రమకల్గించే స్వకీయుల ఆత్మీయతలు, స్నేహితులు తల్లిదండ్రుల ప్రేమ నీడలా తరిగిపోతాయి, కన్నబిడ్డల ప్రేమ కలగా మిగిలిపోతాయి. బంధుమిత్రుల ప్రేమ వెలుగుచున్న ప్రేమదీపము. నూనె వున్నంతకాలమే వెలుగునిచ్చి ఆరిపోతుంది. భార్యభర్తల ప్రేమ వికసించిన ప్రేమపుష్పము. కాలక్రమంగా మోడుగా మారిపోవు ప్రమాదముంది. యిదే దీనిప్రేమ. మీరంతా సమాధివరకు వస్తారు. కన్నీరుకార్చి దూరమైపోతారు. నిత్యత్వం వరకూ తోడురారు. మొదటిభార్య నీలోనున్న ఆత్మ. ఆత్మ తాను సృష్టించిన సృష్టికర్తను చేరుతుంది. ఆత్మను ఆర్పక ఆత్మను పోషిస్తూ క్రీస్తుతో జీవించే సదాకాలము కొరకు నిరీక్షిస్తూ ఈలోకంలో ఏకైక మార్గము జీవము సత్యమైన క్రీస్తును వెంబడిస్తూ ప్రయాసపడి భారము మోయు సమస్తమైన వారలారా! నా యొద్దకు రండని ఆహ్వానించు క్రీస్తును స్వీకరించి సదాకాలము జీవించే నిత్యత్వం కొరకే నిరీక్షించే జీవితాన్ని ఈ లోకంలోనే ఎన్నుకొని సాగిపోవాలి. ఆత్మకు విలువనిచ్చి సాగిపో.

# 19. క్రీస్తు ప్రేమ - తల్లి ప్రేమ

**యెషయా 49 : 15 "తల్లి తన గర్భమున పుట్టినబిడ్డను కరుణింపకుండా తన కన్నబిడ్డను మరచునా? వారైనా మరచుదురుగాని నేను నిన్ను మరువను."**



క్రీస్తు లోకానికి వెలుగైయున్నారు. నూనెదీపాన్ని వెలిగిస్తుంది. దేవునిపై ప్రేమ జీవితాన్ని వెలిగిస్తుంది. జీవితమే ఒక విద్యాలయమయితే నేర్చుకోవడానికెంతో ఉంటుంది. క్రీస్తుప్రేమను పౌలు చక్కగా చెప్పారు. దాని లోతు ఎత్తు వెడల్పు కొలిచేది కష్టము. సముద్రమంత

లోతైనది ఆకాశమంత ఎత్తు నా యేసుప్రేమ కూడా అట్టిదే అని పాట పాడగలము. ఒక ఊర్లో ఒక కుటుంబము చిన్నయింట్లో కాస్త దూరంగానే ఉండేది. ఒకసారి యింటాయన ఊర్లోకి పనిమీద వెళ్ళిన సమయంలో వర్షం తీవ్రమై వరదగా మారింది. కొంతసేపట్లో ఆ యిల్లంతా నీటితో మునిగిపోయింది. తల్లి ఒక్కతే చిన్నబాబుతో యింట్లో వుంది. యిద్దరూ మరణించే సమయము ముంచెత్తేస్తే ఎలా అని ఆలోచించిన తల్లి బాబును ఎత్తుకొని నీటిలో యీదుకుంటూ వెళ్ళుచూ ఒక చెట్టును ఆశ్రయించింది. వింతైన శక్తి ఆవరించింది. బలాన్నంతా కూడగట్టుకొని బాబును ఆ చెట్టుకొమ్మలపై ఎత్తైన స్థలములో కొమ్మల మధ్య నిలిపింది. తన చీర విప్పి క్షేమంగా పడిపోకుండా గుడ్డతొట్టివలె అమర్చి గట్టిగా పడిపోకుండా కట్టేసింది. బాబు హాయిగా నిద్రపోతుండగా ఆమె ప్రవాహవేగములో ఎటో కొట్టుకొని పోయింది.

ఒకగంటలో వర్షం తీవ్రత తగ్గింది. ఊరివారంతా పరుగెత్తి వచ్చారు. తల్లిశవమై చాలదూరంగా కొట్టుకొని పోయి ఉంది. చీర ఆమెపై లేదు. బిడ్డకోసం వెదికారు. కాసేపటికి చెట్లవద్ద నుండి బాబు ఏడ్పు వినిపించగా ఊరివారంతా బాబును చెట్టుపైనుండి రక్షించారు. తల్లి తన బిడ్డను రక్షించుటకై తన ప్రాణమును త్యాగం చేసిందని క్రీస్తుకూడ మానవాళిని రక్షించుటకై మరణించుటలో చూపిన త్యాగము తరతరాలకు పరలోకంలో స్థానాన్ని సుస్థిరము చేయుటకే కదా! ప్రతివిశ్వాసి క్రీస్తు ప్రేమను గుర్తించి రక్షణ స్వీకరించాలి.

క్రీస్తును పోలి జీవించాలి. ఒక విదేశంలో మిషనరీ సేవార్థం అడవిగుండా వెళ్తూ బూడిదరంగు కోడిని చూచి ఆగాడట. తనప్రక్కగా ఆ అడవిజాతివారికి క్రీస్తును గూర్చి చెప్పాలని ఆశిస్తూ పర్యటించే సమయంలో ఆ కోడి కన్పించగా అందరూ సమీపించారట. వారిలో ఒకరు ఆ కోడిని కదపాలని ఆశించి కర్రతో కొట్టాడట. జలజలా బూడిద రాలిపడిందట. ఆ కోడిరెక్కలక్రింద చిన్నిచిన్ని కోడిపిల్లలు బుడిబుడి నడకలతో బయటకు వచ్చాయట. అంతా ఆశ్చర్యపడ్డారట. పరిస్థితి గ్రహించారట. ఆ ప్రాంతమంతా గతంలో మంటలతో కాలిపోయినపుడు తల్లికోడి తన రెక్కల క్రింద తన పిల్లలకు ఆశ్రయమిచ్చి వాటిని బ్రతికించుటకై ఆ రెక్కలు క్రప్పి తాను వేడికి బలై మరణించింది. ఆహ మిషనరీకి క్రీస్తుసిలువ త్యాగం ప్రేమనుగూర్చి వివరించడానికి తల్లికోడి త్యాగము వివరించగా అడవిజాతివారు క్రీస్తును రక్షకునిగా అంగీకరించాట. క్రీస్తుప్రేమ త్యాగము మనలకు పాపవిముక్తి కల్గించి పరలోక వారసులను చేయు భాగ్యాన్నిస్తుంది.

మరొక తల్లి జీవితానుభవాలే మెర్సీ అనే స్త్రీ తన భర్త మరణించగా ఏకైక కుమారుడైన ప్రసాద్‌తో తన జీవితాన్ని ఓర్పుతో గడిపేస్తుంది. ఆమె నిరుపేద. బంధువులంతా దూరమయ్యారు. మనిషి చనిపోతే ధనం వెంటరాదు. చుట్టాలు స్నేహితులు శ్మశానం వరకే వస్తారు. ఎవరి క్రియల చొప్పున వారి పాపపుణ్యాలు మాత్రమే తోడువస్తాయి. మెర్సీ భర్త అప్పులు చేసి పోయాడు. తను మంచి నిజాయితీగల జీవితం జీవిస్తూ తన తోడుగా దేవుని సన్నిధి ఉన్నదనే ధైర్యంతో గతం గూర్చి దుః ఖిస్తూ భవిష్యత్తు గూర్చి భయపడక పొలంలో కూలీపని చేస్తూ కుమారునికి మంచిమాటలు చెప్పుకుంటూ చదువుకోమని బడికి పంపించేది. పుస్తకాలు దుకాణంలో అమ్మేసి, మాస్టారును ఎదిరిస్తూ బడిమానేసి అల్లరిగా తిరుగుతూ తల్లిని విసిగించ సాగాడు. చిన్న చిన్న దొంగతనాలు చేయసాగాడు. అసలు సిగ్గు పడాల్సింది నేరం చేసేటప్పుడే గానీ శిక్ష అనుభవించేటప్పుడు కాదని అతనికి తెలియలేదు. స్వార్ధపరులు దురాశపరులు స్నేహితులయ్యారు. వారితో మంచిపనులు జరుగవుగాని దుర్గతికి నడిపించేస్తారని గ్రహించలేకపోయాడు. తల్లి చాలాసార్లు బుద్ధి చెప్పుట విని విసిగిపోయి ఎంతకాలము నీవు అట్టే హెచ్చరికలన్నీ వింటూ ఉండగలను? యితర పిల్లల వలె సర్దాగా జీవించాలని వుంది అని చిన్న చీటి వ్రాసి తల్లి పనికి వెళ్ళినపుడు యింట్లో పెట్టి యిల్లు వదిలి పారిపోయాడు.

ఒకే ఒక కుమారుడు తనను ఆదరించి పోషించాలని ఆశించింది. ఒక్కసారిగా తన జీవితం చీకటిమయమయిపోయింది. దుఃఖంతో క్షణాలు యుగాల్లా గడుస్తున్నాయి. ఓర్పు శక్తినిస్తుందని తెలిసి దైవభక్తి కల్గిన మెర్సీ పాస్టరుగారి యింటికి వెళ్ళి వారి పనిమనిషిగా యింటిపనులు చేస్తూ ఆయన చెప్పే బైబిలు వాక్యాలన్నీ హృదయంలో దాచుకొని ఆదరణ పొందేది. “ఓ ప్రభువా మా అబ్బాయి ప్రసాదును క్షమించు. వాడెక్కడున్నా నీ దూతలని కాపుదలగా ఉంచు. తల్లి ప్రార్ధనలు కంచెగా ఉంటాయని పాస్టరుగారు చెప్పారు. అగస్టీను భక్తుని కొరకు తల్లి అంగలార్చి ప్రార్ధించగా దూరంగానున్న బిడ్డ మారుమనస్సు పొంది భక్తుడయ్యాడని తెలుసుకున్నాను. తల్లి కన్నీటి ప్రార్ధనలు బాల్యంలో నేర్పిన కంఠతావాక్యాలు బిడ్డలలో పనిచేస్తాయని ఆశతో ప్రార్ధిస్తున్నాను. దేవా. నా కుమారునిలో పశ్చాత్తాపం కల్గించి నా దగ్గరకు చేర్చండి. అని దీనంగా కన్నీటితో ప్రార్ధించింది.

కొన్ని నెలల తర్వాత ఒక ఉత్తరము అందింది. చాల ఆశతో తెరిచి చదివింది. ఒక్కసారిగా దుఃఖభారంతో క్రిందపడి రోదించసాగింది. పాస్టరుగారు విషయాన్ని

గ్రహించారు. ప్రసాద్ చెడు స్నేహాల వల్ల ఒక హత్యానేరంలో ఉరిశిక్షకు గురయ్యాడు. జైలులో దుఃఖంతో ఉండి తల్లిని చివరిగా చూడాలని ఆశించాడు. తల్లి ఎంతో దుః ఖభారంతో కుమారుని చూడాలని పట్నం ప్రయాణమయింది. ఆకలి బాధలకోర్చి అడ్రసు ప్రకారం ప్రసాద్‌ను బంధించిన జైలు చేరింది. కుమారుడు తల్లిని చూచి బావురుమని వెక్కి వెక్కి ఏడ్చాడు. అమ్మా, నన్ను క్షమించు. నీవు చెప్పినట్లు వినలేదు. నీ మాట వింటే నేనిక్కడ ఉండేవాడిని కాదు. అంతా అయిపోయింది. నాకెవరూ సహాయము చేయలేదు. నిన్ను చాల దుఃఖపెట్టాను." అని ఏడుస్తూ చెప్పాడు. తల్లి తన కుమారుని రక్షించుకోవాలని చాల ఆశకల్గింది. జడ్జిగారి కాళ్ళమీద పడి ఏదోరీతిగా ఉరిశిక్ష తప్పించాలని ప్రాధేయపడాలని ఆయన దగ్గరకు వెళ్ళింది. "అయ్యా, మీరేమి చెప్పినా చేస్తాను. నాకే ఉరిశిక్ష వేయండి. లేదా ఏమి చేయమన్నా సిద్ధంగా ఉన్నానండి అని ఏడ్చి కాళ్ళు పట్టుకొని బ్రతిమలాడింది. ఆ జైలువారి భోజనము కొరకు పొలములో పంట పండించేవారు కోత కోయుటకు సిద్ధంగా కన్పించగా జడ్జికి ఒక ఆలోచన వచ్చింది. ఆమెతో పని చేయించుకొని శిక్ష ఎలాగూ తప్పించలేను. గనుక ఆ పొలమంతా ఒక్కదాన్నే సాయంత్రంలోపు కోయగల్గితే తన కుమారుని వదిలిపెట్టగలనన్నాడు. వృద్ధురాలు ఎట్లైనా ఆపని పూర్తి చేయలేదు. శిక్ష రద్దు చేయనవసరము రాదు అని దురుద్దేశంతో జడ్జి నిర్ణయించాడు. ఈ లోకాధికారులెన్నడూ యుక్తిగలవారు. స్వార్థపరులే. మర్సీ లేని శక్తిని కూడగట్టుకొని చాల ఓర్పుతో నడుము బిగించి పొలము కోయసాగింది. మధ్యలో ఒక గ్లాసు మంచినీరు కూడ త్రాగలేదు. పట్టుదల అనే సారవంతమైన భూమిలోనే విజయమనే మొక్క మొలుస్తుంది. ఎదురుదెబ్బలెన్ని తగిలినను సాధించవలసిన లక్ష్యం నుండి వెనుకంజ వేసేవారు పిరికివారు. మెర్సీ ధైర్యముగల స్త్రీ గనుక ఓర్పు పట్టుదలతో చివరి పన కూడా కోసేసింది. జడ్జిగారు ఆశ్చర్యంతో అవాక్కయ్యాడు. అయ్యా, మీరు చెప్పినట్లే చేనంతా కోసేసాను. నా ప్రసాద్‌ను విడుదల చేయండయ్యా అని చెప్పుచూనే నోటినుండి రక్తం కారుచుండగా క్రింద పడిపోయి ప్రాణాలు కోల్పోయింది. తన కుమారుని విడుదలకై ఆమె తన ప్రాణత్యాగము చేసింది. తల్లి ప్రేమ చాల విచిత్రమైంది. పిల్లలు ఎంత బాధించినా, మాట వినకపోయినా పిల్లలను మర్చిపోలేదు. ఎన్ని తప్పులు చేసినా క్షమించు ప్రేమ కల్గి ప్రాణాన్ని అర్పించే త్యాగము చేయగలదు. తల్లిని మించిన ప్రేమ ప్రేమిస్తానని క్రీస్తు వాగ్ధానాన్ని మరువగలమా?

# 20. పరలోకమెట్లుంటుంది?

**ప్రకటన 22 : 5 "రాత్రి యిక ఎన్నడూ ఉండదు. దీపకాంతియైనను సూర్య కాంతియైనను వారికక్కరలేదు"**



ఒక విశ్వాసియైన డేవిడ్ అనే పేరుగల వ్యక్తికి కలలో పరలోకము ప్రత్యక్షమయింది. దేవదూతలు దర్శనమిచ్చారు. ఒక దేవదూత చేయిపట్టుకొని ఒక పెద్దహాలు వంటి గదిలో ఎందరో దూతలున్న గదిలోనికి తీసుకొని వెళ్ళారు. ఆ గది మొదటి విభాగము దగ్గరకు తీసుకొని వెళ్లక ఆ ప్రధానమైన దూత చెప్పినదేమనగా "డేవిడ్ భూలోకంలో ప్రార్ధనా విజ్ఞాపనలన్నీ యీ ప్రాంతంలో చేరే స్థలములో పెద్దలిస్టులో వున్న ప్రార్ధనలు చీటీలన్ని వరుసగా విప్పి చదువుచుండగా చూచాడు. చాల హడావిడిగా పని జరుగుచునే ఉంది. ఆ తర్వాత యిద్దరూ కలసి రెండవ విభాగముగా నున్న గదిని చేరారు. యీ ప్రాంతములో భూలోకంలో ప్రార్ధించిన ప్రార్ధనలకు జవాబుల నందించే స్థలము ఆశీర్వాదములు కావాలని ఎందరో కోరారు. వారందరికీ దీవెనలను అందించే పనిలో ఎందరో దూతలు చాల తీవ్రంగా పనిచేయుట చూచాడు. మూడవ విభాగమునకు డేవిడ్‌తోనున్న దూత ప్రవేశించగా ఒకే ఒక దూత ఒంటరిగా పనిచేయుట గమనించాడు.

ఒకే ఒక దూత పనిచేయుట చూచినందుకు చాల పని తక్కువగా ఖాళీగా కూర్చుని ఒక్కదూత ఉన్నదేమి? అని అడుగగా, ఎందరో ఆశీర్వాదాలు అందుకొని కూడా అంద్యాయని తెల్పేవారెవరూ లేరు. చాల కొద్దిమంది మాత్రవేు ఆశీర్వాదాలుంటాయని తెల్పి జవాబు పంపగల్గారు. మానవుల స్వభావమీరీతిగానే ఉంటుంది అన్నాడు. కృతజ్ఞత తెల్పుటకు చాల నిర్లక్ష్యము చేస్తారు. ఏ విషయాల్లో కృతజ్ఞత తెల్పాలని కోరుకుంటారు? మీ యిల్లు నివసించడానికి అన్ని వసతులతో ఉంటే దానికి కృతజ్ఞత తెలపవచ్చు. భోజనము దాచుకొనుటకు ఫ్రిడ్జ్ ఉంటే అది కూడా మంచిదే. ధరించుటకు వస్త్రాలుంటే కూడా మంచిదే. తలదాచుకొనే కప్పు వున్న యిల్లు, నిద్రించుటకు పడక యివన్నీ వుండే లోకంలో 751 అదృష్టవంతులుగానే వుంటారు. బ్యాంకులో డబ్బులుంటే గొప్పవారు కావచ్చు. పర్స్‌లో సొమ్ము ఉంటే గొప్పవారిగానే పరిగణించవచ్చు. యుద్ధంలో నిలిచే ధైర్యము భయం లేకుండా ఎదుర్కొనగల్గితే అది చాలా విలువైనది. స్వంతంగా కంప్యూటరు వుంటే అవకాశాలున్న అదృష్టవంతుడవు కావచ్చు. ఉదయాన్నే లేవగానే ఆరోగ్యంగా లేచామంటే తప్పక

ఆరోగ్యవంతముగా వుంటాము. ఒంటరిగా ఉండే పరిస్థితి లేనిచో బాధించేవారు లేకున్నచో అదే గొప్ప భాగ్యమని దేవునికి కృతజ్ఞతలు తెల్పాలి. ఆకలితో తిండిలేని స్థితి లేకుంటే ఎంతగానో స్తుతిస్తూ కృతజ్ఞతలు తెల్పాలి. నీ తల్లిదండ్రులిద్దరూ సజీవంగా ఉండి, నీవు వివాహ అనుభవంలో ఆనందిస్తే అది ఎంతటి ధన్యతయో లెక్కించలేము. నీ తలపైకెత్తి నీవు హాయిగా నవ్వగల్గితే చాల ఆనందాన్నిస్తుంది. నీవీ సందేశాన్ని చదివి యిష్టంగా ఉపయోగకరమైన విలువైన తలంపులు పొందానన్న సంతృప్తిగల వ్యక్తివైతే ఎన్నో లక్షలమంది కన్నా చదువు వచ్చి చదవగలిగినందుకు భాగ్యవంతుడవని దేవుని మనస్ఫూర్తిగా కృతజ్ఞతలుత తెల్పు. తర్వాత ఈ తలంపులు రచించిన రచయిత కొరకు, యీ పుస్తకాన్ని ప్రచురించిన వ్యక్తి కొరకు ప్రార్థించు. లెక్కించలేని స్తోత్రముల్ దేవా నీ కొరకై అర్పింతును. యింతవరకు నా జీవితములో నీవు చేసిన మేలులకై ఏమివ్వగలను? నా రక్షణ పాత్ర చేబూని కృతజ్ఞతలనందించగలను.

# 21. వినయము విలువ

**అమెరికా ప్రెసిడెంటు నేర్పించారు.**

**మత్తయి 5:5** **"సాత్వీకులు ధన్యులు.వారు భూలోకమును స్వతంత్రించుకొందురు."**



ఒకరోజు పెద్ద దుంగలను ఎత్తి ఓడలో వేయు పనివారు పనిచేసే స్థలములో పనివారంతా ఎంతో కష్టంతో ఆ దుంగను మోస్తున్నారు. వారంతా అలసిపోవుట, ఒక గుఱ్ఱముమీద వస్తూ ఒక వ్యక్తి చూచాడు. ఆ దుంగలపని చేయించే కమాండరు అతి రౌద్రంతో కోపంతో నడుము మీద చేసివేసి గర్వంగా కట్టి దులుపుతూ పనిచేయిస్తూ వుండగా అపరిచితుడు చూచి నీవుకూడా బలంగా ఉన్నావు కదా! ఒక చేయి వేసి వారికి సహాయపడవచ్చుకదా! అని సలహా యిచ్చాడు. పోవయ్యా పెద్దమనిషీ, నీకెందుకు? నేను అధికారిని. పనివారితో కలిసి పనిచేయాలా? నీ సలహా పాటించన వసరము లేదు. అని నిర్లక్ష్యంగా జవాబిచ్చాడు. ఆ క్రొత్తవ్యక్తి మెల్లగా గుఱ్ఱము దిగి పనివారిని సమీపించి ఆప్యాయంగా పలుకరించి, మీకు సహాయపడనా పట్టండి కలసి మోద్దాము అంటూ ఆ దుంగను మోస్తూ వారిని ధైర్యపరుస్తూ ప్రోత్సహించగా చాల తేలిగ్గా పని ముగించారు. వారంతా

ధన్యవాదాలు చెప్పారు. ఆ అపరిచిత వ్యక్తి వెంటనే మీకెప్పుడైనా అవసరమైతే నన్ను పిలవండి నేనే కమాండర్ యిన్ ఛీఫ్ అనగా ఆయన అమెరికా ప్రెసిడెంటుగా పనిచేసిన మంచి విశ్వాసియైన జార్జి వాషింగ్‌టన్ గారు. ఆ అధికారి ఆ క్షణము సిగ్గుపడి వంగి క్షమాపణ కోరాడు. ఇక నేను పెత్తనము చేయకుండా పనివారితో కలసి పనిచేస్తానండి అని తెల్పాడు. అంత గొప్పపదవిలోనుండి కూడా తగ్గింపు సహనాన్ని చూపగల్గిన వ్యక్తి ఎవరివద్ద ఆ వినయాన్ని నేర్చుకొన్నాడని తెలుసుకొనగలిగితే మనకీ మాదిరి చూపిన యేసుక్రీస్తు ప్రభువే. ఏసుక్రీస్తుకు కల్గిన ఈ మనసు కల్గియుండాలి. క్రీస్తు స్వయంగా యిచ్చిన సాక్ష్యం నేను సాత్వికుడను. దీనమనస్సు కలవాడను. మీ మీద నాకాడి ఎత్తుకొని నా యొద్ద నేర్చుకొనుడి. నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను వున్నది మత్తయి 11 : 29.

క్రీస్తు మనకై సిలువ మరణమును భరించుటలో మోషెకూడా సాత్వికుడు నా యిల్లంతటిలో నమ్మకమైనవాడు. దేవుడిచ్చిన సాక్ష్యము గొప్పది. సిలువ గూర్చిన వింత అందరినీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఒక డాక్టరు శరీరంలో భాగాలన్నీ పరీక్షించి తెలిసికోవాలి గనుక అతనిచ్చిన సాక్ష్యమేమనగా ఎంత గొప్పదేవుడు మనకున్నాడు? ఎంత గొప్ప అవయవాల అమరికను మానవునిలో వుంచిన ఆయన జ్ఞానమెంత గొప్పది? దేవుడు లేడని బుద్ధిహీనులు మాత్రమే తలంచగలరు. దేవుని ఘనపర్చి ఆరాధించుట మానవుని విధి. కొలసి 1 : 15-17 "ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు. సర్వము ఆయనయందు సృజింపబడెను. ఎన్నో వేల సంవత్సరాల క్రితము లామినిన్. మన శరీరంలో సెల్ ప్రొటీనులు కణముల నిర్మాణము యీ రీతిగా పటములో సిలువ ఆకృతిగానుందని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. ఆదాము శరీర నిర్మాణములోనే కణాలు ఏర్పడినప్పుడే ఈ ఆకృతి ఉన్న నిజము ఆశ్చర్యము కల్గించగలదు. ఆ క్రీస్తు మనకై తగ్గించుకొని రక్షణనిచ్చినందుకు స్తుతించి కీర్తించుదాము.

# 22. దేవుని స్వరము వినాలి

**యోహాను 10 : 3 "గొర్రెలు అతని స్వరము వినును. అతడు తన స్వంత గొర్రెలను పేరుపెట్టి పిలిచివాటిని వెలుపలికి నడిపించును."**



ఒక యజమానికి రెండు గుఱ్ఱాలు ఉండేవి. వాటికి చక్కని ఆశ్రయము కల్గించి అతిప్రేమతో పెంచుకొనేవాడు. దానిని నడిపించునప్పుడు మాత్రమే ఒక గుఱ్ఱమునకు కండ్లు లేవని తెలియును. ఆ యజమాని మంచి గుఱ్ఱానికి బెల్టు కట్టి దానికి ఒక గంటను అమర్చియుంచాడు. ఆ గుఱ్ఱము నడుచునపుడు శబ్దం వచ్చిన వెంటనే రెండవ గుఱ్ఱము దానిని సమీపించి దానిని అనుసరించి యజమాని కోరిన స్థలానికి చేరుట పరిపాటి. పనికి ప్రయోజనము లేదని గ్రుడ్డి గుఱ్ఱాన్ని తృణీకరించి వదిలివేయక దానిని ప్రేమతో ఓర్పుతో సంరక్షించి అతి తెలివిగా రెండవ గుఱ్ఱము అడుగుజాడలలలో జీవించే అవకాశము కల్గించిన యజమాని ప్రేమ మంచి గొర్రెలకాపరియైన క్రీస్తును సూచిస్తుంది. అవి కలిసి తింటూ కలిసి వారి ఆశ్రయస్థానము చేరుట చూచేవారికి ఆశ్చర్యము కలిగిస్తుంది. గంట స్వరాన్ని గ్రుడ్డిగుఱ్ఱము అతి జాగ్రత్తగా వినుటకు అలవాటు చేసుకోగల్గింది. మన కాపరికి మనము తెలుసు గనుక పేరు పెట్టి పిలుస్తారు. స్వరము గుర్తించి గొర్రెలు కాపరిని వెంబడించిన రీతిగా మనము ఆయన స్వరం వినాలి. ఫిలిప్పు ఆత్మస్వరాన్ని విని రథమునొద్దకు పరుగెత్తి ఫిలిప్ నపుంసకునికి వాక్యం బోధించి బాప్తీస్మమిచ్చిన రీతిగా ఆత్మల కొరకై ప్రతివిశ్వాసి పరుగెత్తి సేవచేయుటకు సిద్ధపడాలి. అట్టి కృప మీకు కల్గుగాక. ఆమెన్.

# 23. పగిలిన తొట్టె

**యెషయా 64 : 8 "యెహోవా నీవే మాకు తండ్రివి. మేము జికటమన్ను నీవు మాకు కుమ్మరివాడవు. మేమందరము నీ చేతిపనియై యున్నాము."**



ప్రభువు చేతిలో పనివారమై యున్నాము. పగిలిన పాత్రయని దేవుడెన్నడూ తృణీకరించడు. పొంగిపొరిలే పాత్రగా మార్చగలడు. ఒక పేద వ్యవసాయదారునకు పెద్ద తోట ఉండేది. మొక్కలకు నీరు పోయుటకు దూరము నుండి కావడిమీద కుండలు రెండు ఉట్టివలె పెట్టుకొని మెడపై కాడి పెట్టుకొని బ్యాలెన్స్ చేస్తూ మోసికొని నీరు తెచ్చిపోసి మొక్కలను పెంచుట పరిపాటి. ఒకసారి ప్రమాదవశాత్తూ ఒక కుండ సరిగానే నుండగా రెండవకుండ కొంచెము బీటబారి చిట్లింది. చాల దూరంనుండి నీరుతెచ్చి గమ్యం చేరేసరికి ఒక కుండలో నిండుగా నీరుండగా రెండవ కుండలో సగము నీరు వుండేది. ఈ రీతిగా రెండున్నర సంవత్సరాలుగా కుండలలో నీరు రెండింటి బదులుగా ఒకటిన్నర కుండలు నీళ్ళు గమ్యం చేరేవి. బాగా నిండుగా నీటితో చేరిన కుండ కాలగర్భంలో అతిశయించేది. రెండవ కుండ తన అసహాయతను బట్టి సిగ్గుతో అపజయమును బట్టి బాధతో కుమిలిపోయేది. పగిలిన కుండ చాల నొచ్చుకొని వ్యవసాయదారునితో మాట్లాడి అయ్యా, రెండవ కుండవలె నీకు పూర్తి నీళ్ళనిచ్చి సహాయపడలేనందుకు సిగ్గుతో నిన్ను క్షమాపణ కోరుకుంటున్నాను. చాల దీనంగా వేడుకున్నది. ఎందుకీరీతిగా బాధపడుతున్నావు? రెండు నిండు సంవత్సరాలుగా నా కుండలో సగము నీళ్ళు మాత్రమే నీకిచ్చాను. సగము నీరు ఒలికిపోయాయి. నీ శ్రమకు తగినట్లు నిండుగా ఫలితాన్ని నీకివ్వలేకపోయాను అని దుఃఖపడింది.

నీవెన్నటికీ విచారపడే అవసరత లేదు. ఎందుకనగా ఒక్కసారి నీవు రెండు సంవత్సరాలుగా పోగొట్టుకున్ననీరు నీకు ఎంత మంచి సత్ఫలితాలనిచ్చిందో చూడగలవా సరిగ్గా దృష్టించి నీరు తెచ్చుకున్న కొలనునుండి యింటివరకు గమనిస్తే ఆదారిలో అతిసుందరంగా పెరిగిన పూల అందాన్ని చూస్తే నీవు అంతగా బాధపడే పనిలేదు. చాల గొప్పగా ఉందిసుమా! అన్నాడు. నేను నీ అసహాయతను గమనించిన మొదటి

రోజుననే రెండవమార్గములో మంచి అందమైన పూలమొక్కల విత్తనాలను నాటాను. అవి ఫలించి రెండు సంవత్సరాలలో అతి సుందరమైన ఆకర్షణీయమైన పూలుగా కన్పించుట చూచావు కదా! నీవున్న ప్రక్కలోనే ఈ ప్రక్రియ సాధ్యమయింది. ప్రతిరోజూ, నేను నాటిన వత్తనాలపై నీవు ఒలికించిన నీరు ఆ విత్తనాలు మొలిచి మొక్కలుగా రూపొందుటలో సహకరించాయి. యీ పూలు ఎందరో బాటసారులకు ఆహ్లాదాన్నందిచుటయే గాక నా యిల్లు అలంకరించుటలో గొప్ప సహకారిగా వుపయోగపడుటను బట్టి నేను చాల ఆనందిస్తూ నీకే కృతజ్ఞత తెల్పుకుంటున్నాను.

యీ కథలో పగలిన కుండవలె దీనంగా నిరాశతో ప్రభూ, పగిలిన పాత్రయని పారవేయకుమా, పొంగిపొరలు పాత్రగా నన్ను మార్చుమా సువార్తలోని పాత్రలన్నీ శ్రీ యేసును పొగడుచుండగా, సాక్షిగా నుండు పాత్రగా నన్ను మార్చి సరిచేసి దీవించు దేవా అని ప్రార్థించుట గమనిస్తాము. నా వల్ల ప్రయోజనమేమీ ఎవరికీ లేదని దుఃఖముతో కృంగిపోవుట గమనించగలము. పరమ కుమ్మరి చేతిలో మట్టిపాత్రలమే. సరియైన తన చిత్త స్వరూపములో పాత్రగా చేయుటకు ప్రభువుకు యిష్టమై యున్నది. మనము ఖాళీచేయబడిన పాత్రలుగా పరిశుభ్రతతో నుండి అందుబాటులోనుంటే ప్రభువు మంచితనంతో మనల్ని నింపి సౌందర్యముగల అందమైన పాత్రలుగా మలచగలరు. వెలుగుమయముగా మనలను రూపొందించి లోకానికి చీకటినుండి వెలుగుదారి చూపే మార్గదర్శకులుగా తీర్చు సమర్థుడు. ప్రతిచోట ప్రభుసాక్షిగా నుంచలరు. మన లోపాలను బట్టి అపజయాలను బట్టి ఎట్టి పరిస్థితులలో భయపడనవసరత లేదు. మనమున్న పరిస్థితులలోనే అంగీకరించినవారమై నిబ్బరంతో నిరాశను దూరపర్చుకోగల్గితే భయపడి దిగులు చెందే పనిలేదు. మనలో లేనివాటికై చింతించక మనము ఆయనలో ఏమైయున్నామో దానిని బట్టి తృప్తిపడాలి. భ్రువు తాకిన పాత్రలు ఉపయోగకరంగా మారునని నమ్మి యితరులను ఆనందపర్చుటతో ఆనందించాలి. యితరులను ప్రోత్సహిస్తూ ఉత్తేజాన్ని అందించాలి. మనలోని తలాంతాలను యివ్వబడిన సమయాన్ని సద్వినియోగం చేస్తూ విజేతలుగా జీవించాలి.

# 24. అవరోధాలే నా సోపానాలు

**ఫిలిప్పీ 4 : 13**

వెనుక వున్నవి మరిచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు క్రీస్తుయేసునందు ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానము పొందవలెనని గురి యొద్దకే పరుగెత్తుచున్నాను. ఒక విశ్వాసియైన దైవజనుడు తన కుమార్తెతో ఒకసారి కారులో ప్రయాణము చేయసాగాడు. ఒక్కసారిగా తుఫాను భీభత్సము చుట్టుముట్టింది. తండ్రి ప్రక్క కూర్చునియుండగా ఆ అమ్మాయి డ్రయివింగ్ సీటులోనుండగా ఆ తండ్రి "అమ్మా, కారు ఆపవద్దు. దానిని పోనియ్యాలి" అన్నాడు. అప్పటికే చాలా కార్లు ప్రక్కనుండి ఆగిపోవుట చూస్తూనే ఉంది. తుఫాను ఆగేస్థితికి రాలేదు. మరలా తండ్రిని సంప్రతించింది. "డాడీ, నేనేమి చేయను?" జవాబుగా నీవు ఏ మాత్రము కారు ఆపకు. నడుపుతూనే ఉండాలి అన్నాడు. నీవు ఆగుట అనే ప్రయత్నం చేయకు. అదే ఉత్సాహంతో కారు నడుపుచుండగా చివరకు వర్షము ఆగిపోయింది. కారు గమ్యము చేరింది. వాళ్ళ నాన్నగారు "ఇక కారు దిగి ఒక్కసారి వెనక్కు చూడు." అని చెప్పారు. ఆమె అదేపనిచేయగా వారి వెనుక ఉన్న కార్లను చూడగా వారు ప్రయాణము చేయకుండా ఆగిపోవుటను బట్టి తుఫానుకు గురై యింకా దూరంగానే యిబ్బంది పడుచునుండుట గమనించింది.

అపుడు వాళ్ళ నాన్నగారు ఆమెను దగ్గరనున్న హోటల్‌లో కాఫీ త్రాగుదామని తీసుకొని వెళ్ళి యిద్దరూ తాపీగా కాఫీ త్రాగే సమంలో "చూచావా మెర్సీ, నీవు నా మాట విని ఆ తుఫానులో సాగిపోయావు. గనుక క్షేమంగా యీ స్థలం చేరాము. జీవితంలో కూడా చాల తుఫాను వంటి శ్రమలు జీవిత ప్రయాణాన్ని ఆటంకము కల్గించగలవు. ధైర్యంగా నిరుత్సాహంతో ఆగిపోక, చేయు ప్రయత్నంతో కొనసాగిపోవాలి. ఎదుర్కొనే తుఫానులు ఆ సూర్యకాంతి ప్రకాశిస్తుందని మర్చిపోరాదు. మనమెదుర్కొనే క్లిష్టపరిస్థితుల్లో ఆగిపోరాదు. సాగిపోవాలి. దేవుడు కూడా మనపట్ల ఆగిపోయి నిర్లక్ష్యముగా నుండరు. శ్రద్ధతో మనము ధైర్యంగా కొనసాగేవరకు సహకరిస్తూ వుంటారని మర్చిపోరాదు.

ఫిలిప్పీ 4 : 13 "నన్ను బలపర్చువాని యందే సమస్తము చేయగలననే నిరీక్షణతో కొనసాగిపోవాలి. దేవుని ప్రేమను కనపర్చే మరొక సందర్భమున్నది.

అదేమనగా పాల్ అనేవ్యక్తి ఒక క్రిస్మస్ బహుమతిగా ఒక కార్‌ను పొందాడు. అది అతని సోదరుడు యిచ్చాడు. ఆకారును చూచిన అపరిచితవ్యక్తి యిది క్రొత్తకారా? అని ప్రశ్నించాడు. "అది నాది కాదండి. నా సోదరుడు నాకు బహుమతిగా యిచ్చాడని తెల్పాడు. "అహ నాకు కూడా నీ వంటి సోదరుడుంటే ఎంతబాగుంటుంది?" అన్నాడు. నా కారులో నీవు సర్దాగా తిరిగి వద్దాము వస్తావా? అని అడిగాడు. ఓ! వస్తాను అన్నాడు. సరేనండి ఒకసారి మా యింటిముందు వరకు తిరుగుదాము వస్తారా అని అడిగాడు. పాల్ నవ్వి సరేనన్నాడు. పాల్ మనస్సులో నవ్వుకున్నాడు. యింటిదగ్గర వాళ్ళంతా ఒక పెద్దకారు యింటిముందు ఆగితే చూడా లని ఆశించి వుంటాడని తలంచాడు. కాని అంచనాకు వ్యతిరేకంగా మెట్లదగ్గర ఆపగలవా అన్నాడు. వెంటనే ఆ మెట్లు ఎక్కి పైకి వెళ్ళి తిరిగి వచ్చాడు. పాల్, అతను తిరిగి రావడం గమనించాడు. అతను ఒంటరిగా రాలేదు. కుంటివాడైన అతని తమ్ముడిని ఎత్తుకొని తిరిగి వచ్చాడు. చివరి మెట్టు మీద అతనికి కూర్చొనపెట్టాడు. అతనిని ఆనుకొని కూర్చుని కారువైపు చూపించాడు. తమ్ముడూ చూచావా, నేను నీ కొరకు కొనేకారు యిలాగే వుంటుంది. అది చూపించాలని పాల్‌గార్ని అడిగాను. చూచావా అది బాగుందా? అని తమ్ముడిని ప్రేమతో అడిగాడు. వారి ప్రేమను చూచి ఆనందంతో పాల్ కుంటి తమ్ముడిని ఎత్తుకొని క్రొత్తకారులో కూర్చోబెట్టి చాల సేపు ఆ ప్రాంతమంతా కారులో త్రిప్పి చూపించి అందమైన క్రిస్మస్ కాంతిలో ఊరంతా రంగుకాంతుల మధ్య ముగ్గురూ ఆనందంగా క్రొత్త కారులో విహరించారు. పాల్ చాల ఆనందంతో ఆ క్రిస్మస్ సాయంత్రం యిద్దరు అభాగ్యులను ప్రేమించే అవకాశమిచ్చినందుకు ఆనందించి తమ్ముడిపట్ల అన్నప్రేమ వలె క్రీస్తు మనలనెంతగా ప్రేమిస్తున్నారో సరిగా గ్రహించగల్గాడు. సహోదరుని స్నేహితులని మిమ్ములను పిలుస్తానన్న క్రీస్తు మన సన్నిహిత బాంధవ్యుడని స్తుతిద్దామా?

# 25. సరియైన హృదయమెట్లుంటుంది?

**యిర్మీయా 17 : 9 "హృదయము అన్నిటికంటె మోసకరమైనది. అది ఘోరమైన వ్యాధి కలది."**



దానిని గ్రహింపగల వాడెవడు? ప్రతివ్యక్తి హృదయ పరిశీలన చేసుకొన్నపుడు ఎట్టి హృదయాన్ని కల్గియున్నారో గ్రహించగలరు. కఠిన హృదయము, సాధు హృదయము, మోసకరమైనది, దయగలది, ప్రేమగలది, జాలిగలది, సున్నితమైనది యీ రీతిగా అనేకరకాలుగా హృదయాలుండవచ్చు. ఒకరోజు ఒక యవ్వనస్థుడు ప్రగల్భాలు పలుకుచూ, ఒక పట్టణ వీధిలో నిలిచి అందరితో బిగ్గరగా అరుస్తూ చెప్పసాగాడు. "ఈ ప్రాంతంలో నివసించే మీ అందరికంటే నా హృదయం అతి సౌందర్యం కలిగియున్నది అని చెప్పాడు. అందరూ అతనిని అభినందించారు.

ఒక మచ్చ అయినా డాగు అయినా లేనిదిగా ఉంది మరింత అరుస్తూ మరల చెప్పుటకారంభించాడు. ఆ క్షణంలో ఒక వృద్ధుడు వచ్చాడు. అతని హృదయం స్కేనింగు ద్వారా ఎట్లుందో తెలుస్తుంది. బాబూ, నీ హృదయము నా హృదయం కంటె అందమైనదేమీ కాదు అని తెల్పాడు. అందరూ వృద్ధుని హృదయాన్ని చూడగా అది చాలా గట్టిగా కొట్టుకుంటుంది గాని దానినిండా మచ్చలున్నాయి. అతని గుండెలో అతుకులున్నాయి. కొన్ని ఖాళీలు కూడా వున్నాయి.

ఎందుకు నా హృదయము చాల అందమైనదని చెప్పగల్గాడు? అయ్యా, నీవు సర్దాగా అంటున్నావు కదా! నీ హృదయాన్ని నా హృదయంతో పోల్చి చెప్పు. నీ గుండెనిండా మచ్చలు మరకలతో నిండిఉన్నది కదా! అందంగా ఉన్నదని ఎలా చెప్పుచున్నావు? సరే నీ హృదయం చాల అందమైనదని చెప్పగలవు సరే, నా హృదయంలోనున్న మచ్చలను గమనిస్తే ఒక్కొక్క మచ్చ యితరులకు నేనందించే ప్రేమనుబట్టి ఏర్పడిన మచ్చలే. నా హృదయములోనున్న ఒక ముక్కను వారికిస్తే వారి హృదయంలో ఒక ముక్క ప్రేమతో నీ కందిస్తారు.

నా హృదయంలోనున్న ఖాళీలో అది అమర్చుకుంటాను. ఒక్కొక్కసారి ఆ ముక్కలు నా హృదయంలో ఖాళీలో అమరికలో నుండకపోవుటవల్ల అంచులు కొంచెము

గరుకుగానున్నాయి. ఆ ఖాళీలు పూరించిన భాగాలు నేనెందరికీ నా ప్రేమనందించానో అది తెల్పుతుంది. ఒక్కొక్కసారి నా హృదయంలో నేనిచ్చిన ముక్కకు బదులుగా వారు ప్రేమించి తిరిగి వారి ప్రేమల ముక్కను నాకివ్వనపుడు ఆ భాగము నాకు ఖాళీగా ఉండిపోతుంది. ఈ ఖాళీభాగాలు బాధ కల్గిస్తాయి. కానీ అవి ఖాళీగానే ఉంటాయి. అది ఏనాడైనా ప్రేమను తిరిగి యివ్వకపోతారా అని కనిపెడ్తూ వుంటాయి. బాబూ, యిప్పుడైనా గమనించావా? నిజమైన ప్రేమ యిలా యివ్వగల్గుతుందో? చివరికా యువకుడు నిండిన నీళ్ళున్న కళ్ళతో వృద్ధుని సమీపించాడు. అతని అందమైన ఖాళీలు అతుకులు తన గుండెనుండి ఒక ముక్కను కొని వృద్ధునికిచ్చాడు. అతని చేతులు వణుకుతున్నాయి.

ఆ వృద్ధుడు ఆనందంగా ఆ ముక్కను స్వీకరించి గాయాలతో నిండిన గుండెల్లో దాచుకున్నాడు. అది సరిగ్గా అతకనందున కొన్ని గరకు అంచులు వచ్చాయి. ఆ యవ్వనస్తుడు తన గుండెనొకసారి సరిచూచుకొన్నాడు. అది స్వయంగా లేదు కాని చాల అందంగా ఉందని గమనించాడు. దగ్గరగానున్న వృద్ధుని ప్రేమ తనలో ప్రవహించిన భావం కల్గింది. వారిద్దరూ ఆప్యాయంగా ఆలింగనము చేసుకున్నారు. వారిద్దరూ చెప్పుకున్నదేమనగా ఎవరిప్రేమ తాకని గుండెలే సుందరాలు కావు. అందరి హృదయాలు సుందరాలు కావాలంటే తప్పక ప్రేమను యివ్వాలి. అందుకోవాలి. యవ్వనస్తుడు, వృద్ధుని హృదయాల్లో అతుకులు, ఖాళీలు, గాయాలు, బాధ యివన్నీ ప్రేమను అందుకొని ప్రేమని అందించే హృదయం చాల విలువైనది. సౌందర్యమైనదని తెలియజెప్పుటకే వ్రాయబడినదని చదువరులు గ్రహించి అందరమూ ఎంతో శ్రద్ధతో యితరులను ప్రేమించుటకు శ్రద్ధ వహించాలని దేవుని ప్రార్థించుదాము.

# 26. చిరునవ్వు

**మత్తయి 5 : 7 "శరతులు లేని అంగీకరించు చిరునవ్వు ఎట్లుంటుందో నోరా తన అనుభవాన్ని స్పష్టంగా తెల్పింది."**



కనికరము గలవారు ధన్యులు. వారు కనికరము పొందెదరు. నేను సోషియాలజీ కోర్సు చేయాలని నా భర్త కోరగా ఒక బాబు తల్లిగా నుంచి కాలేజీలో తరగతులకు హాజరయ్యేదాన్ని. మా ఉపాధ్యాయిని ప్రతివ్యక్తి మానవత్వంతో చేసేపనులు కనికరంతో చేసే మంచిపనులుగా దేవుని మహిమపర్చుట ఎట్లో ఎన్నో రకాలుగా వివరించి చెప్పుటలో ఉత్తేజపర్చి ఉత్సాహభరితుల్ని చేయుట పరిపాటి. ఆమె మాకిచ్చిన ప్రాజెక్టు యింటిపని (చిరునవ్వు).

మా తరగతిలోనివారికి అప్పగించిన పని ఏదనగా ప్రతి ఒక్కరూ ముగ్గురు వ్యక్తులకు చిరునవ్వు అందించాలి. అపరిచిత వ్యక్తులను ఎన్నుకోవాలి. వారి ప్రతిక్రియగా నీ భావాలన్నీ కాగితముపై వ్రాసి తిరిగి ప్రతి ఒక్కరు చదివి చెప్పాలి. నాకు చాల సర్దాగా ఉంది. నా మనస్తత్వముతో నేను చాలా త్వరగా నవ్వగలను. స్నేహితులతో పరిచయాన్ని పెంచుకోగలను. హాల్లో అని కూడా చెప్పగలను. నేను చాలా సులభమైన పనిగా ఎంచి సంతోషించాను. నేను నా భర్త నా కుమారునిలో ఒకరోజు సర్దాగా ఒక హోటల్‌లో స్పెషల్ భోజనం తిందామని బయలుదేరాము. నా కుమారుడు జేమ్స్ మాతో బయట భోంచేయడం చాల యిష్టంగా సర్దాపడతాడు. మేమంతా వెళ్ళినపుడు జనం ఎక్కువ వత్తిడిగా నుండగా లైను కట్టి నిలబడ్డాము. ఒక్కసారిగా లైనులోని వ్యక్తులంతా చెదిరిపోసాగారు. నా భర్తకూడా ప్రక్కగా వచ్చేసారు. ఏమీ వింత కదలిక? అనుకొన్నాను. నేను ఒక్క అంగుళము కూడా కదలలేదు. ఎందుకిలా జరుగుతుందని ఖంగారుగా దిక్కులు చూడసాగాను. ఒక్కక్షణం నా ప్రక్కగా యిద్దరు వ్యక్తులు అతి పేదస్థితిలో చాల మురికిగానున్న వస్త్రాలతో నిలిచారు. వారి ఉనికి సహించలేక, దుర్వాసనను భరించలేక వారంతా తొలగిపోయారని ఆక్షణంలోనే గ్రహించాను. వారిలో ఒక వ్యక్తి చాల పొట్టిగా నున్నాడు. నాకు అతిసమీపంగా ఉండి ఆకాశపురంగులో నీలిరంగుగల కళ్ళతో చిరునవ్వుతో నావైపు చూచాడు. అతని నవ్వులో నిర్మలత్వంతో కూడిన దివ్యకాంతి మెరుపులాగ నన్ను తాకింది. అతని నవ్వుకు

ప్రతిస్పందన నానుండి వస్తుందా లేదా, నా నవ్వు అపరిచిత వ్యక్తినైన నేను స్వీకరించగలనా లేదా అని ప్రశ్నించుచున్నట్లు గమనించగల్గాను. అతని చేతిలో కొన్ని నాణెములున్నాయి. లెక్కించుకోసాగాడు. నన్ను చూచి "శుభోదయం" అన్నాడు. రెండవవ్యక్తి తలవంచి చేతులు నలుపుకుంటూ నిలబడ్డాడు. రెండవవ్యక్తి మొదటివ్యక్తిపై పూర్తిగా ఆధారపడినట్లున్నాడు. నాకెందుకో అప్రయత్నంగా కంటినిండా నీళ్ళు నిండాయి. డబ్బులు కలెక్షన్ కౌంటరువద్ద వున్న వ్యక్తి ఆ యిద్దరి పేదవారిని చూస్తూ "మీకేమి కావాలి?" అని అడిగాడు. "అయ్యా, మాకు ఒక కప్పు కాఫీ చాలండి" అన్నాడు. ఎందుకనగా అతని దగ్గర చిల్లర డబ్బులు నాణెములు స్వల్పంగా ఉన్నాయి. ఆ కాఫీ యిద్దరు పంచుకొని త్రాగదలచారు. ఆ క్షణంలో వారి పరిస్థితి జాలిగొల్పింది. వస్త్రహీనుడనై యుంటిని నన్ను చూడవచ్చారా? ఆకలిగొన్నాను. నాకు భోజనమిచ్చారా? యీ ప్రశ్న తన పరిచర్యలో ప్రశ్నించుట జ్ఞాపకమొచ్చింది. వెంటనే నీలికళ్ళతో నా ప్రక్కనున్న వ్యక్తిని మురికివాసనగానున్ననూ లక్ష్యపెట్టక, ఆప్యాయంగా ఆలింగనము చేసుకొన్నాను. ఆ క్షణంలో యితరులు నన్ను ఆశ్చర్యంగా గమనిస్తున్నారని పట్టించుకోలేదు. అయితే నా ప్రతిచర్యను వినోదంగా గమనించారని స్పష్టంగా అర్థమయ్యింది. వెనువెంటనే కౌంటరు చేరి "అయ్యా, వీరిద్దరికీ మంచి భోజనము రెండు ప్లేట్లలో వారికివ్వండి. నేను సొమ్ము యిస్తానని తెల్పాను. వారికి బల్లపై స్థలము చూపించి భోజనము అందించగా వారి చేతులను పట్టుకొని ప్రేమతో మరొకసారి చిరునవ్వు నవ్వాను. ఆ క్షణంలో అతని ముఖములో వెలుగును, కృతజ్ఞతా భావాన్ని నా మాటల్లో వర్ణించలేను. కళ్ళలో కన్నీరు చెంపలపై కారుచుండగా "ధన్యవాదములమ్మా" అని దీనంగా తెల్పాడు. నేను అతని చేతిని తాకి తట్టుచూ "అయ్యా, యిదంతా నీకొరకు నేనేమి చేయలేదు. దేవుడే మిమ్ములను ప్రేమించి నా ద్వారా మీ కొరకై చేయిస్తున్నారు. మీకు నిరీక్షణనివ్వాలనే దేవుని చిత్తము సుమా!" అన్నాను. నాకాక్షనం చాల ఏడ్పు వచ్చింది. నిజంగా ఒక్కపూట తిండిలేని అభాగ్యులెందరో వున్నారు. కనీసం వారిని పలుకరించే వారే లేరా? దూరంగా పారిపోయేవారే వున్నారు కదా! అని బాధపడ్డాను. అంతలో నా భర్త నా కుమారుడు నన్ను చేరారు. మేము ముగ్గురము ఒక బల్లచేరి భోజనము చేయుటకు సిద్ధమయ్యారు.

"నీవు నిరీక్షణ ప్రేమను అందించగల వ్యక్తివే గనుక నిన్ను నా భార్యగా దేవుడు నాకిచ్చాడు. నీవు నా భార్యగా నుండుట నా భాగ్యము అని నా భర్త నన్ను ప్రశంసించారు. మేము ముగ్గురము చేతులు పట్టుకొని తలలువంచి దేవుని

స్తుతించాము. “ప్రభువా, మమ్ములను భాగ్యవంతులుగా నుంచి యితరులకు సహాయపడే ధన్యతనిచ్చినందుకై ధన్యవాదాలు” అని తెల్పాము. మేము క్రీస్తును నమ్మిన విశ్వాసులము. దేవుని మధురమైన ప్రేమలోని మాధుర్యాన్ని వింతైన కాంతిని అనుభవించాము. నేను నవ్వుట ద్వారా ఎదుర్కున్న అనుభవాలన్నీ మా ఉపాధ్యాయిని కోరినట్లుగా వ్రాసిన వ్యాసాన్ని ఆమెకు స్కూల్లో అందించాను. ఆమె మిగిలిన విద్యార్థులకు చదివి వినిపించింది. ఆ తరగతి వారంతా నాతోపాటు నేర్చుకున్న సత్యమేమనగా “మానవులమైన మనము దేవునిలో ఒక భాగమై శారీరక మానసిక అవసరాలు తీర్చి ఆత్మీయ శారీరక స్వస్థత నందించాలి. అందరి అనుభవాలు కూడా నా వ్యాసంలో వలె హృదయాల్ని తాకాయి. నా విద్యాభ్యాసంలో విలువైన అనుభవం ద్వారా గొప్ప పాఠాన్ని నేర్చుకున్నారు.

# 27. మంచి స్నేహం

**యోహాను 15 : 13 “తన స్నేహము కొరకు తన ప్రాణము పెట్టువాని కంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు.”**



సాధారణంగా ప్రతివ్యక్తి జీవితంలో బాల్యము, విద్యాభ్యాస సమయంలో స్నేహితులు, ఆప్యాయత, వృద్ధాప్యం వరకు మధురజ్ఞాపకాలనిచ్చేవిగా వుంటాయి. "Frend" "Fond Relation In Earth Never Die"అతి సన్నిహిత ప్రేమ సంబంధము భూమి మీద నిలిచి జీవితాంతం వెన్నంటి వుండేది స్నేహం. స్నేహమేరా జీవితం, స్నేహమే కలకాలము ఆనందాన్నందించేది. మనసు విప్పి హాయిగా ఏ దాపరికం లేకుండా మన లోపాలు, పొరపాట్లు, ఆనందాలు, అభిరుచులు, సాధించిన ప్రగతి వీటిని గూర్చి అనుమానం అపార్థాలు లేకుండా చలించే సన్నిహితులే స్నేహితులు. మనల్ని ప్రేమిస్తారు, గద్దిస్తారు. హెచ్చరిస్తారు. ప్రోత్సహిస్తారు. నేను మీ స్నేహితుడనని క్రీస్తు చెప్పారు. “ప్రీతిగల మన యేసు ఎంతో గొప్ప మిత్రుడు మితిలేని తన దయచేత హత్తుకొని ప్రేమిస్తాడు. తీయగా పాడగలుగుచున్నాము. స్నేహం జ్ఞాపకాల మీద తెలిపే ఒక నిజ సంఘటన కదిలించేదిగా నిలిచింది. అమెరికాలో ఒక స్కూల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పే ఒక టీచరు వారి వ్యక్తిగత జీవితంపట్ల ప్రత్యేకశ్రద్ధ కల్గి అనేక సృజనాత్మక కార్యక్రమాలను

నిర్వహిస్తూ వుండేది. పిల్లలంతా అత్యాసక్తితో కార్యక్రమాలన్నీ అతిశ్రద్ధతో పాటించి ఆనందించేవారు. రూత్ అనే టీచరు తన క్లాసులో విద్యార్థులందరినీ తన కుర్చీ చుట్టూ నిలువబెట్టి ప్రతిబింబానికి ఒక తెల్లని కాగితాలు రెండు చేతికిచ్చింది. వారి పేర్లు వ్రాయించింది. ఆ కాగితంలో వారి క్లాసు వారందరి పేర్లు నంబర్లవారీగా వ్రాయమన్నది. ప్రతిపేరుకు క్రింద కొన్ని లైన్లు ఖాళీగా నుంచాలని ఆజ్ఞాపించింది. ఒక శుక్రవారం రోజు ఆ ఆదివారం ఖాళీసమయంలో ఆ కాగితంలో నున్న ఒక్కొక్క పేరు క్రిందగానున్న ఖాళీలలో వారి గూర్చిన మంచి లక్షణాలు, నచ్చిన భావాలు ఎందుకు వారంటే యిష్టమో వివరంగా వ్రాయాలని కోరింది. ప్రతి బాలుడు టీచరు యిచ్చిన యింటిపనిని శ్రద్ధగా చేయుటకిష్టత చూపారు. సోమవారము తరగతిలో ప్రతి బాలుడు కూడ వారికిచ్చిన విద్యార్థుల జాబితాను బట్టి వారి భావాలన్నీ మనస్సుపెట్టి వ్రాసి యిచ్చారు ఆ తర్వాత వారం స్కూలుకు సెలవులిచ్చేరోజు, రూత్ టీచరు పిల్లలందరినీ పిలిచి మంచి విషయాలన్నీ ఆసక్తిగా చెప్పి నీతికథలు బోధిస్తూ ఒక సందర్భాన్ని తెలిపింది. పర్షియన్ తివాచీ గూర్చిన ఒక సంఘటన వారిని చాల ఆలోచింపజేసింది. ఒక స్త్రీ పర్షియన్ తివాచీలు తయారుచేసే ఫ్యాక్టరీని దర్శించిందట.

ఒక వృద్ధుడు చాల శ్రమతో తివాచీ నేయటం గమనించిందంట. చాల అందంగా ఉంటుందని భావించి దర్శించినందువల్ల చాల నిరుత్సాహపడినదట. ఎందుకనగా చాల వికృతంగానున్న డిజైను చూచిందట. ఆ భావం స్పష్టంగా ఆమె ముఖంపై కన్పించిందంట. వెంటనే ఆ వృద్ధుడు "అమ్మా, నీవు ఎందుకంత నిరాశపడ్డావో నా కర్థమయిందీ. డిజైన్ అందంగా లేదుకదా! మేడమ్‌గారూ, మీరు చూచిన కార్పెట్‌ను తిరగేసినపుడు చూచినచో వికారంగా కన్పించినను అసలు కార్పెట్ చూడండి అని దానిని మరలా త్రిప్పిపెట్టి పరిచి చూపాడట. కళ్ళు ఆశ్చర్యంతో ఆనందంతో ఉక్కిరిబిక్కిరయిందట.

అహా! ఎంత సుందరమైన డిజైనుగల తివాచీని నా జీవితంలో చూడలేదండి. నిజంగా ఎంత అందంగా మలిచారో మీకు దేవుడిచ్చిన జ్ఞానము సృజనాత్మక తలాంతును బట్టి చాల ఆనందిస్తూ అభినందిస్తున్నానండి అని తెలిపింది. బాలలూ, మీరు ఈ రోజుల్లో జీవితాన్ని, వ్యక్తులను, వారికి దేవుడిచ్చిన మంచి గుణాలను గుర్తించి అభినందించలేకపోవచ్చు. ఆయన ప్రతివ్యక్తిని ప్రేమించి విభిన్న తలాంతలనిస్తారు. మీ చేతివ్రేళ్ళలో ముద్రలు ఆయనే నియమించి ప్రత్యేకతతో సృష్టించారు. మీ జీవితాల్లో ఆయన చిత్తము నెరవేరినపుడు అతి సౌందర్యంగా మీ జీవితము కార్పెట్ డిజైనువలె కన్పిస్తుంది. వేచియుండండి. ప్రస్తుతము ఎదుర్కొంటున్న

అనుభవాలతో విసుక్కోవద్దు. ఓర్పుతో ఉండండి. దేవుడు సర్వశక్తిమంతుడు. జీవితంలో తుఫానులను మాటచేత నిమ్మళించ పూయగలడు. మీకు దేవుడు మంచి భవిష్యత్తు నివ్వాలి అంటూ రూత్ టీచరుగారు ప్రేమతో పల్కిన మాటలతో పాటు ప్రతి ఒక్కరికీ పెద్ద పేపరులో వ్రాసిన వివరాలన్నీ అందించింది. సేమ్ అనే కుర్రాడు తన పేరు చదివిన పేపరు అందుకున్నాడు. సేమ్, చాలా ప్రేమగలవాడు. అందర్నీ నవ్విస్తూ ఉంటాడు. యితరులకు చాల సహాయము చేస్తాడు. గొప్పవాడిననే గర్వం లేదు. తోటివారిలో పేదవారికి తన వస్తువులను బహుమతిగా యిచ్చి సంతోషపెడ్తాడు. మరొక విద్యార్థిని రీటా కాగితంలో వివరాలన్నీ యితరులు ఆమె గూర్చి ఎట్టి అభిప్రాయంతో ఉన్నారో అవన్నీ టీచరు వ్రాసింది. అట్లే ప్రతిపేపరులో బాలబాలికలు వ్రాసిన విషయాలు ఆమె అతి ఓర్పునేర్పుతో అందరూ ఒక్కవ్యక్తి పట్ల ఎట్టి భావాలతో ఉన్నారో సేకరించి వ్రాసి పెట్టింది.

ఆమె ప్రతిపేరు పిలిచి అందించిన పేపరులో యితరులు తనపట్ల గల భావాలన్నీ చదువుకొనగల్గారు. క్లాసంతా నవ్వులూ కేరింతలతో ఆహ్లాదకరంగా మారిపోయింది. ఆహా, నేనంటే యితరులంతా అంతగా యిష్టంగా ప్రేమతో నున్నారా? నన్ను గూర్చి ఒక్కొక్కరు ఏమనుకుంటున్నారో తెలుసుకొనే అవకాశం రూత్ టీచరుగారు ఎంత జ్ఞానంతో రాబట్టగల్గారు? నిజంగా నాలో యున్న మంచి సుగుణాలు తలాంతలు దాచి ఉన్నాయా? యీ రీతిగా ఆలోచించసాగారు. ఆ టీచరు మంచి ప్రార్థన. యేసునామంలో దీవించమని ఆ తర్వాత ఎవ్వరూ ఒకరితో నొకరీ విషయాలు చర్చించుకోగల్గారా? వారి తల్లిదండ్రులతో చెప్పుకొన్నారా? ఆకాగితాలు పడవేసారా? లేదా భద్రంగా దాచుకోగల్గారా? యివన్నీ ఎవరూ ఆలోచించుకోలేదు. క్రమంగా రూత్ టీచర్కూడా ఆ విషయాన్ని అంతటితో వదిలిపెట్టింది. రూత్టీచర్ ప్రతి ఒక్కరినీ సంతోషపర్చగల్గింది. అందరూ ఆనందించారు. వీరంతా కొంతకాలము గడిచాక వివిధ ఉద్యోగాల్లో స్థిరపడి జీవించసాగారు. ఒక దుర్ఘటనవల్ల వియత్నాం యుద్ధంలో ఒక విద్యార్థి రూత్ టీచరు విద్యనేర్పిన వ్యక్తి పెద్దవాడయి యుద్ధంలో మరణించాడు. ఆ తల్లిదండ్రులు అతని స్నేహితులను బాల్యంలో రూత్ టీచర్ను కూడా ఆహ్వానించారు. రూత్టీచరు వృద్ధురాలైంది. ఆమె ఏనాడూ యుద్ధంలో మరణించినవారిని చూడలేదు. ఆమె సమాధిపెట్టెలోనున్న గతంలో తన విద్యార్థి చాల అందంగా హుందాగా పరిణత చెందినవానిగా కన్పించాడు. శవంగా మారాడు. చాల దుఃఖించింది. ఆ చర్చినిండా బంధువులు స్నేహితులతో పాటు అతని బాల్యస్నేహితులంతా వచ్చారు. ఒక్కొక్క స్నేహితుడు కంటినిండా నీళ్ళతో సమాధిపెట్టె

చుట్టూ ప్రదర్శనం చేసారు. చివరిగా రూత్ టీచరు కూడా సమాధిపెట్టెను దర్శించింది. అంతలో ఒక సైనికుడు రూత్ టీచరును సమీపించి, మీరేనా మార్కు బాల్యంలో టీచర్ రూత్‌గారు? అని అడిగాడు. మరణించిన మార్క్ స్నేహితుడనని తెల్పి మీ గూర్చి విరామ సమయంలో తరచుగా చెప్పేవాడు. బాల్యంలో మీరు చెప్పిన నీతికథలు, సృజనాత్మకంగా మీరు చేయించిన కార్యక్రమాలన్నీ వివరించేవాడు అని చెప్పాడు.

మార్క్ తల్లిదండ్రులు టీచరుతో మాట్లాడాలని ప్రయత్నించారు. రూత్ టీచరు గారూ, మీకొక పేపరు చూపించాలని వుంది. నాకుమారుడు మరణించినపుడు అతని పర్స్‌లో దొరికిన పేపరు చూడండి. మీరు తప్పక దీనిని గుర్తించగలరు. బాగా చిరిగిపోయిన రెండు కాగితాలు మడతలతో టేపు అంటించి వున్నది చూపించాడు. గతంలో రూత్ టీచరు మార్క్ పేరున్న పేపరులో యితర స్నేహితులంతా అతని గూర్చి వ్రాసిన మాటల వివరాలున్నాయి. మార్కు మీరు వ్రాయించిన కాగితాన్ని చాల భద్రంగా దాచుకున్నాడు. అంతలో మార్క్ స్నేహితులంతా గుమిగూడి వచ్చారు. చార్లి అనే మార్క్ స్నేహితుడు వెంటనే నా దగ్గర నా పేరున్న కాగితం యింకా వుంది. నాయింటిలో ప్రాముఖ్యమైన సొరుగులో దాచిపెట్టానని తెల్పాడు. మరొక స్నేహితుడు డేవిడ్ భార్య చెప్పినదేమనగా తన కాగితాన్ని మా పెండ్లి ఫోటోల ఆల్బంలో పెట్టాము. మెరిలిన్ అనే మరొకమ్మాయి నా డైరీలో నా కాగితాన్ని దాచుకున్నానని తెల్పింది. విక్కి అనే మరొక స్నేహితుడు తన పర్స్‌లో కాగితాన్ని తీసి చూపించి, నాతోనే ఎప్పుడూ వుంచుకుంటానని తెల్పాడు. సరే దీనిని బట్టి గ్రహించినదేమనగా అందరమూ ఆ కాగితాలన్నీ దాచుకొనగల్గాము అన్నారు.

ఏది నాన్న మరణం చేరగలదో ఎవరికీ తెలియదు. అందుకే మనము జీవించిన కాలంలో యితరులతో మంచిగా వుంటే అది వారిని ప్రశంసిస్తూ చెప్పుట చాల మంచిది. రూత్ టీచరు తన ప్రయోగం ద్వారా చిన్నారులతో యితరులలో మంచి లక్షణాలను వ్రాయించి సంతోషపెట్టిన రీతిగా ఈ జీవితంలో ఎందరో ఎదురవుతారు. తల్లిదండ్రుల తోబుట్టువులు మొదటిగా ఎంతో ప్రేమ, త్యాగం చూపిస్తారు. వారిని ఎంత ప్రేమిస్తున్నామో ఫోన్‌గానీ, నోటిమాటగానీ, ఉత్తరంగానీ, లేదా బహుమతుల ద్వారా గానీ తెలియజేయాలి. అట్లే మనలను ప్రేమించే సన్నిహితులు, స్నేహితులు ఆచరించక అధికారులను వారు సంతోషపర్చే పనులు మాటలు తెల్పుట అలవరచుకోవాలి. అట్టి జ్ఞానముపై ప్రార్థించుట మరువవద్దు.

# 28. సంచిగల బాలుడు

**సామెతలు 15 : 23 "సమయోచితంగా పలుకబడిన మాట ఎంత మనోహరము"!**




దేవుని ప్రేమించి ఆయన చిత్తంలో జీవించువారికి వివేచన, విజ్ఞానము అదనంగా అనుగ్రహిస్తారు. ఒక వ్యాపారసంస్థలో పనిచేయువారికి తర్ఫీదునిచ్చే ట్రయినింగు సెంటరు ఉంది. 3000 మంది పనివారికి జ్ఞాపకముంచుకునే మంచి కార్యక్రమాలు నిర్వహిస్తారు. యీ మెళకువల ద్వారా వేరే వ్యాపారసంస్థలకు విభిన్నంగా రాణించగలవు. జానీ అనే యువకుని వయస్సు 19 సంవత్సరాలు. వ్యాపారంలో మెళకువలు నేర్పు ట్రెయినింగ్ సెంటరులో ఉండేవాడు. మానసిక వికాలాంగుడిగా నుండేవాడు. అతనికి అధికారులు చెప్పిన సలహా ఏమనగా

నేను సంచి పట్టుకున్న బాలుడనే అని భావించాలని, అదేమాట ఇంటికి వచ్చి అమ్మతో చెప్పాడు. తల్లీ, జానీ కలిసి వ్యాపారంలో షాపుకు వచ్చి కొనుక్కొనే వారికి ఉపయోగార్ధం జ్ఞాపకంగా ఏమైనా యివ్వాలని ఆలోచించారు. జానీ కనీస జ్ఞానంతోనే షాపులో పనిచేసేవాడు. పుస్తకాలు చదివి మంచి తలంపులన్నీ వ్రాసుకొనేవాడు.

"మనము మంచిగా జీవించుట ద్వారా మేలు చేయగలము." "ఎల్లప్పుడూ ఆనందించాలి". తన కోపమె తన శత్రువు. దైవప్రీతి, పాపభీతి, సంఘనీతి అవసరము. అడుసు త్రొక్కనేల, కాలు కడుగనేల. యీ మాటలు ఆకర్షణీయంగా వుండేవి. షాపులో వస్తువులు కొన్నపుడు వాటిని సంచిలో పెట్టి యిచ్చినపుడు ఆ సంచిపై మంచి వాక్యాలను ప్రింటు చేయించి అందించేవాడు. జాన్ స్వయంగా వారితో చెప్పేదేమనగా ఒక మంచి మాటను సంచిపై వ్రాసి వుంటాను. అది మీకు ప్రోత్సాహాన్ని కల్గించగలదు. ఈరోజు మాకు షాపులో వస్తువులు కొన్నందుకు ధన్యవాదాలు అని తెల్పేవాడు. కొన్నివారాలు గడిచాయి. జానీ పనిచేస్తున్న కౌంటరువద్ద జనాలు బారులు తీరి నిలిచిఉండుట చూచాడు. వేరేవ్యక్తులవద్ద జనాలు ఖాళీగా ఉండుటలో వింత ఏమని చాల శ్రద్ధగా కారణాలు విచారించాడు. జానీ ప్రతివారి సంచిపై వ్రాసి యుండిన మంచి విలువైన మాటలు కొరకు ప్రజలు వేచియున్నారని తెలుసుకొన్నారు. ఒక స్త్రీ ఆషాపు మేనేజరును సమీపించింది. గతంలో మీ షాపునకు వారానికొకసారి వచ్చేదాన్ని. కానీ యీ రోజుల్లో రోజూ వస్తూ వున్నాను. ఎందుకనగా మానసిక ఉల్లాసాన్నందించే

మంచిమాటలు గల సంచులు జానీ దగ్గర పొందుచున్నానని ప్రశంసించింది. జానీ చేస్తున్న మంచిపని గూర్చి పరిసరాలలోనున్న షాపువాళ్ళకు తెలిసింది పూలషాపులో పూలగుత్తి కొనుక్కున్నవారివద్ద కూడా మంచిమాట వ్రాసిన సంచుల్ని ప్రవేశపెట్టారు. మాంసం కొట్టువాడు వారి సంచులపై శుభాకాంక్షలతోపాటుత విలువైన సామెతలెన్నో ప్రచురించసాగారు. ఒక్క యవ్వనములోనున్న కుఱ్ఱవాడు అంత జ్ఞానవంతుడుకాకపోయినను, తనకున్న చదివే తలాంతు యితరుల మానసికానందానికి ప్రయాణించి అనేకులను ఆకర్షించాడు. విశ్వాసులమైన వారికి దేవుడిచ్చిన సమయము, తలాంతులు సంపద యితరుల కిచ్చుటలో దేవుడానందిస్తాడు. ద్రవ్యమును, వస్త్రములు తోటలకు సమయమిదే నా మనకున్న సర్వస్వాన్ని ప్రభువునకర్పించి సాక్షులుగా సాగిపోవాలి. మతిసరిగ్గా ఎదగని వాడైననూ మంచి తలంపులతో ఆనందిస్తూ దేవునియందు భయభక్తులుంచిన జానీ ప్రయత్నాలన్నీ దీవించి దేవుడు అనేకులకు ప్రోత్సాహాన్నందిస్తే నీవు, నేను ప్రభువు కొరకేమీ చేయగలమో ఆలోచించుకో నేస్తమా!

# 29. ఎడారిలో మూడు రాళ్ళు

**సామెతలు 8 : 11 "జ్ఞానము ముత్యములకన్నా శ్రేష్ఠమైనది."**



దేవుడు మనకిచ్చిన సమయము, తలాంతులు చాల విలువైనవి. వాటిని సరియైన రీతిగా సద్వినియోగపర్చుకోవాలి. అరేబియా దేశపు ఎడారులలో జరిగిన సంఘటన ద్వారా జీవితంలో అవకాశాలను గొప్ప అనుభవాలను అందుకోగల్గుటలో తృప్తిపడాలి. ముగ్గురు వర్తకులు ఎండాకాలములో ఎడారిగుండా ప్రయాణమయ్యారు. వేడిమి తట్టుకొనలేక వారు పగటివేళ దేరాలు వేసుకొని రాత్రి సమయములో ప్రయాణమయ్యేవారు. చంద్రకాంతిలో ప్రయాణము ఆహ్లాదకరంగా సాగేది. ఒకరోజు ఎండిపోయిన నదీప్రాంతంలో ప్రయాణించసాగారు. ఆ చీకటిలో ఒక గొంతు విన్పించింది. ముగ్గురు వర్తకులకు "ఆగండి" అనే మాట వినబడగా ఆగిపోయారు. ఎవరక్కడ? అని ప్రశ్నించారు. "భయపడవద్దు. మీరు మీ కాళ్లవద్దనున్న గులకరాళ్ళను ఏరుకోవాలి. నేను చెప్పినట్లు చేస్తే మీకేమీ హానికలగద"ని ఒక స్వరం వినిపించింది. వారికి చాల గులకరాళ్లు కన్పించాయి. రాత్రివేళ గనుక వాటిని చూడలేకపోయారు. ఒక్కొక్కరు ఒక్క గులకరాయిని మాత్రమే తీసుకోవాలి అని తెల్పారు. మీజేబులో ఆ ఒక్క రాయిని దాచుకొని రాత్రివేళ దానిని చూడరాదు గానీ తెల్లవారి వెలుగులో

ఆరాయిని చూచుకోవాలని తెల్పారు. ముగ్గురు వర్తకులు సరేనన్నారు. మీరు ఎక్కడా ఆగకుండా ప్రయాణం చేయాలి అని మరలా ఆ స్వరం తెల్పింది. యిదంతా వింతగా నున్నదేమి? అని తలంచారు. "రేపు మీరు సంతోషిస్తారు. మరియు విచారపడ్తారు. యిప్పటికి మీరు ప్రయాణమవ్వండి అని తెలిపారు. వారు ముగ్గురూ ప్రయాణమై సాగిపోవుచుండగా వారు విన్నస్వరం ఏమైయుంటుంది? విచారము సంతోషం ఒకసారి ఎలా లభిస్తుంది? అని ఆలోచించసాగారు. ఉదయం కాగానే ముగ్గురు కలిసి ఒక స్థలము చేరుకున్నారు. ఒక్కొక్కరు పగటి వెలుగులో జేబులోనున్న రాయిని తీసి పరిశీలించగా అవి మెరయుట కారంభమైంది. కాంతివంతంగా నున్న యీ రాయి ఏమని ఆలోచించగా వారి ముగ్గురివద్దనున్న రాళ్ళు అత్యంత విలువైన రత్నమాణిక్యాలని గ్రహించారు. చాల విలువగల రాళ్ళుగా గుర్తించారు. రూబీ, ఎమరాల్డ్, సఫైర్ అనే జ్యూయల్స్‌గా చూచి ముగ్గురూ ఆనందించారు. మనము రాత్రి చూచినరాళ్ళు వేలకొలది ఉండగా ఒక్కోరాయిని తీసుకొన్నాము. చేతినిండా తీసుకోలేకపోయాము కదా! అని విచారించారు. అంతలో పెద్దసుడిగాలి వీచింది. వారిదారిని కోల్పోయారు. మనము దారిని వెనుకకకు తిరిగి కనుగొని వెళ్ళలేము. మనకు వినబడిన స్వరము సత్యము తెల్పింది. ఎక్కువ విలువగల రాళ్ళు, ఎక్కువగా తీసుకోలేనందుకు చాల చింతించారు. యీ అనుభవం ద్వారా తెలుసుకొన్న సత్యమేమనగా వర్తకుల ప్రయాణము మన జీవితయాత్రలో దేవుని చిత్తం గ్రహించుటను సూచిస్తుంది. ఎన్నో విలువగల రాళ్ళున్నరీతిగా జ్ఞానము కృపను పొందాలని దేవుడు కోరుచున్నాడు. మనము అవకాశాలను జారవిడుచుకుంటూ ఒక్క రాయిని తీసుకున్నట్లు పరిమితమైన ఆశీర్వాదంనే పొందగల్గుచున్నాము. పొందిన దీవెనల బట్టి ఆనందిస్తూ పోగొట్టుకున్న అవకాశాలను బట్టి దుఃఖిస్తూ వుంటాము. యిదే మానవుని జీవితగమనం.

# 30. అల్పజీవులు నేర్పించే జీవిత సత్యాలు

**కీర్త 19 : 1 "ఆకాశములు దేవుఇని మహిమ వివరించుచున్నవి."**



అంతరిక్షము ఆయున చేతిపనిని ప్రచురపరచుచున్నది. సర్వసృష్టి మానవునికి దేవుని అంతరంగాన్ని భావాల్ని బోధించుట గమనిస్తాము. జంతువులు, పక్షులు వాటి జాతిని ప్రేమించి అనుసరిస్తున్న విభిన్న పద్ధతులు ఆశ్చర్యము కల్గించి, వాటిని సృష్టించిన

దేవుని అదృశ్య హస్తాన్ని, వింత జ్ఞానాన్ని మానవుడు శ్లాఘించక తప్పదు. కొన్ని పక్షులు వాటి గమనంలో వింతైన పద్ధతిని అనుసరిస్తాయి. వాటికి నాయకులుంటారు. వారు నడిపించే విధానంలో మిగిలిన పక్షులు ఒక క్రమపద్ధతిలో ఎగురుట చూస్తే ఆశ్చర్యము కలిగిస్తుంది. గీస్ అనే పక్షులు 'వి' ఆకారంలో ఆకాశంలో ఎగురుట గుర్తించగలము. ఒంటరిగా ఎగురుట కిష్టపడవు. వి ఆకృతిలో ప్రయాణించే సమయంలో వాటి దృష్టి మిగిలిన పక్షులను చూచుటకు స్పష్టంగా వీలగుతుంది. రెండవదిగా ఒకరినొకరు ఎలా ఎగురుతున్నారో గమనిస్తూ ఏ ఒక్క పక్షి క్రిందకు పడిపోయినపుడు మిగిలిన పక్షులు వాటితో పాటు క్రిందకు చేరి సరియైన తర్వాత తిరిగి 'వి' ఆకృతిలో చేరి పయనిస్తాయి. ఒకవేళ చనిపోతే వాటిని వదిలేవరకు వుంటాయి. యీ పద్ధతి మరొక స్థలములో గమనించుట గమనార్హము.

మిలటరీ జెట్ విమానాలు యిదే ఆకృతిలో పయనిస్తాయి ప్రతి విమానాన్ని గమనించుకొనుచు వేరొక విమానానికి సంకేతాలనందిస్తాయి. ఒక టీమ్‌గా పనిచేయుట ఆశ్చర్యం కలిగిస్తాయి. క్రీస్తు విశ్వాసులంతా ఒకే సహవాసంలో కలసి పనిచేయు పద్ధతులను వారిలో ఎవరైనా అసహాయులైతే వారిని కనిపెట్టుకొని ప్రేమించు విధానము చాల ఆశ్చర్యము ఆనందము కల్గిస్తాయి.

క్రీస్తు ఒక శరీరములో ఆయన శిరస్సుగా మనమంతా అవయవాలమైనపుడు, ఒకరినొకరు త్యాగాలు చేయుట వారి స్వంత లాభంకొరకు కాక యితరుల సంక్షేమము కొరకై పాటుబడుట అవసరమని గుర్తించాలి. కొన్ని అనుకోని వాంఛనీయమైన సంఘటనలు సంప్రాప్తమైనపుడు యితరుల పట్ల దయ, జాలిపడుట అవసరమని గ్రహిస్తాము. యితరుల కొరకు కొంత సమయము, తలాంతులు, సొమ్ము అవసరమైతే అందించాలి. క్రీస్తు శరీరంలో భాగాలుగా మనమంతా మన కర్తవ్యాన్ని సరిగ్గా పాటించి దైవరాజ్యాస్థాపన చేయవచ్చును. పక్షులే కాదు. కీటకాలైన చీమలు మనకెంతో జ్ఞానాన్ని నేర్పించగలవు. కుటుంబము కట్టుకోవాలంటే విజ్ఞానం కావాలి. పరలోక జ్ఞానంతో నింపబడాలంటే ఆత్మీయసత్యాలు గ్రహించుకోవాలి. సామెతలు 230 : 24, 25

చీమలయొద్దకు వెళ్ళి నేర్చుకోవాలని సోలోమోను జ్ఞానవంతుడిగా యిచ్చిన హెచ్చరిక మరువరాదు. అది అల్పజీవి. దేవుడు సృష్టికర్త. మహాజ్ఞాని. ఆయన జ్ఞానవంతులుగా మనల్ని మార్చగలడు. ఏనుగు, ఎద్దు, సింహము వంటి పెద్ద జంతువుల దగ్గర నేర్చుకోమనలేదు గానీ అల్పజీవి దగ్గర నేర్చుకోమనుటలో కిటుకు గ్రహించాలి. 1 కొరింథి 1 : 31 ఆయనే జ్ఞానము, నీతి, పరిశుద్ధత, విమోచన అయివున్నారు. జ్ఞానము కొదువగా ఉంటే దేవుని అడగాలని తెల్పారు. అందరికీ

ధారాళంగా యిచ్చేవాడు ఆయనే. సామెతలు 30 : 5 సోలోమోను జ్ఞానము పొంది పుటము వేయబడినవే. దేవుని మాటలని తెల్పాడు. మనమెదుర్కొనే శ్రమలు కూడా పుటము వేయబడి శుద్ధి చేయబడి ఆత్మీయంగా ప్రయోజనకారిగా నున్నవని తెల్పారు. చీమలు బలహీనమైన జీవులు. అవి తెలివిగా వేసవికాలాన్ని గుర్తించి ఆహారాన్ని సిద్ధపర్చుకొని వర్షాకాలములో యిబ్బంది పడకుండా జాగ్రత్తపడతాయి. అవి బాధిస్తే కరుస్తాయి. కాలితో త్రొక్కబడతాయి. నోరు తెరవలేవు. ఓర్పుగలవి జీవితంలో అనేక శ్రమలతో త్రొక్కబడి నా ఓర్పుతో సహిస్తాయి. ఒకసారి సోలోమోను రాజు షీబారాజి ప్రయాణము చేస్తుండగా చీమలు ఎదురైనపుడు చీమలు మాట్లాడే భాష సోలోమోను గ్రహించాడట.

"ఈ రాజు కూడా మనలను కాళ్ళతో త్రొక్కుతాడా? లేదా? అనుకొనుచుండగా, సొలోమోను వాటిని త్రొక్కికూడా తప్పించి వెళ్ళాడట. ప్రముఖ ప్రపంచ వక్త బిల్లీగారు మాటల్లో చెప్పినది పుస్తకాలు వ్రాసారు. చీమ మరొక చీమతోనే మాట్లాడగలదు. ఒకవ్యక్తి చీమను చూచి, "చీమా, నిన్ను ప్రేమిస్తున్నాను" అని చెప్తే అర్థం చేసుకోగలదు. దేవుడు మన శరీరంలో వచ్చి మానవులకు సందేశం చెప్పాలని మరియు గర్భంలో జన్మించి, మామూలు సాధారణ జీవితాన్ని జీవించి విలువైన రక్తంకార్చి మనకై మరణించాడు. చీమ ఆహారాన్ని సిద్ధపర్చుకొన్న రీతిగా ప్రతి వ్యక్తి రాబోవు నిత్యత్వం కొరకు సిద్ధపడాలని చీమలు మనకు సందేశాన్నిస్తున్నాయి. సామెత 6 : 6 చీమల నడతలను కనిపెట్టి చూడాలి. చీమలవలె ప్రయాసపడి ఆత్మల భారంతో క్రీస్తుకొరకు ఆత్మలను సిద్ధపర్చాలి.

మత్తయి 16 : 3 : ఆకాశపురంగు చూచి వర్షము రాబోవునని గుర్తించగలము కదా! పరిశుద్ధాత్మతో కాలము సద్వినియోగపర్చుకోవాలి.

కీర్తన : 115 : 17 మృతులు దేవుని స్మరించలేరు. స్తుతించలేరు. సోమరితనం వద్దు. చురుగ్గా మెళకువతో వుండాలి. సృష్టిలో పక్షులు కీటకాలు నేర్పు మెళకువలు తెలుసుకోవాలి.

# 31. తల్లిదండ్రుల ప్రేమకోరే చిన్నారులు

**ఎఫెస్సి 6 : 4 "తండ్రులారా మీ పిల్లలకు కోపము రేపక ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి."**



క్రైస్తవ విశ్వాస జీవితంలో తల్లిదండ్రుల బిడ్డల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధవహిస్తూ వారికి సమయాన్నిచ్చి ప్రేమను అందించాలి. బాధ్యత భారముల కల్గియుండాలి.

అమెరికాలో తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగాల సందడిలో పిల్లలకు ఎక్కువ సమయము కేటాయించాలంటూ చాల క్లిష్టమైన పరిస్థితి ఎదుర్కుంటూ మానసికంగా నలిగిపోతారు. పసిపిల్లల మనస్సులో ముఖ్యంగా తల్లివారితో హత్తుకొని ఉండాలని, వారి మనస్సుతో కబుర్లన్నీ పంచుకోవాలని చాలకోరుకుంటారు.

ఒకరోజు జూలీ ఉద్యోగమునుండి యిల్లు చేరేసరికి చాల ఆలస్యమయింది. చిన్న కొడుకు వాళ్ళ అమ్మను చేరాడు. తలుపు దగ్గర కాచుకొని నిలిచి చాల ఆశతో చూస్తున్న తల్లిముఖంలో చాల చిరాకు అలసట గమనించాడు. "అమ్మా, నేను నిన్నొక ప్రశ్న అడగనా? అన్నాడు. చెప్పు బాబూ, ఏమి కావాలి? అని తల్లి తెల్పింది. అమ్మా, రోజూ నీవు ఉద్యోగం చేయడానికి వెళ్తున్నావు కదా! గంటకొరకు ఎంత సంపాదిస్తున్నావు? చాల చిరాకు కోపంతో ఆ తల్లి "ఒరేయ్ కుట్టి వెధవ, నోరు ముయ్యి, నీకు నా సంపాదన గూర్చి ఎందుకు కావాలి? అని చాల కోపంతో అడిగింది. పిచ్చిప్రశ్నల జోలికి పోవద్దు అని తెల్పింది. నాకు తెలుసుకోవాలనే ఆసక్తి కల్గింది. అంతే అన్నాడు. సరే, నీకు తెలుసుకోవాలనే ఆశ ఉంటే 20 డాలర్లు ఒక గంటకు సంపాదిస్తున్నానని తెల్పింది. వెంటనే ఆ బాలుడు తన తలను వంచుకున్నాడు. అమ్మా, దయచేసి నీవు నాకు కనీసం 5 డాలర్లు యివ్వగలవా అని చాల ఆశతో అడిగాడు. మరింత కోపంతో మండిపడింది. చివరకు నీవు నన్ను డబ్బులడిగి తీసుకొని పిచ్చిపిచ్చి ఆటవస్తువులన్నీ కొంటావన్నమాట. తిన్నగా నీ గదికి వెళ్ళి పడుకో స్వార్థముగా ఆలోచించరాదు. నేను రోజంతా కష్టపడి సంపాదించిన సొమ్మంతా నీకు సర్దాగా వాడుకోవడానికి యివ్వాలని నేను యిష్టపడను అని చాల కోపంతో తెల్పింది. చేసేదేమీలేక మౌనంగా ఆ చిన్నవాడు తనగదికి వెళ్ళి తలుపు మూసుకున్నాడు. డబ్బులు కావాలని చిన్నవాడు ఎంత ధైర్యంగా అడిగాడని కోపంతో తల్లి ఆలోచించసాగింది. ఒక గంట తర్వాత తల్లి కోపం కాస్త చల్లార్చింది. ఒకవేళ చిన్నవాడికి డబ్బు చాల

అవసరంగా కావలసి వచ్చిందేమోనని ఆమె ఆలోచించింది. మెల్లగా చిన్నవాడి గదికి వెళ్ళి మెల్లగా "బాబూ, తలుపు తీయి" అని పిలిచింది. మెళకువగా నున్నావా బాబూ అని ప్రశ్నించింది. లేదమ్మా, మెళకువగానే ఉన్నాను అని తెల్పాడు.

బాబూ, నేను చిరాగ్గా ఉండి నేను నీతో మెల్లగా మాట్లాడలేక పోయాను. నీకు 5 డాలర్లు కావాలా? అని ప్రేమతో అడిగి యిచ్చింది. ఒక్కసారిగా ఉత్సాహంగా లేచి నిలిచి "అమ్మా చాల థాంక్స్ అని అరిచాడు. వెంటనే పరుపు క్రిందనున్న డబ్బులు తీసి లెక్కపెట్టుకొని దానికి తనవద్దనున్న 5 డాలర్లు కలిపాడు. అప్పటికే వాడివద్ద కొంతడబ్బు వుందని తెలుసుకొని మరింత ఆశ్చర్యము కోపంతో ఊగిపోయింది. మరలా డబ్బులు లెక్క చూచుకున్న చిన్నబాబు పైకి తల్లి ముఖాన్ని నవ్వుతూ చూచాడు. ఏరా, నీకు ముందుగానే డబ్బులుండగా నానుండి డబ్బులెందుకు అడిగావురా? అని కోపంగా అడిగింది.

గతంలో నా దగ్గర డబ్బులు చాలలేదు గానీ యిపుడు నీవు డబ్బులు యిచ్చాక నాకు సరిపోయాయి అన్నాడు. అంతేకాదు. అమ్మా, నా దగ్గర యిపుడు 20 డాలర్లు ఉన్నాయి. నేనిపుడు నీ దగ్గర ఒక గంట సమయాన్ని నా కొరకు కొనుక్కోగలనా? అని అడిగాడు. అమ్మా, నీవు నా కొరకు నీవు ఒక గంట ముందుగా యింటికి వచ్చి నాతో సమయాన్ని గడపగలవా? నాతో కలిసి తీరిగ్గా భోజనం చేద్దామా? ఒక్కసారిగా ఆమె హృదయము కలతతో కదిలిపోయింది. ఒక్కసారిగా ఆమె బాబును ఆత్మీయతతో ఆలింగనము చేసుకొని బాబూ, నీవు కోరిన సమయాన్ని యివ్వనందుకు చాల బాధపడుతున్నాను. నీలో యింతబాధ, నాతో గడపాలన్న కోరిక తీవ్రంగా నుండుట నేను గమనించలేకపోయాను. నన్ను క్షమించు బాబూ. నేను నీతో ఎక్కువ సమయం గడపాలని ఆశిస్తున్నాను. నా కళ్ళు తెరిపించావు. థాంక్యూ అంది. ఎందరో తల్లిదండ్రులు తమ పిల్లల కొరకు చాల శ్రమపడి పనిచేస్తూ వుంటారు. మనకు కావలసిన వారితో ఎక్కువ సమయము గడుపుటకాశించాలి. హృదయాంతరంగంలో అతిప్రేమతో గడిపిన జ్ఞాపకాలు ఎపుడూ విలువైనవే. మమతలు, మధుర జ్ఞాపకాలన్నీ ప్రియమైనవారితో గడిపే సమయములే మనమీ లోకాన్ని వదిలిపెట్టి నిత్యత్వంలో నుండగా భూలోకంగా మిగిల్చే మంచి స్మృతులు. ఎందరో భక్తుల జీవితాల్లో వారు గొప్ప భక్తులుగా దైవసేవకు అంకితమైన అనుభవాలు సాక్ష్యంగా చెప్పినపుడు మా తల్లి కన్నీటి ప్రార్థనల ఫలితమే అంతేకాదు. ఆమె మాకు తెల్పిన గొప్ప భక్తుల జీవితగాధలు నా బాల్యంలో చెరగని ముద్రవేయగా నేను పెద్దయ్యాక వారివలె మిషనరీగా మారి క్రీస్తును ప్రేమించి సేవించగలనని నిర్ణయించుకున్న మధుర క్షణాలు. తల్లిదండ్రులూ

జాగ్రత్త! బాలుడు నేర్చుకొనవలసిన విషయాలు నేర్పుటలో నిర్లక్ష్యము తగదు. క్రీస్తు మనుష్యుల దయలో దేవుని దయలో వర్ధిల్లిన రీతిగా బాలబాలికలంతా జీవితవిలువల విత్తనాలు వారి లేత హృదయాలు బాగా సేద్యం చేయబడిన మాగాణీ పొలాలని గ్రహించి తగిన రీతిగా విత్తి ఫలించేరీతిగా జాగ్రత్తపడాలి. ప్రార్ధనతో నే సాధ్యము. అట్టి ధన్యత. చదువరులంతా పొందాలని నా ప్రార్ధన.

# 32. మారిన దొంగ

**సామెతలు 17 : 9 "ప్రేమను వృద్ధి చేయగోరు వాడు తప్పిదములను దాచిపెట్టును."**



ఈజిప్టులో ఒక మతగురువు వుండేవాడు ఆయన చాలా మంచివ్యక్తి. గొప్పజ్ఞాన వివేకములు గలవాడు. అతని సన్నిధిలో విజ్ఞాన సముపార్జనకై అనేకులు శిష్యులై ఎన్నో విలువైన విషయాల్ని నేర్చుకొని విజ్ఞానాన్ని ఆర్జించేవారు. అతనివద్ద ధనము లేదుగాని ధనముకన్న మించిన సంపదగా దాచుకున్న గొప్ప విజ్ఞానపరమైన గ్రంధాలు గల గ్రంథాలయముండేది. ఆ ప్రాంతీయులంతా ఆయన వద్దగల గ్రంథాలను పఠించుటకే సుదూరప్రాంతాలనుండి తరలివచ్చేవారు. అవి కొన్ని లక్షల రూపాయలు విలువగలవని అనేకులు గ్రహించి గొప్పగా ప్రచారము చేసేవారు. ఒక సందర్భములో దొంగమనస్సుతో దోచుకొనదలచిన ఒక అజ్ఞాని ఆయనను ఆశ్రయించాడు. జ్ఞానము సంపాదించాలని వచ్చానని కల్లబొల్లిమాటలు చెప్పి చదువుచున్నట్లు నటించి ఎవరూ చూచుట లేదని ఒక పుస్తకాన్ని తన పాతసంచిలో దాచేసి, దానిని లక్షల ఖరీదు గల బంగారు నాణెములు పొందనాశించాడు. దురాశ మనిషిని అవివేకిని చేస్తూ మంచిదారినుండి మళ్ళిస్తుంది. ఎవరు త్రవ్విన గోతిలో వారే పడతారనే సామెత ఉంది. ఆ దొంగ ఖరీదైన పుస్తకంతో మెల్లగా జనాల్లో కలిసి జారుకున్నాడు. విజ్ఞానియైన గురువుగారు దొంగ ఎవరో పసికట్టి మౌనంగా నిలిచారు. ఉన్నతమైన ఆశయాలు గల వాడై పరులగుట్టు బయటపెట్టి దొంగగా నిలదీయుటకిష్టం లేనివాడై ఎవరితోను ఏమీ చెప్పలేదు. ఒకవేళ నిలదీసి అడిగినపుడు దొంగతనం చేసిన సాహసంతోపాటు అబద్ధమాడుటకు తేలిగ్గా తెగిస్తాడని గ్రహించి వివేకంతో కనిపెట్టాడు. ఆ దొంగ తిన్నగా పాతపుస్తకాలకు తగిన సొమ్ము చెల్లించగల వర్తకుని చేరాడు. ఏదో కొంత డబ్బు యివ్వగలవా అని తనవద్దనున్న ఖరీదైన పుస్తకాన్ని అందించాడు. పుస్తకాలు విక్రయించే వర్తకుడు ఆ పుస్తకము దొంగిలించి తెచ్చాడని తేలిగ్గా గ్రహించాడు. అంత విలువైన పుస్తకం

కేవలము ఆ ప్రాంతంలోనున్న గురువు వద్ద మాత్రమే వుంటుందని విన్నాడు. వెంటనే తెలివైన ఉపాయం ఆలోచించాడు. "సరే నీకు తగిన సొమ్ము యిస్తానుగాని, దానికి సరియైన విలువ తెలుసుకోవాలిగా! అందుకే 24 గంటల సమయం నాకివ్వాలి రేపు యిదే సమయంలో నీవు వచ్చినచో నీకు దానికి తగినధర చెల్లిస్తాను" అన్నాడు. ఒక్కరోజు ఆగలేనా? అని దొంగ తలంచాడు. వెంటనే గురువుని చేరి "అయ్యా, ఎవరో అజ్ఞాతవ్యక్తి నాకీ పుస్తకాన్ని ఒక 50 వేలకు అమ్మ చూపాడు. సరియైన ధరగా నమ్మవచ్చునా?" అని ప్రశ్నించగా "అది చాల విలువైన గ్రంధము సుమా కొన్ని లక్షల ఖరీదు గలది." అని జవాబిచ్చాడు.

మరుసటిరోజు ఆ దొంగ తిరిగిరాగానే నీవు కోరిన ధర యిస్తాను అని చెప్పగా, మీరెవరివద్ద ధర కనుగొన్నారని ప్రశ్నించాడు. ఫలానా గురువుగారే దీని విలువ వివరించాడని చెప్పాడు. ఆయనకే యీ విధమైన విలువైన పుస్తకాల గురించి తెలుస్తుంది కదా! అన్నాడు. ఆ దొంగ ముఖం పాలిపోయింది. బిత్తరచూపులు చూస్తూ బలహీనంగా ప్రశ్నించాడు. ఆ గురువుగారీ పుస్తకం చూచి ఏమన్నారు? అని అడిగాడు. చాల విలువైన గ్రంధమని తెల్పారని తెల్పగా యింకా ఏమన్నా చెప్పారా? అని ఖంగారుగా అడిగాడు. ఆ దొంగ చాల ఆశ్చర్యపడ్డాడు. నేను దొంగనని తెలిసి కూడా మౌనంగా వున్నాడని గ్రహించాడు. పశ్చాత్తాపంతో సిగ్గుపడ్డాడు. ఆ పుస్తకాన్ని తీసుకొని నేను ఈ పుస్తకాన్ని అమ్మను అనగా నేను 5 రెట్లు వెల యిస్తానని వర్తకుడు ప్రాధేయపడిననూ అమ్ముటకు నిరాకరించాడు. వెంటనే పరుగెత్తి గురువుని చేరి కాళ్ళమీద పడి కన్నీటితో నేను దొంగతనం చేసి మిమ్ములను దుఃఖపెట్టాను. మీరు గొప్పమనస్సుతో నన్ను క్షమించాలి" వె ంటనే గురువుగారు బాబూ, ఎప్పుడయితే నీవు ఆశపడి నీవు దొంగిలించావో అది నీకే తిరిగి యివ్వాలని నిర్ణయించుకున్నాను. "అయ్యా నాకీ పుస్తకము వద్దుగానీ మీ పాదాలవద్ద నిలిచి మీ శిష్యుడనై మీ ఉన్నత ఆశయాలను నేర్చుకొనే భాగ్యమీయండని వేడుకున్నాడు. ప్రేమగల గురువు దొంగను శిష్యునిగా స్వీకరించి ఎన్నో గొప్ప సందేశాలనందించగా జ్ఞానియై అనేకులకు స్ఫూర్తినిచ్చే విశ్వాసిగా మారాడు. క్రీస్తును ప్రేమించేవారు క్రీస్తును హింసించిన వారిని వీరేమి చేస్తున్నారో వారెరుగరు గనుక వారిని క్షమించమని సిలువలో పల్కిన మాటల్ని ఆచరించగా భక్తులతో గురువుగారన్నారు. నన్ను పోలి నడుచుకోవాలి. నా దగ్గర నేర్చుకోవాలి. నా కాడి సులువు నా భారం తేలిక అని క్రీస్తు తెల్పారు. గురువుగారి గొప్ప మనస్సు దొంగను విశ్వాసిగా మార్చిన మాదిరి మనమంతా అనుసరించగలమా? ప్రార్ధన వాక్యధ్యానంలో ఆ మనస్సు పొందగలము. అట్టి కృప దేవుడిచ్చుగాక!

# 33. యేసు మనకు మారుగా మరణించెను

**యెషయా 9 : 6 "ఏలయనగా మనకు శిశువు పుట్టెను.మనకు కుమారుడు అనుగ్రహింపబడెను. సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడెను."**



క్రీస్తు యేసు మన స్థానములో మరణించెనను సత్యాన్ని నమ్మినవారే విశ్వాసులు ఆయన సువార్త చాటువారు ఆయనను పోలి నడిచేవారే నిజ క్రైస్తవులు. మారుమనస్సు అనుభవమేమనగా మనమింకను పాపులమై యుండగనే క్రీస్తు మనకొరకు చనిపోయెను. అమెరికాలో గొప్ప సంచలనం కల్గినరోజు ప్రపంచం మర్చిపోని రోజు 2001 సెప్టెంబరు 11వ తేది ఆ రోజునకు ఒకరోజు ముందుగా అనగా సెప్టెంబరు 10వ తేదీ స్టీవ్ అనే అమెరికా ఎయిర్‌లైన్సులో పనిచేసే ఆఫీసరుగారు బోస్టను నుండి కాలిఫోర్నియాలోని లాస్ఏంజిల్స్‌కు వెళ్ళు అవసరత కల్గియుండెను.

అతని సీనియర్‌గా నున్న మరొకవ్యక్తి ఆ విమానమునకు పైలెట్‌గా వెళ్ళుట సంభవించింది. ప్రమాదవశాత్తు వరల్డ్ ట్రేడ్ సెంటరు ఉత్తరదిశగానున్న టవర్‌ను ఢీకొన్న ప్రమాదంలో స్టీవ్ సీనియరు అకాలమరణమునకు గురయ్యాడు. స్టీవ్‌గారి భార్యపేరు మేరి ఆమె భర్త మరణమునకు గురై తనకు దూరమగుట దేవుడు రక్షించినరీతికి కృతజ్ఞతతో ఒక విలువైన పుస్తకము రచించింది. In my seat నా స్థానములో ఆయన అనే పేరును వ్రాసిన పుస్తకములో నాకు బదులుగా యిరువురు మరణించారు. స్టీవ్‌గారి సీనియరు మరణించి స్టీవ్ జాతకం కొన్ని సంవత్సరాలు పొడిగించాడు. మరొకవ్యక్తి ప్రభువైన యేసుక్రీస్తు నిత్యజీవ వారసునిగా చేయనెంచి సిలువపై రక్తము చిందించి ఆత్మీయంగా నిత్యమూ జీవించుటకై త్యాగము చేసాడు. ప్రపంచమంతా కొనియాడి కీర్తించే క్రీస్తు ప్రేమను వ్యక్తిగతంగా ఎరుగుదువా?

క్రీస్తు ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, సమాధాన అధిపతిగా సమాధాన పుత్రుడిగా నిలిచారు. క్రీస్తుప్రేమ బలవంతము చేయగా అనేక విదేశీ మిషనరీలు నరమాంస భక్షకుల మధ్యకు వెళ్ళి వారిని ప్రేమించి క్రీస్తు అందించే నిత్య జీవమునకు వారసులనుగా చేయనెంచి వారి జీవితాలను త్యాగం చేసారు. ఇండియాకు ఒరిస్సాలో మిషనరీగా వచ్చిన కుటుంబము స్టెయిన్స్‌గారు వారి చిన్నారులను అగ్నికి ఆహుతి చేసారు. ఆయన భార్య తన భర్తను బిడ్డలను చంపినవారిని క్షమించి క్రీస్తు చెప్పినట్లుగా వీరేమి చేస్తున్నారో వారికి తెలియలేదు. వారిని క్షమించమని తెల్పి అదేప్రాంతంలో

సేవ కొనసాగించే త్యాగము ధైర్యము క్రీస్తువలన పొందినదే కదా! జాన్‌పీటన్ గారు నరమాంస భక్షకులమధ్య సేవచేసి మరణించారు. అట్లే కెనడా ప్రాంతానికి చెందిన మిషనరీ డాన్ రిచెర్డ్సన్‌గారు సావీ తెగవారికి సువార్త ప్రకటించాలని న్యూగినియా ప్రయాణం చేసారు. శత్రువుల తలలను నరుకుట మాత్రమే కాదు. యింటిముందు ఆ పుర్రెలతో అలంకరించేవారు.

భర్త క్రీస్తు పరిచర్యలో దూరప్రాంతాలు వెళ్ళుటలో సహకరించిన ఆ మిషనరీ భార్య కూడా 7 నెలల బిడ్డతో ఆ అటవీప్రాంతం వెళ్ళి వారితో కలిసి జీవించే సాహసము చేసింది. సౌదీభాష నేర్చుకొనని వారితో సహవాసం చేయలేమని గ్రహించి క్రీస్తు సువార్త బోధించుటకై ఆ భాషను నేర్చుకొన్నారు. ఆ ప్రాంతమంతా యుద్ధభయము కల్గి జీవించే మూడు గ్రామాలుండేవి. ఎంత ఎక్కువమందిని చంపగల్గితే అంతగా వారిని ఘనపర్చుట పరిపాటి. ప్రాణభయంతో జీవిస్తూ ఏరీతిగా సమాధాన సువార్త బోధించాలో దీని ఎడతెగక ప్రార్థించి కనిపెట్టేవారు. ఆమిషనరీ సుఖజీవితాన్ని త్యాగం చేసి 15 సుదీర్ఘ సంవత్సరాలు ఆ ప్రాంతంలో జీవిస్తూ సౌదీ భాషకు లిపిని తయారు చేయగల్గారు. క్రీస్తు సువార్తను బైబిలును సౌదీ భాషల్లోకి తర్జుమా చేయగల్గారు. వారంతా సువార్తను వినేవారు గానీ క్రీస్తును బదులు ఇస్కరి యోతు యూదాను ప్రేమించసాగారు. మోసగించుట, అన్యాయధనము, సంపాదన వారి గురిగా ఉండేది. సౌదీ తెగవారిలో ఒక వింత ఆచారము అమలు చేసేవారు. యుద్ధము ద్వారా విసిగిపోయినపుడు ఒక గ్రామములో నాయకుని కుమారుని మరొక గ్రామములో శత్రువుగానున్న నాయకునికి ఇచ్చేసేవారు. ఈరీతిగా చేయుట వలన యిరుగ్రామాలలో సమాధానముండేది. యీరీతిగా పంపబడిన కుమారునికి సమాధానపుత్రుడిని పేరు పెట్టేవారు. ఆ మిషనరీకి సువార్త బోధించుటకు సరియైన అవకాశము కల్గింది. యేసుక్రీస్తు కూడా మనకు సమాధానపుత్రుడే. ఎందువలననగా మనము చేసే తప్పుపనులు పాపాలవలన గనుక దేవునికి శత్రువులమయ్యాము. దేవుడే తన ప్రియకుమారుని సమర్పించి మనతో సమాధానపడాలని ఆశిస్తూ వున్నార. ఆయనను ప్రేమిస్తూ ఆయనతో సన్నిహితంగా మెలగాలని ఆశపడ్తున్నారు. ఈ రీతిగా బోధించి సౌదీతెగలో వారు క్రీస్తును రక్షకునిగా అంగీకరించే అనుభవాన్ని అందించి కృతకృత్యులయ్యారు. వీరి సేవ ఫలించింది. సమాధానపుత్రుని నీ హృదయంలో చేర్చుకొన్నావా నేస్తమా?.

# 34. ప్రార్ధన సంరక్షించును.

**సామెతలు 14 : 2 "యదార్ధముగా ప్రవర్తించువాడు యెహోవా యందు భయభక్తులు గలవాడు."**



చాలమంది క్రైస్తవ కుటుంబాలలో ప్రార్ధన చేసుకొను క్రమముగల వారుంటారు. ఆచారములుగా ప్రార్ధించుట అలవాటుగా బైబిలు చదువుట, కంఠత వాక్యాలు వల్లించుటతో భక్తిని పెంచుకొనలేము. వాక్యము విత్తనమువల భూమిలో దాచపడి జీవముతో మొక్కగా మొలిచి ఫలించిన రీతిగా వాక్యము హృదయములో నిలిచి క్రియలు రూపంగా ఫలించాలి. అది క్రియ చేస్తూ యితరులు గుర్తించే రీతిగా అనుభవంలోకి రావాలి. రష్యాలో ఒక చర్చిలో పాస్టరుగారు సండే స్కూలు పిల్లలకు కంఠత వాక్యాలు నేర్పించుటకొక ప్రత్యేక పద్ధతి కనుగొన్నారు. కంఠతవాక్యము వల్లించినవారికి పెద్ద చాక్లెట్ బహుమతిగా ఇచ్చేవారు. ఒక అల్లరి కుర్రవాడు చాల సమర్ధతతో వాక్యాన్ని చెప్పి సర్దాగా చాక్లెట్ తింటూ ఆనందించేవాడు. కనీసం సంవత్సరానికి 4, 5 సార్లు బహుమతిని గెల్చుకొనేవాడు. నాలుగు సువార్తలను కంఠస్థము చేస్తే మంచి బహుమతి ఇస్తానన్నారు. ఆ అల్లరివాడు చాల సమర్ధతతో చెప్పి గొప్ప బహుమతిని పొందాడు. ఆయనే నికిలూ కృశ్చేవ్. బైబిలు చదివిన దెందుకనగా కేవలము చాక్లెట్లకోసమే. యవ్వనంలో నాస్తికుడయ్యాడు. క్రైస్తవ్యాన్ని నాశనం చేయజూచాడు. దేవుడే లేడని వాదించేవాడు. కృత్రిమ ప్రోత్సాహము కృత్రిమ ఫలితాలనిస్తుంది.

చాలమంది సువార్తికులు గుర్రమును నీటియొద్దకు తీసికొని వెళ్ళగలరు కానీ నీటిని త్రాగించలేరు. గుర్రమును దాహము గొనినట్లు చేసినచో అది తప్పక నీటిని త్రాగగలదు. సువార్తికుల పని నీరు చూపించుట మాత్రమేకాదు. వారు దాహము గొనునట్లు చేయాలి. దప్పికగొనినవారు నా యొద్దకు రండి. దాహము తీర్చుకొండని వాక్యంలో ఉంది. కుమార్, కిరణ్ యిద్దరు యవ్వనస్తులు స్టేట్ బ్యాంకులో ఉద్యోగస్తులుగా నుండేవారు. వారు విశ్వాసులు గనుక ప్రతిపనిలో యదార్ధంగా ఉండేవారు. వారి కుటుంబాల్లో కుటుంబ ప్రార్ధనలు క్రమంగా జరిగేవి. వారు నేర్చుకున్న భక్తిని చదివిన వాక్యాన్ని జీవితంలో చూపించేవారు. అబద్ధములాడు పెదవులు యెహోవాకు హేయములు ఆ మాటనుబట్టి అబద్ధమునకు దూరంగా ఉండేవారు. నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించాలి. అనే వాక్యాధారంగా అందరినీ ప్రేమగా పలుకరిస్తూ అవసరాల్లో ఆదుకొనేవారు. అధికారులు బ్యాంకులో పెద్దమొత్తాన్ని మరొక

బ్యాంకులో నుంచాలని మరొక ప్రాంతానికి వెళ్ళాలని వీరిని పనికి నియమించారు. కాపలాగా పోలీసులనిచ్చారు. ప్రత్యేక వాహనంలో అంతా బయలుదేరారు. ట్రాఫిక్ ఎక్కువగా నుండుటచే వెలుగులో నుండగా గమ్యము చేరలేకపోయారు. వర్షం వచ్చినందున వాహనము నడుపలేక సమీపంలో ఒక యిల్లుచేరి ఆ రాత్రికి ఒకగదిని వారికి ఆశ్రయమివ్వమని అడిగారు. డబ్బున్న పెట్టెలు వారితో నుంచుకోవాలి. గనుక ఆ గదిలోనుంచి నిద్రపోవాలని ఆశించారు. యిద్దరూ నిద్రపోతే యింటిలో గల వారు డబ్బును ఆశించి దొంగిలిస్తారేమోనని ఒకరు నిద్రిస్తే మరొకరు మెళకువగా నుండాలని నిశ్చయించుకున్నారు. ఒకవేళ ఏదైనా ప్రమాదము వస్తే పోలీసుల సహాయం తీసుకోవాలని తలంచారు. అనుకోనిరీతిగా యిద్దరూ నిద్రపోయారు. వారిలో ఒకరు మరొకరిని నిందించసాగారు. చాల ఖంగారుపడ్డారు. పెట్టెలు భద్రంగా ఉన్నాయి. కుమార్ నిద్రపోగా కిరణ్ మెళకువగా ఉండి కాపలా కాసే సమయంలో ఆ రాత్రి 10 గంటల వేళలో ప్రక్కయింటివారు మెళకువగా నుండి చక్కని పాట పాడసాగారు. అందరూ దీపం చుట్టూ చేరి రాత్రియయ్యే నన్నెడబాయకు. ధాత్రిపై చీకటులు కమ్మెను. సహాయమేమీ లేనివారికి సహాయుడనై బ్రోవుమయా అనే పాట తర్వాత కీర్తనలు 91వ అధ్యాయము చదివారు. 91 : 5, 11 "రాత్రివేళ కలుగు భయమునకైనను పగటివేళ ఎగురుబాణముకైనను భయపడకుందువు. నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును." ఈ వాక్యము విన్న కిరణ్ హృదయము ఆనందంలో నిబ్బరముగల మనస్సుగలవాడై ప్రశాంతంగా నిద్రించగల్గానని కుమార్‌తో చెప్పాడు. భక్తిగల కుటుంబీకులు దొంగతనం చేయలేరనే ధైర్యంతో నిద్రపోయినందుకు కుమార్ సంతోషించాడు. క్రైస్తవులు నిజమైన భక్తిని ప్రదర్శించువారి గూర్చి అపాయమెన్నడూ రాదు అని నమ్మారు. ఆ సొమ్మును తగిన స్థలములో చేర్చినందుకు అధికారుల అభిమానమును పొందారు. దేవుడి ఆగ్రహము దుర్గముగానుండి వారిని సంరక్షించుటకు వారిరువురు చేసిన ప్రార్థన వారికి కాపాడినందుకు స్తుతించారు. ప్రార్థన సత్ఫలితాల నిస్తుంది. ప్రతి 5క్రైస్తవ కుటుంబంలో వాక్యధ్యానము ప్రార్థన క్రమముండినచో క్షేమము ఆనందము, శాంతి నిలుస్తుంది.
హోషయా 4 : 6 దేవుని వాక్యము సూటిగా తెల్పిన సత్యమే, నీవు నీ దేవుని ధర్మశాస్త్రము మరచితివి గనుక నేను నీకుమారులను మరతును. ఒకసారి కొందరి విద్యార్థులను వారి మనోభావాలను పరీక్షించుటకై ప్రశ్నించారు. జీవితంలో జీవించుటకు ముఖ్యంగా కావలసినదేమి? 87 శాతము మంచి ఉద్యోగము సంపాదించుటయేనన్నారు. 9 శాతము మంచి భర్త లేదా భార్యను పొందుట అని చెప్పారు. యేసుప్రభువు మన భూమిపై జన్మించాడని నమ్ముచున్నారా? అని ప్రశ్నించగా 85 శాతము యీ ప్రశ్న

అనవసర మైనదన్నారు. 13 శాతము మాకు జవాబు తెలియదన్నారు. యిద్దరు మాత్రమే అవునని తెల్పారు. అతి ప్రాముఖ్యమైన జవాబు ఔననుటకు ఎంతోమంది నిర్లక్ష్యముగా నుండుట దుఃఖకరము. నేడు సమాజంలో అశాంతి, అవినీతి, నిరుద్యోగము, నిరాశ, ఆత్మహత్యలు, అవిధేయత, అసహనము, హత్యలు, దుఃఖకరమైన చేదు అనుభవాలన్నీ దేవుని స్మరించకపోవుట వలననేనని ప్రతివ్యక్తి గ్రహించు బాధ్యత కల్గి ఉండాలి. సుమా! చివరిగా గొప్ప ప్రార్ధన గొప్పశక్తి నిస్తుంది. ప్రార్ధన లేమి శక్తిహీనమైన జీవితాన్నిస్తుంది. ప్రార్ధించు. స్తుతించు. ఆరాధించు. సదా యేసుని ఓ ప్రియుడా సదాయేసును కీర్తించు. క్రీస్తును ప్రకటించు. క్రీస్తు సువార్తకు సాటియైనది ఏదీ లేదు. ఏ బోధకుడైనా నేనే గొప్ప ప్రసంగీకుడనని అతిశయించరాదు. కాని నేను ప్రకటించు సువార్త కంటె గొప్ప సువార్తను ఎవరును ప్రకటింపలేరని అనుకోవాలి. అట్టి కృప అందరకు లభించుగాక ఆమెన్.

# 35. క్షమ-ప్రేమ-దయ ఎట్లుండును?

**1 యోహాను 4 : 20 "దేవుని ప్రేమించువాడు తన సహోదరుని కూడా ప్రేమించునను ఆజ్ఞను మనమాయన వలన పొందియున్నాము."**



దేవుని గుణ లక్షణాలలో ఉత్తమమైనవి క్షమ, ప్రేమ దయగా గ్రహించగలము. ఒక గొప్ప వర్తకునికి ముగ్గురు కుమారులుండేవారు. ఆస్తిని ముగ్గురు పేర వ్రాసి యిచ్చాడు. విలువైన వజ్రాన్ని దాచి ఎవరైతే యోగ్యులో వారిలో ఒక్కరికే యివ్వాలని తలంచాడు. కొంతకాలము తర్వాత వారిని పిలిచి ఈ 2 సంవత్సరాలలో మీరేమి చేసారో చెప్పండి అన్నాడు. పెద్దవాడు "నాన్నా, నేను నా స్నేహితునివద్ద కొన్ని లక్షలు అప్పు తీసుకొని వ్యాపారము చేసాను. వడ్డీ తిరిగి యిచ్చేసి ఎవరికీ బాధ రానీయక వ్యాపారాన్ని సమర్ధవంతునిగా పూర్తిచేసానన్నాడు. రెండవ కుమారుడు "నాన్నగారూ, రోడ్డు ప్రమాదంలో మరణించనైయున్న ఒక పసిబాలుని,

ఒక వృద్ధుడిని సాహసం చేసి రక్షించాను. నేను చేసిన సాహసాన్ని చూచి దగ్గర వారంతా ఏ తండ్రికి పుట్టిన బిడ్డవో ప్రాణాన్ని తెగించి రక్షించావు. బాబూ అని పొగిడారని చెప్పాడు. మూడవవ్యక్తి నాన్నా, నా క్లాస్ కుర్రాడు నేను ఫస్టుక్లాసులో పాస్ అవుతున్నానని నాపై అసూయతో నా పుస్తకాలు దొంగిలించి నాపై మా గురువుగార్కి చాడీలు చెప్పి అవమానం చేసేవాడు. ఒకరోజు మేమంతా నీటితో ఈత

కొద్దున్నాము. నా శత్రువైన వాడు పొరపాటుగా ఊబిలో చిక్కుకొని రక్షించండని కేకలు వేస్తుంటే నా స్నేహితులంతా తప్పించుకొని ఒడ్డు చేరగా నేను ప్రాణాల్ని తెగించి వాడిని రక్షించి ఒడ్డు చేర్చాను. వాడు నాకు క్షమాపణ చెప్పి ఏడ్చాడు. నాకెంతో సంతోషము కల్గిందని తెల్పాడు. భేష్, యిది చాల గొప్పపని. శత్రువును కాపాడుటకు నీ ప్రాణాన్ని అడ్డుపెట్టావు. శత్రువుపై విరోధభావం లేకుండుట, నిజమైన విజయం. శత్రువుపై పగ తీర్చుకొనుట కాదు గానీ శతృత్వాన్ని నాశనము చేయుట గొప్పపని బాబూ అని ఆ తండ్రి ఆ బహుమతిగా వజ్రాన్ని యిచ్చేసాడు. శత్రువులను ప్రేమించాలనియు మేలుచే కీడును జయించాలని క్రీస్తు బోధించారు. సిలువలో నిలిచి తనను చంపుచున్న వారిని క్షమించమని చెప్పిన అనుభవం కన్న మిన్న ఏమున్నది? తగ్గింపు జీవితం ప్రతి క్రైస్తవునికి ఆభరణమే. క్రీస్తు తనను అప్పగింపనైయున్న ముందురోజు శిష్యుల పాదాలు కడిగారు. ఒకరినొకరు ప్రేమించాలని తగ్గించుకోవాలని నేర్పించేవారు. క్రీస్తును అతిగా ప్రేమించే ఫ్రాన్స్ దేశంలో లియో అనే భక్తుడు ఆశ్రమములో జీవించేవాడు. ఆయన మహాజ్ఞాని. భక్తుడు. తనను చూడవచ్చిన వారికి ఆప్యాయంగా ఆహ్వానించి బోధచేసి జ్ఞానవాక్యాలు బోధించి పంపేవాడు. దూరప్రాంతాలనుండి ప్రజలు వచ్చి ఆయనను దర్శించి ఆనందించేవారు. ఆ రోజుల్లో కార్లు లేనందున కాలినడకనే ప్రయాణించేవారు. కొన్నిసార్లు ప్రయాణంలో రాత్రి బసచేసి తర్వాతరోజు ప్రయాణాన్ని చేసి తర్వాతరోజు ప్రయాణాన్ని కొనసాగించుట పరిపాటి. కొందరు బాటసారులు లియోను దర్శించాలని దూరప్రాంతంనుండి బయలుదేరారు. మార్గంలో ఒకవ్యక్తి కన్పించాడు. ఏప్రాంతం వెళ్తున్నారని ప్రశ్నించగా క్లారీలో ఆశ్రమమునకని తెల్పారు. నేను కూడా మీతో రావచ్చునా అని ప్రశ్నించి వారితో కలిసి ప్రయాణం కొనసాగించాడు. రాత్రి సమయం ఆసన్నమయింది. ఒక సత్రంలో బసచేసారు. వారికి వంటచేసుకోవలసిన అవసరం కల్గింది. అజ్ఞాతవ్యక్తిచే వంటపని చేయించి చివరకు పాత్రలన్నీ తోమించి చాల చాకిరీ చేయించేసారు. గమ్యము చేరువరకు ఆ వ్యక్తితోనే పనులన్నీ చేయించేవారు. చివరకు ఆశ్రమము చేరారు. ఆశ్రమములో లియోగారు లేరు. కాపలాదారుడు ఎదురయ్యాడు. ఎవరికోసం వచ్చారండీ? అని ప్రశ్నించాడు. మేము ఒక గొప్పజ్ఞాని, దైవభక్తిగల లియో గురువుగారిని దర్శించి పుణ్యం పొందాలని వచ్చాము అని తెల్పారు. "మీ వెనుక నిలిచి మీ వంటసామాను మోస్తున్న వ్యక్తి ఎవరనుకొన్నారు? ఆయనే లియో గారండి." అని తెల్పారు. వారంతా ఆశ్చర్యపడి పశ్చాత్తాపంతో క్షమాపణ కోరారు. గొప్పవ్యక్తులలో సహనము, తగ్గింపు వుంటుందని తెలుసుకున్నారు. క్రీస్తుకూడా అట్లే పరిచర్య చేయుటకే

వచ్చానన్నారు. క్రీస్తుకు కల్గిన ఈ మనస్సు తగ్గింపు గల సాత్వికమును నేర్చుకోవాలి. నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించాలి. అనగా దయకల్గి యుండుట అని తెలిసిన ఒక సైనికుడు అతని స్నేహితుడు మరణించగా స్వదేశము వచ్చి అతని తండ్రితో కుమారుని మరణవార్త ఎలా చెప్పాలో ఆలోచించసాగాడు.

ఎట్టకేలకు తండ్రి నివసించే ప్రాంతం చేరాడు. కొడుకు మిలట్రీలో చేరిన బెంగతో తల్లి చనిపోయింది. తండ్రి గుండె జబ్బుతో క్షీణించాడు. అతనికి మందుల తీవ్రతతో మగత ఆవరించింది. ఆస్పత్రిలో పడకపై చేరి కుమారుని కొరకై కలవరించుట కారంభించాడు. నర్సు అతనిని ఓదార్చి ఇపుడే వస్తాడు లెండి అని చెప్పుచూ చికిత్స చేయసాగింది. అంతలో సైనిక దుస్తులలో ఆస్పత్రికి చేరిన వ్యక్తిని చూచిన నర్స్ వెంటనే వృద్ధుని పడక గదికి తీసుకొని వెళ్లి ప్రక్కనే స్టూలుంచి కూర్చుని ఆ వృద్ధుని పలుకరించండని తెలిపింది. ఆ వృద్ధుడు వెంటనే మగతలో చేయిచాచి సైనికుని హస్తాన్ని ఆప్యాయంగా తాకి ఏవో కబుర్లు చెప్పసాగాడు. ప్రతిమాటకు వంత పలుకుచూ ఓదార్పుగా మాట్లాడుటకు ఆ సైనికుడు దయచూపాడు. ఆ సైనికుడొక విశ్వాసి. రోగినై యుంటిని. చూడవచ్చితిరా. చెరసాలలో నుంటిని. దర్శించారా? పరదేశినై యుండగా పలుకరించరా అని క్రీస్తు తెల్పిన సందేశం ఆ సైనికుడు ఆచరించాడు. భోజనము గూర్చి అలసట గూర్చి ఆలోచించక ఆ వృద్ధుని పడక ప్రక్క నిలిచి రాత్రంతా చేయి పట్టుకొని ప్రేమచూపాడు. సైనికుని పరిస్థితి చూచి నర్స్ జాలిపడింది. కొద్దిసేపు పండుకొనలేకపోయారా, అని పరామర్శించింది. ఫర్వాలేదు లెండి అన్నాడు. చివరికెపుడో తెల్లవారింది. ఆ వృద్ధుడు పెదవులపై చిరునవ్వు ముఖం శాంతంతో ప్రపంచంతో నాకిక పనిలేదు. నాకుమారుడు నా చివరి క్షణాల్లో నా చెంతనున్నాడనే తృప్తితో ప్రభుసన్నిధి చేరాడు. సైనికుడు చేయి పట్టుకొని మంచి మరణము నివ్వమని వృద్ధుని పక్షంగా ప్రార్థించాడు. చల్లగా నిలిచిన చేయి వదిలించుకొని నర్స్ కొరకు కనిపెట్టి, ఆమె రాగానే వృద్ధుడు మరణించాడని తెల్పాడు. ఆ సైనికుడు నెమ్మదిగా నర్సుతో ఈ చనిపోయిన వృద్ధుడెవరు? అని ప్రశ్నించాడు. ఆమె చాల ఆశ్చర్యపడింది. ఆయన మీ తండ్రి కాడా? నాకీ సంగతి చెప్పలేదేమి? అని ప్రశ్నించింది.

కాదు. ఈ వ్యక్తిని నేనెన్నడూ చూడనేలేదు. ఆయన మగతగా ఉన్నాడు. అతని కుమారుడిని నేనేనని నమ్మి చాలా మాట్లాడుచునే ఉన్నాడు. నన్ను గుర్తుపట్టలేదు. అతనికి తన కుమారుడు కావాలని నేను గ్రహించాను. ఆయన ఆఖరి క్షణాల్లో మనశ్శాంతినివ్వాలని నిర్ణయించుకుని ఆయన సమీపంగా గడుపుట కిష్టపడ్డాను. క్రీస్తు ప్రేమ దయగా ఉండమని బోధిస్తుంది. మా జీవితాలు దేశంకోసం త్యాగం

చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగ వుంటాయి. ఈ చిన్నదయగల క్రియ ఒక రోగికి నెమ్మదినిచ్చుట నాకెంతో ఆనందం కల్గించింది అని తెల్పాడు. అంతేకాదు. నేను చాల దూరంనుండి నా స్నేహితుని తండ్రిని కలుసుకోవడానికి వచ్చాను. అతను నాకు తెలియదు. ఆ తండ్రికి మరణవార్త ఎలా చెప్పాలో తెలియరాలేదు. ఆ వృద్ధునిపేరు విలియంగారు అడ్రస్ తెలుసుకోవాలని వెదుకుతున్నానని తెల్పాడు. వెంటనే ఆనర్స్ మీరు వెదికే స్నేహితుని తండ్రి విలియం గారు మీరు చేయిపట్టుకొన్న రోగి, మరణించిన వ్యక్తి అతనేనండీ." అని తెల్పింది. ఆ సైనికుని కళ్ళు వర్షించాయి. దుఃఖబాధతో పాటు ఆనందం కలిసింది.

క్రీస్తు ప్రేమ నన్ను బలవంతం చేస్తుంది అని పౌలు చెప్పారు. ప్రేమ, దయ, విశ్వాసము కల్గి మాదిరిగా జీవించాలి. సిగ్గుపడనక్కరలేని పనివానిగానుండాలని తిమోతిని హెచ్చరించాడు. ఈ సందర్భాల్లో ధనవంతుని చివరి కుమారుడు శత్రువుని ప్రేమించుటలో క్షమ చూపాడు. లియోగారు పరిచర్య చేసి తగ్గింపు చూపాడు. సైనికుడు తోటి వారి పట్ల దయ చూపాడు. క్రీస్తు అనుచరుల లక్షణాలు యివేకదా!

# 36. జీవితయాత్రలో గురి క్రీస్తే



ఈ అపూర్వ లోకయాత్ర గమ్యం ఏదో యోచించగలరా? పరలోక పట్టణం చేరాలనే కదా! ప్రతి క్రైస్తవ విశ్వాసి నిరీక్షణ ఆశయం అట్టిదే గనుక ఎన్నో ఎదురయ్యే కష్టనష్టాలు, నిట్టూర్పులు, నిస్పృహలు ఎదురౌతాయి. దేవుడిచ్చిన గొప్ప వాగ్దానాలు "మిమ్ములను విడువను ఎడబాయను" అనే గొప్ప అభయాన్ని ఆశ్రయించగలిగితే ధన్యులగుదురు. క్రీస్తు మనకై పొందిన సిలువ బాధలను ఎదురుగా నుంచొని మన పాపాలను ప్రతిదినము పరిశుభ్రపరుచుకుంటూ ఈ యాత్ర కొనసాగించాలి. విజయ్ సామాన్య కుటుంబంలో జన్మించాడు. క్రీస్తును గౌరవించే తల్లిదండ్రుల పెంపకంలో పెరిగాడు. లోకాశచే ఉప్పొంగుచూ మార్గము త్రప్పి నిరాశకు గురైయ్యాడు. విద్యా బాధ్యతలలో అలసిపోయాడు. చాలకలలు వస్తూ వుండేవి. ఒకసారి కలలో వీపులో బరువైన మూటతో భయాందోళనతో నిలిచాడు. ఏం చెయ్యాలో తోచలేదు. అమ్మ బాల్యంలో ఒక పుట్టినరోజున బంగారు రంగు అంచున్న బైబిలుగ్రంధాన్ని బహుమతిగా యిచ్చినది రోజూ చదువుకో అని చెప్పింది. అదేరీతిగాన్నున పుస్తకం ఆ వ్యక్తిచేతిలో చూచాడు.

ఆ బైబిలు చదవాలని ఆశించాడు గానీ కన్నీరు ప్రవహించసాగింది. తన బాధను యింటివారితో చెప్పాలని ఆశిస్తే వారంతా ఎగతాలి చేయసాగారు. బిగ్గరగా అరవసాగాడు. నా బాధనుండి నన్నెవరు తప్పించగలరు? అని బిగ్గరగా పలికాడు. గతంలో చదివిన బైబిలు వాక్యాలు జ్ఞాపకం వచ్చాయి. తాను గతంలో చేసిన మంచి పనులన్నీ మురికిగుడ్డలుగా నుంటాయని తెలుసు. తానిపుడు ప్రయాణం చేసేదారి చాల సంకుచితమైనది. ఆదరించేవారు లేరు. నిరీక్షణతో క్రీస్తును స్మరిస్తూ ప్రార్థించాలని ఆశించాడు. క్రీస్తు లోకానికి వెలుగు ఆకాంతితోనే తన జీవితంలో చీకటి తొలగించుకోవాలనే తీవ్రకోరిక కల్గింది. తోటి ఉద్యోగి లంచాలు తీసుకొని గొప్పవాడయ్యాడు. ఒకరోజు నీ దిగులంతా పోవాలంటే నావలె లంచాలు తీసుకొని మంచి వస్తువులు సంపాదించి రోజుకో సినిమా చూస్తూ హాయిగా ఆనందంగా ఉండక ఉసూరుమని దేవుడూ బైబిలు అని గొణుగుతావెందుకు? అని హెచ్చరించాడు. మనస్సు కాస్త ఊగింది. వెంటనే బాల్యంలో వాక్యం గుర్తుంచుకోగల్గాడు. శోధనకు మీరు చోటియ్యరాదు. మనుష్యుడు దేవుని నోటిలోనుండి వచ్చే మాటల ద్వారానే జీవిస్తాడని క్రీస్తు సైతానును జయించిన సంఘటన మనస్సులో మెదిలింది. వెంటనే మోకరించి ప్రార్థించుచూ పాట పాడాడు. "పిశాచి నిన్ను యుక్తితో వశంబు చేయ, జూచుచు నిశాంతమైన దీప్తియే, నా శంకలెల్ల మానుపున్, నీ శక్తిని నేను మరతునా, నా శైలమైన ప్రార్థన, నా శంకలెల్ల మునుపున్, నీ శక్తని నేను మరతునా, నా శైలమైన ప్రార్థన, నా శోకమెల్ల తీర్చెడు, విశేషమైన ప్రార్థన" ఆ పాటతో ఆనందంగా లేచాడు. ఈ కల విజయ్ జీవితంలో గొప్ప విజయాన్నిచ్చి మంచి త్రోవలో నడిపించింది. మంచికథల పుస్తకాలు చదువుట కాసక్తి చూపించాడు. ఒక కథ తనను చాలా ఉత్సాహపరిచింది. రవి చాల బుద్ధిమంతుడు. పాఠశాలలో టీచర్లు చెప్పే విషయాలన్నీ శ్రద్ధగా వ్రాసుకొని ధ్యానించేవాడు. విజయమనే శిఖరాన్ని అధిరోహించాలంటే అవరోధాలెన్నో ఎదుర్కోవాలి. అవి మూడు రకాలుగా ఉంటాయి. మనము సృష్టించుకొన్నవి, మన వలన ఇతరులకు ఎదురయ్యేవి, ఇతరులవల్ల మనకు కలిగేవి. నదుల నిండా నీరుంటుంది, నదులు త్రాగవు. చెట్లనిండా పండ్లు వుంటాయి, వాటిని చెట్లు తినవు. మేఘాలు వర్షించి పంటలు పండిస్తాయి, పంటల్ని తినవు. మంచివారు. తన సంపాదన సమాజ శ్రేయస్సుకు వుపయోగిస్తారు. దైవకార్యాలకు పదవవంతు యిచ్చేస్తారు. ఇతరులకు మంచి చేసేవ్యక్తి తనకు తాను మంచి చేసుకోగల్గుతాడు. మంచి ప్రవర్తనతో సండేస్కూలు ఉపాధ్యాయులు పాస్టరు గారు చెప్పే విషయాలన్నీ చాల శ్రద్ధగా విని పాటించేవాడు. తనను ఎగతాళి చేసేవారిని ఎదురించేవాడు కాదు.

ఒకరోజు చర్చి బయట పోకిరీ విద్యార్థులు చాల అసభ్యంగా మాట్లాడి ఏడ్పించే విజయ్ ప్రక్కనే పాస్టరుగారు నిలబడ్డారు. చాలసేపు ఓర్చుకొన్న తర్వాత తాను సహించలేని ఒక్క క్షణము చాల కోపంతో వారిని ఎదుర్కొని "నన్ను ఎందుకిలా ఏడ్పిస్తున్నారు. మీకు తగిన శాపం దేవుడే శిక్షగా వేస్తాడు లెండి" అని అనగానే పాస్టరుగారు ఆ ప్రాంతంనుండి మెల్లగా జారుకున్నాడు. రవి పరుగెత్తుకొని వెళ్ళి "పాస్టరుగారూ, మీరే చూస్తున్నారు కదా! నన్ను బాధిస్తూ వుంటే ఎందుకలా చూస్తూ వూరుకున్నారు? నా బాధలో నాకు సహకారం అందించలేదు సరికదా! నన్ను తప్పించుకొని వెళ్ళారు. పాస్టరుగా మీకు అది ధర్మమేనా? అని ఏడుస్తూ నిందించసాగాడు. వెంటనే పాస్టరుగారు ఆప్యాయంగా విజయ్‌ని ఆలింగనము చేసుకొని ఓదార్చి "బాబూ, నీవు సహించినంతసేపూ నీ చుట్టూ 10 మంది దేవదూతలు ఆనందిస్తూ నిన్ను అభినందించుట చూచాను. నీవు వారిపై కోపంలో తిరగబడగానే వారంతా నీకు దూరమయ్యారు. నేను కూడా ఆ ప్రాంతంనుండి వెళ్ళిపోయాను. నీవు గ్రహించాలని నీకు బోధించాలనే వేచివున్నాను. నీవు మంచి బాలుడవే. దూతలు నిన్నుబట్టి ఆనందించే రీతిగా ప్రవర్తించుటకు నేర్చుకో. మరింత సహనముతో సహించాలని క్రీస్తు సిలువపై క్షమించుట ఎట్లో నేర్పించలేదా? వీరేమి చేస్తున్నారో వీరు ఎరుగరు. వీరిని క్షమించండి. వీరికేమీ తెలియదన్నాడు కదా! మనము క్రీస్తు స్వరూపంలోకి రూపాంతరము చెందాలని ఆశించే విశ్వాస యాత్రికులము. గుర్తుంచుకో మనము నీతిగా జీవిస్తూ ప్రేమగా వుండాలంటే మూడు హృదయాలు కావాలి. మొదటి హృదయము అగ్ని హృదయము. దేవుని గురించి జ్వలించే హృదయంలా ఉండాలి. ఆయనను స్మరిస్తూ కష్టములను సణగకుండా భరించే స్థైర్యము వుండాలి. దేవుని చిత్తానికి సంపూర్ణంగా లోబడాలి. రెండవ హృదయము మెత్తని మాంస హృదయం కావాలి. తోటివారిని దయతో ప్రేమతో స్పందించే హృదయం కావాలి. వారి కష్టాలలో సహాయపడే మనస్సు కావాలి. పేదల యెడల, బాధలోనున్నవారి యెడల సానుభూతి కలిగి వుండాలి.

మూడవ హృదయము ఇనుమువలె గట్టిగా వుండాలి. పాపమునకు దూరంగా, పాపభోగాలు, దురాశలకు, శరీరాశలకు చలించని హృదయం కల్గి వుండాలి. దుష్టత్వము దరికి రానీయరాదు. అట్టి గట్టి హృదయము కావాలి. యిట్టి మూడు హృదయాలు వుంటేనే దేవుని సంతుష్టి పరచగలమని గ్రహించు" యీ గాథ విజయ్ జీవితాన్ని చాల మార్చింది. ఈ లోకంలో సహనంతో సహించినపుడే పరలోకంలో దేవుడు దూతలు గుర్తించి సంతోషిస్తారని నమ్మాడు. నిస్వార్థంతో సేవ చేసేవారికి సంతోషం

తోడూనీడగా వుంటుందనియూ ఇతరులను సంస్కరించడానికి ముందు మనలను మనమే సంస్కరించుకోవాలని తెలుసుకున్నాడు. ప్రలోభాలకు లొంగని చెక్కు చెదరని సంకల్పంతో ఏదైనా సాధించవచ్చు ననియు ఇతరులకు ఆనందాన్ని పంచాలని విజయానికి మన ఆలోచనలే పనులే కారణమని గ్రహించాలి. అంతము వరకు సహించినవాడే రక్షింపబడునని గ్రహించి సహనముతో జీవించాడు. దేవుని స్తుతిస్తూ ఆరాధిస్తూ తన జీవితాన్ని దైవసేవకై అంకితము చేయదలచి బైబిలు కోర్సు చదవాలని నిర్ణయించుకున్నాడు. చీకటిపోవాలంటే ఆత్మజ్ఞానం కావాలని తలంచి అతిశ్రద్ధగా బైబిలుకోర్సులో అత్యధిక విజయాన్ని సాధించి ఒక విజయాన్ని సాధించి ఒక సంఘానికి పాస్టరుగా నిలిచాడు. విద్య ధన సంపాదన కోసం కాదు. గుణ సంపాదనేనని బోధిస్తూ క్రీస్తు శిష్యులనుగా అనేకులను తర్ఫీదు చేయుటలో తలాంతులనుపయోగించాడు. అట్టి ధన్యత గొప్పది.

# 37. పుచ్చుకొనుట కన్న ఇచ్చుటలో ఆనందముంది

**1 యోహాను 4 : 7 "మనము ఒకరినొకరు ప్రేమింతము. ఏలయనగా ప్రేమ దేవుని మూలముగా పుట్టుచున్నది. ప్రేమించు ప్రతివాడునూ దేవుని మూలముగా పుట్టినవాడై దేవుని ఎరుగును."**



మన జీవితము కరిగిపోయే మంచువంటిది. ఉన్నంతలోనే మన సంపదను ప్రేమను నలుగురితో పంచాలి. మంచివారిగా జీవించాలంటే ఆశలు తగ్గించుకొని ఆశయాలు పెంచుకోవాలి. ఆత్మానందం పొందాలంటే ఆచారంతో పాటు ఆచరణ కూడా వుండాలని పెద్దలు బోధిస్తారు. క్రీస్తు కల్గిన జీవితం ప్రేమ, దయ, త్యాగము, దాతృత్వం కల్గియుంటుంది. ఒక ఊర్లో ప్రభుచరణ్ అనే బాలుడు ఒక క్రైస్తవ గృహంలో జీవించేవాడు. పేదవారైనందున చరణ్ ఉదయాన్నే లేచి న్యూస్‌పేపర్లు యింటింటికీ సరఫరాచేయుట, యితరులకు తోట పనిచేయుట వంటి చిన్నపనులు ద్వారా కొంతసొమ్ము సంపాదించి యింటిఖర్చులకు సహాయపడేవాడు. అతనికి వినయ్ అనే మంచి స్నేహితుడుండేవాడు. వారిద్దరూ బాల్యంనుండి మంచి స్నేహితులు. దాపరికం లేకుండా మనస్సులో విషయాలన్నీ చెప్పుకొనేవారు. కలసి చర్చికి వెళ్ళడము సండే స్కూలు పాటలు నేర్చుకొని పాడుకొనడము, పోటీపడి కంఠతవాక్యాలు నేర్చుకొనుటలో ఆనందంగా గడిపేవారు.

చైతన్యకు వాళ్ళ నాన్న చాల పాత సైకిల్ వాడుకొనుటకై యిచ్చారు. క్రొత్తది కొనుక్కోవాలని ఆశతో చిన్నపనుల ద్వారా డబ్బులు దాచుకొంటున్నానని వినయ్‌తో చెప్పేవాడు.

వాళ్ళ స్నేహితుల్లో కొందరికి స్కూటర్లు, కార్లు ఉండేవి. వాళ్ళు దర్జాగా మంచిబట్టలు వేసుకొని సర్దాగా కార్లలో తిరుగుచున్ననూ, ఉన్న డొక్కు సైకిల్ త్రొక్కిననూ తృప్తికల్గి ఉండేవాడు. వాంఛల త్యాగమే మహోన్నతికి మార్గమని తెలుసు. ఆశలను తగ్గించుకొని ఆశయాలను పెంచుకోవాలని తల్లిదండ్రులు నేర్పించారు. అంతేకాదు. వినయంగా జీవించాలనియు అహంకారం శత్రువులను పెంచుతుందనియు స్నేహితులను దూరము చేస్తుందని గ్రహించేవాడు. ఇతరులను అనుకరించేకన్నా మనకు మనము సహజంగా జీవించడము శ్రేష్ఠం గనుక, అమాయకుల్ని, దీనమనస్సు గలవారిని ఆదుకొని స్నేహం చేయటము చరణ్, వినయ్‌లకు భక్తిగల వాతావరణంలో పెరిగిన సత్ఫలితమును బట్టి అందరి ప్రేమనూ పొందేవారు. ప్రభుచరణ్ ఒక ఆదివారము చర్చిలో వినయ్ కనబడనందున చాల ఆందోళన చెందాడు. ఆ రోజు పాస్టరుగారు ఆరాధనలో వినయ్ బజారుసరుకులు తెస్తూ బరువుమోస్తూ రోడ్డు దాటుచుండగా వెనుకనుండి వేగంగా ఒకకారు గుద్దిందని గాయపడ్డాడని ప్రకటించారు. బేతేల్ ఆస్పత్రిలో ఐ.సి.యు.లో చేర్చారని తెల్పి అందరూ ప్రార్థించాలని తెల్పారు. చరణ్ ఆ వార్త వినగానే చాల దుఃఖపడ్డాడు. ప్రపంచమంతా దూరంగా ఉన్నప్పుడు ఆ ప్రపంచంలోనికి అడుగుపెట్టినవాడే నిజస్నేహితుడు అని వాళ్ళ నాన్న చెప్పగా విన్నాడు. అవసరంలో ఆదుకొనేవారే నిజమైన స్నేహితులు కదా! స్నేహం నిలుపుకోవాలంటే అవసరాల్లో శ్రమలో తోడుగా నుండాలని తలంచి ప్రభుచరణ్ వెంటనే వాళ్ళ నాన్నగారిని అడిగి ఆస్పత్రిలో తన స్నేహితుని దర్శించాలని త్వరపడ్డాడు. ఇక డబ్బులు సంపాదించి సైకిల్ క్రొత్తది కొనాలనే కోరిక మానుకున్నాడు. ప్రమాదంలో ఎంత రక్తము కోల్పోయాడో, ఎంతవరకు గాయాలు తగిలాయో అర్థం కాలేదు. ఆత్రంగా వినయ్ పడక చేరి కన్నీరు కార్చాడు. ప్రమాదంలో ఎడమచేయి కుడికాలుకు బాగా గాయాలు తగిలి చేతి ఎముకలు విరిగాయి. కాలుకు చిన్న గాయమయింది. చేతికి పిండికట్టు వేసి కాలికి బేండేజీ కట్టారు. కొంతకాలము పడక నుండి లేవరాదని తెల్పారు. అప్పటికే వినయ్ తల్లిదండ్రులు పాస్టరుగారు పడకవద్ద కన్పించారు. ఏది జరిగినా ఎన్ని తలచినా జరిగేది దేవుని చిత్తమే. దేవుడే గాయాలు చేయువాడు, గాయాల్ని కట్టేవాడని తెల్పి బైబిలులో కొన్ని వాక్యాలు చదివారు. యాకోబు 1 : 2 "మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి మీరు నానావిధములైన

శోధనలో పడునపుడు అది మహానందమని ఎంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి.”

పాస్టరుగారి మాటల్లో శ్రమతో ఓర్పు నేర్చుకోగలమనియూ, శ్రమతో దేవుని అదృశ్యహస్తముతోడై దేవునికి మరింత ప్రీతిపాత్రులమగుదుమనియూ, ప్రాణము పోకుండా దేవుడే సజీవునిగా కాపాడినందుకు స్తుతించాలని హెచ్చరించారు. దేవుడిచ్చిన జీవమునకై కృతజ్ఞతతో అందరూ తలలు వంచి ప్రార్థించారు. ప్రభుచరణ్ క్రొత్త సైకిల్ సంపాదించుటకై డబ్బు సమకూర్చు ప్రయత్నం మానివేసాడు. వినయ్ ఆస్పత్రి ఖర్చులకై చాల డబ్బు అవసరమైనందున పాస్టర్ గారు సంఘస్తులలో ఎవరైనా ఆర్థికంగా సహాయం చేయదలిస్తే ఒక సంచిలో డబ్బు వేయండని తెల్పారు. వినయ్ కోల్పోయిన రక్తము ఖరీదునకు కాలు, చేయి చికిత్సకై ప్రియ స్నేహితుడైన ప్రభుచరణ్ తాను దాచిన సొమ్మంతా యిచ్చేసాడు. యీ విషయము ఎవరితో చెప్పలేదు. గతవారం సండే స్కూలు తరగతిలో మీరు దానము చేయునపుడు కుడిచేతితో చేయునది ఎడమచేతికి తెలియరాదు. గుప్తంగా చేయాలని తెల్పిన మాటలు క్రియాచరణలో పెట్టాడు. తనకెంతో ఆనందంగా తృప్తిగా వుంది. తన స్నేహితుడు త్వరగా గాయాల నుండి కోలుకొని తోడుగా స్కూలుకు వస్తాడు. బోలెడు కబుర్లు చెప్పుకొని, పాటలు పాడుకొని ఆనందంగా గడపాలని ఆశతో కనిపెట్టాడు.

రోజూ ఆస్పత్రికి వెళ్ళి మంచికథలు చదివి వినిపించేవాడు. ఒక ఊరిలో దావీదు అనే వృద్ధుడు జీవించేవాడట. ఆయనకు రెండు చెవులూ పనిచేయవు. ఏదీ వినబడదు. ఇంట్లో అందరూ అరచి చెప్పాలి. లేదా సైగ చేసి చెప్పాలి. అయితే ఆయన ఆదివారము ఉదయాన్నే లేచి ప్రక్క యింటి వారినందరినీ ప్రోత్సహించి వారిని చర్చికి వెళ్ళుటకు చాల సహాయపడేవాడట. వారి యిళ్ళలో వారి పనిపాటులలో సహాయం చేసేవాడట. వారి పిల్లలకు బట్టలు తొడుగుట స్నానం చేయించుట అల్పాహారం తినిపించుట తోటపనులు చేయుట బజారు పనులు చేయుట యివన్నీ చేసేవాడట. అంతేకాదు. అందరితో వెళ్ళి సండేస్కూలు పిల్లలక్లాసులో కూర్చుని వాక్యం చెప్పుచున్నప్పుడు శ్రద్ధగా వినుటకు ప్రయత్నించేవాడట. ఒకసారి క్రొత్త పాస్టరుగారు వచ్చి ఆయనను గమనించారట. మీకు వినిపిస్తుందా దావీదుగారూ అని అడిగారట. లేదండి నాకేమీ వినబడదని సైగ చేసి చెప్పారట. అంతేకాదు. మీరెందుకిలా పిల్లలతో కూర్చుని వింటున్నట్లున్నారు? అని అడిగారట. నాకేమీ వినబడకపోయినా నేను క్రీస్తును ప్రేమిస్తున్నాననియు, వాక్యము వినగల్గిన వారంతా వినుటవలన విశ్వాసము

కల్గుతుందని గ్రహించాలని నాకు ఆశ ఉంది అని తెల్పారట. మీరు ఎవరి పక్షంగా ఉన్నారు? లోకస్తుల పక్షమా? దేవుని నమ్మిన విశ్వాసుల పక్షమా? గతంలో యెహోషువా చెప్పారు. నేనైతే నేను నా యింటివారు యెహోవానే సేవిస్తాము." నిజంగా వినయ్, నీ యింటివారు నా యింటివారు యెహోవాను సేవించుటను బట్టి క్రీస్తును ప్రేమించిన విశ్వాసుల ప్రేమ నీవు నీ శ్రమలో అనుభవించి ఆదరించబడ్డావు కదా! అని ఎంతో ఆప్యాయంగా ప్రభుచరణ్ చెప్పిన మాటలకు చాల ఆనందించాడు. అరె, ప్రభుచరణ్, నీ సైకిల్ కొనే విషయము ఏమిచేసావు? ఈ నెలలో కొనాలని అన్నావుకదా! వెంటనే ప్రభుచరణ్ తలవంచాడు. సరే అర్థమయిందిలే. నీవు దాచిన సంచీ ఖాళీగా ఉందని మీ అమ్మ చెప్పింది. విలువైన దానికై ఖర్చుపెట్టానని నీవు మీ అమ్మకు చెప్పినపుడు నాకోసం నీవు అంతా యిచ్చావని మేమంతా తెలుసుకొన్నాము. నీ ప్రేమకు నీ త్యాగానికి ఏరీతిగా కృతజ్ఞత తెల్పాలో నాకు మాటలు రావడం లేదు. పాస్టరుగారు నా ప్రమాదము తర్వాత దేవుడు నాకే యీ శ్రమ ఎందుకిచ్చారని ఏడ్చినపుడు దేవుడు చేసే ప్రతిదానికి కారణముంటుంది. ఒకసారి మనమంతా పరలోకం వెళ్ళినపుడే దేవుడు జవాబు చెప్పి తెలియజేస్తారు. అంజూరపు చెట్లు పూసినా పూయకపోయినా ఆనందంగా ఉండాలని, మేలు అనుభవించినపుడు కీడు కూడా అనుభవించుట దేవుని చిత్తముగా గ్రహించి సణుగక దేవుని ప్రేమిస్తే రెండింతల దీవెన దాచి యిస్తారని తెల్పారు. నా శ్రమ ద్వారా చాల వివేకాన్ని గ్రహించారు. నీ వంటి మంచివారికి సత్ప్రవర్తనమే అమూల్యమైన ఆభరణము కదా! నీలాంటి ఆప్తులే ఆపదలో ఆదుకొంటారు. నేను స్వస్థత పొందాక యిద్దరము కలిసి సంపాదించిన సొమ్ముతో నీవు క్రొత్త సైకిల్ కొనుక్కొనవచ్చును. బాధలు అనుభవించినవారే యితరులను బాగా ప్రేమించగలరు. దయ జాలి కల్గి ఉంటారని తెలుసుకున్నారు. దేవుని వాక్యాలను బాధలో పడకలో బాగా అర్థము చేసుకొని బాగా ప్రార్థించగల్గాను. నిజంగా యిచ్చుటలో ఆనందము పుచ్చుకొనుటలో ఉండదు అని ప్రభుచరణ్ తెలుసుకొన్నాడు. యిద్దరూ మోకరించి దేవుని స్తుతించారు. దానం చేయాలంటే ధనము ముఖ్యం కాదు. దానగుణము కావాలి.

# 38. నీ పాపము నిన్ను పట్టుకొనును

**యిర్మియా 31 : 30 "ప్రతివాడు తన దోషముచేతనే మృతి పొందును. ఎవడు ద్రాక్షకాయలు తినునో వాని పళ్లే పులియును."**



జీవితం విలువైనది. సమయాన్ని సద్వినియోగం చేసుకొని తలాంతులను సంపదను సత్కార్యాలకై వుపయోగించుట ఉత్తమ ఆదర్శము. ప్రతిప్రాణికి దేవుడిచ్చిన గొప్ప బహుమతి ఒక జీవితకాలము. కొందరు చిరస్మరణీయులు, కీర్తిశేషులై సాక్షులుగా జీవించి ఆదర్శప్రాయులయ్యారు. ఒక్కరోజులో వారికీ గొప్పపేరు రాలేదు. ఎన్నో శ్రమలు, శోధనలు, కష్టాలు, నిందలు ఎదుర్కొనే వారే ఉత్తములు. చాలసార్లు వినకూడని మాటలనే వింటాము. చూడకూడని దృశ్యాలనే చూస్తాం, మాట్లాడకూడని మాటల్ని మాట్లాడుతాము. చేయకూడని పనులనే చేస్తాము. సైతాను శోధనలో పడిపోతాము. నిజమైన ఆనందం బైబిలు సూక్తులు చదివి ధ్యానించడంలో ఉంటుంది. ఒక సూక్తి అయినా పాటించాలి. సైతాను భక్తి గల విశ్వాసులను చెదరగొట్టాలని అనేక ఆయుధాలు ప్రయోగిస్తుంది. పాపములు అనగా ధనాశ, వ్యభిచారము, త్రాగుడు, నిరాశ, అబద్ధాలాడుట, దొంగతనము యింకా ఎన్నో తెలుపవచ్చు. ధనాశతో ఆకాను, గెహిజీ, ఇస్కరి యోతు వంటివారు దేవుని సహవాసంలోనుండి తొలగిపోయారు. దావీదు వంటి భక్తులు, సంసోను కూడా వ్యభిచారపాపంలో చిక్కుకున్న వారే. నేత్రాశ, శరీరాశ జీవపు డంబమనే ఎరతో సైతాను వశపర్చుకొనునని జాగ్రత్తగా జీవించాలి. నిరుత్సాహం, చింత, దిగులు ఏలియా పేతురు వంటివారిలో ప్రవేశించినను దేవుని కృపవల్ల కోలుకొని గొప్ప సేవచేసి ధన్యులయ్యారు.

యెషయా 41 : 9-10 భయపడకు. దిగులుపడకు. నీదేవుడనై యున్నాను నేనే నీతియను నా దక్షిణ హస్తముతో నిన్ను ఆదుకొందునని ప్రభువే తెల్పారు. లలిత అనే అమ్మాయి అమ్మమ్మ గారింటికి వేసవి సెలవులకు వెళ్ళింది. ప్రక్కింటివారితో స్నేహం కలిసింది. రీటా, రజిని ఎంతో సర్దాగా ఉండేవారు. వారంతా కలిసి విబియస్ కార్యక్రమాల్లో చాల పాటలు, దైవవాక్యాలన్నీ కంఠతపెడ్తూ పోటీలు పడి ప్రయిజ్‌లు తెచ్చుకోవాలని ఆశించారు. వారికి ఒకరోజు సండేస్కూలు టీచరు మంచి కథ చెప్పి పాపంలో పడరాదని హెచ్చరించారు. రూత్ అనే ఒకమ్మాయి బాగా చదువుకొని మంచి ఉద్యోగం చేసి తల్లిని చూడాలని ఆశించి పట్నం వెళ్ళింది. అనుకోనిరీతిగా తనతో

పాటు చదివే మరొక స్నేహితురాలు రజిని చాల పేదమ్మాయి. లోకంపట్ల, విలాసాల పట్ల ఆసక్తి, అందంగా ఉండాలనే మోజుతో మగవారి స్నేహం చేసి వారి వద్ద డబ్బు బహుమతులుగా తీసుకొని విలాస జీవితానికలవాటు పడింది. చివరకు వ్యభిచారవృత్తికి లోనయింది. సులభంగా డబ్బు వస్తుందన్నందున రోజులు ఆహ్లాదంగా గడిచిపోతున్నాయని భ్రమపడింది. భక్తిగల కుటుంబంలో నుండి వచ్చిన రూత్ రూమ్‌మేటుగా నున్న రజిని అలవాట్లన్నీ చూచి ప్రప్రధమంగా వింతగా తోచిననూ, తల్లి ఎంతో కష్టపడి పంపిన డబ్బు చాలనందున నెమ్మదిగా మగపిల్లల స్నేహం చేసుకోసాగింది. తల్లి కుమార్తెలో మార్పును గమనించి చాలతీవ్రంగా హెచ్చరించింది. పాపమునకు జీతం మరణము. చెడుస్నేహాలు జీవితాన్ని నాశనము చేస్తాయి. నీవు తండ్రిలేని అనాధవు. నా వృద్ధాప్యంలో నీవే ఆదరిస్తావని ఆశించాను. నీ గతి ఎట్లుండునోనన్న భయంతో నేను రోగాలపాలయ్యాను. అమ్మా, నీ బ్రతుకు మార్చుకో తల్లీ అని ప్రాధేయపడింది. సరేనమ్మా అని జవాబు చెప్పినను పాపములో కూరుకుపోయిన దుస్థితినుండి తిరిగి మంచిమార్గంలో రావాలని ప్రయత్నించినను కుదరలేదు. ఒకరోజు హాస్టలు గదిలోనుండగా రూత్‌కు  కలలో ఒకవ్యక్తి వ చ్చి ఈ వాక్యం చదువుకో అని తెల్పింది. అది చదివి గట్టిగా అరిచింది. ప్రక్కనున్న రజిని ఏమిటలా భయపడ్డావని తెల్పింది. దయచేసి మా అమ్మ యిచ్చిన బైబిలు నా పెట్టెలో అడుగున ఉంది. తీసి చదువు అని అడిగింది. ఆ వాక్యం చదివిన వెంటనే ఉలిక్కిపడింది.

యెహెజ్కేలు 7 : 8 "ఇంక కొంతసేపటికి నేను నా క్రోధమును నీ మీద క్రుమ్మరింతును." నీ మీద నా కోపము నెరవేర్చుచు నీ ప్రవర్తనను బట్టి నీకు తీర్పు తీర్చి నీ సమస్త హేయకృత్యముల ఫలము నీ మీదికి రప్పించెదను. యెహోవానగు నేనే నిన్ను మొత్తువాడనైయున్నానని నీవెరుగుదువు. అన్నట్లు నీ యెడల కటాక్షముంచక కనికరము చూపకయు నుందును. నీ ప్రవర్తన ఫలము నీవనుభవింపజేసెదను." ఆమె ఫోన్ చేసి తల్లికి ఫోను చేసి దుఃఖంతో తన కలను వివరించింది. దేవునికృపను తృణీకరించితే తీర్పు తప్పదని తల్లికి తెలుసు. ఆమె వెంటనే బయలుదేరి కుమార్తెను చూడడానికి వచ్చింది. ఆ రోజు రజిని బాయ్‌ఫ్రెండ్ సతీష్‌తో పాటు బాగా మత్తు పదార్ధాలు తీసుకొని కారులో ప్రయాణం చేస్తూ బ్యాలెన్స్ తప్పి లారీకి గ్రుద్దిన కారు ప్రమాదంలో రెండు కాళ్ళు విరిగిపోయాయని తెల్పారు. ఆస్పత్రిలో రెండుకాళ్ళు తీసివేసారు. దుః ఖంతో పశ్చాత్తాపంతో ఏడుస్తున్న రజినిని చూడడానికి వచ్చిన రూత్ ఆమె తల్లి అవాక్కయిపోయారు. రజినీని చూస్తూ రూత్ ఒక్కసారిగా విరుచుకుపడి పోయింది. డాక్టరు ఆమెను ఆస్పత్రిలో రక్తపరీక్షలు చేసారు. తల్లి దుఃఖంతో ఏడుస్తూ డాక్టర్లతో

"నా బిడ్డను బ్రతికించండని ఏడ్చింది." ఆమె నీ బిడ్డ ఈ రూత్ ఆరోగ్యవంతురాలు కాలేదు. ఆమెకు ఎయిడ్స్ వ్యాధి అని నిర్ధారణ చేసాము. అని తెల్పారు. తల్లీబిడ్డా కృంగిపోయారు. బిగ్గరగా ఏడుస్తూ తలబాదుకొని "అమ్మా, నీ మాట విననందున ఈ దుర్గతి ప్రాప్తించింది. పాపమునకు జీతం మరణమేనని చెప్పావు.

నీ పాపం నిన్ను పట్టుకొంటుందన్నావు. నా స్నేహితురాలి సలహాలు పాటించి చెడుమార్గంలో నడిచాను. యవ్వనస్తులు దేనిచేతను మార్గాన్ని మరల్చుకోగలరు? దేవుని వాక్యం చేతనేననే వాక్యాలను సండేస్కూలులో కంఠతపెట్టాను గానీ పాటించలేకపోయినాను. నన్ను క్షమించమ్మా, నా జీవితం నా స్నేహితురాలు కాళ్ళు పోగొట్టుకొన్న దిక్కులేనిస్థితిని బట్టి నాతోటి వారంతా వారి జీవితాన్ని సరిచేసుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నానమ్మా అని ఏడ్చింది. రూత్ చదువు ఆగిపోయింది. రజిని ప్రక్కనే ఆస్పత్రిలో రూత్ కూడా రోగిగా చేరింది. రూత్ తల్లి యిద్దరికీ సపర్యలు చేస్తూ ప్రార్థించేది. ఒకరాత్రి రూత్ ప్రమాదస్థితికి చేరింది. అమ్మా, పాపినైన నన్ను క్రీస్తు క్షమిస్తారా? అని ప్రశ్నించింది. "తల్లీ ఆయన నమ్మదగిన వాడు నీతిమంతుడు న్యాయవంతుడు. నీ పాపము వల్ల నీకీ శిక్ష లభించింది. క్రీస్తు రక్తం ప్రతిపాపం నుండి పవిత్రపర్చును. నీ అపవిత్రతంతా ఆయన రక్తం ద్వారా విమోచింపబడుతుంది. పరలోక వారసురాల్ని చేస్తుంది. ప్రభువునే ప్రార్థించు తల్లీ అని తెల్పింది. కన్నీటిలో ప్రార్థించిన రూత్ పరలోక దర్శనాన్ని చూచింది. దేవదూతలు ఆమెను ఆహ్వానిస్తున్నారని ఆనందంగా తెల్పింది. అమ్మా, నన్ను క్షమించు. మోక్షమార్గానికి దారి చూపావు. వందనాలమ్మా, నిన్ను నేను పరలోకంలో చూస్తాను. దయచేసి కాళ్ళులేని నా స్నేహితురాలు రజినికి మోక్షమార్గం తెల్పి మారుమనస్సు అనుభవం కల్గించి ఆమెను పరలోకంలో చూడాలి అని ప్రభువు పాదాలు చేరింది. పాపమునకు శిక్ష తప్పదని రజిని గ్రహించింది. రూత్ తల్లి సందేశాలను స్వీకరించింది. ఆమె రోజూ విలువైన సందేశాలనందించేది.

ఒక ఊర్లో మరియమ్మగారనే వృద్ధురాలండేది. ఆమె చుట్టుప్రక్కల వారి పిల్లలందరినీ యింటికాహ్వానించి దేవుని కథలు చెప్పేది. పండ్లు, తినుబండారాలన్నీ పంచిపెట్టేది. ఆమెకెవరూ లేరు. అందరికీ ఉపకారిగా జీవించేది. ఒకసారి ఆమెకు పక్షవాతం వచ్చి ఆమె గదిలో పడిపోయివుండగా కథలు విందామని వచ్చిన ముగ్గురు స్నేహితులు సొనాలి, రీటా, టీనాలు చూచారు. వాళ్ళ తల్లిదండ్రులను పిలిచారు. వెంటనే ఆస్పత్రిలో మంచంమీద వుంచి వైద్యం చేయించుచుండగా పిల్లలు ముగ్గురూ రోజూ వెళ్ళి దర్శించేవారు. వంకర నోరుతో నవ్వుతూ వారిని ఆప్యాయంగా తాకి

నత్తిగా కథలు చెప్పసాగింది. వారు ముగ్గురూ ప్రయాణించేదారిలో ఒక అందమైన యిల్లు కన్పించేది. ప్రీతి ఆంటీ గారింటినిండా రంగురంగుల గులాబీ పూలుండేవి. రోజూ వారు ఎన్నోగుత్తులుగా నున్న పూలలో మూడురంగుల పూలు కోసి మామ్మగారికిచ్చి సంతోషపెట్టేవారు. ఒకసారి ఎక్కువ వుంటున్న పూలతొట్టె మామ్మగదిలో నుంచితే ఎంతో ఆనందం కల్గించగలదని తలంచారు. పూలు దొంగతనంగా తెస్తున్నారు. అవి చాల తప్పు పనిగానున్నదని వారికి తెలుసు దొంగతనంగా పూలుకోస్తున్నారని మామ్మగారు తెలుసుకుంటే చాల బాధపడతారు. వారంతా ఆలోచించారు. మామ్మగారి ఆనందంకోసం దొంగతనం చేస్తే తప్పుకాదని తలంచారు. పూలతొట్టెపై వారి చేతులుంచగానే మామ్మగారి మాటలు గుర్తుకువచ్చాయి.

"దేవుని కండ్లు ప్రతిచోటా సంచారము చేస్తాయి. ప్రతి సమయంలో మన పనుల్ని గమనించి మంచిపనులు చేస్తే ఆనందిస్తారు. తప్పు పనులు చేస్తే శిక్ష తప్పదు". శోధనకు మీరు చోటివ్వరాదు అని తెలిసినను, వారంతా ధైర్యంగా తొట్టెతో సహా పూలకుండీని ఆస్పత్రిగదిలో మామ్మకందించారు. ఎంతో ఆనందంతో "పిల్లలూ, మీ ప్రేమ గొప్పది. నాకెంతో యిష్టమైన పూలు తెచ్చారని" అభినందించింది. ప్రీతి ఆంటీ కూడా రోజూ మంచి పూలు నాకోసం తెస్తుంది. కానీ మీరు అతిప్రేమతో తెచ్చే పూలు మరెంతో అందంగా ఉన్నాయి సుమా. అంతలో ప్రీతి ఆంటీ మామ్మ ఆస్పత్రి బెడ్‌దగ్గరకు చేరింది. ఒక్కక్షణం ఆమె దృష్టి కిటికీపైనున్న పూలకుండీని తాకాయి. అరె అవి నా యింట్లో పూసిన పూలే. ఆ కుండీ నా యింటిలోనిదే కదా! మీకెలా వచ్చాయి? వెంటనే మామ్మగార్కి విషయము అర్ధమయింది. పిల్లలు గది బయట దాక్కొని తీవ్రంగా భయపడ్డారు. తప్పు చేసినవారికెప్పుడూ భయము, సిగ్గు, అవమానాలు తప్పవు కదా!

నిజంగా మనం చేసిన పని చాల తప్పు. వెంటనే ప్రీతి ఆంటీని క్షమాపణ అడిగేద్దామని నిర్ణయించుకున్నారు. అందరికీ బాగా ఏడ్పు వచ్చేసింది. ప్రీతి ఆంటీ చాల కోపంగా వీరిని శిక్షించాలని ఆశించింది. వెంటనే మామ్మ అందుకొని దయతో యీ పిల్లలను శిక్షించకు. నన్ను సంతోషపర్చాలని వారీ దొంగతనం చేసారు. దొంగతనం చేయడం పాపం. వారు పశ్చాత్తాపపడతారు లే అని సర్దిచెప్పింది. వెంటనే వీరి మాటలు విని ధైర్యంతో తప్పు ఒప్పుకొని క్షమాపణ కోరారు. మీపని వల్ల నాకు చాల దుఃఖం కల్గింది. మామ్మ తన బైబిలు తీసి యెహోవా న్యాయవిధిలు సత్యములు. వాటివలన నీ సేవకుడు హెచ్చరికనొందును. వాటివలన గొప్ప లాభము కల్గును. నేను రహస్యముగా చేసిన తప్పులు క్షమించి నన్ను నిర్దోషిగా తీర్చుము. దురభిమాన

పాపములో పడకుండా నీ సేవకుని ఆపుము. వాటిని ఏలనీయకుము.” అని చదివింది. దుఃఖంతో వారు వారి తప్పును దేవుని వద్ద ఒప్పుకోవాలని మోకరించి ప్రార్థించారు. ఇక ఎన్నటికీ పాపం చేయవద్దని దేవుని కన్నులు ప్రతిక్షణం కనిపెట్టి చూస్తాయని గ్రహించండి అని తెల్పింది. వెంటనే ప్రీతి ఆంటీని కూడా క్షమించమని అడిగారు. క్షమ లభించిన తర్వాత ముగ్గురు పిల్లలు ఆనందంగా వెళ్ళిపోయారు.

సైతాను శోధనలో పడకుండా ప్రతి పరీక్షలో గెలిస్తే మంచి జీవితం పొందగలవమ్మా రజినీ. నీవు నా రూత్ జీవితాన్ని తప్పుమార్గంలో నడిపించావు. యిద్దరి జీవితాలు నాశనమయ్యాయి. పశ్చాత్తాపంతో క్రీస్తును నమ్మినందువల్ల నాకు నెమ్మది వుంది  కాని నా బిడ్డ నా దగ్గర లేదనే చింత బాధ కల్గిస్తుందమ్మా అని ఏడుస్తున్న మెర్సీని రజిని ఓదార్చింది. ఆంటీ, నేను చాల పాపాలు చేసాను. దేవుడు నాకీ శిక్ష విధించాడు. నీవంటి తల్లి నాకు లేదు. నీవు బాల్యంనుండి మంచి సందేశాలు చెప్పినను సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనే అవకాశం నేనే తప్పించి మరణమునకు కారకురాలినయ్యాను. నేను అతి భయంకరమైన ఘోరపాపిని ప్రభువు నన్ను క్షమించగలరా అని ఏడ్చిన రజినికి రక్షణమార్గం తెలిపి ప్రార్థించుట నేర్పింది. కన్నీటితో ప్రభువును క్షమించమని ప్రార్థించి రక్షణ అనుభవాన్ని పొందిన రజిని నూతన జీవితాన్ని ఆరంభించింది. చక్రాల కుర్చీని ఆశ్రయించిన రజినికి మెర్సీ అండగా నిలిచింది. మెర్సీ ఆస్పత్రిలో చిన్నపని చేసి, తన జీవితంలో రజినితోపాటు జీవిస్తూ ఆస్పత్రిలో రోగుల వద్ద ప్రార్థిస్తూ క్రీస్తే రక్షకుడని సాక్షిగా జీవించసాగారు. యవ్వనంలోనున్న వారివద్ద రజిని తన పాతరోత జీవితంనుండి క్రీస్తు రక్షించిన జీవితసాక్ష్యాన్ని వివరించి చెడుస్నేహాలు చెడు అలవాట్లు పాపము వల్ల వచ్చే జీతము మరణమేనని చాటి తెల్పి హెచ్చరించేది.

ఏది తప్పు ఏది ఒప్పు అని మన అంతరాత్మ చెప్పినపుడు తెలియదని ఆత్మవంచన చేసుకోరాదు. దైవధ్యానము వాక్యపఠనము ప్రార్థనవల్ల శోధనలను జయించి విజయము సాధించవచ్చు.

# 39. ఆత్మ విలువ ఎంత?

**కీర్తనలు 89 : 97 "నీ ధర్మశాస్త్రము నాకు ఎంతో ప్రియముగానున్నది. దినమెల్లా నేను దానిని ధ్యానించుచున్నాను."**



క్రీస్తును ప్రేమిస్తూ బైబిలు విలువ గ్రహించి దానిని క్రమంగా పఠిస్తూ ధ్యానించేవారి జీవితాలు చాల ఫలభరితంగా మారగలవు. ఒక గ్రామంలో ఒక తల్లీకుమారుడు జీవించేవారు. తండ్రి ప్రమాదంలో చనిపోయిన తర్వాత బాలుడైన జోయల్‌ను బ్రతికించుట అనారోగ్యముగానున్న తల్లికి కష్టమయినది. ఆమె వెళ్ళుచున్న చర్చి పాస్టరుగారితో సంప్రతించి ఏదైనా అనాధ ఆశ్రమములో చేర్పించి చదివించి క్రీస్తుసేవకునిగా తర్ఫీదు నివ్వగలరా అని ప్రాధేయపడింది. పాస్టరుగారు సరేనన్నారు. ఒకరోజు బాలుడైన జోయల్‌కు తండ్రి వాడిన బైబిలునిచ్చి "నాయనా మీ నాన్న బైబిలు చదువుటలో క్రమము పాటించేవారు. తనకిష్టమైన వాక్యాల్ని ఎర్రపెన్నుతో గుర్తుపెట్టి నాకు చదివి చెప్పేవారు. నీవు యీ బైబిలు వాడాలి. మంచి దైవసేవకునిగా మారాలి. క్రీస్తు గొప్ప దేవుడు రక్షకుడు అని ప్రకటించాలి. హింసలు ఎదురైనా మరణము వచ్చినా క్రీస్తును ఎరుగననరాదు. నీకు తగిన బహుమానం పరలోకంలో ఉంటుంది. పరలోకమెట్లుందో నాకు దర్శనంలో ప్రభువు చూపారు. నేను ఒకవేళ మరణించిననూ నా కొరకు దిగులు పడవద్దు. నీవు నిన్ను సంరక్షించేవారిని గౌరవించి ప్రేమించి వినయంతో జీవించు.

సామెతలు 1 : 8 "బైబిలు వాక్యము గుర్తుంచుకో. నా కుమారుడా, నీ తండ్రి ఉపదేశము ఆలకించుము. నీ తల్లి చెప్పు బోధను త్రోసివేయకుము."

అంతేకాదు నేను నీకు జీవమిచ్చాను, నీ జీవితం నేను జీవించి పంచుకోలేదు. బోధించగలనుగానీ నీవు ఆ బోధను పాటించుచున్నావో లేదో గమనించలేను. నడవవలసిన మార్గము చెప్పినా నడిచేలాగా నేను చేయలేను కదా! నీ స్వేచ్ఛను దుర్వినియోగం చేయకు. చర్చికి తీసుకెళ్ళినా క్రీస్తుపై నమ్మకము నీ హృదయంలో పుట్టాలి కదా! మంచి ఏదో చెడు ఏదో బైబిలులో గైడువలె వ్రాయబడి వుంది. నిర్ణయించుకోగల జ్ఞానము, వివేకము సంపాదించుకోవాలి. నీవు ఆడంబర జీవితం కొరకు అంతరంగంలో అందంగా ఉండేరీతిగా జీవించు. స్వార్థం లేకుండా యితరుల మంచిని కోరుకో. నీ గమ్యం నీకు చెప్పాను. చేరవలసిన బాధ్యత నీవే వహించాలి.

పాపముకు దూరంగా ఉండమని హెచ్చరించగలను గానీ నీతిగా జీవించుట నీవశంలోనే ఉంది. ఎలా బోధించాలో చెప్పగలనుగానీ శాశ్వత జీవితము సంపాదించుకొనుట నీవశములో ఉన్నది బాబూ. నీ జీవితం నీవే జీవించి నీ ఆత్మ విలువ గ్రహించుకో నాయనా అని వీడ్కోలు తెల్పింది. జోయల్ చివరకు ఎన్నో రాష్ట్రాలు దాటి అనాథ శరణాలయములో చేరాడు.

భక్తిగల సంస్థలో మంచితర్ఫీదు పొంది మిషనరీగా ఒరిస్సాలో మారుమూల ప్రాంతంలో దైవసేవకై పాస్టరుగా నియమించబడ్డాడు. అమ్మ ఆశయం మేరకు ఆమె ప్రార్ధనల ఫలితంగా దైవసేవకు దేవుడు తనను నిర్ణయించాడని ఆనందంతో పాస్టరుగారికి తల్లికి ఉత్తరము వ్రాసాడు. తల్లినుండి జవాబు రాలేదు. పాస్టరుగారి ఉత్తరమునకు జవాబు వ్రాస్తూ "బాబూ, అమ్మ గత సంవత్సరములో ప్రభువును చేరింది. మీ సంస్థకు కబురు చేసాము. నీవు పరీక్షల మధ్యలోనున్నావు. నీవు దూరప్రాంతం ప్రయాణంచేసి వచ్చేసరికి 3 రోజులు పడ్తుంది. మేమే ఆమె సమాధి పూర్తిచేసాము. ఆమె మరణించకముందు నీ ప్రగతి గూర్చి విని చాల ఆనందంతో దేవుని స్తుతిస్తూ దూతలు ఆహ్వానిస్తున్నారని నీవు పాస్టరుగా తెల్లని వస్త్రాలతో హిందువుల మధ్య ఘనమైన సేవచేస్తున్నట్లు దర్శనం చూచానని చెప్పి ఆనందంగా మరణించింది. ఒక్కసారి దుఃఖభారంతో కూలబడ్డాడు. బైబిలువాక్యం గుర్తుచేసుకున్నాడు.

మత్తయి 10 : 37 "తండ్రినైనను తల్లినైనను నాకంటె ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాడు. తన సిలువ నెత్తుకొని నన్ను వెంబడింపని వాడు నాకు పాత్రుడు కాదు. నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాన్ని దక్కించుకొనును."

"ప్రభూ, నా జీవితం నీదే నీ చూపు చాలు, నీ ప్రేమ చాలు. నీవుంటే నాకు చాలును యేసయ్యా, నీ వెంట నేనుంటానేసయ్యా" అని ప్రార్థించి ధైర్యం తెచ్చుకున్నాడు. ఒరిస్సాలో మారుమూల ప్రాంతాలు కాంథహార్ వంటి ప్రదేశంలో క్రీస్తును వ్యతిరేకించేవారు ఎక్కువ విదేశంనుండి త్యాగమైన సేవలో నున్న స్పెయిన్ దొరగారు వారి పసిబిడ్డలను దారుణంగా కాల్చిన ప్రాంతంలో సేవచేయుట చాల సాహసమేగానీ క్రీస్తు అందరికీ ప్రభువు. తన దర్శనమే నా పేరే తెలియని ప్రజలు ఎందరో వున్నారు. ఎవరైనా వెళతారా నా ప్రేమను చెప్పగలరా? యిదే మాట అతని హృదయంలో ఆరనిమంటగా దహిస్తూ వుండేది. ఒకసారి మారుమూల గ్రామంలో సేవార్థం బయలుదేరి వెళ్ళాడు. జోయల్ జీవితం సేవాభారంతో నిండివుండేది. ఒక వీధి మూల నిలిచి గిటారుతో పాట వాయిస్తూ పాట పాడసాగాడు.

ప్రేమ యేసుని ప్రేమ అది ఎవ్వరూ కొలువలేనిది. నిజము దీనిని నమ్ము. యిది భువి అందించలేనిది. ఎన్నడెన్నడు వీడనిదీ నా యేసుని దివ్యప్రేమ, ఎన్నడెన్నడు మారనిది నా యేసుని నిత్యప్రేమ ॥ప్రేమ॥ ఆ పాట అర్ధవంతంగా పాడుచుండగా కొందరు క్రైస్తవ మత ద్వేషులు జోయల్‌ను ఎదుర్కొని సువార్త చెప్పరాదని వ్యతిరేకించారు. మాకు మా దేవుళ్ళున్నారు. మీరు మమ్ములను మామతం మార్చుకొని మీ యేసు మతంలోకి మార్చాలని చూస్తావా? అని వెళ్ళి తలుపులు మూసుకొని నీ దేవుడిని ప్రార్థించి ఊరుకో వెళ్ళు అని కర్రలతో బాదసాగారు. ఎన్నో దుర్భాషలాడుచూ హింసకు గురిచేయగా జోయల్ శరీరం గాయాలతో రక్తం కారసాగింది.

"క్రీస్తు మనకొరకై సిలువలో మరణించాడు. హింసించిన వారిని ప్రేమించాడు. ఏమి చేస్తున్నారో వారికి తెలియదన్నాడు. క్షమించాడు. నేను కూడా అదేరీతిగా మీపై కోపం లేదు. నేను నమ్మిన క్రీస్తు ఆశ్చర్యకరుడు. ఆలోచనకర్త. సమాధానమిచ్చేవాడు. బాధతో ఆదరించేవాడు. శత్రువులను ప్రేమించేవాడు. వ్యాధులు బాగుచేసేవాడు. మరణించిన వారిని బ్రతికించిన గొప్ప దేవుడు. నా మాట నమ్మండి అని చెప్పసాగాడు. నీ పిచ్చిమాటలు కట్టిపెట్టు. నీలాటి వారిని చాలమందిని చూచాములే అని ఎదరించసాగారు. మీరు బాధించినను ఆ దెబ్బలు నా శరీరాన్ని తాకగలవు గానీ నా ఆత్మనుతాకవు. నాకు మరణమంటే భయంలేదు. నా జీవితకాలమంతా చావును ఎట్లు ఎదుర్కోవాలో నేర్చుకోవడానికే ఒక నిండుజీవితం దేవుడు బహుమతిగా యిచ్చారని నా తల్లి చెప్పింది. ఆత్మ విలువైనది. నిత్యము జీవించును గనుక నిత్యజీవం గూర్చి ఆలోచించుకోండి అన్నాడు.

నీ దేవుడు నీకిపుడు శక్తినిస్తాడేమో చూచుకో అని హేళన చేయసాగారు. అవును. నాకెంతో శక్తినిచ్చాడు. ఆ శక్తివలననే మిమ్ములను ప్రేమించగలను. క్రీస్తువలె క్షమించగలను. ఆ మనస్సు క్రీస్తే నాకందిస్తున్నారు" అన్నాడు. పోనీ నీవు బ్రతుకుటకు కావలసిన ధనమిస్తాము మా ఊరు వదలి పారిపోవయ్యా అన్నారు. నేను దేవుని వదలాలంటే మీరిచ్చే ధనం చాలదండీ" అన్నాడు. నీవు ఏమి కోరితే అది యిస్తాము. నీ దేవుడు మాకు వద్దు వెళ్ళవయ్యా" అన్నారు. నేను నమ్మిన క్రీస్తు తన అమూల్య రక్తము దానముగా యిచ్చి నన్నుకొన్నారు. దానికి ప్రతిగా ఈ భూలోకమంతా యిచ్చిననూ చాలదండి అని వినయంగా జవాబిచ్చాడు. చివరకు ఈ పిచ్చివాడిని వదలిపెట్టి పోదాము రండి అని వెళ్ళిపోయారు. అంతలో ఒక వృద్ధుడు జోయల్ చూపిన ధైర్యము సాహసము తెగింపు గమనించి ఆయన జోయల్‌ను తన యింటికి ఆహ్వానించాడు. "బాబూ, నీవెవరవు? మీ ఊరేది? ఎందుకు వచ్చావు? నీ నమ్మకమేమి?

అని అడిగాడు. జోయల్ తన తల్లి బోధించిన బోధను వివరించాడు. తన జీవిత సాక్ష్యము తెల్పాడు. క్రీస్తు బోధలు క్లుప్తంగా వివరించాడు. వాళ్ళ నాన్నగారిచ్చిన బైబిలులో ఎర్రరంగులో గుర్తించిన బైబిలు వాక్యాలు చదివి విన్పించాడు.

కీర్తనలు 115 : 1-8 అన్యదేవతలను పూజించువారి స్థితి వివరణ చెప్పి వాటిని పూజించువారు అట్టివారే, జీవములేని విగ్రహములు ఆరాధించుట కన్నా సజీవుడైన క్రీస్తును నమ్మండి అని చెప్పగా ఆసక్తితో విన్నారు. ఆ యింట్లో ఒక వృద్ధురాలు కీళ్ళవాతం వల్ల కాళ్ళనొప్పులతో కర్రతో నడుస్తూ వుంది. వాళ్ళ కుమార్తె వాణి ఒక సవాలు విసిరింది. "సరే మీరు క్రీస్తు సజీవుడని తెల్పారు. రోగాలు బాగుచేస్తాడన్నారు. మా మామ్మగారి కాళ్ళనొప్పులు తగ్గి కర్రలేకుండా నడిస్తే మాయింటివారంతా మీ క్రీస్తునే నమ్ముతామండీ" అని తెల్పింది. దేవుని సన్నిధి ఆ ప్రాంతమంతా ఆవరించింది. వృద్ధురాలు అద్భుతంగా గొప్పవెలుగును చూచింది. ప్రకాశవంతమైన తెల్లని వస్త్రాలతోనున్న వ్యక్తి జోయల్ చేతిని తాకుట చూచింది. ఆ క్షణం ఆమె కాలినొప్పులన్నీ పోయాయి. వెంటనే కర్ర విసిరేసింది. అయ్యా, నిజంగా నీవు నమ్మిన దేవుడే నిజమైనవాడు. నాకు నొప్పితగ్గింది. నేను నడుస్తాను చూడండి అని కర్రలేకుండా నడిచింది. యేసయ్యా నీకు స్తోత్రము, స్తుతి, కృతజ్ఞతలయ్యా అని జోయల్ స్తుతించాడు. కుటుంబమంతా ఆ క్షణం మోకరించి క్రీస్తును రక్షకునిగా స్వీకరించారు. ఆ యింటికి రక్షణ లభించింది. ఆ సాక్ష్యము ద్వారా మరికొందరు క్రీస్తే నిజరక్షకుడని నమ్మగా జోయల్ ఆనందంగా సేవలో కొనసాగించసాగాడు. వాణి విశ్వాసము వృద్ధిచెందగా ప్రభువు ప్రేరేపించగా జోయల్‌ను వివాహమాడి సేవలో సహకరించుటకై సిద్ధపడింది. ఆత్మల సంపాదనలో ఆనందం సంతృప్తి గొప్పదని అనేకులు సేవకు సహకరించారు. క్రైస్తవ జీవితంలో ఆత్మయొక్క విలువ ఎంతో గొప్పదని ప్రతి విశ్వాసి గ్రహించి ప్రభుని సేవించాలి.

# 40. బాబీ, బాతు కథ

**<u>యోషయ 43:25</u>** " నేను నీ పాపమును ఇకను జ్ఞాపకము చేసికొనను.



క్రీస్తును నమ్మిన వారికే శిక్షా విధి లేదనియు, అతిక్రమములు దాచిపెట్టువాడు వర్ధిల్లుడు గానీ వాటిని ఒప్పుకొని విడిచి పెట్టువాడు కనికరము పొందును అనే సత్యము తెలుపు వాస్తవ అనుభవగాధ అనేకులకు స్ఫూర్తినివ్వ గలదు.

బాబీ అనే బాలుడు వేసవి సెలవుల్లో అమ్మమ్మ శాంతమ్మ గారిల్లు చేరాడు. అతనితో వాళ్ల అక్క ప్రతి కూడా వుంది. అమ్మమ్మకు తోట వుండేది. సెలవులలో పిట్టలను కొట్టుటకు, మామిడికాయలు, జామాకాయలు పొందుటకు కేటిల్‌బార్ అనే చిన్న వస్తువు అమ్మమ్మ యింట్లో వున్నది. ఆడుకొనుటకు యిచ్చింది. అది వడిసెల వలె పనిచేస్తుంది. అది సరిగ్గా వాడుటకు చేతకాలేదు. చాలా దిగులుగా వుండేది. ఒకసారి దగ్గరగానున్న చిన్న కొలనులో అమ్మమ్మ బాతు ఈత కొట్టేది. సరదాకా తన ఆట వస్తువు ప్రయోగించగా అనుకోని రీతిగా మామ్మగారి బాతుతలకు తగిలి వెంటనే చనిపోయింది. ఒక్కసారిగా అవాక్కయ్యాడు. చాలా దు:ఖం కల్గింది. మామ్మ కిష్టంగా వుండే ప్రియమైన బాతు చావును బట్టి ఆమెను బాధ పరిచాననే నేరభావంతో కృంగి పోయాడు. భయంతోనే చిన్న గొయ్యి తీసి పాతిపెట్టి చెత్త కప్పిపెట్టాడు. దూరంగా అక్క ప్రీతి బాబీ చేసిన పనంతా గమనించింది. వెంటనే ఏమి మాట్లాడలేదు.

ఆ రోజు భోజనము చేసిన తరువాత అంట్లు తోమాలని ప్రీతిని పిలిచింది. " మామ్మా పాత్రలను తోముటకు బాబీ సహాయం చేస్తాడులే అని తెల్పింది. వెంటనే బాబీ చెవిలో మెల్లగా నీవు బాతును ఏం చేసావో నేను చూచానులె, జాగ్రత్త మామ్మతో చెప్పకుండా వుండాలంటే నా పనులు చేయాలి సుమా! అని బెదిరించింది. ఎంతో భయంతో పనంతా చేసేవాడు. ఆ తర్వాత రోజు పిల్లలంతా బంతి ఆట ఆడుకొనుటకు సిద్ధమయ్యారు. " పాపా ప్రీతీ, మొక్కలను నీళ్ళు పొయ్యాలి సహాయము చేయమ్మా అని అడిగింది ".

మామ్మా, బాబీ చేస్తానన్నాడు అని చెప్పి, బాబీ చెవిలో మరలా " ఇదిగో బాబీ, మామ్మకు బాబు గురించి చెప్పనులె అని బెదిరించి ఆ పని కూడా చేయించింది. ఈ రీతిగా చాలా పనులన్ని ప్రీతి తమ్ముడితో చేయించుట వల్ల బాగా విసిగిపోయిన బాబీ బాగా ఆలోచించాడు. ఒకరోజు సరాసరి మామ్మను చేరి పొరపాటుగా బాతును

చంపానని ఒప్పుకొని దయతో క్షమించమని ప్రాధేయపడ్డాడు. మామ్మ వెంటనే బాబీని కౌగిలిలో చేర్చుకొని “ ప్రియమైన బాబీ,నేను కూడా నీవు చేసిన పనిని చూచాను. నిన్ను నొప్పించ కుండా నిన్ను ప్రేమించి మౌనంగా గమనించి చూస్తూనే వున్నాను. నీ అక్క ప్రీతి నీతో చాలా పనులు చేయించుట కూడా చూచాను. యిక ఎంత కాలమిలా కొనసాగుతుందోనని గమనించి చూస్తూనే ప్రార్థిస్తూ నీలో పశ్చాత్తాపం రావాలని నీ తప్పు దేవుని వద్ద నా వద్ద ఒప్పుకోవాలని ప్రార్థించాను. గత మెట్లున్నా, నీవేమి చేసిననూ సైతాను ఎన్నోసార్లు అబద్దాలాడుట మోసం చేయుట, సందేహం కల్గించుట, చెడు అలవాట్లు కోపపడుట, ఇతరులను అసహ్యంచు కొనుట, పగతో నుండుట యిలా మానవులను శోధన లోనకి తెచ్చి పాపము చేయించే సమయాల్లో, నేను నిన్న కిటికీగుండా చూచినట్లే ప్రభువుపై నుండి ప్రతి పని గమనిస్తారు. నీ జీవితాన్ని కూడా చూచారు. నిన్ను ప్రేమించి నిన్ను క్షమించుటకు సిద్ధంగా నున్నారు.

ఎంతకాలంగా సైతానుకు నీవు దాసుడవై నీ పాపం ఒప్పుకొనక ఉండగలవో పరీక్షిస్తూనే వున్నారని తెలిసికో దేవునిలో వున్న ఉన్నతమైన మంచి లక్షణ మేమనగా మన పాపాలు క్షమించుటయే గాక యిక ఎన్నటికినీ గుర్తునకు తెచ్చుకొనరు. కృప ద్వారానే మనము రక్షించబడు చున్నామని నమ్ము దేవునికి సదా కృతజ్ఞత స్తుతి చెల్లించాలి. మామ్మ ప్రేమగల మాటలకు బాబీ ఎంతో ఆనందించి మామ్మకు ముద్దుపెట్టి థాంక్యూ మామ్మ యిక నాకు దిగులు పోయింది. మనస్సు ఆనందంగా ఉంది. క్రీస్తు ప్రేమను కూడా నాకు తెలియజేసావు. నేను బాగా ప్రార్థించుకొని పొరపాట్లు చేయకుండా జాగ్రత్త పడతాను అన్నాడు. యిది ప్రతి వ్యక్తి గుర్తించే సత్యము.


మామ్మ బాబీకి ప్రీతికి సెలవులలో బోలెడు మంచి విషయాలు బోధించగా చాలా ఆనందంగా వేసవి సెలవులు గడిపి దైవ ప్రీతి పాపభీతి సంఘనీతి గూర్చి తెలిసికున్నారు. మామ్మ చెప్పిన సూది కత్తెర కథ అందరి స్నేహితులతో చెప్పారు. ఒక దర్జీ దగ్గర వున్న సూది కత్తెరలో ముందు షర్టు బట్టను కత్తెరలో చాలా ముక్కలుగా కత్తెరించారు. కాళ్ళ దగ్గర కత్తెర నుంచి చిన్న సూది దారం తీసికొని ముక్కలన్నీ చేర్చి కుట్టుట కారంభించాడు. పని పూర్తికాగానే సూదిని మాత్రమే భద్రంగా ఒక చిన్న పెట్టెలో పెట్టి షెల్ఫులో భద్రంగా దాచాడు. యీ పనిని దర్జీ కుమారుడు గమనించి ప్రశ్నించాడు. “నాన్నా, కత్తెరను నిర్లక్ష్యంగా కాళ్ళ దగ్గరుంచి సూది చిన్న వస్తువైనా పెట్టెలో భద్రంగా దాచావెందుకు ? దాని ఖరీదు అల్పమైనదే కదా !

“బాబూ, కత్తెర తన పనిని ముగించుకొన్నది కాని దాని పని బట్టను ముక్కలు చేస్తుంది గాని దానికి భిన్నంగా సూది రెండు ముక్కలను ఐక్యంగా కలుపుతుంది. ఆ

బట్టకు విలువను అందాన్ని యిస్తుంది. సూది చాలా విలువైనది. అపురూపమైన వస్తువు. ఏ వస్తువయినా దానిని ఉపయోగించుటను బట్టి దాని విలువ ఆధారపడి యుంటుంది. పై ఆకృతిని బట్టి కాదని గ్రహించాలి. అప్పటి నుండి ప్రతి వస్తువు వుపయోగాన్ని విలువను గ్రహించుట నేర్చుకున్నాడు.

మామ్మ చెప్పిన సత్యమేమనగా మనము చిన్న వారిమైనా, పెద్ద వారమైన పేదలమైన గొప్పవారిమైనా, అంగవిహీనులమైనా అయోగ్యులమైనా, ప్రేమించే హృదయంతో దేవుని సేవిస్తూ యితరుల పట్ల మనముపయోగ పడే రీతిని బట్టి దేవుని యొద్ద మన విలువ బహుమానము దాచబడి వుంటుంది. అందుకే అందరమూ దేవుని సంతోషపెట్టే వ్యక్తిగా జీవిస్తూ ఆయన దీవెనలను పొందుటకు అర్హులముగా నుందామా ?

# 41. నిదానమే ప్రధానము



**సామెతలు 3:5,6:** నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక, నీ పూర్ణ హృదయముతో యెహోవా యందు నమ్మకముంచుము. నీ ప్రవర్తన అంతటి యందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము ".

ఎంతటి విశ్వాసులైనను జీవిత గమనంలో జీవనోపాధి కొరకై శ్రమించక తప్పదు అన్యులతో ఉద్యోగములో ఎన్నో అవాంఛనీయ సంఘటనలను ఎదుర్కొనవలసి వస్తుంది. చాలా ఇబ్బందులు, చిరాకులు, కోపాలు తెచ్చుకోవలసిన సంఘటనలు ఓర్పుతో తగ్గించుకొని వినయ విధేయతతో జీవించవలసి వస్తుంది.

ఒక వర్తకుడు కొబ్బరికాయల వ్యాపారము చేసేవాడు. ఒక గ్రామంలో గుఱ్ఱము బండిపై బరువంతా మోపి యింటి నుండి మరొక ప్రాంతానికి ప్రయాణమయ్యాడు. దారిలో ఒక యవ్వనస్తుడు ఎదురయ్యాడు. బాబూ ఫలానా మార్కెట్ చేరాలంటే ఎంత సమయము పడుతుందో చెప్పగలవా ? కనీసము రహదారికి మార్గంతో పాటు చేరే సమయం అంచనా కావాలి అన్నాడు. ఆ చిన్నవాడు " అయ్యా, మీరు చాలా నెమ్మదిగా ప్రయాణము చేయగల్గితే 15 నిమిషాలు పడ్తుంది. అతి త్వరగా ప్రయాణమయితే అరగంట కావాలి.

అహా! వింతగా జవాబిచ్చాడేమి, ఆలస్యంగా ప్రయాణానికి తక్కువ సమయము

పడుతుందని చెప్పాడేమి ? బుద్ధి లేనివాడా ? సరే చాలా వేగంగానే ప్రయాణిస్తూ 50 మీటర్లు దాటే సరికి అతని బండి చక్రాలు రాయికి తగిలాయి. అంతలో బండిలో నున్న కొబ్బరి కాయలు చెదిరి చెల్లాచెదరుగా రోడ్డంతా విరజిమ్ము కున్నాయి. అతను ఓర్పుగా మరొక అరగంట సమయము వెచ్చింది ఒక్కొక్క కొబ్బరికాయను తిరిగి సంచిలో భద్ర పరిచి బండి ఎక్కించుటకు శ్రమపడ్డాడు. సమయము పట్టింది. ఇక చాలా నెమ్మదిగా ప్రయాణము చేయగల్గాడు.

ఆ క్షణములో దారిలో కుర్రవాడు బుద్ధిహీనుడే మాత్రము కాదు గాని నిదానంగా జాగ్రత్తగా వెళ్లినచో బండి దేనికి తగలకుండా గమ్యం చేరవచ్చుననియు ఆతృతతో త్వరపడితే ప్రమాదాలు వల్ల కాలయాపన జరుగునని చాలా తెలివిగా సలహా యిచ్చాడని మెచ్చుకున్నాడు. మంచి సలహాలను లక్ష్యపెట్టక పోతే మనము కూడా శ్రమ ఎదుర్కొంటాము. యీ బాధలన్నీ తప్పించు కోవాలంటే విలువైన బైబిలు వాగ్దానాలను అనుసరించి జీవించుటకు నేర్చుకోవాలి. స్వంత జ్ఞానాన్ని ప్రయోగించరాదు.

**సామెతలు 30:27:** “ మిడతలకు రాజులేడు అయినను అవన్నియు పంక్తులు తీరి సాగిపోవును ” తేనె టీగలకు రాణి ఈగ ఉంటుంది. గొర్రెలకు కాపరి ఉంటాడు. ఏనుగులకు మావాటి వాడుంటాడు. అడవి జంతువులకు సింహముంటుంది. మిగతలకు రాజు లేకపోయినా ఐక్యత కల్గి ఒకరితో నొకరు మంచి సంకేతాలనందిస్తూ మార్గం తెలుపుతు గుంపులుగా సాగిపోతాయి. నోరులేని మూగ జీవులలో గల విజ్ఞానం నందించిన సృష్టికర్త ఆయన యందు భయభక్తులు కల్గి యుంటేనే జ్ఞానము లభిస్తుందని తెల్పారు. జ్ఞానము కోదువైనప్పుడు ప్రార్థించి పొందాలి.

జ్ఞానవివేకములకు ఆధారమగు ఆత్మనిచ్చే దేవుని ఆశ్రయించి వెండి, బంగారము వెదకినట్లు వెదకాలని బైబిలు బోధిస్తుంది.

ఈ మిడతలు గుంపులుగా ప్రయాణమై పోతాయి. వాటి రెక్కలతో వెనుక నుండి రాపిడి చేయుట వలన కలిగిన శబ్ధమును బట్టి వెనుకనున్న మిడతలు క్రమము తప్పక, దారిని తెలిసి కొనగలవు. వెనుక కాళ్ళు రాసుకుంటాయట.

<u>**నిర్గ 10:3 :**</u> ఐగుప్తు తెగుళ్ళ సమయంలో దేవుని మాటకు లోబడి వచ్చాయి. గాలి ద్వారా నడిపించ బడతాయి. మనల్ని కూడా పరిశుద్ధాత్మ అనే గాలి తాకిడి ద్వారా మంచి మార్గంలో పయనించుట కాశించాలి. ప్రభుని ఆత్మ చెప్పు సందేశాలు చెవి గలవాడు వినును గాక అని తెల్పారు. పరలోక పయనానికి జీవిత యాత్రలో ఎన్నో

అత్యవసర నిర్ణయాలు తీసికొనవలసి యుంటుంది. మన స్వంత జ్ఞానము చాలదు.

**<u>2 సమూయేలు 5:24</u>** దావీదు అపత్కాలములో దేవుని చిత్తము తెలుసు కొనుటకు కంబళి చెట్లకొనల చలనముపై ఆధారపడ్డాడు. మన జీవితంలో ప్రతి పనిలో ఆయన అధికారానికి ఒప్పుకొని నడుచుకోవాలి.

**<u>కీర్తనలు 133:</u>** సహోదరులు ఐక్యతతో నివసించినచో చాలా మేలు మనోహరమని దావీదు తెల్పాడు. మిడతల వలె ఐక్యతతో బారులు తీరి పైపైకి పయనించినట్లే క్రమ జీవితంతో ఐక్యత కృతజ్ఞతతో నిత్యత్వంనకు ప్రయాణమై మిడతల కాలిసవ్వడి వంటి సహ విశ్వాసుల సలహాలు పాటిస్తూ ప్రోత్సాహాన్ని మార్గాన్ని వెదకుచు నేను మార్గం అని చెప్పిన క్రీస్తు తెల్పు మార్గములో ప్రయాణిస్తే అవరోధాలన్నీ ఎదుర్కొని అసాధ్యాలన్నీ సుసాధ్యాలను చేసికొని విజేతలుగా నిత్యత్వం చేరగలము. ఆ యేసుమార్గములో జీవించాలని ప్రార్థిద్దాం.

# 42. నిజమైన సేవకుడవా ?



**<u>మత్తయి 11:29</u>** " నేను సాత్వికుడను, దీన మనస్సు గలవాడను. నా యొద్ద నేర్చుకొనుడి నిజమైన క్రైస్తవులు. దైవ సేవకులు. క్రీస్తు అనుచరులా కాదా అని పరీక్షించుటకు ఎదుటి వారు చదివే పత్రికలుగా నుంటారని తెలిసికొని స్వంత రక్షణను భయముతో వణుకుతో కొనసాగించాలి. మనము క్రీస్తు రాయబారులము ఉప్పు వెలుగై యున్నాము. క్రీస్తు శిష్యులము, అన్యజనుల మధ్య వక్రజనాల మధ్య జ్యోతులుగా జీవించవలసి యున్నాము. క్రీస్తు సిలువ క్రాస్‌లో ప్రత్యేక అర్థముంది.

ఒక పాస్టరు గారు దూర ప్రాంతంలో ప్రసంగించుటకు అమెరికాలో టెక్సాస్‌లో హౌస్టన్ పట్టణంలో ప్రత్యేక ప్రాంతం చేరవలసివుండగా బస్సులో ప్రయాణం చేయవలసి వున్నది. బస్సులో ఎక్కి కండక్టరు గారికి టిక్కెట్టు కావాలని అడిగాడు. అతను సొమ్ము చెల్లించగా ఆ దూరమునకగు సొమ్ము తీసికొని టిక్కెట్టు అందించాడు. అనుకోని రీతిగా చిల్లర డబ్బులతో పావు డాలరు క్వార్టరు 235 పెన్నీలు అధికముగా కండక్టరు యిచ్చాడని గ్రహించాడు. అదనంగా యిచ్చిన చిల్లర డబ్బులను ఏం చెయ్యాలో ఆలోచించ సాగాడు. సరే తిరిగి యిస్తేనే మంచిది. నా దగ్గర దాచుకొనుట తప్పు అని భావించాడు. ఆ తర్వాత సైతాను వేరే ఆలోచనల ద్వారా శోధన వచ్చింది. అది,

చాలా కొద్ది చిల్లర డబ్బులు కదా, ఎవరు చింతించి బాధ పడతారు ? బస్సు వారికి చాలా డబ్బులుంటాయి. నేను తిరిగి యిచ్చే చిల్లర వారికే మాత్రము ? యిది దేవుడిచ్చిన బహుమతిగా గ్రహించి మౌనంగా వుంటే మంచిదని తోస్తుంది అంటూ మరొకసారి ఆలోచించాడు. యీ రీతిగా రెండు విధాలుగా ఆలోచనలతో నుండగానే బస్సు గమ్యము చేరింది. తలుపు చేరి ఒక్కక్షణం ఆలోచించి వెంటనే ఆ చిల్లర కండక్టరు చేతికి అప్పగించాడు. " అయ్యా మీరు నాకు అదనంగా యిచ్చిన చిల్లర డబ్బులు తీసికోండి " అని చెప్పి యిచ్చాడు.ఆ కండక్టరు వెంటనే పాస్టరు గారిని చూస్తూ " అయ్యా, మీరేనా క్రొత్తగా యీ ప్రాంతంలో ప్రసంగీకులు ? అని ప్రశ్నించాడు. ఔనండి అన్నాడు దేవుని ఆరాధించడానికి ఏ స్థలానికి వెళ్లాలో నాకు తెలియలేదు. నిజాయితీగా బోధించే ప్రసంగీకుల మాటల్ని వినాలని నాకు ఆశగా వుంది. నేనే మీకు ఎక్కువ చిల్లర నిచ్చి తిరిగి యిస్తారా లేదోనని గమనించాను. మీరు క్రొత్తగా వచ్చిన పాస్టరుగా అనుమానించాను. నేను తప్పక ఆదివారము మీ ప్రసంగము వినుటకు వస్తానండి అని సంతోషంతో చెప్పాడు. పాస్టరు గారు బస్సు దిగిన తరువాత దగ్గరగా నున్న చెట్టు క్రింద నిలిచి మౌనంగా దేవుని స్తుతించాడు. నన్ను పరీక్షిస్తున్న వ్యక్తికి నీ నిజాయితీని నిరూపించే అవకాశమిచ్చి శోధనను జయించే ధన్యత నిచ్చావు. నీకు వందనాలండి అని కృతజ్ఞత తెల్పాడు. మన జీవితాలు బైబిలు చదివి జ్ఞానం పొందే రీతిగా యితరులు అనుభవాలను చదివే వారుగానున్నారు. క్రైస్తవుడు అని పిలిపించుకొనే అనుభవంతో క్రీస్తును ధరించుకున్న వారుగా నున్నామని మరువరాదు.

ఒక భక్తుడు క్రైస్తవుడంటే ఎలా వుండాలో తెల్పాడు.

క్రీష్టియన్ అనే మాటకు అర్ధము మన వ్యక్తిత్వము ఎలా వస్తుంది ?

మనం రోజూ ఆలోచించే తలంపుతో మనస్సులోనివి మాట్లాడగలము. పదాలువాడగలము. మన మాటలు చివరకు చేతలుగా మారగలవు. చేస్తూవున్న పనులను బట్టి అలవాట్లుగా మారతాయి. అలవాట్లను బట్టి ఫలానా వ్యక్తి మంచివాడు లేదా దుర్మార్గుడు ప్రజలు నిర్ణయించగలరు. అందువల్ల క్రైస్తవుడు జాగ్రత్తగా ప్రవర్తించాలి.

2. క్రీష్టియన్ హెచ్ అనే మాటలో హార్డువర్కు హానెస్టి దాగి వున్నాయి. శ్రమించాలి, నిజాయితీగా వుండాలి.

ఆర్ అనే మాటలో రైటయస్‌నెస్ మరియు రెడీనెస్ నీతిగా జీవించాలి, ప్రతి సత్కార్యమునకు సర్వ సిద్ధంగా వుండాలి.

ఐ అనే మాటలో ఐడియల్ లైఫ్ ఇండస్ట్రీయస్, ఆదర్శ జీవితమునకు తగిన అకుంఠిత దీక్షగల మనస్సు కావాలి.

ఎస్ అనే మాటలో సింప్లిసిటీ అండ్ సర్వీసు మైండ్ క్రైస్తవులు చాలా సామాన్య జీవితం జీవిస్తూ ఆడంబరాలకు దూరంగా జీవించాలి. సేవా దృక్పథము కలిగి వుండాలి.

టి అనే మాటలో ట్యాంగ్‌ఫుల్‌నెస్ టైమ్ సెన్స్ వుంది.

కృతజ్ఞత గల మనస్సులో దేవుడు చేసిన మేళ్ళకు, యితరులు మన పట్ల చూపే ప్రేమ సహాయాలకు ప్రతి స్పందనగా కృతజ్ఞత చూపాలి, సమయపాలన ముఖ్యము. దినములు చెడ్డవి గనుక సమయము సరిగా ఉపయోగకరంగా వినియోగించుటకు సిద్ధ మనస్సు కలిగి యుండాలి.

ఐ యాం అనే మూడు అక్షరాలలో ఐ యాం నథింగ్ అనే అర్ధముంది. ప్రభువా, నీవు నన్నింతగా దీవించుటకు నేనేపాటి వాడననే తగ్గింపు మనస్సు దావీదు చెప్పినట్లు చెప్పగలను.

**2 సమూ 8:17 :** నీరీక్షణలో క్రైస్తవుడు క్రీస్తు సదాకాలము మనలో వుంటారని నీరక్షించాలి.

**దెస్స 4:17 :** సదాకాలము ప్రభువులో నుందుము.

**కీర్తన 23:6 :** చిరకాలము యెహోవా మందిరములో నివాసము చేసెదననే నిరీక్షణతో ప్రతి క్రైస్తవుడు జీవించాలి. అట్టి ధన్యత అందరము పొందెదము గాక ఆమెన్.

# 43. కళాఖండము విలువ ఎంత ?



క్రీస్తు యీ లోకంలో జీవించుటలో పరమార్ధము ఏమనగా మానవులను పాపము నుండి రక్షించి పవిత్ర జీవితము ద్వారా పరలోకం చేరి ఆయన మహిమలో పాలివారగుటకే.

యిహలోక తండ్రి తన బిడ్డను ప్రేమించిన రీతికంటె పరలోకపు తండ్రి మన సృష్టికర్త గనుక ప్రత్యేక ప్రణాళికలో మనలను సృష్టించి స్పష్టమైన తలాంతులను బహుమతిగానిచ్చి ప్రతి వ్యక్తి తన సృష్టిలో ప్రత్యేకమని తెల్పునట్లు ప్రతి ఒక్కరి చేతుల వ్రేళ్ళలో వ్రేలిముద్రలు విభిన్నముగానుండుట ఆశ్చర్యం కల్గిస్తుంది. ఒక ధనవంతుడైన తండ్రికి ఒక కుమారుడుండే వాడు. యిద్దరికీ ప్రత్యేకంగా నున్న యిష్టత ఏదనగా అందమైన చిత్రపటాలు, కళాఖండాలను సేకరించి దాచేవారు వారి వద్ద అన్ని దేశాలకు చెందిన ప్రత్యేక చిత్రాలుండేవి. ఖాళీ సమయాల్లో యిద్దరూ కూర్చొని చాలా ఆహ్లాదకరంగా వాటి గూర్చి ముచ్చటించు కొనేవారు.

అకస్మాత్తుగా వియత్నము యుద్ద సమయంలో కుమారుడు యుద్ధ భూమికి వెళ్ళుట వలన వీర మరణాన్ని పొందాడు. అతని మంచి మనస్సు వల్ల ఆశ్చర్యంగా ఒక వ్యక్తిని కాపాడి మరణానికి ముందు ఎంతో ఆనందాన్ని సంతృప్తిని పొందాడు. అతను కూడా ఒక సైనికుడే. తండ్రి కుమారుని మరణాన్ని బట్టి చాలా చాలా దు:ఖంలో విచార సముద్రంలో మునిగి పోయాడు. ఆ తరువాత క్రిస్మస్ కాలము వచ్చింది. ఒక రోజు ఒంటరిగా దు:ఖంలో నున్న తండ్రికి తలుపు తట్టిన శబ్దం విన్పించింది. ఒక పెట్టె పెట్టెలో నున్న ఒక సైనికుడు తండ్రి ముందుగా నిలిచి యుండుట గమనించాడు.

" అయ్యా, మీకు నా క్రిస్మస్ కాలపు శుభాకాంక్షలు.

మీరు మీ అబ్బాయిని కోల్పోయిన మొదటి క్రిస్మస్ కాలంలో దు:ఖంలో నుంటారని నాకు తెలుసు. మీ అబ్బాయి వలె నేను కూడా ఒక సైనికుడనే. అతను దేశము కొరకు తన విలువైన ప్రాణాన్ని అర్పించాడు. అంతేకాదు నా కొరకు తన ప్రాణాన్ని యిచ్చాడని కృతజ్ఞతతో మిమ్ములను ఆదరించాలని వచ్చాను. యుద్ద సమయంలో గాయపడిన నన్ను రక్షించాలని క్షేమ స్థలమునకు చేర్చే సమయంలో ఒక ట్రక్ వేగంగా ఢీ కొనుట వలన ప్రమాద వశాత్తు గుండెకు తగిలిన గాయము వల్ల ఆక్షణంలోనే మరణించాడు.

మీ కుమారుడు తరచుగా మీ ప్రేమను గుర్చియు, అతనితో కలిసి చిత్రాలను చూస్తూ ఆనందించిన మధుర జ్ఞాపకాలను జ్ఞప్తికి తెచ్చుకొని మా స్నేహితులందరికీ తెల్పి తృప్తి పడేవారు. నేనిచ్చే యీ చిన్న పేకెట్టు స్వల్పమైనది కావచ్చు గానీ మీకుమారుడు అది మీకిచ్చినందుకెంతో ఆనందిస్తాడు. నా ధృఢ నమ్మిక తీసి చూచుకొండి " అన్నాడు ఆశతో ఆ వృద్ధుడు ఆ సైనికుడిచ్చిన పేకెట్టు తీసి చూచి అవాక్కయ్యాడు.

అహా ! నా ప్రియమైన కుమారుని చిత్రపటాన్ని చాలా స్పష్టంగా అందునా పెయింట్స్ చేయబడినందున కంటినిండా నీళ్ళు నిండాయి అవిరామంగా కన్నీరు కారుచుండగా తన కుమారుని చిత్రాన్ని అత్యంత సుందరంగా సృజనాత్మక తలంపుతో చిత్రించిన ప్రతిభను ప్రశంసించకుండా వుండలేక పోయాడు.

"బాబూ నా బెంగతీర్చావు. నా బాబు స్వయంగా నా ముందు నిలిచినట్లే చిత్రించిన యీ చిత్రానికి నేను నీకెంత చెల్లించగలను ? అని అడిగాడు. " అరె, నేను ప్రేమతో చిత్రించిన చిత్రానికి వెలకడ్తారా ? యిదే నా అల్పమైన బహుమతిగా మీకిస్తున్నాను. నా ప్రాణాన్ని రక్షించిన మీ కుమారునికి కృతజ్ఞతగా నేనిచ్చింది చాలా తక్కువ. అయ్యా, మీరే చెప్పండి. మీకిష్టమైన స్థలములో ఈ ఫోటో అమర్చి పెట్టగలను " అన్నాడు. అందరూ ఆ యింటిని దర్శించిన సమయంలో వారి చూపంతా ఆకర్షణీయంగా వున్న చనిపోయిన సైనికుడైన కుమారుని చిత్రాన్ని చూచి, యింత గొప్పగా చిత్రించిన కళాఖండాన్ని నేనెన్నడూ చూడలేదని ప్రతివ్యక్తి అభినందించేవారు.

కొంత కాలానికి వృద్ధుడు మరణించగా ఆయన కుమారుని చిత్రాన్ని వేలము వేయమని వీలునామా వ్రాయగా ఎందరో ప్రముఖులు వచ్చి ఆయన దాచిన గొప్ప చిత్రాలు కొనాలని విచ్చేసారు. వేదికపై అన్ని చిత్రాలు పెట్టారు. అన్నింటికి పైగా కుమారుని చిత్రము పైగా వుంచారు.

ప్రతి ఒక్కరూ విలువైన చిత్రాలన్నీ కోనాలని ఆశించగా కుమారుని చిత్రం వేలం వేయాలని మొదటిగా అవి విలువ ఎంత వుంటుందో వేలంలో తెల్పాలని తండ్రి వీలునామాలో వుంది. కుమారుని చిత్రాన్ని వేలంలో విలువ ముందుగా తేల్చాలి. ఎంత యివ్వగలరు ? ఎవరూ నోరు తెరువ లేదు. ఆయన కుమారుని పటము ఎవరూ కోరుకోలేదు. చివరకు ఆ సైనికుని పెంచిన తోటమాలి ఆ పటాన్ని 10 డాలర్లు యివ్వగలను. నేను పేదవాడిని గానీ ఆబాబు పటము నాకే కావాలని ప్రాధేయపడి అడిగాడు. సరే మరి అంతకు మించి ఎవరూ ఎక్కువ డబ్బుతో కొనలేరా

అని అడుగగా, అక్కడవున్న వారంతా మిగిలిన చిత్రాలన్నీ చాలా విలువైనవి గనుక మేమంతా కొంటామని అరిచారు. పటము మాత్రము చివరకు 10 డాలర్లకు తోటమాలికి యిచ్చేసారు. యిక మిగిలిన పటాలన్నీ ఒక్కొక్క పటము ధర వివరించండి త్వరగా చేయుడని తొందర పెట్టారు.

వేలము వేస్తున్న పెద్దలాయరు వెంటనే మొత్తము వేలము ముగిసింది. చిత్రాలు అమ్మే అవసరము లేదండి వీలునామాను బట్టి వేలము ముగించాక ఒక రహస్యమైన సందేశాన్ని గల కవరును తెరవాలని వృద్ధుడు తెల్పాడు. ఏమనగా ఎవరైతే తన కుమారుని చిత్రపటాన్ని కొంటారో వారికే మొత్తము ఎస్టేటు, ఆస్తులు, చిత్రాలు అన్నీ అందజేయాలని వ్రాసినందున యీ తోటమాలికే యీ ఆస్తి మొత్తము చెందుతుందని తెల్పారు. అందరూ ఆశ్చర్యంగా నోరు తెరిచి ఆ స్థలం విడిచి వెళ్లారు.

వృద్ధుడు తన కుమారుని ప్రేమించిన వ్యక్తికే సమస్త ఆస్తి చెందుట కేవలము క్రీస్తును దేవుడీ లోకానికందించి ఆయనను అంగీకరించిన వారికి నిత్యజీవము ఉచితంగా యిచ్చుటకే సమస్తము సిద్ధపర్చిన తండ్రి ప్రేమ ప్రతి వ్యక్తి గుర్తించి క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించాలని కోరుచున్నారు. ఈ బహుమతి స్వీకరించుటకు సంసిద్ధమేనా ?

# 44. కారు చీకట్లో చిరుదీపం



మత్తయి 5: క్రీస్తులోకానికి ఉప్పు వెలుగై యున్నానని తెల్పారు. వెలుగులో నున్న వాడు చీకటిలో నడువలేడు. మంచి కార్యాలు చూచి పరలోక ముందున దేవుని మహిమ పర్చే రీతిగా మన వెలుగు అనే సత్కార్యాలు ప్రకాశ వంతంగా యితరులకు వెలుగిచ్చి చీకటిని పారద్రోలాలని క్రీస్తు తెల్పారు. క్రీస్తు అనుచరులు బోధలలో యిదే సత్యము దాగి వుంది.

ఒక సందర్భములో ఒక పనివాడైన యేసేబు చిన్న క్రొవ్వొత్తి దీపాన్ని పట్టుకొని జాగ్రత్తగా ఎత్తైన లైట్ హౌస్ ప్రాంతానికి ఎక్కి వెళ్ళుచుండగా ఆ దీపం అతనిని అడిగిందట.

అయ్యా, ఎక్కడికీ పయనము ? నేను ఈలైట్ హౌస్ శిఖరాన్ని చేరాలి. ఈ వెలుగును అందుకొని సముద్రంలో ప్రయాణించే ఓడలు దారి తప్పి పోకుండా గమ్యము చేరాలనే యీ పనిలో నున్నాను అన్నాడట.

నేనింత చిన్న వెలుగు నిస్తున్నాను కదా ! అంత పెద్ద ఓడలన్నింటికి ఎట్లు వెలుగు నిచ్చి సహాయ పడగలను ? వారంతా నా వెలుగు చాలా తక్కువైనందున అందుకొనలేరని తెల్పింది.

నీ వెలుగు చిన్నదిగా నుంటే పర్వాలేదు. నీ పని ఆరిపోకుండా వెలుగునివ్వాలి. నీ పని నీవు చేసికొని పోవాలి. నీకాంతినివ్వడంలో నీవు నిర్లక్ష్యము వహించరాదు. యీ విధంగా సంభాషిస్తూ శిఖరాన్ని చేరారు. ఆ ప్రాంతంలో చాలా పెద్ద దీపము అమర్చి వుంది. ఈ చిన్న క్రొవ్వత్తి దీపకాంతితో ఆ పెద్ద లైటును వెలిగించిన యేసేబును చూచాక, క్రొవ్వత్తి తన పనిని తాను గుర్తించింది. దూరంగా నున్న ఓడలు ఆలైట్ హౌస్ కాంతిని చూడగల్గు చున్నాయి.

మన జీవితాలు అతి స్వల్పమనియు మన తలాంతులు చాలా తక్కువనియు ఎవరికీ పనికి రాని వారమని చాలా మంది శూన్యతా భావాలతో నిరాశకు చేరుకుంటారు.

మన పరమిత జీవితాలను గుర్తించి అర్ధవంతంగా చేయగలిగిన పనులు చేయవలసిన వారికి చేతనైనంతగా చేయుటకు సంసిద్ధంగా వుండాలి.

దేవుని శక్తివంతమైన చేతితో మనము చిన్న క్రొవ్వొత్తి కాంతిగా నుండగలము. మన సమర్ధతలు అతి చిన్నవిగానే మిగిలి పోతాయి. మనము అవి దేవుని చేతిలోనే వుంచాలి. ఆ చిన్న వెలుగులో పెద్ద దీపాన్ని వెలిగించినప్పుడు ఆ కాంతి ప్రభావితము కాగలదు. పెద్ద దీపానికి కాంతి నివ్వడానికి ఉపయోగపడిన కొవ్వొత్తి దీపం చిన్నదయినను శక్తివంతమైన పని చేయగల్గు చున్నదని అది దేవుని చేతిలో సాధనమని గుర్తించాలి. అనేకుల అవసరాల్లో ఆపదలలో సహాయ పడగల్గు చున్నానని తెలిసి కోవాలి. గతంలో బైబిలు వీరులు చాలా పిరికి వారిగా నుండేవారు. గిద్యోను పిరికి వాడినని ఒప్పుకున్నాడు. దేవుడు బలాఢ్యుడా అని పిలిచాడు. అతనిని క్రమంగా ధైర్యపరచి గొప్ప అద్భుత తలంపులతో యుద్ధము చేసి విజయాన్ని సాధించాడు. యెహోషువా మోషె తర్వాత అంత గొప్ప జ్ఞానాన్ని నడిపించే ధైర్యము లేనపుడు, దేవుడే అభయవాక్కులు పల్కాడు.

యెహోషువా 1 : 7 విజయము నీకిస్తాను. ధైర్యంగా ఉండు అన్నాడు. నీకున్న సామర్ధ్యాన్ని తక్కువగా అంచనా వేయకు. నీపరిమితులు గ్రహించుకో నీ బలహీనతలవైపు చూడకు. దేవుడు నీకొక ప్రత్యేక పని నిర్దేశించినపుడు అది చిన్న పని అయిననూ, సేవ అయిననూ అంగీకరించు. ఆయన చిత్తంతో నిన్ను

వుపయోగించుకోగలరని విశ్వసించు. ఆయనపై నమ్మక ముంచినపుడు ఆ దేవుడే నిన్ను అనేకులకు ఉపకారం చేసే వరంతో నింపుతారు. సాధారణంగా ఆదాము మొదలు ప్రతి జీవిలో కొన్ని బలహీనతలు దాగివుంటాయి.

1. ఏ గమ్యం ఎలా ఏ దారిలో చేరాలో తెలియదు. అశాంతితో వుంటారు. స్వార్ధంతో, ఆవేశపరులు అంతలో రాబర్ట్‌గారు తన బృందాన్ని పిలిచి సమీపంలోనున్న ఆవరణంలో చేరి అందరూ చేతులుపట్టి గుండ్రంగా నిలిచి మధ్యలో ఒక గుంటను త్రవ్వి దేవా, మేమీ గుంటను నిర్మిస్తున్నాము. అది నింపువాడవు నీవే. దయచూపు ఆమెన్." అని ప్రార్ధించాడు. చాలమంది హేళన చేసారు. కొందరు చక్కని భోజనశాల నిర్మించగల్గారు. వేలాదిమంది మూడుపూటలూ భోజనము చేస్తూ దేవుని స్తుతిస్తున్నారు. చిన్న క్రొవ్వువత్తి కాంతి అనేక ఓడలకు వెలుగిచ్చిన రీతి వ్యక్తులను ప్రభువు వాడుకుంటారు. నేస్తమా, నిన్ను నన్ను ప్రభువు వుపయోగించగలరని తెలుసుకో.

# 45. కారెట్, గ్రుడ్డు కాఫీ పాఠాలు నేర్పించగలవు.

**సామెతలు 1:5 "జ్ఞానము గల వాడు విని పాండిత్యము వృద్ధి చేసుకొనును. వివేకము గలవాడు ఆలకించి నీతి సూత్రములను సంపాదించుకొనును."**

జ్ఞానము విలువైనది. ప్రతి వస్తువును బట్టి సృష్టిలో క్రొత్త పాఠాలను నేర్చుకొనగలము. పెద్దవారు పొందిన అనుభవాలన్ని చిన్నవారికి ఆదర్శము కాగలవు. అనుభవమే గొప్ప జీవితపాఠాలను నేర్పించగలదు. ఒక కుమార్తె తల్లిని చేరి "అమ్మా, యీలోకంలో జీవించాలంటే ఎన్నో సమస్యలు, బాధలు, అవమానాలు, క్లిష్ట పరిస్థితులు గల ముళ్ళదారిలో నడువవలసివస్తుంది. చాల బాధగా ఉంది. ఎలా బ్రతకాలి? ఆ తల్లి తన బిడ్డ బాధను అర్ధము చేసుకొని ఒకరోజు తీరిగ్గా తన ఒడిలో చేర్చుకొని నెమ్మదిగా బోధిస్తూ క్రొత్త విషయాలన్నీ నేర్పించింది. ఒకరోజు వంటగదికి తీసుకొని వెళ్ళింది. మూడు చిన్నపాత్రలు తీసుకొన్నది. మూడు పాత్రలలో నీరుపోసి మూడు పొయ్యిలపై పెట్టి వేడిచేసింది. నీరు బాగా మరగనిచ్చింది. ముందుగా కారెట్లను వేసింది. రెండవపాత్రలో గ్రుడ్లుపెట్టింది. మూడవపాత్రలో కాఫీగింజలనుంచింది. ఒక్కమాట కూడా చెప్పలేదు. 20 నిముషాలలో పొయ్యి క్రింద మంటలను తీసివేసింది. కారెట్లను తీసి ఒక ప్లేటుపై నుంచింది. గ్రుడ్లుకూడా తీసిగిన్నెలో పెట్టింది. కాఫీని కూడా కప్పులో పెట్టింది. తన కుమార్తెతో 'అమ్మా, యిపుడు నీవేమి చూచి గమనించావు చెప్పగలవా? కారెట్లు, గ్రుడ్లు, కాఫీని వుడకబెట్టి తీసిపెట్టావు. అంతేగా" అని కుమార్తె

జవాబిచ్చింది. సరే, నీవీ కారెట్లను చేతితోతాకి చూడవా? అని తెల్పింది. అవి చాల సున్నితంగా మెత్తగా చేతికి తగిలాయని తెల్పింది. రెండవగిన్నెలో గ్రుడ్లు పగులగొట్టాలని అడిగిన తల్లి మాటతో గ్రుడ్లపై పెంకులన్నీ మెల్లిగా వలిచింది. మూడవదిగా కాఫీ కప్పులో కాఫీ రుచి చూడమని చెప్పింది. కాఫీ గుప్పున వాసనతోపాటు రుచిగా తోచింది. యీ అనుభవాలన్నిటికి అర్ధమేమి? మూడింటినీ వేడి చేసాము కదా! వేడిచేయడం అనగా శ్రమకల్గియుండుట. మూడు పదార్థాలకు ఒకే వేడి అందింది. అదేరీతిగా విభిన్న వస్తువులకు విభిన్న శ్రమలున్నా అందరికీ శ్రమలు తప్పవు. మూడు వస్తువులకు వేడి అనే ఒకే శ్రమ లభించింది. వేడికి పూర్వము అది చాల గట్టిగా బిరుసుగా నున్నట్లే వేడితర్వాత మెత్తబడిన రీతిగా శ్రమలు దీనులను సాత్వీకులుగా మార్చగలవు.

కీర్త 119: 72 నీ కట్టడలను నేర్చుకొనుటకు శ్రమనొందుట నాకు మేలాయెను. పచ్చిగ్రుడ్లు షెల్ గట్టిగానున్నను లోపల ద్రవముగా నున్నను, వేడి చేసిన తర్వాత గట్టిపడి తెలుపు పసుపు పదార్థాలుగా మారిపోయింది. మూడవదిగా కాఫీగింజలు చాల ప్రత్యేకమైనవి. అవి వేడిచేయగానే రంగుమారింది. రుచిగా మారిపోయింది. వేడి తగిలినపుడు మారిన పదార్ధలలో నీవేరీతిగా మారావు? అని తల్లి తన కుమార్తెను ప్రశ్నించింది. కారెట్ వలె చాల గట్టిగా స్థిరంగానుండి, బాధ శ్రమ ఎదుర్కొనగా ఆశక్తిని కోల్పోతున్నామా? గ్రుడ్డువలె ద్రవమువలె నుండగా శ్రమలవల్ల మరణము, ఆర్థిక యిబ్బందులవల్ల కఠినముగా గట్టిగా మారిపోతున్నామా? పైన షెల్ ఒకేరీతిగా తెల్లగా కన్పించినను లోపల కఠినమైన మనస్సుతో నుంటున్నామా? ఒకవేళ కాఫీగింజలు వలెనున్నామా? వేడివల్ల కాఫీరంగు రుచి గణనీయంగా మారిపోతుంది. ప్రతి పరిస్థితి మారిపోతుంది.

నీబాధలు నీ స్థాయినుండి మరొకస్థాయికి శ్రమలు నిన్ను మేలుకరంగా మార్చుచున్నావా? కాఫీవలె రుచికరంగా వేడి అనే శ్రమలలో అందరికీ ఆనందం రుచి కల్గించాలి. అట్టి అనుభవాలుగా శ్రమల్ని మార్చుకో. ప్రతి చిన్న విషయాల కొరకు ప్రార్థించుట విశ్వాసి ఆవశ్యకతగా భావించాలి. గొప్పభక్తుడైన ఓరల్ రాబర్ట్గారు తనకుమారునికి శ్రమానుభవాలు భక్తి పాఠాలెన్నో నేర్పించారు. అతి చిన్న విషయాలుగానీ పెద్దవిగాని దేవుడు సహాయము చేయుటకిష్టపడేవాడు.

Hour of Heating స్వస్థతా సమయమనే టి.వి. ప్రోగ్రాము నడిపించేవారు ఒక వ్యవసాయదారుడు అతని ఆవు తప్పిపోయిందని. దానికి ప్రార్థించమని కోరాడు. ఆ ఆవు చాల ప్రసిద్ధి కల్గినది. ఉపయోగకరమైనదిగా ఉంది. ఫెన్స్ తట్టుకొని చాల

గాయపడింది. మరణానికి సంసిద్ధమయ్యింది. దానికొరకు ప్రార్ధించమని కోరాడు. యిది గమనించి ఏమిటయ్యా, పిచ్చి విషయాలకై ప్రార్ధించమంటున్నావేమి? వెంటనే "నీకు అది చాల ప్రాముఖ్యమైనది కాకపోయిన, మనకు అవసరమై బాధ కల్గించే ఏ విషయమునకైనా ప్రార్ధించుటకు జవాబు పొందుటకు మనలను ప్రోత్సహించేవాడు దేవుడే. ఎల్లప్పుడు అన్ని సమయాలలో అన్ని విషయాలలో ప్రార్ధించుటకు సంసిద్ధంగా ఉండాలి. రిచర్డ్ ప్రార్ధించగా ఆవు పూర్తి స్వస్థత పొందింది.

1 పీటర్ 5 : 7 "ఆయన మీ గురించి చింతిస్తున్నాడు గనుక మీ చింత యావత్తూ ఆయన మీద వేయుడి". మన ఉద్రేకాలు, కోరికలు ఆశయాలు ప్రతి విషయము ప్రార్ధన ద్వారా దేవునికి తెలియపరచాలి. ఆయన ఎంతో ప్రేమతో మన పక్షంగా జాగ్రత్త వహిస్తారు. కనిపెట్టి చూస్తారు. యీరీతిగా వ్యక్తిగత అవసరాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని మరువరాదు.

దేవునిచిత్తంలో కాఫీవలె మనము శ్రమలనే వేడివల్ల రుచికరంగా ఉపయోగకరముగా మారుటకు ఎల్లప్పుడు సంసిద్ధంగా ఉందామా? ఈ అనుభవాలన్నీ నీకు నాకు ఆదర్శం కల్గుగాక ఆమెన్.

# 46. దయగల చేతులు
## *Hands of Carity*



అమెరికాలో చేతులు అమెరికాలో ఒక సంస్థ దయగల కార్యాలు చేయుటకు నిర్ణయించుకొన్నది. వారికి డబ్బు సరిపడినంత అందలేదు. ఆ సమయంలో ఒక పెద్దమనిషి ఒక పేకెట్టు నిచ్చి దీనివల్ల కొంత సొమ్ము మీ సంస్థకు అందవచ్చు. యీ పేకెట్టులో చాల విలువైన వస్తువుంది. యిది వేలము వేస్తే చాల డబ్బు వస్తుంది. ప్రయత్నించండి. అని తెల్పాడు. ఆ పార్సల్ చూచిన వేలం వేసే అధికారి అవాక్కయ్యాడు. అది మరణించిన వ్యక్తి అరచేయి ఎండిపోయి మందులద్వారా సంరక్షించబడి ప్లాస్టిక్ కవరులో భద్రం చేయబడింది. అది డోనెట్ చేసిన వ్యక్తి దాని విలువను వివరించాడు. ఒక దేశానికి 2250 సంవత్సరాల క్రితము దానం చేయుటలో అతి ప్రాముఖ్యతగల పేరున్న రాణి గారి చేయని తెల్పాడు. ఆమె భవనంలో నివసిస్తూ పేదవారికి లేదనకుండా దానాలు చేసేదట. ఆ రాజ్యమునకు చెందిన ప్రధాన యాజకుడు దానిని వ్యతిరేకించాడట. దారిలోనున్న పేదవారిని అతిగొప్పస్థితిలోనున్న రాణి ఏరీతిగా స్పర్శించగలదు? అది

చట్టవిరుద్ధము. అది మతపరంగా తప్పని ఎంచి ఆమె చేతిని నరికేసాడట. నరకబడిన చేయి ద్రావకాల ద్వారా ఎండిపోనిచ్చి భద్రపరచి చెడిపోకుండా ప్లాస్టిక్ కవరలో భద్రపరచిన ఎన్నో వేల సంవత్సరాలుగా దాచారు. 4000 సంవత్సరాల చరిత్రగల ఈ చేతిని చూచి ప్రేమ త్యాగాన్ని శ్లాఘిస్తూ అనేకులు దానధర్మాలు చేయుటకు సాహసించేవారట. ఆమె కేవలము దాతృత్వముకై గుర్తుగా తన చేతిని పోగొట్టుకున్నది. ఎఫెస్సి 5 : 30 క్రీస్తు శిరస్సుగా మనము అవయవాలుగా నున్నాము. ఆయన మన కొరకై తన శరీరమంతా నలుగగొట్టబడి విరుగగొట్టబడ్డాడు. విలువైన రక్తం చిందించాడు. పరిస్థితులు తారుమారై అనేకులు ద్వేషించి హింసిస్తే మనము ధన్యులమే. క్రీస్తు మన పక్షముగా నుండగా మనము అపజయస్తులము కానేరము. మనతో సదాకాలముండి మన క్రియలకు ప్రతిఫలమిచ్చే దేవుని ఆశ్రయించి మేలుపొందాలని నా ప్రార్ధన. మరియు సచ్చరిత ప్రభుని కృపతో నుండుగాక. ఆమెన్.

# 47. గ్యాస్ స్టేషను పనివాని భక్తి

**ఫిలిప్పీ 4 : 19**



దేవునికిచ్చుటలోల క్రీస్తుని ప్రేమించువారు శ్రద్ధ వహిస్తారు. ఎందుకనగా యిష్టతతో యిచ్చేవారిని దేవుడు ప్రేమిస్తారు. సణుగుకొనక ఉత్సాహంతో హృదయంలో నిర్ణయించిన వాటిని యివ్వాలి. మలాకిలో దేవుని సొమ్మునివ్వకపోతే దొంగలు దోచుకొనువారనియు, నా మందిరమునకు యిచ్చే కానుకలను బట్టి విస్తారముగా దీవిస్తానన్నారు. ధననిధితో నింపేదేవుని నమ్మాలి.

ఒక చిన్నవాని 5 రొట్టెలు 2 చేపలు దేవుని చేతిలో దీవించబడి 5 వేలమంది భుజించి తృప్తిపొందారు. మాసిదోనియా సంఘస్తులు దాతృత్వము గలవారని ప్రశంసించారు. ఆయన కట్టడలు నెరవేర్చువారిని దీవెనలతో అప్పిచ్చువారిగా ఉండి అన్ని పనులలో దీవించబడి వారి సంతతి కూడా దీవెనలకు పాత్రులగుదురని వ్రాయబడింది. అబ్రహాము యాకోబు దేవునికి యిష్టతతో యిచ్చి తరతరాలుగా దీవించబడ్డారు. ఒక గ్యాస్ స్టేషన్‌లో పనిచేయు చిన్నపనివాడు క్రీస్తును ప్రేమించినరీతి ఆశ్చర్యము ఆనందము కల్గించి ఆదర్శంగా నిలిచింది.

యవ్వనస్తుడైన ఒక దైవసేవకుడు దూరప్రాంతంలో ఒక ప్రసంగాన్ని చేసి

ముగించుకొని తిరిగి ఆరాధన పూర్తికాగానే యిల్లు చేరుటకు త్వరపడి ప్రయాణం చేయసాగాడు. అతని జేబులో తగిన సొమ్ములేదు. దేవునికివ్వవలసిన పదవవంతు సొమ్ము ప్రత్యేక కవరులో దాచి వుంచారు. అది కూడా దేవునికి చందాగా యిచ్చేసాడు. ప్రయాణంలో కారు పెట్రోలుకు తగినసొమ్ము లేదు. కొద్ది చిల్లర మాత్రమే మిగిలింది. మౌనంగా ప్రార్థించాడు. "ప్రభూ, నీ సొమ్ము దాచుకొనక నీకు ముందుగా యిచ్చేసాను. నా అవసరాలు గమనించలేదు. నేను గమ్యం చేరాలంటే నా వద్దనున్న సొమ్ము చాలదు. కారులో కొంచెమే పెట్రోలుంది. చిల్లర మిగిలింది. మీరే అద్భుతంగా సహాయపడి నన్ను గమ్యం చేర్చాలి దేవా, ఆమెన్ అని మౌనంగా ప్రార్థించాడు. చివరిగా గ్యాస్ స్టేషన్ చేరాడు. అంతా చీకటిగా ఉంది. గ్యాస్ దగ్గర పనిచేసే ఒక చిన్న కుఱ్ఱవాడు "అయ్యా, నేనెట్లు సహాయపడగలనండీ." అన్నాడు. బాబూ, దూరప్రయాణంలో నున్నాను. నా వద్ద తగినసొమ్ము లేదు. నా పెట్రోలుతో ఎంతదూరము పయనించగలనో నాకు తెలియుట లేదు. ఈ చిల్లర సొమ్ముతో కొంత పెట్రోలు నా ట్యాంకులో నింపాలి. ఆ కుర్రవాడు చాల ఆశ్చర్యపడ్డాడు. ఆ కొంత సొమ్ముతో పెట్రోలు ఎంత కొనగలడు?

ఆ ప్రసంగీకుని ఆశ్చర్యంగా చూస్తూ ఆయన కారునంతా పరీక్షించాడు. ఆకారు సీటులో పెద్ద బైబిలు పెట్టియుండుట గమనించాడు. వెంటనే పంపుత్రిప్పి పెట్రోలుతో ట్యాంకునింపుట కారంభించాడు. "అరె, ఏమిటీపని? నా దగ్గర ఎక్కువడబ్బు లేదని చెప్పాను కదా! చాల ఎక్కువ పెట్రోలు అందించుచున్నావేమి? అని ప్రశ్నించాడు. వెంటనే ఆ యవ్వనస్తుడు తన వద్దనున్న లంచ్‌బాక్స్ తెరిచాడు. మెల్లగా కొన్ని డాలర్లు తీసాడు. "అయ్యా, మీరు దైవసేవకులా? తప్పక క్రీస్తుబోధకులై యుంటారు.

మీ కారులో బైబిలును చూచాను. నేను క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన విశ్వాసిని. బైబిలు శ్రద్ధగా చదివి ప్రార్థించుకుంటాను. నాకు సరియైన సహవాసమందించే చర్చి సమీపంలో లేదు. దేవునికి పదవభాగము కష్టార్జితమన్నా యివ్వాలని బైబిలులో చెప్పబడింది. ఈ ఆజ్ఞను ఎలా పాటించాలో తెలియుటలేదు. నా డబ్బాలో ఆ సొమ్ము ప్రత్యేకించి దాచి యుంచాను. ఎవరికి ఏ రీతిగా యివ్వాలో దేవునిచిత్తం కనిపెట్టి ప్రార్థించాను. దేవుడే మిమ్ములను నాదగ్గరకు పంపారని నమ్ముచున్నాను. మీకవసరమైన పెట్రోలు ఖరీదు నేనే చెల్లించగలను.

మీరు ఖంగారుపడవద్దు. ధైర్యంగా ప్రశాంతంగా ప్రయాణం చేయండి అని చెప్పి కొంతసొమ్ము పాస్టరుగారి జేబులో పెట్టేసాడు. పాస్టరుగారు కన్నీటితో దేవుని స్తుతించారు. కొన్ని నిముషాలముందు అవసరముల కొరకు ప్రార్థించిన వెంటనే

భక్తిగల విశ్వాసిద్వారా ప్రతి అవసరాన్ని ఆయన తన ఐశ్వర్యము చొప్పున తీర్చునని నమ్మి స్తుతించి ఘనపర్చాడు. అంతేకాదు పాస్టరుగారు ముందుగా దేవునికి కానుక నిచ్చారు గనుక దేవుడు ఆయన హృదయంలో ప్రభుని ప్రేమించినందున ప్రతిఫలమిచ్చారని నమ్మాడు. ఆబాబును కూర్చొనమని చెప్పి బైబిలు గ్రంథంలో మంచి వాగ్ధానాలన్నీ చదివి విన్పించి ప్రార్ధించి కృతజ్ఞత తెల్పారు. జార్జి మల్లరుగారు కూడా అద్భుతంగా అనాధలను పోషించురీతి అద్భుతాలపై ఆధారపడిందని తెల్పారు. పేద విధవరాలు కరువుతో దీవించబడుట ఏలియాను పోషించుట, ఇశ్రాయేలీయులను మన్నాతో పోషించు అద్భుతాలన్నీ విని ఆ కుర్రవాడు మంచి ప్రసంగము దొరికినందుకు ఆనందించాడు. చదువరీ నీవే రీతిగా దేవునికిస్తున్నావో ఆలోచించుకో.

# 48. రహస్య చెవులు
## *Secret Ears*

**ప్రకటన 2:7 “చెవిగల వాడు ఆత్మ సంఘములతో చెప్పుచున్న మాట వినును గాక”**



సాధారణముగా జ్ఞానేంద్రియాలు మానవజీవితంలో అతిప్రాముఖ్యమైనవి. చెవిద్వారా అనేక విషయాలు వినగల్గుతాము. శబ్దం వినే చెవి అమరిక చాలా వింతగా ఉంటుంది. చెవులుండియు వినరు. కన్నులుండియు చూడరు. వారి హృదయాలన్నీ దేవుని మాటలు వినుటకు అంగీకరించుటకు నిర్లక్ష్యంగా ఉంటాయని బైబిలు వివరిస్తుంది. దేవుడు మంచి చెవులు, మంచి కండ్లు, నోరు, మాట్లాడే కృప నిచ్చినందుకు కృతజ్ఞత కల్గియుంటున్నావెూ లేదో ఆలోచించాలి. ఒక కుటుంబంలోనున్న దుర్ఘటన చాలమందిని ఆలోచింపజేస్తుంది. వింత అనుభవం ఎదుర్కొన్నారు. ఒక తల్లి గర్భవతిగా నుండగా ఎన్నో గొప్ప ఆలోచనలతో ఆశావాదంతో పండంటి బిడ్డను పొందాలని ఎన్నో కలలు కనేది. ప్రసవ సమయంలో చాల మంచి ఆస్పత్రికి వెళ్ళింది. ప్రసవ సమయము రాగానే బిడ్డను చూడాలని ఆశించగా నా బిడ్డ ఎట్లుంది? నా వలె ఉందా? నా భర్త రూపంతో ఉందా? దేవుడిచ్చిన బిడ్డ ఎలా వున్నా నాకు యిష్టమేనని ఆనందంగా ఎదురుచూచింది. నా బిడ్డను నాకు చూపండని ఆశతో అడిగి కనిపెట్టింది. ఆస్పత్రి నర్స్ పొత్తిగుడ్డలతో చుట్టిన బిడ్డను తెచ్చి పడకలో పెట్టింది.

ఆపాప ముఖాన్ని పరీక్షగా చూచి ఒక్కసారిగా కేకపెట్టింది. అవాక్కయిన ఆమె దుఃఖంతో కుమిలిపోయింది. ఊపిరి గట్టిగా పీల్చింది. డాక్టరు వచ్చి ఓదార్చి ఆమె కళ్ళల్లోకి సూటిగా చూడలేకపోయాడు. చేసేదేమి లేక ఆ బిడ్డను యింటికి తీసికొని వెళ్ళిపోయింది. ఆమె బిడ్డను ప్రేమగా పెంచుకోసాగింది. అసలు తెలుసుకొనే సత్యమేమనగా ఆ పసిబిడ్డకు చెవులు అసలు లేనేలేవు. చూడడానికి చాల వికారంగా కన్పించిన బిడ్డను అతిప్రేమతో ఆదరించుకొని చూచేది ఆ బాబు చెవులు పై ఆకారము లేకపోయిననూ, వినికిడిలో లోపంలేదు. మంచి స్కూలు వెదికి ఆమెను చేర్చింది. తోటివారంతా "చెవులు లేనికుందేలు అని ఎగతాళి చేసేవారు. యీ అవమానాలన్నీ భరిస్తూ తల్లితో విన్నవించుకొనేవాడు. తల్లి ఒడిలో ఓదార్పు పొందేవాడు. మంచి జీవితము, మంచి ఆదర్శాలు, మంచి ప్రవర్తన వ్యక్తికి కావాలి గానీ వ్యర్ధమైన మాటలకు దిగులుపడుట కాదని వివరించేది. తల్లి అందించే స్ఫూర్తితో మంచి బాలునిగా పెరిగాడు. చాలసార్లు తోటివారి అవహేళనలన్నీ భరించలేక యిల్లు చేరి తల్లిఒడిలో బిగ్గరగా ఏడ్చేవాడు. ఆ తల్లి ప్రత్యేక శ్రద్ధ, ప్రేమ ద్వారా అమూల్యమైన సలహాలు సందేశాలనిచ్చి ఎదలో విలువైన జీవితచరిత్ర వివరాలు చెప్పుట ద్వారా ఊరటనిస్తూ ఆదరించేది. అవమానాలన్నీ క్రమంగా అలవాటయిపోయాయి. ఒక పెద్దక్లాసులోనున్న కుర్రవాడు వింతబ్బాయి వచ్చాడండీ అని నవ్వాడు, నాకు బాధ కల్గిందని తెల్పాడు. అతని దుః ఖాన్ని చూచి తల్లి కూడా బాధపడింది. చివరకు అన్ని అవమానాలు, అవరోధాలు ఎదుర్కొని సమయమంతా చదువులో ఏకాగ్రత చూపిస్తూ గొప్ప ప్రగతి సాధించిన విద్యావంతుడయ్యాడు. ఆ తరగతిలో ప్రప్రథమముగా రాణించాడు. అంతేకాదు. ఆ తరగతికి నాయకుడయ్యాడు. తల్లి అవిరామంగా అకుంఠితదీక్షతో నేర్పిన భక్తిభావాలు, బైబిలు కథలు అధిక ధైర్యాన్నిచ్చాయి. అతడు పెద్దవాడయ్యాక అతని తండ్రి ఆలోచించసాగాడు. ఎవరైనా చెవులను త్యాగము చేస్తే అతని కుమారుడు చాల అందంగా కన్పించగలడని ఆలోచించాడు.

# 49. విహారయాత్ర దేవుని సన్నిధి

రోమా 8:32 " ఆయనతో పాటు సమస్తము మనకెందుకు అనుగ్రహింపడు?



"ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేసిన యెడల ఎలాగు తపిపంచు కొందుము?"

ప్రతి క్రైస్తవులు తన పరిధిలో నున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. పాము వలె వివేకము కల్గియుండాలి. పావురము వలె నిష్కల్మషంగా జీవించాలి.

ఒక వ్యక్తి వ్యాపారములో చాలా ధనము సంపాదించాలనే పేరాశతో అనేక ప్రాంతాలు దేశాలు దర్శించాలని ప్రయాణమయ్యేవాడు. 10 రోజులు గడుపుటకు ఆరంభమయిన ఆ ప్రయాణమునకై చాలా సిద్ధపడ్డాడు. బట్టలు ఆహార పదార్థాలు సమకూర్చి సర్దాడు. చెడిపోని బిస్కట్లు డ్రింకులు కూడా సంచిలో పెట్టుకున్నాడు. పప్పుపదార్థాలు జీడిపప్పు బాదంపప్పు చేర్చాడు. కొన్ని పండ్లు బిస్కట్లు తింటూ ఉదయము మధ్యాహ్నం రాత్రి సమయాలు జాగ్రత్తగా తినే వస్తువులు వాడు కొనేవాడు. 10వ రోజు రానే వచ్చింది. హమ్మయ్య ఏదైనా మంచి హొటలులో దిగి రుచి కరంగా తాజాగా వండిన ఆహారము తినాలని చాలా తపించాడు. ఎంత సేపట్లో ప్రయాణం ముగుస్తుందోనని గంటలు లెక్కించసాగాడు.

ఆ క్షణములో చాల సమీపంలో రుచిగల భోజనము తయారు చేస్తున్న మంచి వాసనలు ముక్కును తాకింది. వెంటనే రిసెప్షను ప్రాంతము చేరాడు. నాకు తాజా భోజనం రుచి కరమైంది కావాలంటే ఎలా పొందగలము? అని ప్రశ్నించగానే ఆయన చాలా ఆశ్చర్య పడి నవ్వుచూ, మీ టికెట్లు చూపండి అని అడిగాడు. దర్జాగా చూపించిన టికెట్టు గమనించగానే పకపకా నవ్వాడు. మీరు టికెట్టు కొన్నప్పుడే తాజా భోజనము ప్రతి పూట భోజనము రెడీగా వడ్డించినా మీరెక్కడున్నారు? భోజనము ఖర్చు టికెట్టు ఖరీదులోనే దాగి వుందని తెలిసికొన లేక పోయారా? గతం గూర్చి చాలా చింతించాడు, ఎంత పొరపాటు జరిగిందోనని బాధ పడ్డాడు.

తోటి ప్రయాణీకులంతా విషయము తెలిసికొని అవివేకంగా వున్నందుకు నవ్వుకుని చింతించారు. ఉచితంగా అందిన భోజనాన్ని గుర్తుంచుకొని అనుభవించలేక పోయాడు గనుక ప్రత్యేక గౌరవంతో భోజన శాలకతనిని ఆహ్వానించారు. మంచి రుచిగల ఆహారపదార్థాలన్నీ వడ్డించారు.

మనకై దేవుడు దాచిన ఉచిత రక్షణను చాలామంది నిర్లక్షము చేయుట చాలా విచారం కల్గిస్తుంది. తన మహిమతో ప్రతి అవసరాన్ని తీర్చగల క్రీస్తు మనకున్నాడు. దేవుడు అతి సమీపంగా నున్నప్పుడే ఆయనను వెదకాలని తెల్పారు. ఎన్నో గొప్ప వాగ్దానాలు దాచబడిన బైబిలు సత్యాలను నమ్మక, అంగీకరించక వ్యర్థులగుచున్నారు. కానీ మేలైన జీవితాన్ని చేపట్టి దేవుని బిడ్డలుగా ఎన్నో ధన్యతలు పొందాలి. దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించాడు. తన స్వంత కుమారుని వెనుదీయక మన కందించారు.

సర్వ సంపదలూ దేవునిలో గుప్తములైయున్నవి. మనము నమ్మి దేవుని చేరినపుడు ధారాళముగా దయ చేయగలడు. దైవ వాక్యాన్ని నిత్యమూ ధ్యానిస్తూ ఎడతెగక ప్రార్థించినపుడు అతి సమీపంగా ఆయన సన్నిధి కనపర్చు కుంటారు.

హెూటలులో అన్ని సదుపాయాలు భోజనాలున్నప్పటికీ దానిని వుపయోగించుటకు చేతకానపుడు ఎన్ని విలువైన పదార్థాలున్నా అన్నీ నష్టమే కదా!

అట్లే మంచి దేవుడిచ్చే బహుమతులన్నీ ఆయనను చేరి ప్రతి వ్యక్తి పొందాలని దేవుని అభిలాష గనుక త్వరపడి క్రీస్తును ఆశ్రయించి దీవెనలు పొందుదము గాక ఆమెన్.

## 50. 24 గంటలు కూడా దేవుని భద్రత ఉంటుంది

యెషయా 41:17 “యెహెూవా అను నేను వారికి ఉత్తరమిచ్చెదను.”



ప్రతి క్రైస్తవ విశ్వాసి జీవితంలో దేవుని భద్రత రక్షణ ఎదురొక్కన్న అద్భుతాలు వుంటాయి. ప్రతి అనుభవాన్ని గుర్తించుకొని స్తుతించి ప్రార్థించే అవసరము వుంది. ఒక విశ్వాసి జీవితానుభవము మరొక వ్యక్తికి స్ఫూర్తినివ్వగలదు. అదే స్వీయ సాక్ష్యంగా పరిగణించ వచ్చును.

ఒక ఉద్యోగి విమానాలు నడిపించు పైలట్‌గా పనిచేసేవాడు. ఒకరోజు ఆ విమానము ప్రమాదానికి గురైంది. నిండైన పొగమంచు ఆవరించింది. ఆ విమానము నడిపించే వ్యక్తికి వారి అధికారుల నుండి ప్రత్యేక సంకేతాలు అందుకునే అవకాశాలు కోల్పోయారు. పొగమంచు దట్టంగా ఆవరించింది. సిగ్నల్స్ అందుకోని వారిగా మమ్ములను బాధిస్తున్నందున చింతిస్తున్నాము. ఇక మీరు మీ యిష్ట దైవాన్ని ప్రార్థించుకోగలరు అని తెల్పారు.

ఒక క్షణంలో ఏదో ఒక స్వరం విన్పించింది. ఆజ్ఞలు ఆరంభమయ్యాయని అతి శ్రద్ధతో వినుట కారంభించారు. ప్రతి క్షణం ఎట్లు ప్రయాణం చేయుటకు మలుపు తిప్పాలో కంట్రోలు ఆఫీసు నుండి సమాచారాలు అందసాగాయి. యీ సమయంలో క్రీస్తును నమ్మిన భక్తులంతా ప్రార్థించుట కారంభించారు. చివరకు క్షేమంగా విమానం గమ్యం చేరింది. వెంటనే పైలట్ కంట్రోలు ఆఫీసులో అధికారులను కలిసి "అయ్యా ఆపత్కాలంలో ఆగిపోయిన సందేశాలు కాసేపట్లో పుంచుకొని తిరిగి చెప్పిన ఆదేశాలను బట్టి ఎందరో ప్రయాణీకులను క్షేమంగా గమ్యం చేర్చి, నేను కూడా బ్రతికి బయట పడ్డాను చాలా వందనాలండి" అన్నారు.

"అయ్యా, క్షమించాలి మీకు మేము పంపే సంకేలాతన్నీ ఆగిపోయాయి. రెండవ సారి మేము ఏమీ పంపలేనందుకు చాలా ఆందోళనతో నున్నాము. మీరు యీ రీతిగా గమ్యము చేరుట చాలా ఆశ్చర్యం కల్గించింది. అని చెప్పారు.

కీర్తన 91:11 "నీ మార్గమన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకాజ్ఞాపించును."

దేవుడు ప్రేమించు వారికి ఆయన తన దూతలను పంపి సమయోచిత సహాయాన్ని అందించగలరని నమ్మి ఆ పైలట్ దేవుని స్తుతించాడు.

అనుదినము నూతన వాత్సల్యముతో ఆదరించు దేవుడు మనకున్నారు. నేడు అందుకున్న కృపలు, రేపు కూడా యివ్వగలవాడు ఆ ప్రభువని నమ్మాలి.

మత్తయి 6:39 "ఏ నాటి కీడు ఆనాటికి చాలును.

భయము వీడి ధైర్యంగా దేవుని కృపాసనాన్ని చేరుటకు అన్ని సమయాలు అన్ని ప్రాంతాలలో ప్రార్థించుట విశ్వాసి కర్తవ్యము.

దేనికి చింతించవలసిన అవసరత లేదు. విజ్ఞాపన కృతజ్ఞతలతో మన విన్నపాలు దేవునికి అర్పించాలి. 24 గంటలూ మనము నమ్మిన దేవుడు కునుకును, నిద్రపోడు – నిన్ను విడువను ఎడబాయను అని చెప్పిన క్రీస్తుపై విశ్వాసముంచావా నేస్తమా?

# 51. జేబురుమాలు
## *(Hand Kerchief)*

– అద్భుత అనుభవం



కీర్తన 113:9 "ప్రభువు నన్ను సంతుగల తల్లిగా సంతోష పర్చెను"

దేవుని అద్భుత దీవెనలు పొందాలంటే విశ్వాస సహిత ప్రార్థనలు అవసరము. బిడ్డలు లేని గొడ్రాలుగా నుండు స్త్రీలు ఆశ్చర్యంగా బిడ్డలకు తల్లులగుటకు వారి గర్భాన్ని తెరుచు దీవెన దేవుడే యివ్వాలని ప్రార్థించి పొందుకోవాలి. ఎందరో విజ్ఞాపనల ద్వారా వాగ్దానాలను స్వతంత్రించుకొనుట ద్వారా దేవుడు దీవెనలను పొందిన ఆశీర్వాద అనుభవాలెన్నో వున్నాయి.

ఫ్రాంక్ అనే పేరు గలవ్యాపారి తరచుగా విదేశాలను దర్శించేవాడు. అతని ప్రయాణంలో అనేక దేశాల వ్యక్తులతో పరిచయాలేర్పడుట సహజమే. విమాన ప్రయాణంలో నుండగా విశ్రాంతిగా నున్న సమయాల్లో ప్రక్కనే కూర్చున్న వ్యక్తులతో సంప్రదించుట పరిపాటి. అదేరీతిగా ప్రక్కనే కూర్చున్న వ్యక్తితో మాటలు కలిపాడు. మాటల్లో వ్యాపారము, కుటుంబము బిడ్డలు, వారి స్థితి గతులు, సమస్యల గూర్చి చర్చించ సాగారు. ప్రక్క వ్యక్తి చాలా ఆసక్తికరంగా మాట్లాడుచుండగా ఫ్రాంక్ కూడా తన మనస్సులో నున్న విచారాన్ని వెలిబుచ్చాడు.

నాకు నా బిడ్డకు బిడ్డలు లేరన్న చింత బాధిస్తుంది అని తెల్పగానే ప్రవచన వరంగల ప్రక్క విశ్వాసి ఆత్మద్వారా ఫ్రాంక్ కుమార్తె కున్న బిడ్డలు లేని లోటు గూర్చి ప్రభువు బయలు పర్చారని తెలిపాడు. అంతే కాదు విశ్వాసిగా తన జీవితంలో యితరుల అవసరాలను గూర్చి ప్రభువు తెల్పి స్వస్థతకై ప్రార్థించగా అద్భుతాలు సంభవించిన సంఘటనలను తెల్పి, దేవుడు అద్భుతాలు చేయుట కాశించే గొప్పవాడని తెల్పాడు. నా పరిచర్యలో బిడ్డలు లేని వారి కొరకై ప్రార్థించుట నా కొక బాధ్యతగా ప్రభువు నాకు పనినప్పగించారు. యీ వాక్యాలన్నీ మీ అమ్మాయి బైబిలు తీసి చదువుకొని విశ్వాసంతో ప్రార్థించమని తెల్పండి.

కీర్తనలు 127:3, కీర్తనలు 128:3, గలతి 3:13 యీ వాక్యాలు కాగితము పై వ్రాసి యిచ్చాడు.

నేనీక్షణం మీ అమ్మాయి కొరకై ప్రార్థిస్తున్నానని తెల్పాడు. ఫ్రాంక్ సమ్మతించాడు.

ప్రభువా, నేడు నీ బిడ్డగా ప్రజలలో వ్యక్తిగా సరియైన స్థానంలో నిలిచి ప్రార్థిస్తున్నాను. నీతో నాకు గల సన్నిహిత బాంధవ్యము ద్వారా నీ కృపాసనాన్ని ధైర్యంగా చేరాను. ఫ్రాంక్ గారి కుమార్తె బిడ్డలు లేని శాపం నుండి విడుదల నీయండి. ఆమె ఆశీర్వదించబడి ఫలభరితంగా భూమిపై జీవించి నిన్ను మహిమ పర్చు కృపనీయండి. మీరు నమ్మదగిన దేవుడవు నీ వాక్యం శరీర ధారిగ భూమిపై జన్మించి జీవించింది నీ వాక్కు ద్వారా ఫ్రాంక్ కుమార్తెకు సంతాన ప్రాప్తి నీయండి. బిడ్డలు కావాలనే కోరికతోనున్న ఫ్రాంక్ కుమార్తెపై దయచూపండి ఆమెన్.

ఫ్రాంక్ ఎన్నడూ అంతటి శక్తివంతమైన ప్రార్థన వినలేదు. అతని హృదయం తాకింది. విశ్వాసం కల్గింది. వెంటనే తన సీటు ప్రక్కనుండి ప్రార్థించిన విశ్వాసి తన వద్దనున్న చేతిరుమాలు తీసి ఫ్రాంక్‌కిచ్చాడు. యిది నీ కుమార్తె కడుపు భాగంపై నుంచి నీవే విశ్వాసంతో ప్రార్థించు నేను మరొకసారి చేతిరుమాలుపై చేయినుంచి ప్రార్థించునపుడు నీవు కూడా దానిపై విశ్వాసంతో చేతినుంచు అన్నాడు. అలాగే కలిసి ఏకీభవించి ప్రార్థించారు. నీ నమ్మకంను బట్టి త్వరలో నీకుమార్తె గర్భవతిగా నున్న వార్త వింటారు. తప్పక నమ్మాలి అని వీడ్కోలు తెల్పాడు.

ఫ్రాంక్ అమెరికా చేరాడు. కుమార్తె అల్లుడు ప్రేమతో ఆహ్వానించారు. యిద్దరు కలిసి ఫ్రాంక్ చెప్పిన విషయాలన్నీ విన్నారు. పిచ్చివాడని తన మాటత్రోసివేస్తారని భ్రమపడ్డాడు గాని వారు చాలా ఆసక్తితో వినగా ఆ చేతిరుమాలు తన కుమార్తె పై నుంచి విశ్వాసంతో ప్రార్థించాడు. ఆ తర్వాత తన యిల్లు చేరాడు. సరిగ్గా కొన్ని వారాలు గడిచాయి. విశ్వాసం నిలిచింది.

ఒక రోజు ఫ్రాంక్ పనిలో నుండగా ఫోను అందింది. ఆమె కుమార్తె ఎంతో ఉత్సాహంతో ఆనందంగా చెప్పింది. "డాడీ, మీరు చేతిరుమాలనుంచి ప్రార్థన చేసిన ఫలితంగా దేవుడు మీ ప్రార్థనలకు జవాబిచ్చారు. నేనిప్పుడు గర్భవతిని. మీతో ప్రార్థించిన అంకుల్ గారికి కృతజ్ఞతలు తెలుపండి అసాధ్యమైన పరిస్థితులను సుసాధ్యము చేయు దేవుని పై విశ్వాసం కల్గించిన దైవజనులు దేవుని పరిచారకులుగా మన విశ్వాసాన్ని అభివృద్ధి చేస్తారు. నీవు నేను అట్టి విశ్వాసులుగా ఉందామా?

# 52. మూడు బొమ్మల కథ

సామెతలు 22:1 " గొప్ప ఐశ్వర్యము కంటె మంచి పేరు కోరదగినది. మంచిమాట మంచి పేరు అందరికీ అవసరం.



మానవ జన్మ పాప తలంపులతో నిండి యుంటుంది. ఆదాము మొదలు పాపముతో నిండిన యీ ప్రపంచంలో పశ్చాత్తాపము ద్వారా క్రీస్తు రక్తము ద్వారా విమోచన లభిస్తుందనియు నిత్య జీవ వారసులుగా క్రీస్తు ధన్యత నిస్తారని ప్రతి క్రైస్తవుడూ నిరీక్షిస్తాడు. యిట్టి ధన్యత పొందాలంటే కొన్ని నియమాలు పాటించుట ఆవశ్యము.

ఎందరో భక్తులు ఒక్కొక్కరి ఆత్మ ప్రేరణను బట్టి కొన్ని నియమాలు పాటించుట అవసరము. పూర్వము రాజులు రాణులు నివసించే కాలంలో వారిని సంతోషపర్చాలని కొందరు పండితులు వచ్చి కొన్ని బహుమతులనిస్తూ సందేశాల నందించేవారు. ఒకసారి తెనాలి రామక్రిష్ణ అనే తెలివైన మంత్రి వచ్చి రాణిని దర్శించాడు. ఏదైనా బహుమతి యివ్వాలని ఆశించి మూడు బొమ్మలనిచ్చాడు. వీటితోపాటు ఒక పొడవైన తీగెను యిచ్చాడు. ఆ రాణికి చాలా కోపం వచ్చింది. నేను చిన్న బాలికనా? అని పించింది.

బొమ్మలనేమి చేసికోగలను? ఆడుకొనే వయస్సు కాదు కద! అన్నప్పుడు ఆ మంత్రి అమ్మా, యీ బొమ్మలను గమనిస్తే చాలా విలువైన భావాలు నేర్చుకొనవచ్చును. గనుక ఓపిగ్గా నేను చెప్పినట్లు దయతో చేయగలరా? అని దీనంగా వేడు కున్నాడు. యీ బొమ్మలు నేర్పే పాఠాలు భవిష్యత్తులో చాలా వుపయోగ పడగలవని తెల్పాడు. సరే, ఏ విధంగా సహాయ పడగలవో చెప్పగలరా అని అడిగింది. సరేనని చెప్పి ఒక తీగను ఒక బొమ్మను మొదటిగా తీసుకొని ఆ తీగను ఒక బొమ్మ చెవిలో దూర్చండి అని చెప్పగా ఆమె అట్లే చేసింది. ఆ మొదటి బొమ్మ చెవిలో దూర్చగా కుడిచెవి నుండి దూరుచూ ఎడమ చెవిని చేరింది. ఆ తర్వాత రెండవ బొమ్మను తీసుకొని అదేతీగను కుడిచెవిలో దూర్చగానే ఆ బొమ్మ నోటినుండి తీగ వచ్చేసింది. ఆమె చాలా ఆశ్చర్య పడింది. మూడవ బొమ్మను తీసుకొని చెవిలో నుండగా ఆ తీగ ఏ ప్రాంతంలో కన్పించలేదు. చెవిలో గాని, నోటిలో గాని రాలేదు. అదృశ్యమైంది.

ఈ మూడు సందర్భాలలో ఆమె గమనించిన విషయాలను ప్రశ్నించగా ఆమె కేమీ అవగామన కాలేదు. చాలా ఆశ్చర్యంతో మంత్రి ఏమి చెప్పగలడోనని ఆసక్తితో కనిపెట్టింది. మొదటి బొమ్మ అనుభవంతో కుడిచెవితో తీగ ఎడమ చెవి గుండా వచ్చేసింది

గనుక మనము ప్రతి దినమూ వింటున్న నిరుత్సాహ కరమైన మాటలు, వ్యతిరేకమైన తలంపులు, యితరుల గూర్చిన చెడు మాటలు వినుచున్నప్పుడు మనస్సులో చేర్చు కొనరాదు. పెడచెవిన పెట్టుట అనగా వాటిని వదిలిపెట్టాలి. ఎన్నడూ వాటిని మనస్కరించరాదని మొదటి బొమ్మ అనుభవము బోధిస్తుంది.

రెండవ బొమ్మ అనుభంతో చెవిలో పెట్టిన తీగ నోటిలోనికి వచ్చిన విషయంలో నేర్పించు సత్యమేమనగా మనము రోజూ వింటున్న మంచి భావాలున్న మాటలు యితరులతో సాక్ష్యము చెప్పాలి. మంచిని పెంచే సందేశాలకు అవకాశమివ్వాలి. శ్రద్ధగా వినుటకు ఆశపడాలి. బైబీలులో పదే పదే చెవులు గలవాడు వినును గాక. మంచి మాటలు వినుటకు వేగిర పడాలి. వినగల్గిన శ్రద్ధను బట్టి జ్ఞానము పెంపొందించు కొన గలము. వినుట వల్ల విశ్వాసము హెచ్చుగును గనుక వినాలి, తెలియ జెప్పాలి.

సరే మూడవ బొమ్మ అనుభవం చాలా ఆశ్చర్యం కల్గించేదిగానూ అర్ధము కానట్లుందని రాణి ప్రశ్నించింది. అమ్మా, ఎంతో మంది ఎన్నో సమస్యలు హృదయ వేదనలు, గుండెల్లో రహస్యాలు చెప్పుకుంటూ వుంటారు. హృదయంలో దాగిన భావాలు నోటిలోనుండి వస్తాయి. వ్యర్థమైన మాటలు నోటితో చర్చించక నోటిని కాచుకొని వుండాలి. నోరు మూసుకొని వున్నవాడు జ్ఞానిగా ఎంచబడతాడు. యితరులతో పంచుకోక కొన్ని రహస్యాలు మనము ఎవరితో చెప్పక దేవునికే విజ్ఞాపన చేస్తూ హృదయాన్ని కాచుకొని ఉండాలి. నోరు, మాటలు నిప్పువలె నాలుక ద్వారా పలికే మాటలు చిచ్చుపెట్టి దహించగలవు అతి జాగ్రత్తతో నోరు వుపయోగించు అవసరాన్ని మూడవ బొమ్మ నేర్పిస్తుందని తెల్పాడు. గాసిప్ అనగా వ్యర్ధమైన మాటలు విస్తారమైన మాటలలో దోషము వుంటుందని సామెతల గ్రంధంలో వివరించారు.


ఎంతో అర్ధవంతంగా తెల్పిన బొమ్మలు నేర్పిన భావాలు రాణికి చాలా నచ్చాయి. "నేను చాలా త్వరపడి చిరాకు పడి బొమ్మలు ఎందుకిచ్చారని నిందించాను, కానీ ఎంతో విలువైన సత్యాలు బోధించారు. మన రాజ్యంలో ప్రజలంతా యీ సత్యాలు పాటిస్తే నేరాలుండవు ఆనందంగా శాంతితో జీవించు అవకాశముందని తెల్పి బహుమతులనిచ్చి కృతజ్ఞత తెల్పింది.

చెడు తలంచకు, చెడు మాట్లాడకు, చెడు వినకు ప్రార్థించి వాక్యం ధ్యానించి ధన్యుడవు కమ్ము ఆమెన్.

# 53. నీవు ధైర్యంగా కలలు కంటూ సాధించు

కె.వి.న్. కిట్రిల్ రాస్

మత్తయి 19:26 " దేవునికసాధ్యమైనదేమీ లేదు.



నా బాల్యము నుండి నాకు కలలు కనే మనస్సుండేది. ఆత్మీయంగా నన్ను ఉతన్నత స్థాయికి తెచ్చిన వ్యక్తులలో జానీ కోల్‌మెన్ ఒకరు. ఆయన నాలో ప్రోత్సాహకరంగా మాట్లాడుచు దేవుడెన్నడూ నీ ఆత్మద్వారా తట్టుచునే వుంటారు. దేవుని మెల్లని స్వరం చెప్పేదేమనగా నాలో శక్తులను నీకు ప్రత్యక్షం చేయుటకు నీలో నిలిచి ఉంటానని చెప్పగలరు. అంతేకాదు ఒక్కక్కరిలో దాగిన సృజనాత్మక శక్తులను గుర్తించలేరు. కొందరు వ్యక్తులు తమ తలాంతులను ప్రదర్శించుటకు స్వంత నడిపింపును ఆశ్రయించి ధైర్యముగా ప్రదర్శించుటకు కలలు కంటారు.

అందుకే మనలో నున్న కలలన్నీ దేవుడు మన కందించే ఆహ్వానాలు. వీటి ద్వారా సాహసోపేతంగా జీవితంలో సవాళ్ళను ఎదుర్కొని అది నా కోసమే నిర్ధేశింప బడ్డాయని స్థిరవిశ్వాసాన్ని కల్గియుంటారు. కొన్నిసార్లు కలలన్నీ పిచ్చివని సాధించుట అసాధ్యమనిపిస్తాయి. కొన్ని సార్లు భయాన్ని కల్గిస్తాయి. భౌతికంగా కిరీటము ధరించు అవకాశాలు కన్పించగలవు గాని ఆత్మకు సమర్థత నిచ్చు నీవు గొప్పస్థాయిలో నిలిచే ధన్యత నిస్తాయి. నా జీవితంలో గణనీయమైన ఘటన 1999వ సంవత్సరంలో గ్రాడ్యుయేటు పూర్తి చేసాను. మోర్‌హవుస్ కాలేజీలో చదువు పూర్తిచేస్తాడు నా కలలకు రూపమొచ్చాయి. దక్షిణాఫ్రికాలో ప్రపంచంలో ముఖ్యమైన కాన్ఫరెన్సు ఆధ్యాత్మిక పరంగా మేలు పొందాలని ఆశించాను. ఆ సదస్సుకు ముఖ్య ప్రసంగీకులు నెల్సన్ మండేలాతో పాటు దలైలామా గారు వస్తున్నారని తెల్పారు. నాకీ విషయము తెలిసాక ఆశకల్గింది. నా ఆత్మనేనుంటానని అభయమిచ్చింది. నా మనస్సులోనే ఒక భావం మెరుపులా మెరిసింది. అదేమనగా ప్రెసిడెంట్ మండేలా గారి చేయి కరచాలనం చేస్తాను. వారితో సన్నిహితంగా నిలుస్తానని తలంచాను.

ఆ వేసవి కాలంలో డాక్టరు కోల్‌మేన్ గారు నిర్వహించిన ప్రార్ధనా సమావేశంలో విచ్చేసిన ఆహ్వానితులందరకు ప్రార్ధనకు ముందుగా అల్పాహార సమయంలో వాలంటీరుగా నన్ను సహాయపడమని అడిగారు. ఆనందంగా యిష్టంగా అంగీకరించాను. ఆ సమయంలో

నన్ను ప్రార్థన ముగింపులో చేయమని అడిగారు. పార్లమెంటు ప్రెసిడెంటు డార్క్షికా గారు వచ్చారు. (Dirk Ficca) నేను ఎంతో మనస్ఫూర్తిగా భక్తితో చేసిన ప్రార్థనను బట్టి అభినందించి, నాకు రానుపోను ప్రయాణ ఖర్చులు ఆయనే భరిస్తూ ఆఫ్రికాలో నిర్వహించే పార్లమెంటు మీటింగులో డెలిగ్రేట్‌గా ఆహ్వానించారు.


నేను వెళ్ళవలసిన రోజు రానే వచ్చింది. ప్రెసిడెంట్ మండేలా గారు దక్షిణాఫ్రికాకు అభిమాన పుత్రుడు మరపురాని రీతిగా అందమైన నవ్వు పెదవులపై విన్యాసంగా నిలచుట చూచాను. ఆయన ప్రవేశము ఆ ప్రాంతానికి కాంతినిచ్చింది. ఆయన చేరిన ప్రతి ఒక్కరినీ సందర్శించారు. వ్యక్తిగతంగా కరచాలనము చేసారు. నా వంతు వచ్చింది. నా చేతిని ఆప్యాయంగా తాకుచూ కరచాలనము చేసారు. ఆయన కళ్ళలో కాంతి మెరిసింది. నాకు చరిత్రలో గొప్ప సంఘటన జరిగిన భావంతో ఒళ్ళంతా పులకించింది. నా చిరకాల వాంఛ తీయని కల నెరవేరింది. నాతో వచ్చిన డెలిగేట్‌గా నున్న స్నేహితుడు నాకోసం వెదకసాగాడు. ఆ తర్వాత క్షణంలో అహింసా వాదంతో చర్చించి అఖండ విజయాన్ని సాధించిన ప్రెసిడెంట్ మండేలా గారి సన్మాన సభలో వేదిక మీద నిలిచాను. ఆ సందర్భము చాలా ఆశ్చర్యాన్ని ఆహ్లాదాన్ని కల్గించింది.

నేను వ్రాస్తున్న యీ అనుభవం ఎందుకనగా నా వంటి సామాన్య జీవితం జీవించిన నేను మారుమూల జీవించగా అనుకోని రీతిగా నా కలలకు సఫలత లభించిన వైనం చదువరులలో గొప్ప కలలను కనాలి, సాధించగలననే ధృఢ విశ్వాసం కల్గి జీవించాలి. దీనికై ధైర్యంగల విశ్వాసం, నమ్మిక అవసరము. తీవ్ర పట్టుదల కావాలి. నీవు సాధించే ప్రయత్నాలలో నీవు ఎన్నడూ ఒంటరివి కావు. నీకు స్ఫూర్తినిచ్చే అపూర్వ శక్తి రహస్యము దేవుడు అందించే అదృశ్య స్ఫూర్తి శక్తియేనని నమ్మాలి. యీ సాధించే కర్తవ్యాలు యింటిని నిర్మించుట కావచ్చు.

ప్రెసిడెంట్ బాధ్యతల నిర్వహణ కావచ్చు కాన్సర్ వ్యాధితో పోరాటము కావచ్చు. ఏ పనైనా చివరకు నిత్యత్వంలో క్రీస్తుతో దేవుని రాజ్యంలో ఆనందంగా గడిపే జీవితము సాధించుట ప్రతి క్రైస్తవుని చివరి గమ్యము. అదేనీకు ఆహ్లాదకరమైన ముగింపుగా ప్రతిఫలము అందు ధన్యత కావాలి. మనలో దేవుని వాక్య వాగ్దానాలు శాంతి ప్రేమ నిలిచి యుండాలి. హృదయ మందిరములో ప్రేమ మంచితనము దాచుకోవాలి. దేవుని మెల్లని స్వరాన్ని సదా వినాలి. కలలు గూర్చి తలంచాలి. అవసరాలన్నీ ప్రభువే తీర్చును. హల్లెలూయ

# 54. చిన్ని బన్నీ కథ

ఫిలిప్పీ 4:6 "దేవునిని గూర్చి చింతించకుడి గానీ ప్రార్ధనలతో విజ్ఞాపనలతో మీ విన్నపములను దేవునికి తెలియ జేయుడి"



చాలాకాలము క్రితము అమెరికాలో జీవించే ఒక కుటుంబములో జరిగిన అద్భుత తనుభవ మేమనగా పెగ్గీ అనే స్త్రీకి ఒక కుమార్తె వుండేది. ఆమె పేరు విక్టోరియా విక్కీ అనే వారు. ఆమెకు వివాహమయిన తర్వాత గర్భవతిగా నుండగా వింతైన వ్యాధి కల్గింది. (Toxemia) ఆమెకు నెలలు నిండక మునుపే ఆపరేషన్ ద్వారా బిడ్డను పొందకపోతే తల్లి, బిడ్డకు కూడా ప్రమాదమగు నన్నారు. నార్మల్‌గా బేబీని పొందుట కుదిరే పనికాదు. సిజేరియన్ ఆపరేషన్ నిర్ణయించారు. దైవభక్తి గలవారగుటచే మౌనంగా ప్రార్ధించేవారు. చివరకు ఒకరోజు చాలా చిన్న బేబీ 3 ఫౌనులు బరువుతో పుట్టింది. ఆ రాత్రి వేళ పెగ్గీ అల్లుడు కుమార్తె గూర్చి వివరించి తెల్పాడు. విక్కీ ఆరోగ్యము క్షీణించుచున్నదనియు రక్తము ఎక్కువ లోపమై రక్తపోటు వస్తుందని తెల్పాడు. ఆమెను చూడాలని తల్లిదండ్రి చేరగా నీర్సంగా పడియుండి, పాస్టరుగారు వస్తే ప్రార్ధించడానికి పిలువండి అని అడిగింది.

మరీ రాత్రికాలములో పిలుచుట కష్టమని మౌనంగా నిలిచి దేవునినే ప్రార్థించారు. ఆ చర్చి ప్రార్ధనా గోపురములో అన్ని వేళలలో ప్రార్ధినకు జవాబు లభిస్తుందని తెలియుట వలన వెంటనే ఫోను ద్వారా సంప్రదించారు. దైవికంగా వెంటనే జవాబు లభించింది. ప్రార్ధన ద్వారా విక్కీ రక్తపోటు కాస్త మెరుగుపడింది. క్రొత్తగా పుట్టిన పాపపేరు బన్నీ అని ముద్దుగా పిలిచేవారు. ఆమె చిన్న బేబీ అగుటవల్ల ఇంక్యులేటరులో ప్రత్యేక సదుపాయము కల్గించి ఊపిరి పీల్చుటకు ఏర్పాట్లు చేసారు. కాసేపటికి చిన్న చేతులతో ఆ ట్యూబును లాగేసింది. ఆక్సిజన్ పంపించుట ఆగిపోయింది. తర్వాత 6 రోజులు గడిచాక భయంకరమైన వైరస్ సోకింది. కడుపులో త్రాగిన పాలు ఇమడుట లేదు. ఆ కొంచెము బరువున్న పాప బక్కచిక్కిపోయింది. ప్రేగులలో ఏదో అడ్డుగా వస్తుందని ఆపరేషన్ చేయదలచారు. మరలా ప్రార్ధనా గోపురంనకు ఫోన్‌చేసి ప్రార్ధించారు.

మరొక పెద్ద ఆస్పత్రికి తరలించారు. కడుపులో ప్రేగులకు చిన్న సంచి తగిలించారు. 10 రోజుల తర్వాత బిడ్డను యిల్లు చేర్చారు. మరలా బ్యాగును 3 నెలల తర్వాత తగిలించాలన్నారు. ప్రార్ధనలు చేస్తూనే విశ్వాసంతో పెంచుకుంటూ గడిపారు.

మరలా కడుపులో ఆహారము జీర్ణము కానందున ఆస్పత్రిలో చేర్పించారు. కడుపులో ఏదో మరలా అడ్డుతగులుచున్నదని తెలుసుకున్న డాక్టర్లు మొదట పెట్టిన సంచిని తీసి మరొక పాత్రకు సరిచేసారు. మరొక ఆపరేషన్ జరిగింది. మరలా కొన్ని రోజులు గడిచాక ప్రమాద కరంగా ఆహారము జీర్ణము కాని పరిస్థితి మొదటికి వచ్చింది. ఎంతో ఓర్పుతో 3వ ఆపరేషను ఆరంభించారు. ఎన్నో ఎక్స్‌రేలు తీసారు. వీరంతా నిద్రలేని రాత్రులు గడుపుచూ ప్రార్థిస్తూ ఆరాధిస్తూ దేవునికి సాధ్యమేనని విశ్వసించారు. ప్రార్థనా గోపురము వారు మీరు మరింత విశ్వాసంతో ప్రార్థించండి అన్నారు.

ఆవగింజంత విశ్వాసముంటే ఈ పర్వతము తొలగిపో అని గద్దిస్తే అది సముద్రములో పడిపోవును. ఆ సమస్యతో యేసు నామంలో ప్రార్థించండి. ఎక్కువ స్తుతి ఆరాధన అవసరము. ఆయన గొప్ప దేవునిగా ఆరాధించుట ద్వారా, ఆయన పొందిన గాయాల ద్వారా స్వస్థత ఉందని ప్రార్థించండి అని ప్రార్థించారు.

ప్రభువా మిక్కిలి సాహసముతో నమ్మకముతో నీ శక్తిని ఆశ్రయించాము. నీ అద్భుత కార్యాలు నమ్ముచున్నాము. మీలోనే స్వస్థత సమృద్ధి జీవం లభిస్తుంది. దయచూపి బన్నీకి సంపూర్ణ ఆరోగ్యమివ్వండని ప్రార్థించగా అద్భుతముగా బన్నీ సంపూర్ణ స్వస్థత పొందింది. ప్రార్థన సమస్యను అసాధ్యమును సాధ్యం చేస్తుంది. నేడు ఆరోగ్యంతో విశ్వాసిగా విద్యావంతురాలై క్రీస్తు సాక్షిగా జీవిస్తుంది.

# 55. ఆత్మచే నడిపించ బడుట ఎట్లు?



లూకా 2:19 " మరియ దేవుని వాక్కులను హృదయములో పదిల పర్చుకున్నది. దేవుని నమ్మిన వారు ఆత్మద్వారా అందిన వాక్కులను మరియు గౌరవంగా స్వీకరించుటను బట్టి గొప్ప దీవెన కరమైన తల్లిగా పేరు పొందింది."

ఎంతో గొప్పగా పేరు పొందిన పాట"My dedication'' నా అంకితము అనే పాటలో మాటల అర్థము హృదయాన్ని స్పందిస్తుంది. "ప్రభువా యిదిగో నేనీ సన్నిధిలో సమీపంగా నిలిచాను. నన్ను నడిపించు, నాయకునిగా నా చేయి పట్టుకో నా కల్మషాన్ని కడిగితీసివేసి ఆ ఖాళీలో నన్ను నీ ఆత్మతో నింపు స్వీకరించు. నీ చిత్తంలోనే నన్ను నడిపించు అని జక్కయ్య లానా అనుభవంతో తెల్పుతూ ఆమెకీ ప్రార్థన ప్రాణపథములనియు యీ

పాటను చర్చిలో యింట్లో, కారులో మాట్లాడుచూ, పాడుతూ ఉంటుంది. రాత్రి వేళలో కూడా యిదే మాటల్ని ధ్యానిస్తూ ఉండేది. ఆమె మంచి చర్చిలో విశ్వాసిగా నుంటూ మంచి సహవాసములో ఎదుగుచూ అమెరికాలో బాల్డిమోర్ అనగా మేరీల్యాండు ప్రాంతంలో సండేస్కూలు పిల్లలకు బైబీలు కథలు సత్యాలు బోధించేది.

ఒక పద్ధతిలో పాఠాలు నేర్పాలి. వారికి ప్రత్యేక ప్రణాళికలో “సత్యము” అనే అంశంపై పాఠాలు నేర్పించాలి. ఆ పాటలో మాటలలో నిత్యమూ లీనమై పోయేది. ఒకసారి పాస్టరుగారు ప్రసంగిస్తున్న సమయంలో ఒక స్వరం స్పష్టంగా విన్పించింది. “నీవు చేయగలవు” నా ప్రక్క వారెవరైనా ఆ మాట చెప్పారేమోనని చుట్టూ కలయ చూచాను. అది నాలోనుండి వచ్చిన స్వరమని గుర్తించాను. నాలో నేనే ప్రశ్నించు కున్నాను. నేనేమి చేయగలను? నీవు సత్యము గూర్చి బోధించగలవు. నేను మంచి గ్రూపులోని వారికి బోధించాలంటే ఈ సత్యాలన్నీ, నాకు తెలియాలి అంతేకాదు నేను పాటించి చూపాలి. దానికి చాలా ధైర్యం కూడా కావాలి.

దీనికి జవాబు సరిగ్గా 5 రోజులకు తెలిసింది. ఆదివారం సంఘారాధన ముగియగానే చర్చి నోటీసు బోర్డులో సత్యంను గూర్చి బోధించే బోధకులు కావలెనను అని ప్రకటించారు. నాలో నాకు నేను వెళ్ళి ప్రకటించాలనే ఆసక్తి ఆరంభమైంది. నా పిల్లలంతా పెద్దవాళ్ళయ్యారు. నాకు కూడా కాస్త స్వతంత్రంగా గడపాలనే ఆశ ఉంది. ఎందరో త్రాగుడు వ్యసనాలు లోక మాలిన్యాలతో గడిపే యువతీ యువకుల మధ్య సువార్త సత్యాలు బోధించి వారిని మార్చగలనన్న దృడనిశ్చయం నాలో కల్గింది.

చూచిన వారిలో అసభ్య ప్రవర్తన గల వారిని ప్రేమించాలా ద్వేషించాలా? యిదొక ఆటకాదు కదా! గతంలో నా కిష్టమైన పాట నాకు జ్ఞాపకము వచ్చింది. “యిదిగో ప్రభువా నేనున్నాను నీ చిత్తానుసారంగా నన్ను నడిపించు” యీ పాట పాడుకున్నాను. నేను పనిచేసే ప్రాంతం మేరీల్యాండు కాగా, నేను పని చేయనాశించిన స్థలము కాంసాస్ సిటీ గనుక వారికి ఫోన్ చేసి సంప్రదించాను.

నేను ప్రస్తుతము పొందే జీతము యిచ్చు మాష్టారుగారు ఆఫీసు రిసెప్షన్ వద్ద పనిచేయాలన్నారు. అక్కడ నేను చేసే సేవకై తగిన వసతుల కొరకు కొంత ఖర్చు అవసరమైనందున సరిగా 425 డాలర్లు లెక్కవేసికో గల్గాను. నా ప్రార్థన అవసరతగా ఒక ఉత్తరము వ్రాసికొని నా పడక గది గోడపై అంటించాను. రోజూ అది చూస్తూ ప్రార్థించ సాగాను. నేను సరియైన టీచరుగా నుండుటకు బైబీలు సత్యాలు నేర్చుకొనుట తర్ఫీదు పొందు కోర్సు ముందుగా చదవాలని ఆశిస్తూ పాస్టరు గారితో సంప్రదించి,

సంఘము అంగీకారము, ఆ సభ్యుల సహకారం కోరాను. నా కెంత డబ్బు కావాలో ఎవరికీ చెప్పలేదు. నాకోసం ప్రార్థించాలనియు కోర్స్ కొరకు ఆర్థిక సహాయము అవసరమని తెల్పాను. ప్రతి అవసరము తెలిసిన ప్రభువు, నన్ను స్వరం ద్వారా ప్రోత్సహించిన ప్రభువే సమస్తము చూచుకో గలరని నమ్మాను.

నా నిర్ణయము తెలుసుకొన్న నా సంఘంలో స్నేహితులు కొందరు నన్ను ఆలింగనము చేసుకొని ప్రోత్సహించారు. అభినందించారు. ఎంతో ధైర్యంగా మంచి పనికై సాహసం చేస్తున్నానని ప్రార్థిస్తామని అభయమిచ్చారు. నీవు కన్న కలలు నిజము చేసుకోగల్గుచున్నావు. దేవుని చిత్తంలో ఆయన కోరిన పని చేయుట ధన్యత అన్నారు. ప్రభుని ఆత్మ నన్ను సమర్థతతో నడిపిస్తుందని సాక్ష్యమిచ్చాను. కొందరు వారి వద్ద నున్న సొమ్ము సమకూర్చి కవరులో పెట్టి నా కందించారు. నేను లెక్కించలేదు ధన్యవాదాలు చెప్పి యిల్లు చేరాను.

యింటికి వచ్చి లెక్కపెట్టి చూడగా సరిగా 425 డాలర్లు కవరులో కన్పించాయి. ప్రభువు న్యాయవంతుడు తన ఐశ్వర్యముతో ప్రతి అవసరత తీర్చువాడు. సరిగ్గా ఒక్క సంవత్సరం గడిచింది. ఎంతో సమర్థ వంతంగా ట్రయినింగు పూర్తిచేసుకో గల్గాను. ఎందరో అభాగ్యుల మధ్య "సత్యము" అనే బోధలు చేయు తర్ఫీదుతో సమర్థతో ప్రతిభతో ఆయన నీవు చేయగలవన్న అభయంతో నా శేష జీవితాన్ని ప్రభుసేవచేస్తూ తరిస్తున్నాను. నీవా స్వరం వినగల్గుచున్నావా?

# 56. దేవుడిచ్చిన బహుమతి
## *(Gift from God)*



1 పేతురు 4:1 " దేవుని బిడ్డలము గనుక ఎల్లవేళలా ఆయన భద్రత క్రింద జీవిస్తాము. నాలో దేవుడిచ్చిన తలాంతులను నేనెన్నడైనా సాక్ష్యమిచ్చి ఆనందించగలను. నా ఊహలు శక్తి సామర్థ్యాలు నా సృజనాత్మక శక్తులు యివన్నీ నా ప్రేమ ద్వారా అంగీకరించగలను.

నా స్నేహితులు, నన్ను అభినందించుట, ముచ్చటించుట క్రీస్తు ప్రేమను త్యాగాన్ని చర్చించుటలో ఆనందిస్తాను. నా పేరు డోనా లార్నా దేవుడెన్నడూ సరియైన కాలములో సరియైన పద్ధతిలో పనులు చేస్తారు. నా భర్త నేను నా కిద్దరు

పిల్లలు చాలని తలంచాము. ఆంద్రియా అనే పాప చిన్నది అకస్మాత్తుగా మరణించగా మేము చాలా దు:ఖ సముద్రంలో మునిగిపోయాము. ఎంతోలోటు, ఎంత బలమైన గుండె గాయమయినది. కృంగిపోయాము. యీ బాధను నా జీవిత మంతా కొనసాగే బాధ కదా అని చాలా దు:ఖ పడేదాన్ని. నాలో ఖంగారు, బాధ, చింత, నేటికినీ వెంటాడుచూనే వుంది. యీ బాధలోనే 11 సుదీర్ఘ సంవత్సరాలు గడిచాయి. నాలో దు:ఖము బాధ ఆవవరించగా ఆ స్థానంలో దేవుని ఆరాధిస్తూ విశ్వాసాన్ని నిలుపు కొనుటకు ప్రయత్నించాను. దేవుడే దిక్కు ఆయనే ఆదరించి గాయము చేయువాడు, గాయము కట్టువాడు ఆయనేనని దృఢంగా నమ్మాను. నా కుటుంబాన్ని నాయకునిగా నడిపించేది దేవుడే కదా!

11 సంవత్సరాలు బిడ్డను పొందకుండా అకస్మాత్తుగా నేను మరలా గర్భవతినయ్యాను. ఆశ్చర్య పర్చిన విధి విధానమేదనగా నా వయస్సు కూడా మధ్యవయస్సులో నేనున్నానని ఆశ్చర్యపడ్డాను. నా మొదటి బిడ్డకు 14 సంవత్సరాలు. రెండవ బిడ్డ 12 సంవత్సరాలుండగా నేను మరలా మరొక బిడ్డకు తల్లినయ్యే అవకాశం కల్గింది. క్రొత్తగా పుట్టబోవు బిడ్డను బట్టి చాలా ఆసక్తి కనపర్చాము. ఆ బిడ్డకు మాథ్యూ అనగా దేవుడిచ్చిన బహుమతి అని పేరు పెట్టాము. నెమ్మదిగా పెరిగి పెద్దవాడయి తప్పటడుగులు వేస్తూ గోడపట్టుకుని నడుస్తూ వుంటే నా హృదయం ఉల్లాసంతో ఆహ్లాదకరమైన వింతైన ఆనందంతో నా హృదయము గంతులు వేసేది. దేవుడి ప్రేమ ఎంత గొప్పది!

నా జీవితంలో భాగముగా ఆ చిన్నారి ఉనికి గొప్ప అనుభవాల్ని అందించుట ప్రభుని అపారకృప, గతంలొ నేను పోగొట్టుకున్న బిడ్డ చేదు జ్ఞాపకాలన్నీ మెల్లగా కనుమరుగయ్యాయి. మరపు గొప్ప వరము. నా దీన ప్రార్ధనలకు దేవుడు జవాబునిచ్చారు. నా దు:ఖమును సంతోషంగా మార్చారు. దు:ఖితులకు ఓదార్పునిచ్చి కారు చీకట్లో కాంతినిచ్చే ప్రభువు ప్రేమకు వెలచెల్లించగలమా? సముద్రమంత లోతున, ఆకాశమంత ఎత్తుగా నున్న గొప్ప ప్రేమ అనుభవిస్తేనే గ్రహించగలము.

నా ముగ్గురు బిడ్డలు పెద్దవారయ్యారు. చిన్నబాబు మాత్యూ ముద్దుగా మాట్లాడి మమ్ములను ఆనంద సాగరంలో ముంచేస్తూ రోజులు క్షణాల్లా దేవుని స్తుతిస్తూ గడిపేస్తున్నాము. అన్ని వేళలా అన్ని స్థలాల్లో నా పట్ల ప్రభుని అపారకృప గూర్చి సాక్ష్యమిస్తాను. బూడిదకు ప్రతిగా పూదండనిస్తూ ఆరాధనకు పాత్రుడైన దేవుడు ప్రతి వ్యక్తికి విలువైన సంపద నిచ్చేది ధనధాన్యాలు, వెలలేని ఆణిముత్యాలు కాదుగానీ

సృష్టింలో బిడ్డలు మనలో నుండి పొందుకొనే ధన్యత. అది గ్రహించి బిడ్డలను బట్టి దేవుని ఘనపర్చుచున్నావా?

నాలోనున్న తలాంతులతో దేవుని మహిమపర్చుట నా కర్తవ్యమనియు దేవునికి కృతజ్ఞత కల్గి సేవించాలని నిర్ణయించుకున్నాను. ఆతిధ్యమిచ్చే తలాంతుగానీ ఊహలతో కథలు చెప్పి విశ్వాసాన్ని పెంచే అనుభవం నాకున్న తలాంతులను బట్టి గర్వించక, యితరులతో పోటీ పడను. నా తలాంతులన్నీ యితరులలో మంచిని పెంచుటకే ప్రయత్నిస్తాను. స్వకీయులను పోగొట్టుకున్నవారికి నిరీక్షణ కల్గించుట నా బాధ్యతగా భావించి దేవుని సేవలో సాగిపోతున్నాను. నీవు యితరులకై ప్రార్ధించు తలాంతులను వాడుకో నేస్తమా!

# 57. నరకము గూర్చి తెలిసికో

పాస్టరు ఎస్.జేమ్స్



లూకా 16:19-33 " అప్పుడతడు పాతాళములో బాధపడుచు కన్నులెత్తి దూరము నుండి అబ్రహాము రొమ్మున లాజరును చూచెను."

క్రీస్తు బోధించిన అనేక బోధలలో ధనవంతుని పేరు లేదుగాని లాజరు అనే పేదవాని పేరు వివరించారు. నరకము అనగా పాతాళములో నున్న ధనవంతుడు దర్శనమును చూచి అక్కడ పరిస్థితి వివరించాడు. యేసు చాలా సందర్భాలలో నరకము గూర్చి, ధనము గూర్చి ప్రస్తావించారు. నాలుగు సువార్తలలో కూడా ధనము గూర్చి తెల్పారు. పరలోకము గూర్చి 11 సార్లు వ్రాయగా నరకము గూర్చి 54 సార్లు ప్రస్తావించారు. అనేక ప్రసంగాలు నరకము గూర్చి హెచ్చరించగా వింటారు. ఈ భూమి మీద జీవితము ఎన్నటికీ శాశ్వతము కాదు గానీ జీవించే కాలపరిమితికీ ఈ నిత్యత్వంతో శాశ్వతమైనది.

యీ లోకంలో జీవించిన కాలంలోనే నరకమా? పరలోకమా? అని ఆలోచించాలి. పరలోకం కోరితే మారుమనస్సు అనుభవంతో నిత్యత్వాన్ని నిరీక్షించాలి. ప్రతి పనికి సిద్ధపాటు వుంటుంది. బాల్యములో విద్య, ఆ తర్వాత ఉద్యోగము, వ్యాపారము, వివాహము, వృద్ధాప్యము యీ విషయాలు ఆలోచనతో ప్రణాళికలు నిర్ణయిస్తాయి. జీవిత భీమా, పెన్షన్, వ్యాధి నివారణ జాగ్రత్తలు మరణ సమయము వరకూ తాపత్రయ పడుతూనే ఉంటాము.

**నా స్వీయానుభవము :-**

నేను క్రీస్తును రక్షకునిగా అంగీకరించక పూర్వము నామకార్థ క్రైస్తవునిగా జీవించాను. విద్యార్థిగా నుండగా నా స్నేహితుడు వర్గీస్ మంచి విశ్వాసి. నన్ను వెంబడించి, నన్ను కనిపెట్టి తన విలువైన సమయాన్ని వెచ్చించి ఎన్నో అవహేళనలను భరించి నేను రక్షణ పొంది స్థిరపడే వరకు వెన్నంటి వుండేవాడు. కాథలిక్ అనుభం రక్షణ స్థిరతకు చాలా దూరంగా నున్న నన్ను నరకము గూర్చి వివరించి పరలోక భాగ్యమెంత ఔనత్యం గలదో గ్రహించుటకు భారంతో ప్రార్థించాడు. వెంటపెట్టుకొని క్రైస్తవ సంఘమునకు పరిచయం చేసి సహ విశ్వాసుల భక్తిని ప్రార్థనను గ్రహించువరకు కనిపెట్టిన శ్రమానుభం వల్ల నేడు నేను దైవ పరిచర్యలో దైవసేవకునిగా 30 సంవత్సరాలకు పైగా సేవలో నుండి ఆనందిస్తున్నాను. నిత్యత్వములో జీవించుటకు అనేకులను నరకం నుండి రక్షించాలని నా ఆపేక్ష.

నా అనుభవంతో నా ఆధ్యాత్మిక జీవితాన్ని అభివృద్ధి చేసిన రెండు మంచి పుస్తకాలు అందరూ చదివాలని నా కోరిక. డాక్టరు రోలింగ్ గారి అనుభవము రెండవది మేరీ బాక్టరు గారు నరకము గూర్చి ఆమె అనుభంతో చూచిన దర్శనముల వివరాలు. ప్రభువు ఆమెతో మాట్లాడారు. మంచి సందేశాన్నిచ్చారు. భూలోకంలో నా బిడ్డలెందరో రక్షణ స్థిరత లేని వారిగా నున్నాను. వారిని రక్షణలోనికి నడిపించాలి. నరకం నుండి తప్పించాలి. రక్షణ లేకుండా నిర్లక్షముగా జీవించేవారికి తీవ్రంగా హెచ్చరించే సమయమిదేనని గ్రహించాలి. అగ్నిలోనుండి లాగినట్లు అనేకులను క్రీస్తు చెంతకు నడిపించి నేడే అనుకూల సమయము, రక్షణ దినమని తెల్పాలి.

మొదటిగా నేను చెప్పిన డాక్టరు గారి అనుభవం చాలా ఆకర్షణీయంగా అనుసరించదగిన సాక్ష్యము నివ్వగలవు. డాక్టరు రోలింగు గారు గుండె పరీక్షించే డాక్టరుగా నుండేవారు. ఎమర్జన్సీ వార్డులో పనిచేసేవారు. ప్రమాద స్థితిలోనున్న రోగులు వచ్చే ఎమర్జన్సీ. పరీక్షా స్థలంలోనే కొందరు మరణము సంభవించేది. చాలా ఖంగారుగా రోజూ నర్సులు, డాక్టరు పరుగెత్తి సేవలు చేస్తారు. కొందరు కొన ఊపిరిలో నున్నవారిని ఆస్పత్రిలో చేర్చినపుడు వారి మరణ సమయంలో మాట్లాడిన అనుభవాలన్నీ డాక్టర్లు గమనించే వారు. వాస్తవానికి ఆ డాక్టరు నాస్థికుడు. అనగా దేవుడు లేడని వాదించే వారిని నాస్తికుడు అంటారు. అయినను ఆయన డైరీలో ప్రతిరోగి అనుభవాల్ని వ్రాసివుంచేవారు. ఆయర పరీక్షించిన వేలాది రోగులలో ఒకరోగి అనుభవం చూడగా భయంకరమైన కేకలు వేసేవాడట.

"అయ్యో, నేను భయంకర అగ్నిలో కాలిపోతున్నాను. నేను నరకములోనే వున్నాను. నాకు సహాయము చేయండి. డాక్టరు గారూ నా కోసం మీరు ప్రార్థించగలరా? వెంటనే నన్నీ నరకం నుండి తప్పించండి అని ఏడుస్తూ ప్రాధేయపడ్డాడు. డాక్టరుగారు "నేను ప్రార్థన చేయాలా? నాకు తెలియదే ! నీవు నరకములో నున్నాను కాలిపోతున్నాను బాధ భరించలేక పోతున్నానని మీరనుచున్నారు గానీ నాకేమీ అర్థం కాలేదు అని డాక్టరు ప్రక్కనున్న నర్స్‌తో, అమ్మా నీకు ప్రార్థించుట తెలిస్తే దయతో ప్రార్థించు అన్నాడు. డాక్టరు గారు, అతను రోగి కదా! మీరే శ్రద్ధ వహించాలి. మీరే ఎందుకు ప్రార్థన చేయకూడదు? అని ప్రశ్నించింది.

డాక్టరు గారికి బాల్యపు దినాలు జ్ఞాపకమొచ్చాయి. స్కూలులో ప్రక్క విద్యార్థులతో ప్రార్థించుట తలంచుకొని రోగి కొరకు అహంకారాన్ని తగ్గించుకొని తనకు తెలిసిన ప్రార్థనచేస్తూ ఆ మాటల్ని తిరిగి వల్లించమని తెల్పాడు. "యేసూ ప్రభువా, నీవే నన్ను నరకము నుండి రక్షించు సమర్థుడవని నమ్మి నిన్ను రక్షకునిగా స్వీకరిస్తున్నాను. నన్ను రక్షించు" ఆమెన్.

ఈ మాటల్ని చెప్పిన రోగి నెమ్మది పొంది కళ్ళల్లో భయము తొలగిపోయి నిరీక్షణతో నిలిచాడు. ఆ డాక్టరుకు ధన్యవాదాలు తెల్పాడు. డాక్టరు గారూ, మీరు నన్ను మరణం నుండి రక్షించారు అన్నాడు. డాక్టరు గారికి మరొక అనుభవ మేమనగా కొందరు రోగులు పరలోక దర్శనాలు చూస్తూ ఆనందంతో "అరె బంగారు వీధులు కన్పిస్తున్నాయి ఎంత ప్రకాశ మానమైన కాంతితో అందమైన భవనాలున్నాయి. అందరూ స్తుతిగానాలు దూతల వీణాధ్వనులు మధురాను భవమని తెల్పేవారట" రక్షణానుభవం అనేది నిజమైనది. నిజమైన పశ్చాత్తాపంతో సుంకరి చేసిన ప్రార్థన చేస్తేచాలు.

"పాపినైన నన్ను కరుణించుము"

నిజమే దేవుని నమ్మిన వారికి దేవుడు సిద్ధపర్చిన అనుభవాలు కంటికి కనబడవు. మనుష్య హృదయాలకు గోచరము కాదు. పరలోకంలో జీవించే గొప్ప అనుభవం నీకు నీ ప్రియులకు కావాలనే కోరిక మీకుందా? నరకము తప్పించు కోవాలనే ప్రయత్నంగా హెచ్చరించి క్రీస్తును నమ్మి నిత్యత్వం చేరమని సువార్త బోధించుటకు త్వరపడు నేస్తమా ! నరకము తప్పించుకోండి. నరకము వాస్తవమైనది. జాగ్రత్తగా జీవించండి. ప్రభువు రక్షించుగాక. ఆమెన్.

# 58. క్రీస్తును గూర్చి పాతనిబంధన లేఖనాలు

**నాలో ప్రవచనము లన్నీ నెరవేరాయి. ఆదికాండము నుండి మలాకీ వరకు క్రీస్తు ఉనికి ఉంది.**




**1. ఆదికాండము** :- క్రీస్తు మరియ అనే స్త్రీ సంతతిగా జన్మించారు.

**2. నిర్గమాకాండము** :- క్రీస్తు సిలువలో మనకు మారుగా మరణించి త్యాగము చేసిన పస్కా గొర్రెపిల్లగా నిలిచారు.

**3. లేవీకాండము** :- నా విమోచకుడు సజీవుడు. ఆ జీవించుచున్న క్రీస్తు విమోచనకు వాడబడిన వెండి బంగారముగా విలువైన వాడే క్రీస్తు.

**4. సంఖ్యాకాండము** :- మనకు దాగు చోటు క్రీస్తే. పునాది క్రీస్తే, కుందేలు దాగు చోటైన బండగా కొట్టబడిన బండలో నీరు వచ్చినట్లు కొట్టబడిన బండ క్రీస్తులో రక్తము స్రవిస్తుంది.

**5. ద్వితీయోపదేశ కాండము** :- నిన్న నేడు రేపు ఒకేరీతిగా నున్న క్రీస్తు సదాకాలము జీవించు క్రీస్తు, త్వరగా వస్తానన్న ప్రవచన కర్త క్రీస్తే. రాబోవు ప్రవక్తగా నున్నారు.

**6. యెహోషువా** :- ఇశ్రాయేలు సైన్యమునకు ముందు నడిచిన దేవుడు సేనాధిపతి, నాయకుడు, నన్ను పోలి నడుచుకోమన్న సైన్యాధి పతిగా క్రీస్తు కన్పించగలరు. మన ప్రధాన యాజకుడు ఆయనే.

**7. న్యాయాధి పతులు** :- శత్రు సైన్యముల నుండి విమోచించు రక్షణ కర్తగా క్రీస్తు కన్పిస్తారు.

**8. రూతు** :- క్రీస్తు రూతు వంశంలో నుండి రాగా దావీదు కుమారుడు సమీప బంధువుగా నిలిచారు.

9, 10 - I II **సమూయేలు**

11, 12- I II **రాజులు**

13, 14 - I II **దినవృత్తాంతములలో** :- మన పక్షముగా యుద్ధశూరుడైన క్రీస్తు మన పక్షముగా నిలుచును.

**15. ఎజ్రా** :- పాడైన మందిరాన్ని పున:నిర్మాణం చేయువాడు, ఆత్మలపట్ల భారము వహించు క్రీస్తును సూచిస్తుంది.

**16. నెహెమ్యా :-** కట్టుదము రండని పాడైన ప్రాకారములను బాగుచేయు క్రీస్తును వర్ణించ గలదు.

**17. ఎస్తేరు :-** ప్రార్థన ద్వారా జాతిని రక్షించే ఉత్తర వాదిగా క్రీస్తు ఉపాసప్రార్థనల ద్వారా తండ్రితో ఏకాంతముగా చేరి ప్రార్థించి విజేతగా నిల్చిన క్రీస్తును సూచిస్తుంది.

**18. యోబు :-** సజీవుడైన విమోచకుడు, జీవించుచున్న క్రీస్తు నిన్న నేడు రేపు, నిత్యత్వంలో సదా కాలము జీవించువాడు మన రక్షకుడైన క్రీస్తే.

**19. కీర్తనలు :-** సర్వ సంపదగా నున్న క్రీస్తు, వాక్య విలువ, ప్రార్ధన సహవాసం అన్ని నేర్పిన క్రీస్తు పాఠాలు గుప్తమై యున్నాయి.

**20. సామెతలు :-** జ్ఞాననిధియైన క్రీస్తు అందరి కన్నా సొలోమోను కన్నా గొప్పవాడు క్రీస్తు.

**21. ప్రసంగీకులు :-** అన్నింటికీ ముగింపుగా నున్న క్రీస్తు, లోకంలో అన్ని వ్యర్థము. శాశ్వతమైనది క్రీస్తులో గడిపే నిత్యత్వము, మరణము వివరణ, ఆవల నిత్యత్వము. మంచి పేరు నిచ్చే క్రీస్తులో సువాసన గల జీవితం శ్రేష్టమని బోధిస్తుంది.

**22. పరమ గీతము :-** సంఘ వరుడైన క్రీస్తు పదివేలలో అతిశ్రేష్టుడు. ఆయన విశిష్టత తెల్పుచున్నది.

**23. యెషయ :-** యెహోవాచే అనుగ్రహించ బడిన క్రీస్తు ఆశ్చర్య కురుడు, అలోచన కర్త, బలవంతుడు, నిత్యుడు, సమాధాన కర్త క్రీస్తేనని చాటి చెప్పిన వివరణ అభయమిచ్చి పురుగులమైన మనలను ప్రేమించే క్రీస్తు ప్రేమ తెలుస్తుంది.

**24. యిర్మీయా :-** నీతిగల కొమ్మ అయిన క్రీస్తు, నిగూఢ విషయాలు తెలుపు క్రీస్తు, విలపించుట ద్వారా నిరీక్షణ నందించే క్రీస్తు సన్నిధి విరిస్తుంది.

**25. విలాప వాక్యాలు :-** వ్యసనా క్రాంతుడైన క్రీస్తు, దు:ఖమునకు ప్రతిగా ఉత్సాహ ముంటుంది. క్రీస్తును ఆశ్రయించుట విలపించి కుటుంబాలకై ప్రార్థించుట అవసరమని క్రీస్తు బోధించారు.

**26. యెహెజ్కేలు :-** జీవజలమైన క్రీస్తు ఎండిన నిర్జీవమైన ఎముకలు జీవము క్రీస్తు మరణము నుండి జీవమిచ్చుననే బోధ లభిస్తుంది.

**27. దానియేలు :-** అన్ని రాజ్యాలను తుత్తినియులుగా చేయగల సజీవరాలు అయిన క్రీస్తు, రాకడ సూచనలు క్రీస్తు ఆగమన సూచనలు లభిస్తాయి.

**28. హోషేయ** :- చెట్టుకు చేరిన మంచుగా అతి సన్నిహితుడుగా క్రీస్తు మన జీవితాలు ప్రభావితం చేస్తారు.

**29. యోవేలు** :- తన ప్రజలకు పెంతుకొస్తు అనుభవాలు, యవ్వనులు బాలురు ఉజ్జీవంతో శక్తితో ప్రవచిస్తారు. నూతన అనుభవాలు శక్తితో పొందగలరని క్రీస్తు పెంతుకొస్తు అనుభవాల్ని ప్రవచనంగా తెల్పిన గ్రంథము.

**30. ఆమోసు** :- దర్శనముల ద్వారా రాబోవు సంగతులు తెలియ పర్చబడునని పామరులను ప్రవచించు వారిగా క్రీస్తు మార్చునని తెలుపును.

**31. ఓబద్యా** :- మన రక్షకుడైన క్రీస్తు సామాన్యులను అసామాన ప్రజ్ఞగల ప్రవక్తలుగా యజమానులుగా పిలిచాడని తెల్పును.

**32. యోనా** :- ప్రభువు చిత్తంలో వ్యక్తిని సరిచేసి వాడుకొని జీవిత పాఠాలు బోధించగలడనియు, మూడు రోజులు సమాధినుండి మృత్యుంజయుడయిన క్రీస్తు జీవితానికి యోనా చేపలో నుండి బ్రతికి సేవించుట సూచించును.

**33. మీకా** :- సకల జనాంగములకు దైవ ప్రత్యక్షత నిచ్చిన క్రీస్తు, పుట్టుకను గూర్చిన ప్రవచనము, క్రీస్తు రక్షకుడు, ఉదయించి, జీవించు దేవుడు వివరణ.

**34. నహూము** :- ఆపద్భాందవుడైన క్రీస్తు, అన్ని ఆపదల నుండి రక్షించి ఆదరించి సంరక్షించు వాడని సామాన్య వ్యక్తులను ప్రవచించు భక్తులుగా మార్చ గల క్రీస్తు ప్రసన్నత సూచిస్తుంది.

**35. హబక్కుకు** :- అన్ని పరిస్థితులకు చాలిన క్రీస్తు లోకము శరీరము ఆపిన, అన్ని ఆధారాలు దూరమైననూ క్రీస్తు చాలు అని వివరించగలదు.

**36. జఫన్యా** :- బలవంతుడైన క్రీస్తు సర్వశక్తి మంతుడు. బలహీనుకు, అలసిన వారికి నలిగిన వారికి బలము గానున్న క్రీస్తు శక్తిని సూచిస్తుంది.

**37. హగ్గయి** :- సకల జనులకు నిరీక్షణ అయిన క్రీస్తు నిరాశలో నిస్పృహలో ఆశా జనకమైన క్రీస్తు, దీనులను ఉద్ధరించు వాడైన క్రీస్తు సర్వము ఆయనే అయిన క్రీస్తే మన ఆధారము, నిరీక్షణ, విమోచన.

**38. జెకర్యా** :- మూలకు తలరాయి అయిన క్రీస్తు ఎన్నో శతాబ్దాల తర్వాత క్రీస్తు గాడిదను వాహనముగా యెరుషలేము ప్రవేశించునన్న గొప్ప సందేశాన్ని ప్రవచనంగా తెలిపిన వార్త వాతావరణ మూలము సమస్తమునకు ఆరంభము అంతము క్రీస్తే.

**39. మలాకి** :- నీతి సూర్యుడైన క్రీస్తులో స్వస్థత శక్తి వుంది. క్రీస్తే వెలుగు. క్రీస్తే నీతి సూర్య కాంతిని మించినవాడు. చీకటి ఎన్నడూ ఉనికిని పొందజాలదు. ఆయనే నీతి,

కాంతి, స్వస్థత శక్తి అని వివరించిన గొప్ప భావాలు గల ప్రవచనాత్మక సందేశముంది.

బైబీలు పాత నిబంధనలో 300 ప్రవచనములు క్రీస్తు ప్రభువు జన్మించుట కొరకై చెప్పబడ్డాయి. సృష్టికర్తగా :భూమిపైకి వచ్చారు. ఆయన దొరుకు కాలమందే ఆయనను వెదకాలి. వేడుకోవాలి. పరిశుద్ధత కల్గి దేవుని చూడాలి. పాపముల ద్వారా హాని, దేవుని నిర్లక్షము చేయుట ద్వారా హాని, పరిశుద్ధాత్మను విసర్జించుట ద్వారా హాని, ధనాశ ద్వారా హాని, మనుష్యుల తలపుల ద్వారా హాని, ద్వితీయ ఆగమనమునకు సిద్ధముగా నుండకపోతే హాని. అందుకే క్రీస్తును ఆశ్రయించి నిత్యత్వం చేరు నేస్తమా!

డా॥ దానియేలు కళ్యాణపు గారి పుస్తకము నుండి సేకరించబడినది. వారికి కృతజ్ఞతలు.

# 59. బైబిల్ లోని వ్యక్తులు

## ప్రత్యేకతలు- దేవుని కృప

దేవుని చేతిలో నుంచిన అసమర్ధతలన్నీ సమర్ధతతో నింపి దేవుడు యిష్టతతో ఉపయోగించుకొని ఆనందిస్తారు.

**1) నోవా** :- నోవా యదార్ధవంతుడిగా జీవించాడు. వృద్ధాప్యములో మద్యపాపనం సేవించుట వల్ల పాపంలో పడిననూ దేవుని కృప అతని కుటుంబంపై ఉంచారు.

**2) అబ్రహాము** :- అబ్రహాము వృద్ధుడైనను శారా మాట విని హాగరును పొందిననూ, క్షమించి విస్తరించే సంతానంతో ఇస్సాకుతో ఆరంభించి దీవెనలు కన్నాడు.

**3) ఇస్సాకు** :- ఇస్సాకు పగటి కలలు కన్నాడు. పాడైన బావులు త్రవ్వించి దేవున్ని యదార్ధంగా సేవించాడు.

**4) యాకోబు** :- యాకోబు మోసగాడు కానీ దీవెన విలువ గ్రహించిన వాడు. మోసము చేసినందుకు మామగారు మోసం చేసి రాహేలును దాచినను కష్టించి సాధించి అభివృద్ధి పొందాడు.

**5) లేయా** :- లేయా, అందవిహీనురాలైనను ఆమె గర్భము తెరిచి యూదా వంటి స్తుతి పాత్రుడగు మంచి బిడ్డలను పొంది గొప్పగా స్తుతించింది. భర్త బాధితులందరికీ ఆదర్శము ఆదరణ కల్గించిన స్త్రీ.

**6) యోసేబు**:- యోసేబు అన్నలచే ద్వేషింప బడ్డాడు. కలలు కన్నాడు. ఫాతిఫరు భార్యచే అపనిందలు అనుభవించాడు. జైలులో ఒంటరి జీవితము శ్రమ బాధలు ఓర్చాడు. బాధించిన సోదరులను నిండు మనస్సుతో క్షమించాడు. రక్త సంబంధులకు

ముఖం త్రిప్పరాదని నేర్పించాడు. అన్యాయము ఓర్పుతో సహించి ఫలించెడు కొమ్మగా ఘనతకెక్కాడు

**7) మోషే** :- మోషే అందగాడు. సమస్త భోగాలు త్యాగం చేసి దేవుని పిలుపు మేరకు విద్యావంతుడైనను విధేయుడై గొర్రెల కాపరిగా మారి, దైవ పిలుపు వచ్చినపుడు నేను నత్తివాడను నాయకుడిని కాలేనని సాకు చెప్పిననూ దేవుడు ధైర్యమిచ్చి సమర్థత ప్రతిభనిచ్చి గొప్పనాయకునిగా నిల్పి అద్భుతముల చేయించి ఊరకుండి రక్షణను చూడమని సవాలు చేసి ధైర్యపర్చిన విశ్వాస వీరుడు.

**8) గిద్యోను** (Gideon) :- గిద్యోను పిరికివాడిని ఎన్నికలేని వాడిని నన్నాడు. భయపడ్డాడు. బలాఢ్యుడా అని పిలిచి ధైర్యపరచి సృజనాత్మకంగా యుద్ధం చేయు సమర్ధత నిచ్చి విజేతగా నిలిపాడు.

**9) సంసోను** (Samson):- సంసోను భార్యా లోలుడు. శరీరాశలు, నేత్రాశ గలవాడు. అపజయాన్ని పరాభవము ఎదుర్కొని దేవుని ప్రార్థించి చివరి జీవితంలో శక్తిని పొందుకోగల్గాడు.

**10) రాహాబు**:- రాహాబు వేశ్యగా జీవించింది. మనుష్యులు అసహ్యించు కోగల జీవితం జీవించినను దేవుని పట్ల దేవుని అనుచరులను రక్షించి నిబంధన పొంది క్రీస్తు వంశావళిలో చేరింది.

**11) యిర్మియా మరియు తిమోతి** (Ieremiah and Thimothy):- నేను బాలుడనే అన్నప్పుడు అనవద్దు నేను నిన్ను ఏర్పరచు కున్నానని అభయమిచ్చి ప్రవక్తగా సిద్ధపర్చి నిగూఢమైన సంగతులు బోధించే దేవుడని ప్రకటించిన విశ్వాస వీరుడు. తిమోథిపౌలు హితబోధనలను విని సిగ్గు పడనక్కరలేని పనివానిగా నిలిచి సేవచేయ గల్గాడు.

**12) దావీదు** (David):- బాలుడుగా నుండి సాహసముతో గొల్యాతును జయించి దేవుని ప్రజలకు విజయమునిచ్చి రాజైన తర్వాత స్త్రీ వ్యామోహంతో శోధనకు లోనయ్యాడు. దావీదు వ్యభిచార పాపముతో పాటు ఉరియాను చంపించి హంతకుడయ్యాడు. ప్రవక్త ద్వారా ఆత్మీయ నేత్రాలు తెరచి తప్పులన్నీ ఒప్పుకొని క్షమ పొందాడు. కన్నీటితో పశ్చాత్తాప పడినచో దేవుని కటాక్షము లభిస్తుందని నేర్పాడు.

**13) ఏలియా**:- ఏలియా గొప్ప ప్రవక్త అయినను బయలు దేవత అనుచరులతో సవాలు చేసి విజేతగా నిలిచి చివరకు జెజిబేలు రాణి బెదిరింపులకు బెదిరి నిరాశతో మరణము కోరిన పిరికి వాడయ్యాడు. అయినను దూతతో పోషింపబడి ఉత్సాహంతో గొప్ప సేవచేసి మరణము పొందగా రథాలచే కొనిపోబడి ధన్యుడయ్యాడు.

**14) యోనా**:– యోనా దేవుని చిత్తము చేయాలని పని అప్పగించగా నిర్లక్షముగా ప్రవర్తించి దేవుని సన్నిధి నుండి పారిపోయాడు. దేవుడు పారిపోయిన వారిని పట్టుకొని సరిచేసి తన పని చేయించుకోగల శక్తిమందుడని యోనా చరిత్ర నేర్పించే విలువైన ఆత్మీయ పాఠాలు గణనీయమైనవి.

**15) నయోమి**:– చేదైన అనుభవాలు నయోమిని దైవ జనుల నుండి దూరమై స్వంత యిష్టానికి ప్రలోభపడి మోయాబు కోరుకున్నది భర్త బిడ్డలను కోల్పోయి, దేవుడు నేర్పిన పాఠాలను బట్టి తిరిగి రూతును ఆత్మీయత పొంది చరిత్రలో రూతు క్రీస్తు వంశావళిలో నుండు రూతు అత్తగారిగా ధన్యురాలైంది.

**16) యోబు**:– యోబు దైవభక్తుడై దేవునికిష్టుడుగా రోజూ గొప్ప ప్రార్ధనలు చేస్తున్ననూ పరీక్షింపబడి సర్వము కోల్పోయి గొప్ప జీవిత సత్యాలు బోధించాడు. నా విమోచకుడు సజీవుడు. నా స్థితికి ధూళితో చిన్న అణువునైన నేను ఎట్లు ప్రశ్నించగలనన్నాడు. బైబీలు చరిత్రలో శ్రమలో నిరీక్షణ కల్గించే యోబు చరిత్ర ధన్యమైనది. ఆదర్శమైనది.

**17) పేతురు**:– పేతురు జీవితంలో దుడుకు పేతురనిపించుకున్నాడు. దేవుని ఎరుగనని శత్రువులకు భయపడి క్రీస్తు సన్నిధి నుండి దూరమయ్యాడు. క్రీస్తు క్షమించి జాలిచూపి తిరిగి మనుష్యులను పట్టు జాలరిగా చేసి గొప్ప ప్రసంగీకుడై గణనీయ సేవచేయు తరుణమిచ్చారు. అబద్ధికుని క్షమించే దేవుడని పేతురు జీవితం నేర్పగలదు.

**18) మార్త**:– మార్త, మరియ, లాజరు సోదరి వారంతా బేతనీ అనే ప్రాంతంలో క్రీస్తుకు ఆతిధ్యమిచ్చినపుడు విస్తారమైన పనులలో నేరారోపణ చేసింది. మరియ ఉత్తమమైన పనిగా పాదాల చెంతనే నేర్చుకున్నదని ప్రశంసిస్తూ, మరియ మార్తల జీవితాల ద్వారా జీవితంలో ప్రాముఖ్యమైనది దైవ సన్నిదని బోధించారు.

**19) మగ్దలేని మరియ మరియు సమరయ స్త్రీ**:– ఇద్దరి జీవితాలలో సరియైన కుటుంబ జీవితం లేక బహు విమర్శలకు గురైన అవ్యస్థ జీవితంలో అపవిత్రతలో నుండగా క్రీస్తు వారిని కనికరించి ప్రేమించి దివ్యమార్గం బోధించారు. సమాజంలో అంటరాని వారిని అయోగ్యులను వెదకి రక్షించే క్రీస్తు ప్రేమకు వీరి జీవితాలే సాక్షాలు.

**20) జక్కయ్య**:– జక్కయ్య సుంకరిగా అందరి అయిష్టత అనుభవించిన పొట్టివాడు. అతనిలో యేసును చూడాలన్న ఆశవల్ల చెట్టు ఎక్కాడు. పేరుపెట్టి పిలిచి యింటికి వస్తానన్న క్రీస్తు అందరినీ పిలిచే ప్రభువని నేర్పారు.

**21) దెబోరా**:– భర్తచాటున నున్న భార్యగా బారాకును బలపర్చి యుద్ధములో నైపుణ్యముతో ఇశ్రాయేలీయులకు సహాయపడింది.

**22) అబిగయేలు**:– దావీదుకు భార్యగా మరొక భర్త కల్గినను మంచితనముతో గెల్చుకున్న ప్రేమ వల్ల సొలోమోను గల జ్ఞానవంతునకు తల్లి కాగల్గి ధన్యురాలయింది.

**23) రూతు**:– రూతు అన్యజాతి యువతి, యవ్వనంలో విధవరాలు, అనామకురాలు అయినను అత్తగారైన నయోమిని ఆమె ఆరాధించే దేవునిని గౌరవించి నందున క్రీస్తువంశావళిలో నిలిచిన యోగ్యురాలు.

**24) ఎస్తేరు**:– యూదుల రక్షణకై పేద బాలిక, మొర్దెకై పెంపకములో భక్తిని పెంచుకొని తరతరాలకు గుర్తింపు గల రాణిగా నిలిచింది. చెత్తనుండి భవన అనుభవంలోకి చేరుటలో రహస్యము. ఆమె బాల్యము నుండి దేవునినే శుద్ధ మనస్సుతో ఆరాధించు అనుభవం వల్లనే దైవభక్తి గలవారు ఘనత నొందెదరు.

**25) దానియేలు**:– భక్తికల్గి సామాన్య యువకుడైనను దైవజ్ఞానముతో రాజులు గౌరవించు స్థాయికి ఎదిగాడు. అద్భుతంగా సింహము బోనులో రక్షింపబడిన చిరస్మరణీయు డయ్యాడు.

క్రీస్తు తన పరిచర్య ఆరంభించక పూర్వము 40 రోజులు ఉపవాసముండి ప్రార్థించారు. ఎంతో శ్రద్ధతో విభిన్న ప్రాంతాలలో నున్న వ్యక్తులను ఎన్నుకొని శిష్యులుగా చేసుకొని నేడు ప్రపంచమంతా క్రీస్తే రక్షకుడని నమ్ము విశ్వాసులను కొందరిని సిద్ధపర్చారు. శిష్యులలో 12 మందికి భక్తి నేర్పారు. వారిలో కొందరు చేపలు పట్టు జాలరులు, వైద్యుడు, పన్ను వసూలు చేయువాడు యీ రీతిగా వీరంతా క్రీస్తు సువార్త ప్రకటించుటకు ముందు తర్ఫీదు పొందారు. లోకాన్ని తల్లక్రిందులు చేయువారు వీరేనని పేరు పొందారు.

ప్రభువు సిలువలో మరణించి తిరిగి లేచి వీరికే కనపర్చుకొని మీరు కనిపెట్టి ప్రార్థించండి. భూ దిగంతముల వరకు సాక్షులగుటకు శక్తిని పొందెదరని వాగ్దాన మిచ్చారు. ఒంటరిగా నున్న సమరయస్త్రీ, వ్యబిచార స్త్రీ వద్ద ఒంటరిగా, ఎమ్మాయి గ్రామమువద్ద యిద్దరికి తోడుగా, యిద్దరు ముగ్గురు ఆయన నామంలో ఎక్కడ ప్రార్థిస్తే అక్కడ ఆయన ఉంటానన్నారు. శ్రమలో షద్రక్, మేషక్, అబెద్నగో అనే విశ్వాసుల మధ్య అగ్ని గుండంలో నాల్గవ వ్యక్తిగా నున్నారు. యేసుక్రీస్తు సదా మనకు తోడు. మనలను వాడుకుంటారు.

# 60. పాపము చేయకుండుట ఎట్లు?

కీర్తనలు 119:8,9



విశ్వాసులైన తల్లిదండ్రులకు చాలా విసిగించే బిడ్డలు కొందరికి వుంటారు. ఎంత ఓర్పుతో వారికి తెలియ జెప్పిననూ నిర్లక్షము చేసేవారిగా నుండి సాక్ష్యము నష్టపర్చుదురు.

జానీ అనే యువకుడు తండ్రి నోవాగార్ని తెగ విసిగించి తిరిగి ఏదో ఒకరోజు నన్ను క్షమించు డాడీ అనేవాడు. చాలాసార్లు పొరపాటు చేస్తూనే తండ్రి మంచివాడు క్షమించగలడని తలంచేవాడు. తండ్రి అతని ప్రవర్తనకు చాలా బాధపడేవాడు. ఒకరోజు తండ్రి తాను పనిచేసే గ్యారేజీకి తీసుకొని వెళ్ళాడు. ఆ గదిగోడకు సుత్తితో ఒక మేకు కొట్టాడు. తన కుమారునితో "జానీ, నేను గోడకు కొట్టిన మేకును తీసివేయి అని తెల్పాడు. జానీ సుత్తెను తీసుకొని అతి కష్టంగా ఆ మేకును ఊడదీసాడు.

క్షమ అంటే ఏమిటో అర్ధమయిందా. నీవిపుడు గోడకు కొట్టిన మేకు. ఏమనగా నీవు చేసిన తప్పు. తిరిగి దానిని తీయుట అనగా క్షమాపణ దొరుకుట. అలాగా నాన్న నాకు అర్ధమయింది. నేను పొరపాట్లు చేయనులెండి అన్నాడు. సరె ఇప్పుడు నీవు మేకు చేసిన రంధ్రము తీయగలవా? డాడీ, రంధ్రము నేమి చేస్తాము? అదట్లే ఉంటుంది కదా! అన్నాడు. అవును జానీ, పాపము కూడా అంతే – పాపము దాని ఫలితము యిదే రీతిగా నుంటుంది. దావీదు చేసిన వ్యబిచార పాపము హత్య వల్ల క్షమాపణ లభించింది. గానీ దానివల్ల మచ్చవలె ఆ పాపపు ఛాయలు గుర్తులుగా కుటుంబంలో ఎన్నో లోట్లు సమస్యలు ఏర్పడ్డాయి.

పదే పదే చేసిన నీ తప్పులకు గోడపై మేకులు కొట్టు. ఆ గోడకు ఎన్ని మేకులు కొట్టబడునో గ్రహించు. తెలిసినదా అని తెల్పాడు. మనమెల్లప్పుడూ మంచి పనులు చేస్తూ మంచిని పెంచాలి. జానీ, నీకొక కథ చెప్పనా.

ఒకసారి న్యూస్ పేపరు రిపోర్టరు ఒక రైతును ఇంటర్వ్యూ చేసాడు. "అయ్యా నీవు నీ పొలములో చాలా మంచి పంటను పండించావు. అదెలా సాధ్యము? మొక్కజొన్న పొత్తులు పండించే రైతు చెప్పిన జవాబు చాలా ఆశ్చర్యము కలిగించింది. నా విత్తనాలు కొన్ని నా ప్రక్కపొలము వారికందిస్తాను అని చెప్పాడు. నీవు ప్రతీఏడాదీ నీవు పోటీలో నిలుస్తున్నావు కదా! నీకు పోటీగా వారు వచ్చి మంచిగా పంట చూపించగలరని నీకు సందేహము కలుగదా? అని అడిగారు.

అదేమీ భయము నాకు లేదండి. నా ప్రక్క పొలములో బలహీనమైన మొక్కలు వేస్తే పంటలో గింజలు గాలికి ఎగిరి ప్రక్కపొలములో నాటబడి క్వాలిటీ తగ్గిపోయి బలహీనమైన పంటగా నిలుస్తుంది. ప్రక్క మంచి విత్తనాలు గల పొలము పంటగాలి వ్యాప్తివల్ల గింజలు నా పొలంలోపడితే నాకు మరింత శ్రేష్టమైన పంట లభిస్తుంది. అందుకే మంచి పంట నందించుటకు నా ప్రక్క పొలము వారికి సహాయపడతానండీ అన్నాడు. చూచావా జానీ, నీ పొరుగు వారిని ప్రేమించుట మేలని గ్రహించావా? యింటిలో తల్లిదండ్రులను సన్మానించాలి వారిని సంతోషపెట్టే పనులు చేయాలి. తోటి వారిని ప్రేమించాలి. వారు తిరిగి మనలను ప్రేమిస్తారు కదా !

నా క్రైస్తవ సోదరులలో నేనెంత ఐక్యతతో ప్రేమతో క్రీస్తు ప్రేమను గూర్చి సాక్ష్యమిస్తూ జీవిస్తున్నా నేను నీవల్ల సిగ్గుపడుచున్నాను. ఫలానా నోవాగారి కుమారుడు చెడుస్నేహాలు వల్ల తప్పులు చేస్తున్నాడని అన్నప్పుడు నీవు నన్ను సన్మానించుట లేదని అర్ధము. సండేస్కూలులో పది ఆజ్ఞలు నేర్చుకొన్నావు కదా ! నీ తల్లిని తండ్రిని సన్మానించాలి అని ఉంది కదా ! ఏ రీతిగా సన్మానిస్తావు? నీ మంచి పనుల ద్వారానే కదా! ఇకనుండి పదేపదే తప్పులు చేస్తే నేను ప్రేమద్వారా క్షమిస్తానని అలుసుగా తీసుకొని దేవుని కవిధేయుడవుగా జీవిస్తూ నన్ను దు:ఖపర్చక యితరుల ప్రేమ పొందుటకు మంచి పనులు ఆరంభించు అని బోధించాడు. జానీ ప్రవర్తన మార్చుకున్నాడు.

జానీ ఆ తర్వాత తన స్నేహితులతో కలిసినపుడు వాళ్ళ నాన్న నేర్పిన సుత్తి మేకు రంధ్రము వివరాలు దానివల్ల నేర్చుకొన్న పాఠాలు వివరించాడు. అంతేకాదు రైతు పక్కరైతుల పట్ల చూపిన మంచి మాదిరి గూర్చి తెల్పాడు. జానీ మాటలువిన్న స్నేహితులు "జానీ, నిజంగా మీ నాన్న గారు చాలామంచి విషయాలు చెప్పి మాకు ఆత్మీయ నేత్రాలు తెరిచేరీతిగా బుద్ధినేర్పారు. క్రీస్తు విశ్వాసులుగా మాదిరిగా జీవించి తల్లి దండ్రులను సన్మానించుదాము. అని నిర్ణయించుకున్నారు. శుభం లభించింది.

# 61. బైబిలులో జంతువుల జీవితాలు

## నేర్పే జీవిత పాఠాలు

**1. గాడిద** :-శ్రమపడి పనిచేసి సేవచేయాలని గాడిద కష్టం చేసి నేర్పిస్తుంది. (ప్రసంగీకులు 9:10)

**2. లేడి** :- మెళకువగా ఉండాలి. చురుగ్గా ఉండాలని లేడి నేర్పిస్తుంది.(హబక్కుకు 3:19)

**3. ఎద్దు** :- ఎద్దువలె దైవసేవలో శ్రమ ప్రయాస ఎదుర్కోవాలి. (2 తిమోతి 4:2)

**4. పాము, పావురము** :- పాముల వలె వివేకము గాను పావురాళ్ళ వలె నిష్కల్మషంగా నిర్మల హృదయముతో విజ్ఞాన అవగాహనలతో జీవించాలని పాము, పావురము రెండూ నేర్పుచున్నాయి. (మత్తయి 10:16)

**5. సింహము** :- నీతిమంతులు ధైర్యముగా సింహము వలె ఉండాలని ప్రభువు కోరిక (సామెతలు 28:1)

**6. ఉడుము** :- పట్టుదల గల్గి ప్రార్ధించాలి. సమస్యల నెదుర్కొని సాధించాలని ఉడుముపట్టు నేర్పిస్తుంది. (సామెతలు 4:4)

**7. హంస** :- మంచి చెడుల వివేచించే వివేకము కావాలని హంస పాలు నీరు విడగొట్టుచూ నేర్పించగలదు (యిర్మియా 15:19)

**8. కుక్క** :- అలసిపోక గోజాడి విశ్వాసంతో ప్రార్ధించి కుక్క అనిపించుకున్నాను సహించు విశ్వాసము కావాలి (యోహాను 14:1)

**9. గువ్వ** :-ప్రార్ధనలో గువ్వవలె తడి కళ్ళుకల్గి ప్రార్ధనతో మాట్లాడాలి. (రోమా 8:26)

**10. చీమ** :- చీమవలె భవిష్యత్తుకై ఆహారము కూర్చుకొన్న జ్ఞానమును చూచి నేర్చుకొని ప్రతి వ్యక్తి చీమవలె తగ్గింపుతో నిత్యత్వంకై నిరీక్షిస్తూ సిద్ధపడాలి. (సామెతలు 6:6)

**11. గొఱ్ఱె** :- లోకపాపములు మోసుకొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల అని క్రీస్తుగూర్చి తెల్పారు. గొౙ్రెల మంచి కాపరి దేవుడే గొఱ్ఱె కాపరి స్వరం వింటుంది. దీనతతో కాపరిని అనుకరిస్తూ అనుసరించి జీవించాలి (యెషయా 53:7)

**12. కుందేలు** :- కుందేలు బండ సందులో దాక్కొని బండనాశ్రయించినట్లు క్రీస్తనే బండ సందులో ఆశ్రయం కల్గించుకొని జీవించాలి. (కీర్తన 104:18)

**13. కోడిపుంజు** :- వేకువనే లేచి స్తుతిగానాలు చేయాలంటే కోడి కూసే ప్రాత:కాల సమయంలో కోడి స్వరం హెచ్చరికగా స్వీకరించగలము. కోడిపుంజు మేల్కొలుపుతుంది. (మత్తయి 26:74)

**14. మిన్నల్లి** :- తగ్గింపు విధేయత కావాలి. క్రీస్తు తన్నుతాను తగ్గించుకొని సిలువ

మరణాన్ని భరించాడు. మిన్నల్లి వినయ విధేయతలు గలది. దావీదు "ప్రభూ యింతగా నేను నా కుటుంబము దీవించ బడుటకేపాటివాడినన్నాడు.(1 సమూయేలు 24:14)
**15.నెమలి** :–నెమలి నాట్యమయూరి అంటారు. వింతైన అందము నెమలిలో ఉంది.
**16.నెమలి** :–నెమలి సౌందర్యము వలె క్రీస్తు సౌందర్యము మన జీవితాల్లో ఆకర్షణీయంగా కన్పించాలి.(పరమగీతము 5:10)
**17.గుఱ్ఱము** :–గుఱ్ఱము వడిగా పరుగెత్తగలదు. చురుకైన జంతువు. సువార్త ప్రకటించుటకు త్వరపడాలి. సువార్త ప్రకటించు పాదాలు సుందరములు. (యోబు 29:34)
**18.ఒంటె** :–ఒంటె ఓర్పుగల జంతువు. ఎలియాజరు, అబ్రహాము సేవకుడు ఒంటెలను సహితం మోకరింపజేసాడు. మోకాళ్ళు కాయలుకట్టి గుర్తులు పడు రీతిగా మోకాళ్ళ అనుభంతో ప్రార్థించాలి. ఓర్పు సహనం అవసరము.
**19.ఆవు** :–వాక్యమును దివారాత్రులు ద్యానించుట అనగా ఆవువలె నెమరు వేయాలి అని గుర్తించాలి. వాక్య ద్యానం గొప్ప మేళ్ళనిస్తుంది.
(కీర్తనలు 1:12)
**20.పక్షి** :– పక్షిరాజు జీవితం ప్రత్యేకమైనది. రెక్కలు పోగొట్టుకొని ముక్కు విరగగొట్టుకొని ఒంటరిగా నిలిచి తిరిగి పొందాక యవ్వన శక్తి అందుకున్న రీతిగా విశ్వాసి పాత స్వభావం వదలి నూతన శక్తి పొందాలి. యెహోవా కొరకు ఎదురుచూస్తే అట్టి శక్తి లభిస్తుంది. (కీర్తనలు 103:5)
**21.తేనెటీగ** :–దేవుని వాక్యము ఝుంటె తేనె ధారలకన్నా మధురమైనది. తేనెటీగ అనేక పుష్పాలలో మకరందాన్ని సేకరించినట్లుగా అనేక ఆత్మీయ వాగ్దానాల నమ్మికతో హృదయాన్ని నింపుకోవాలి. (సామెతలు )
**22. పిచ్చుక** :– క్రీస్తు కనుదృష్టి పిచ్చుకపై నున్నది. గనుక పిచ్చుకలను పోషించే దేవుడు మనలను దేనివిషయమైనను చింతించ వద్దని తెల్పుచున్నారు. పిచ్చుకవలె దేవునిపై ఆదారపడి జీవించాలి. (కీర్తనలు 102:7)
**23.మిడత** :– మిడతల దండు సహోదరుల ఐక్యతను సూచిస్తుంది. అవి బారులు తీరి గుంపుగా క్రమంగా ఎగురుట ఆశ్చర్యం కల్గిస్తుంది. ప్రక్క పక్షికి కాళ్ళ రెపరెపల ద్వారా దారిని తెలియజేస్తాయి. విశ్వాసులు వాక్యంతో హెచ్చరించుకొంటూ క్రీస్తు ప్రేమలో సాగిపోవాలి. (సామెతలు 30:26)
**24. సాలీడు** :–(బల్లికి మరొక అర్థము) సాలీడు పట్టువిడువక గూడు కట్టిన రీతిగా నిత్యత్వంలో నివాసం కొరకు ఈ లోకంలో పట్టుదలతో భక్తితో జీవించాలి.
(సామెతలు 30:26)

**25. పురుగు** :– యాకోబు అని సంబోధించి పురుగ వంటి యాకోబు భయపడకు నీకు తోడున్నానని అభయమిచ్చారు. మన జీవితాలు పురుగు వంటి అల్పజీవులుగా నున్నాయి. ఎంత దీనస్థితిలో అనామక స్థితిలో గుడ్డుచు లేని వారంగా ఒంటరిగా బాధలో నున్న వారికీ పురుగు అనే పదం నిరీక్షణ కల్గిస్తుంది.

యీ రీతిగా 25 జంతువులు కీటకాల లక్షణాలలో వున్న విలక్షణ విలువలను గుర్తించి ఆదర్శంగా జీవించుచూ క్రీస్తు ప్రేమలో సాగిపోదామా !

# 62. దేవుడందించు క్షమాపణ

(సేకరణ: డా॥ జయపాల్ గారి మ్యాగజైన్ ఆధారంగా)

కీర్తనలు 40:17 "వీరేమి చేయుచున్నారో వరెరుగరు వీరిని క్షమించు అన్న ప్రేమచూపిన క్రీస్తు మనస్సు చూపే వారున్నారు.



అమెరికా ప్రెసిడెంట్‌గా చాల మంచి ప్రసిద్ధి ప్రతిభ కనపర్చిన దయగల వారిలో అబ్రహాము లింకన్‌గారు ప్రముఖులు. ఎందరో ఆర్మీ ఆఫీసర్లు పెద్దలు ఆయనను ఆహ్వానించుటకు వేంచేసిన ప్రత్యేక స్థలములో ఆయన దర్శనముకై వేచియున్నారు. ఒక అతిపేదవాడు కూడా ఆయనను దర్శించుటకు వేచియున్నారు. ఆయన ప్రముఖుల నందరినీ ఉపేక్షించి తప్పించుకొని తిన్నగా పేదవానిని చేరాడు. అతను బాలుడైనందున "బాబూ నన్ను చూచుటకై వేచియున్నావా అని ప్రశ్నించాడు. అయ్యా, మీ కొరకై వచ్చానండి నేను ఆర్మీలో డ్రమ్ముమ్మవాయించే వ్యక్తిని. నాకు ఆరోగ్యము సన్నగిల్లింది. ఆస్పత్రిలో చేరాను. నా దగ్గర సొమ్ములేదు. నాకు చాలా దు:ఖము కల్గి మీ సహాయము కోరి వచ్చానండి" అని తెల్పాడు.

మీకు తల్లిదండ్రి లేరా? అని అడిగినపుడు నా తండ్రి ఆర్మీలో మరణించాడు. నా తల్లి కొద్దికాలానికి చనిపోయింది. నేను ఒంటరిగా మిగిలాను. ప్రెసిడెంటు దయతో హృదయము ద్రవించింది. కళ్ళనిండా నీరు నిండాయి. ఆర్మీ జనరల్ గారికి ఒకనోటు వ్రాసాడు. ఈ పేద బాలునికి తగిన సహాయమునందించాలిన వ్రాసాడు. ఆ సమీపంలో నున్న ప్రముఖులంతా చాలా ఆశ్చర్య పడ్డారు. సాధారణమైన పేదవానికి అంత ప్రేమనుచూపుట ఏమి? అని తలంచారు. పేదవాడినైన నన్ను దేవుడు గుర్తించుకున్నాడని సంతోషిస్తాడు. పరలోకపు తండ్రి ఈ భూలోకానికి విచ్చేసి పేదలను బలహీనులను లక్ష్యపెట్టేవాడు.

దూతలు దేవుని పరిశుద్ధుడని పొగిడారు. యెషయా ప్రభువా నీవు పవిత్రుడవు. నేను అపవిత్ర పెదవులు గల వాడినన్నాడు. గొప్ప దేవుడు మానవ రూపంతో భూమిపై జన్మించి రక్షకుడయ్యాడు. నిన్ను నన్ను కనుగొని రక్షించుటకు తన ప్రేమను చూపించారు. ఎంతో విలువైన త్యాగం చేసారు. అందుకే మన హృదయాలను కలవరపడనీయవద్దన్నారు. ఆయన ప్రేమ మనపట్ల జాగ్రత్త వహిస్తూ అవసరాలన్నీ తీర్చగలదు.

1యోహాను 4:9

క్షమ ఎంత గొప్పదో క్రీస్తు క్షమను ప్రేమనూ అనుకరించిన భక్తులెందరో కలరు.

1994వ సంవత్సరములో దక్షిణ ఆఫ్రికాలో పరిస్థితులు తారుమారై కలవరము రేగింది. నెల్సన్ మండేలా ద్వారా క్రొత్త నిర్ణయాలేర్పడ్డాయి. సత్యము మరియు విమోచన కార్యక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఆదేశము పురోగమించుటకు క్రొత్త ప్రణాళికలు ఆరంభించారు. వారు పని చేస్తున్న కార్యక్రమంలో అతి దారుణంగా హింసకు గురియైన వారి పట్ల ప్రతిచర్య తీసుకొనవలెనని ఆజ్ఞలు జారీచేసారు. దక్షిణ ఆఫ్రికాకు చెందిన వృద్ధురాలికి జరిగిన అతి ఘోరమైన అన్యాయాన్ని పరిగణనలోనికి తీసుకొన్నారు. ఆమె కుమారుడు, భర్త అతి క్రూరంగా చంపబడ్డారు. ఆమె ప్రియమైన కుటుంబాన్ని కోల్పోయింది. వీరి మరణాలకు కారణమైన వ్యక్తి పేరు(Vande Brock) వాండెబ్రోక్ స్వయంగా తన నేరాల్ని ఒప్పుకున్నాడు. కేవలము 18 సంవత్సరాల వయసున్న ఆస్త్రీ కుమారుడినితుపాకీతో చంపి, ఆతర్వాత ఆ శవాన్ని కాల్చారు. ఆ శవం కాలేవరకు అతిని స్నేహితులతో ఆ మంటచుట్టూ చేరి వేడుకగా పార్టీ చేసుకొని పైశాచికంగా ఆనందించారని ఒప్పుకున్నాడు. అంతేకాదు 8 సంవత్సరాల తర్వాత అతనితో పాటు కొందరు స్నేహితులు ఆమె కుటుంబము గూర్చి పరిశోధించి, ఆమె యిల్లు దర్శించారు. ఆమె భర్తను బందీగా తీసుకొని వెళ్ళారు. కొన్ని రోజుల తర్వాత ఆమె యింట్లో వుండగా తలుపు తట్టి మధ్యరాత్రి పడకపై నుండగా నదీతీరానికి తీసుకొని వెళ్ళి చెట్టుకు బంధించి ఆమె చూస్తూ వుండగా ఆమె కళ్ళకెదురుగా గ్యాస్‌లో ముంచి నిప్పంటించారు. అంతటి భయంకర బాధకు గురైన ఆమె భర్త క్రీస్తు విశ్వాసి గనుక హతసాక్షిగా మరణించు వేళలో సైఫను పలికినట్లు క్రీస్తు చెప్పినట్లు వీరిని క్షమించు ప్రభూ అని మొఱ్ఱపెట్టాడు.

ఈ సమస్య తీర్పునకు తేబడింది. నేరము చేసిన వ్యక్తిని ప్రశ్నించారు. బాధ ఎదుర్కొన్న ఆస్త్రీతో మాట్లాడారు. అమ్మా నీ బిడ్డను నీ భర్తను నీచాతినీచంగా చంపిన శత్రువు పట్ల నీమేమి తీర్పు తీర్చగలవని ప్రశ్నించారు.

ఆమె మెల్లగా నోరు తెరిచింది. మూడు విషయాలు చెప్పాలి. నా కుటుంబాన్ని నాశనము చేసిన వ్యక్తి నన్ను నాభర్తను కాల్ని చంపిన స్థలమునకు తీసుకొని వెళ్ళాలి. ఆ మట్టిలో కలిసిన బూడిద నాకు కావాలి. ఆ బూడిదతో ఒకమంచి సమాధిని నిర్మించుకొని నా భర్తను గౌరవించుకోవాలనే ఆశఉంది. రెండవదిగా నా కుటుంబాన్ని లేకుండా చేసిననూ నాకు ప్రేమించే హృదయముంది. రెండుసార్లు ఒక నెలలో నన్ను మరణ ప్రాంతంలో నుంచిన గుహ (Ghetho) వద్దకు నన్ను చేర్చాలి. అతనికి నేను మంచి తల్లిగా నుండి ఒకరోజు అతనితో గడపాలని ఉంది.

మూడవ కోరికగా అతను దేవుడు అందించిన క్షమను పొందాడని గ్రహించాలి. నేను అతని దగ్గరకు వెళ్ళుటకెవరైనా సహాయపడినచో అతనిని చూచి నా ప్రేమ కౌగిలిలో బందించి నేను క్రీస్తు ప్రేమతో నిజముగా ప్రేమిస్తున్నానని స్పష్టంగా తెలియజేసి నేను క్రీస్తువిశ్వాసిగా సాక్ష్యంగా మిగలాలి. ఆస్త్రీ కోర్టులో చెప్పిన మూడు అభ్యర్ధనలను కోర్టుకు హాజరైన వారంతా విన్నారు. బాధించిన వ్యక్తి వాండీబ్రోక్ ఆమె మాటలు వింటూ కలతచెందిన హృదయంతో సన్నగా వణుకుచు నేలకొరిగి స్పృహకోల్పోయాడు. ఆ ప్రాంతమంతా ఆశ్చర్యంతో నోరుతెరిచారు.

ఒక విశ్వాసి మెల్లగా అర్ధవంతమైన పాటను ఆరంభించాడు. అవాజ్యమైన ప్రేమ క్రీస్తుప్రేమ, భయంకర పాపిని రక్షించింది. ఒకప్పుడు భయంకర పాపిని లోకాన్ని చూడలేని అంధుడనే. ఆత్మీయ నేత్రాలు తెరువబడగా నేనిప్పుడు వాస్తవాన్ని చూడగల్గుచున్నానన్న జాన్న్యూటన్ వ్రాసిన గీతం. ప్రతి వ్యక్తి అందుకొని వంతపాడారు. క్రీస్తు తన అనుచరులను యిదేరీతిగా ఆఫ్రికన్ స్త్రీ చూపిన దయ ప్రేమ క్షమను చూపాలని మాదిరి చూపించి, నన్నుపోలి నడుచుకోవాలని కోరారు. ఈ రోజు ప్రార్ధించే సమయంలో యీ సంఘటనలో క్షమను ప్రేమను తలపోసుకొని మన జీవితాల్లో అట్టి ప్రేమ చూపించుటకు ప్రార్ధించుటకు సిద్ధపడదామా.

క్రీస్తు ప్రేమను క్షమను అబ్రహాములింకన్‌గారు, ఆఫ్రికా స్త్రీ చూపిన ప్రేమ మరపురానిది, ఆదర్శనీయమైనది, చిరస్మరణీయాలు.

# 63. దేవుడు ప్రథమస్థానంలో మన జీవితాల్లో స్థిరపడాలి

మత్తయి 6:33 "మీరు ఆయన రాజ్యమును, నీతిని మొదట వెదకుడి. అప్పుడన్నియు మీకనుగ్రహింప బడును".



విశ్వాసులంతా క్రీస్తును ధ్యానించుట ప్రథమ స్థానాన్నిచ్చుటకై ప్రయాస పడాలి. యీ అనుభవం ఎట్లు సాధ్యమగునో తెలియజేయాలని ఒక ఉపాధ్యాయుడు కొన్ని పాత్రలు తెచ్చి తరగతి బల్లపై ఉంచాడు. దానిలో ప్రత్యేక కప్పులు రెండు కాఫీ కొరక ఉంచాడు. మరొక (Mayonmaisejar) ప్రత్యేక కూజా కూడా తెచ్చి పెట్టాడు.

సాధారణంగా జీవితంలో ఎన్నో సమస్యలు మూకుమ్మడిగా చుట్టుకొని కలవలపర్చు అవకాశ ముంటుంది. కొన్నిసార్లు 24 గంటలు సమయము చాలాదేమోననిపిస్తుంది. ఫిలాసఫీ టీచరు వేదికపై నిలచి కొన్ని వస్తువులను వారిముందు వుంచాడు. అందరూ మౌనంగా నిలిచిన తర్వాత ఒక పెద్ద కూజాను తీసుకున్నాడు. గల్ఫ్ బంతులు కొన్ని చిన్న కూజానిండా నింపేసాడు. ఈ కూజా ఎట్లుంది? అని అడిగాడు. అహం కూడా బంతులతో నిండి పోయిందని తెల్పారు. ఆతర్వాత చిన్నచిన్న రాళ్ళు తెచ్చి బంతినిండిన సందుల్లో వేసాడు. కూజా కాస్త కదిలించాడు బంతుల మధ్య సందుల్లో పూర్తిగా సర్ధుకున్నాయి. ఈ కూజా యిప్పుడెట్లుంది? అని అడిగాడు. కూజా నిండి వుంది అన్నారు. ఒకచిన్న పెట్టెలోనున్న ఇసుకను తెచ్చి అదే కూజానిండా నింపాడు. యీసారి కూజా ఎట్లుంది? అని అడిగాడు. కూజా నిండా నిండిపోయి వుంది అన్నారు. తర్వాత రెండు కప్పులలో నున్న కాఫీతెచ్చి ఆకూజాలో పోసాడు. ఇసుకతో నిండిన కూజాలో కాఫితో పూర్తిగా నిండి సరిగ్గా అంచు వరకు కన్పించింది.

ఈ సారి కూజా ఎట్లుంది? అని అడిగాడు. ప్రతి వస్తువు ఈ కూజాలో పట్టే కాళీతో నిండుగా నింపుటకు సరిగ్గా సరిపోయిందని తెల్పి చాలా నవ్వు వచ్చింది. ఈ పనికి అన్నారు. ఉపాధ్యాయుడే నెమ్మదిగా లేచి చెప్పసాగాడు.

1) నేను వాడిన కూజా కేవలము మన జీవితానిన సూచిస్తుంది. మొదటిగా వాడిన గల్ఫ్ బంతులు మనము జీవితంలో మనస్కరించే ప్రథమ కర్తవ్యాలను సూచిస్తుంది. దేవుడు మొదటి స్థానంలోనే ఉండాలి, కుటుంబము, సంతానము, ఆరోగ్యము, స్నేహితులు, యిష్టమైన యిష్టాలు వీటితో జీవితాన్ని నింపేసెయ్యాలి.

రెండవసారిగా నింపిన చిన్న రాళ్ళు నీ ఉద్యోగము, యింటిపనులు, కారు మొదలగునవి కన్పిస్తాయి. యిసుక దేనికనగా చిన్నచిన్న పనులు, ప్రాముఖ్యత లేనివి. ఒకవేళ ఆ కూజాలో ముందుగా అనవసరమైన యిసుకతో నింపితే గల్ఫ్‌బాల్స్‌కి స్థలముండదు. వ్యర్థ విషయాలు మనస్కరిస్తే దేవునిని తలంచుకోలేము. నీ సమయము శక్తినంతటినీ వ్యర్థ విషయాలకు మనస్కరించక ప్రాముఖ్యమైన తలంపులతో నింపుకోవాలని చూడాలి. నీ పిల్లలతో గడుపుటకు సమయాన్ని వెచ్చించాలి. ఆరోగ్యము సరిచేసుకొని డాక్టర్ల చెకప్‌కు వెళ్తూ వుండాలి. నీ శరీరమే దేవుని ఆలయమని గుర్తించాలి. నీ భార్యతోగానీ నీ భర్తతో గానీ కలిసి మంచి సమయాన్ని వెచ్చింది బయట భోజనంనకు వెళ్ళి సర్దాగా గడపాలి. ఇల్లు శుభ్రతకై సమయం గడపాలి. గల్ఫ్‌బాల్స్ ముందుగా కూజాలో ఉంచితే మిగిలినవి అవే సర్దుకుంటాయి. దేవునితో సమయము గడిపి ప్రార్థన వాక్య ధ్యానానికి సమయమివ్వాలి. అన్ని వస్తువులకు అర్థంచెప్పారు. రెండుకప్పుల కాఫీ మాట ఏమిటి? అని అడిగారు. సరిగ్గా అడిగారు. కాఫీగూర్చి ఏమంటే సర్దాగా నీ స్నేహితులతో కాఫీ త్రాగేసమయాన్ని నిర్లక్షము చేయరాదు. యీ సంఘటన నీ జీవితాన్ని సుఖమయం చేసుకొనే చిట్కాలు. దేవుని మరువకు అట్టి జ్ఞానము లభించును గాక. ఆమెన్!

# 64. జీవిత విలువలు ఎట్లు పాటించాలి

క్రైస్తవ జీవితంలో దేవుడు ఎన్నో వాగ్దానాలిచ్చారు. మీరు విలువపెట్టి కొనబడినవారు. క్రీస్తు త్యాగంతో యీ లోకంలో జీవించి గొప్ప సూక్తులు బోధించి ప్రార్థన నేర్పించి దేవుని చేరే పరలోక మర్మాలు బోధించి పరలోక వారసుల్ని చేయుటకే నిర్దేశించారు. మీ దేహం దేవుని ఆలయము అని మీరెరుగరా అని పౌలు చెప్పాడు. మన దేహం అంటే శరీరాన్ని నియమ పద్ధతిలో లోపర్చుకోవాలి. నేత్రాశ శరీరాశ జీవపుఢంభానికి దూరంగా జీవించాలని బోధించారు.

పిచ్చుకను పట్టించుకొనే సృష్టికర్త విలువైన మానవులను దేనికై చింతించ వద్దని మన జీవితం గూర్చి దేవుడు చింతించగలడని బోధించి ధైర్యం చెప్పారు. ఆశీర్వాదాలు నిండుగా పొందాలంటే దావీదు స్పష్టంగా కీర్తనలలో తెల్పాడు. దేవుని యందు భయభక్తులు కల్గియుండాలి, యదార్థతతో జీవించాలి, ఆయనను హత్తుకొని జీవించాలి, అప్పుడు దీవెనలు సంప్రాప్తిస్తాయి. బిడ్డలు దీవించబడతారు. ఘనతా కొమ్ము హెచ్చింపబడుతుందన్నాడు. తగ్గింపు వినయంతో ప్రార్థన చేయాలి.

2వ సమూయేలు 8 : 17,25 “నీవు నన్ను హెచ్చించి దీవించుటకేపాటి వాడినని దావీదు చెప్పి నీ ఆశీర్వాదము నొంది నా కుటుంబము నిత్యమూ దీవించబడును గాకని దేవుని తలంచిన గొప్పరాజు”. దావీదు ఆశయాలు ఆదర్శంగా నుంచుకొని జీవించాలి. కుటుంబ వ్యవస్థలో Family, Father and Mother I Love You. ఎంతో విలువైన బంధము. తరాల అంతరాల ద్వారా బంధాలు దూరమైపోతున్నాయి. ఇటీవల ఉద్యోగ రీత్యా ఉన్నత చదువులు చదివించి డబ్బంతా ఖర్చుపెట్టి విదేశాలలో నివసించే యోగ్యత కల్గించిన తల్లిదండ్రుల కన్నీరు కళ్ళలోనే యింకిపోయి వట్టిచేతులతో ఆ చేతుల్ని ఆకాశం వైపు చాచి ఏదిక్కు తోచక నీవేదిక్కు అంటూ యోహోషా పాతువలె ఎలుగెత్తి ప్రార్థిస్తూ మిగిలిపోయిన తల్లిదండ్రులెందరో వున్నారు. ఏదో ఆత్మ సంతృప్తికై తల్లిదండ్రులను విదేశాలకు ఖర్చుపెట్టి తెచ్చుకొని వారి పిల్లల ఆలనా పాలనా చూడాలని నానీల ఖర్చు మిగులుతుందని ఆలోచించే బిడ్డలెందరో వున్నారు.

బిడ్డలపై మమకారం వదులుకోలేక బ్రతికిన శవాల్లా మూగ చెవిటివారిగా జీవించే వారు కొందరయితే కొందరు ఏ దేశం వద్దు బాబోయ్ ఏ దేశమేగినా ఎందు కాలిడినా పుట్టిన దేశం అమూల్యమైన విలువగల స్థానమని తిరిగి వచ్చేసిన వారెందరో వున్నారు. తల్లిదండ్రులు బంధు మిత్రుల ప్రేమలు ఎంత ఆస్తి సంపాదించినా సరితూగలేవని జీవించే ప్రతివ్యక్తి గ్రహించి తీరాలి. జీవిత పరమార్థం గ్రహించిన కుమార్ అనుభవం కుమార్ విదేశంలో జీవిస్తూ తండ్రి జేమ్స్‌గారు వ్యాపారంతో కాలం గడిపేస్తుండగా తల్లి మరణించగా ననీ అండతో పెరిగాడు.

అన్ని అనుకూలతలు ప్రోత్సహించిన అమెరికా దేశంలో తన తెలివితేటలతో ఎన్నో ప్రశంశలు పొందగల ప్రతిభ సాధించాడు. తండ్రితో మాట్లాడే తీరిక, ఓపిక యిద్దరికీ లేనందున విరక్తి గల మనస్సుతో మమతలు అంటే అర్థం తెలియని మూర్ఖస్వభావం అలవర్చుకున్నాము. నాన్నను ఆప్యాయంగా నాన్న లేదా డాడీ అని పిలవాలనిపించక మిస్టర్ జేమ్స్ అనేవాడు. తండ్రి భార్య జ్ఞాపకాలతో అపుడపుడు భార్య సమాధిపై పూలుంచి ఏడ్చేవాడు. ఉద్యోగ విరమణ తర్వాత కొడుకు స్థితి చూచి చాలా దు:ఖపడేవాడు. తల్లిపై మమకారం పెంచాలని సమాధికి తీసుకొని వెళ్ళి స్వదేశం గూర్చి బంధువుల గూర్చి చెప్పాలని ప్రయత్నించాడు. కుమార్ మనస్సులో తాను తలపెట్టిన ప్రాజెక్టు పెట్టుబడి సొమ్ము వ్యాపారం మెళుకువలతో నిండి పోయింది. ఏ వ్యక్తి గూర్చి సున్నితంగా ఆలోచించలేని మొండివాడిగా మిగిలాడు. తండ్రి ఆత్మహత్యా ప్రయత్నం చేసి ఏదో రీతిగా దేవుడు రక్షించగా బ్రతికాడు. చివరిగా కుమారునికి వారి అమ్మమ్మ వద్ద కోట్ల కొలది ఆస్తి వుందనియు, అతనొక్కడే వారసుడని మాటల్లో తెల్పాడు.

అనుకోని రీతిగా వ్యాపారంలో చాలా కోట్ల రూపాయలు పెట్టుబడిగా అవసరమయినప్పుడు వాళ్ళ నాన్న జేమ్స్ మాటలు జ్ఞాపకమొచ్చాయి. వెంటనే ఇండియా వచ్చేసాడు. గొప్ప భవనంలో వృద్ధురాలు హిందూ పూజలలో మునిగి ఆస్తిని సంరక్షించుకుంటూ తోటి బంధువుల అండలో ప్రశాంతంగా జీవిస్తుంది. కుమార్, ఏదోరీతిగా అమ్మమ్మను చేరి తల్లి బ్రతికే వుందని అబద్ధం చెప్పి ఆస్తి యిమ్మని కోర్టుకు వచ్చి తనపేర వ్రాసియివ్వాలని నిర్భంధ పెట్టసాగాడు. బంధువులలో ఒక మామయ్య కుమార్ ప్రవర్తన కనిపెట్టి ముసలి మామ్మ గారిని అతి జాగ్రత్తగా ఆస్తి జారకుండా జాగ్రత్త పడేవాడు. వాళ్ళ బంధువుల అమ్మాయి లతతో ప్రేమనటించి కాలం సర్ధాగా గడిపేవాడు.

ఒకసారి సమీపంలో 100 ఎకరాల ఆస్తి అతని తాతగారిదేనని తెలిసి దానిని ఆక్రమించాలని పైఎత్తు వేయసాగాడు. యితని దుష్టమనస్సు పేదప్రజలు గ్రహించారు. వారి మధ్య నివసించే ఒక బోధకురాలు మరియు కుమార్‌ను తన యింటికి ఆహ్వానించిది. “బాబూ నేను చనిపోయి మీ అమ్మకు మంచి స్నేహితురాల్ని. మీ అమ్మ చనిపోలేదని చెప్పి ఆస్తిని ఆస్తిని తీసుకొని వెళ్ళాలనే చెడు ఆలోచన తప్పు. మీ తల్లి చాలా మంచివ్యక్తి. ఆమె బిడ్డగా నీవు నీతండ్రి జనాంగానికి ఆదర్శంగా క్రీస్తు ప్రేమలో జీవించాలి. నీగతం చెప్పాలి. నీతండ్రి మీతాత దగ్గర పాలేరు కొడుకు. ఉన్నత కులము, గొప్ప ఆస్తి వున్న మీ తాతకు తెలియకుండా మీ నాన్నను ప్రేమించి వెళ్ళిపోయింది. మీ తాతగారు ఆదర్శంతో కులాంతర వివాహం చేయాలని ఆశించేంతలో ఆవూరి పెద్ద దుర్మార్గుడు. మీ తాతగారి మంచి కోసం పేదవారి యిండ్లు మీనాన్న తండ్రి, తాత కులం వారి యిళ్ళు తగుల బెట్టారు. అమ్మతండ్రి తాతను బలహీనపర్చి వందెకరాలు వ్రాయించేసుకున్నాడు. నీవది ఆశించకు. క్రీస్తుప్రేమతో వారిదరిచేరి ప్రేమించు.

నీ తల్లి తండ్రి క్రైస్తవ మతంలో మంచి జీవితాన్ని జీవించారని విన్నాను. నీవు వారిని ప్రేమించాలి. నీ మనస్సు మారాలి. క్రీస్తు సిలువలో త్యాగం గూర్చి నీకు తెలియాలి. నీలాంటి దుర్మార్గులకై ప్రాణం పెట్టాడు. ఎన్నోతరాలుగా ఆయనను నమ్మినవారు సాత్వీకులై గొప్ప వ్యక్తులు కాలేకపోయినా గొప్పమనస్సు గల వ్యక్తులై శాంతితో జీవిస్తున్నారు. నీవు పెద్దలను ప్రేమించు యీ బైబీలు చదువు. నీకై అది గైడుగా నడిపించి సర్వ సత్యాల్ని తేటపరుస్తుంది.” అని మరియ కుమార్‌నకు ప్రార్ధన చేయురీతి నేర్పించి దీవించింది. కుమార్ ఒక్కక్షణం ఆలోచించాడు. తనలో అలజడి రేపిన మరియా ఆంటీ మాటలు తలలో చేరాయి. బైబీలు తెరిచాడు.

మత్తయి 11:28 "ప్రయాసపడి భారము మోయు సమస్త ప్రజలారా నా యొద్దకు రండి. నేను మీకు విశ్రాంతినిస్తాను" యీ మాటలు ఆకర్షించాయి. తనకు మానసిక విశ్రాంతి కావాలి. తాను చేసిన పాపాలన్నీ తనముందు కన్పించాయి. కుమార్ మామయ్య చనిపోయి దూరప్రాంతంలో అతని కుమార్తె రేఖ అమ్మమ్మను చూడాలని వచ్చినప్పుడు అమ్మమ్మ ఆస్తికి ఆమె వారసురాలని తలంచి కుమార్ తల్లి అన్నయ్య కుమార్తె రేఖవద్ద ఫొటోల ఆధారాలన్నీ దొంగతనంగా నాశనము చేసి స్నేహితురాలిగా పరిచయం చేసిన స్వార్థంను బట్టి పశ్చాత్తాపపడ్డాడు. క్రీస్తుక్షమ తాకింది. కన్నీటితో క్రీస్తును తన జీవితంలోకి ఆహ్వానించాడు. గొప్పశాంతితో లాయరును చేరి తనకీ ఆస్తివద్దని మామ్మ వుంటే ఆప్రేమ చాలని ఆస్తిని మామయ్య కుమార్తె రేఖకు వ్రాయించేసాడు. వీలునామా తయారుచేసి అందించి ప్రాయశ్చిత్తం చేసుకున్నాడు.

100 ఎకరాల భూమిని వింతైన పద్ధతిలో పందెంలో పాల్గొని గెలిచి ఊరివారి కొరకు స్కూలు, ఆస్పత్రి, వసతులన్నీ కల్గించే ఏర్పాటుచేసి అమెరికా చేరాడు. "నాన్న కాళ్ళపై బడి క్షమాపణ కోరాడు. తండ్రితో స్వగ్రామం చేరి తండ్రి నాన్నను పేద బంధువులు గల ఊరిని ఉద్ధరించాడు. మరియ చాలా ఆనందించింది. ప్రియమైన మామ్మ సంతోషంతో కన్నుమూసింది. కుమార్ గ్రహించిన జీవిత సత్యమేమనగా స్వకీయులనే సంపద వారిముందు ధనధాన్య సంపద ఆస్తిమొత్తము విలువలేనిదే. రక్తబంధం విలువైన దేవుడిచ్చిన అపూర్వ సంపద. మంచి మనస్సుతో యితరులను ప్రేమించాలి. జీవిత పరమార్ధమిదే. జీవితం దేవుడిచ్చిన గొప్పవరం. అదే గొప్ప సంపద. జాగ్రత్తగా కాపాడుకొని దేవుని దగ్గరకు ఆత్మను చేర్చుటకు భక్తిగల జీవితం ప్రయోజనకరంగా జీవించి తరించాలి.

ప్రతివ్యక్తి నిండు జీవితాన్ని ఫలభరితంగా ఆనందంగా శాంతితో జీవించాలని ఆశిస్తాడు. దేవునికి ప్రార్థనలు చేస్తాడు. ఏ వయస్సులో నున్నను ముఖానికి పౌడరు, కళ్ళకు లెన్సులు, ఫ్యాషన్లు మార్చుతారు. అంతేకాదు పెద్దవారయితే కొందరు జుట్టుకు రంగేస్తారు. సమాజాన్ని కాస్త ఖంగారు పెట్టి భ్రమపరుస్తారు. అయితే నిండు జీవితం ప్రతి ఒక్కరి హక్కు. కొన్నిసార్లు నిర్లక్ష్య జీవితం ద్వారా తన చావును తానే కొనితెచ్చుకుంటున్నాడు. అనుకోని పరిస్థితుల్లో ప్రమాదాల వల్ల అంగవైకల్యాలు, పక్షవాతం, కేన్సరు వంటి రోగాలు, మధుమేమం, బి.పిలు, కీళ్ళవాతాలు తప్పని సరియైన రోగాలై వెన్నంటి బాధకల్గిస్తూ వుంటాయి. ప్రకృతి వైపరీత్యాలు ఉక్కిరి బిక్కిరి చేస్తాయి. ఒత్తిడులు, భయాలు వేదిస్తాయి. దేన్ని తప్పించుకోలేము. శరీరము మనస్సు రెండింటి సమన్వయంతో పరిపూర్ణ ఆయుర్ధాయు అసాధ్యం కాదని మేధావుల అభిప్రాయము.

జీవనశైలి, ఆహార విధానము సామాజిక జీవనం, తదితర అంశాల్ని లోతుగా అధ్యాయనం చేయుట ద్వారా సారాంశం సంపాదించారు. చక్కని జీవనశైలి, మితాహారం, ప్రేమించే గుణం ప్రగాఢమైన బందాలు, బలమైన నమ్మకాలు అధిక కాలం జీవించే వారిలో ప్రధాన లక్షణాలుగా వుంటాయన్నారు.

దైవధ్యానంలో మనోశక్తితో వృద్ధాప్యం నియంత్రించవచ్చునని కొందరి అభిప్రాయము. మనస్సుకు మహనీయ శక్తిఉంది. అది దేవుని నుండి పొందగలరు.

అపొస్త 1 : 8 "మీరు కనిపెట్టి ప్రార్ధించినచో శక్తి పొందుతారు. భూ దిగంతాలలో సాక్షులుగా ఉంటారని ప్రభువు చెప్పారు. ఒక రీ సర్చివారి వివరాలలో ప్రతి మనిషికి మూడు వయస్సులుంటాయట. మొదటిది బర్త్ సర్టిఫికెట్లో నమోదయిన వయస్సు. రెండవది జీవవ్యవస్థ వయస్సు. గుండె, మూత్రపిండాలు, రక్తపోటు, హార్మోన్లస్థాయి, రోగనిరోధక వ్యవస్థ, ఎముకల సాంద్రత, చర్మ ఆరోగ్యము, యాంటీ ఆక్సిడెండ్ల స్థాయి, కొలెస్ట్రాల్, ఊపిరితిత్తుల సామర్థ్యము, కండరాల పరిస్థితి, మానసిక వత్తిడి, జ్ఞాపకశక్తి మొదలగు అంశాలపై ఆధారపడి వుంటుంది.

మనమెప్పుడు పుట్టామన్నది ప్రాధాన్యత వహించదు గానీ మన శరీరం ఏ స్థాయిలో పనిచేస్తుందనేది ముఖ్యము. మూడవది మానసిక వయస్సు. చక్కని జీవన శైలితో ఆరోగ్యవంతమైన అలవాట్లతో సరిగ్గా ఆలోచించి బాగా జీవించగలము. వయస్సును గెలవాలంటే ముందు మనస్సును గెలవాలి. మంచి లోక్ష్యాలు,సంకల్పం స్థిరంగా ఉంచుకోవాలి. బలమైన సంకల్పంతోనే బలమైన ఆచరణ సాధ్యము. మన జీవితానికో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. ఉదయాన్నే దైవధ్యానంతో బైబీలు పఠనంతో ఆరంభించిన రోజు మంచి పనులు చేయడానికి నిర్ణయించుకొని, నిద్రపోయే సమయానికి ఫలానా పని చేసామన్న సంతృప్తి మిగలాలి. ఉదయాన్నే మంచి పనులు చేయగలనన్న ఆసక్తి ఉండాలి.

ఫిలిప్పి 4 : 13 "నన్ను బలపర్చు వానియందు సమస్తము చేయగలనన్న ధీమా దేవునినుండే లభిస్తుంది". శరీరము, యంత్రం ఒక్కటేకాదు. యంత్రం తనపని పూర్తికాగానే కొన్ని సంవత్సరాల్లో శాశ్వతంగా మూలబడిపోతుంది. శరీరం అలా కాదు. ఎక్స్పైరీ డేట్ లేదు. తనకు తానుగా శరీరాన్ని మరమ్మతులు చేసుకోగల అవకాశాలున్నాయి. పరిస్థితులకు తగినట్లు సర్దుకుపోగల గుణముంది. మనస్సుతో సమన్వయం చేసుకోగల నాయకత్వ లక్షణముంది. మనల్ని సృష్టించిన సృష్టికర్త కోసమే రూపొందించిన అంతులేని విలువైన అవయవాల సమ్మేళన కేంద్రమే శరీరము.

మన శరీరము దేవుని ఆలయమని మీరు ఎరుగరా? అని పౌలు చెప్పాడు. శరీరానికి శ్రమలు రోగాలు వస్తాయి. లోకంలో మీక శ్రమ కల్గును. మీరు ధైర్యం తెచ్చుకొండని ప్రభువు చెప్పారు. మన శరీరాన్ని మనస్సును ఆధీనంలో నుంచు కోవాలంటే ఆహారం, నిద్ర, శ్వాస, నిశ్చలమైన భక్తి విశ్వాసాలు కావాలి. మనకు మంచి జీవితం జీవించుటకు మన యింటి పరిస్థితులు నీవు పనిచేసే స్థలము కూడా సహకరించాలి. స్వచ్ఛమైన జీవితం స్వచ్ఛంగా ప్రేమించే మనుష్యుల ప్రార్థనా సహవాసం, బైబీలుస్థడీ ప్రార్థనా గుంపులతో ఉపవాస ప్రార్థనలు యివన్నీ విశ్వాసులకు నిత్యకృత్యాలు కావాలి.

ప్రేమామృతం పంచుకోవాలంటే ఆత్మీయత, అనురాగం, క్షమ, దయ స్పందించే గుణం, పంచుకొనే స్వభావము, భార్యాబిడ్డలు, భర్త బిడ్డలతో బలమైన బంధము, సహెూద్యోగులతో సత్సంబంధాలు, చేసే వృత్తిపట్ల ఆసక్తి, వ్యవస్థ పట్ల ధనాత్మక భావాలు, ఆత్మీయతను కల్గిస్తాయి. ఎన్నో సమస్యలు ఎదురైనా, ఎన్ని ఇబ్బందులున్నా, ఒత్తిడికి గురికాలేము. చాలాసార్లు ఒత్తిడులు చాలాచేటు కల్గించగలవు. ప్రేమ ఉన్నచోట ఒత్తిడికి స్థానం లేదు. ఆ దైవప్రేమ బలము ఒత్తిడిని తట్టుకొనే శక్తినిస్తుంది. కుటుంబ సభ్యుల మధ్య జీవించేవారి గుండె జబ్బు నెమ్మది కల్గిస్తే ఒంటరిగా జీవించేవారికి గుండెపోటు ఎక్కువ బాధిస్తుంది. ప్రేమ – ఆరోగ్యం ద్వంద అనుభవాలు. ప్రేమప్రవాహం పెరిగే కొలది వయస్సు తరిగిపోతుంది. వృద్ధాప్యం పారిపోతుంది. మనలో ప్రేమ నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించే అనుభవం కల్గిస్తుంది. ఎప్పుడనగా నీ పూర్ణహృదంతో మనస్సుతో నీ దేవుని నిత్యం సేవిస్తేనే అది సాధ్యము. ప్రేమ విస్తరించాలి.

1 దినవృత్తాంతాలు 4 :10 యెబ్బేజు ప్రార్థన నిత్యప్రార్థనగా చేసుకోవాలి. కీడుతొలగించు నిశ్చయంగా దీవించు, తోడుగా ఉండు, నా సరిహద్దులు విశాలంచేయి ప్రభూ ! అని అడగాలి. నిజాయితీ గల జీవితం పరిపూర్ణమైన జీవితం.

కలసి ఉంటే కలదు సుఖము. అంతేకాదు కలదు బలము అని చెప్పాలి. తల్లిదండ్రుల ప్రేమ బంధుమిత్రుల ఆదరణ గుర్తింపు, సుఖదు:ఖాలను పంచుకోగల మంచి సమాజము అన్నింటిని మించి దేవుని యందు అచంచల భక్తి భావము ప్రతి జీవితాశయం కావాలి. డబ్బు హెూదా కీర్తికై జీవితాన్ని వెచ్చించి ఖాళీ హృదయంతో అంతమయిన అనేక జీవితాలు పాఠాలు నేర్పించి మన జీవితాలను సరిచేసుకోగల అవకాశాలనిస్తాయి. ప్రతివ్యక్తి పౌలువలె నా పరుగు తుదముట్టించాను, గురిచూచి పరుగెత్తాను, నీతికిరీటం నాకుందని చెప్పగలమా?

– – –

# 65. మానవుని మనస్సు ఎట్లుండాలి

సామెతలు "అబద్ధమాడు పెదవులు యెహోవాకు హేయములు.

ప్రతివ్యక్తి నిజాయితీగా జీవించాలంటే అబద్దాలు చెప్పరాదు. వివేకంగా జీవించాలి. వీటిని తెలియజేసే వాస్తవ గాధలు:-



ఒక ఊరిలో గొప్ప ధనవంతుడుండేవాడు. అతనికొక కుమారుడుండేవాడు. తెలివిగా ఉండేవాడు. గాని స్కూలుకు వెళ్ళి పెద్ద చదువులు చదువుట కిష్టపడేవాడు కాదు. నీవు తప్పక చదవాలి అని తండ్రి నిర్భంధం చేస్తే అన్నం తినకుండా మొండిగా వుండేవాడు. వీడికెలా బుద్ధిచెప్పాలో తెలియక తన స్నేహితుని సలహా కోరాడు. బాబూ, నీకు చదువు వద్దన్నావు ఎందుకో తెలుసుకోవచ్చా? అని ప్రశ్నించాడు. నడకరాని నాకు అమ్మ వేలుపట్టుకొని నడకలు నేర్పించి, మాటలు రాని నా చేత అన్ని మాటలు పలికించింది అమ్మే. ఆమెనాకు గురువు కాదంటారా? యింటికి వచ్చిన వారితో ఎల మసలాలో చెప్పుచూ నా ప్రవర్తనను తీర్చిదిద్ది వ్యాపారంలో మెళకువలన్నీ నేర్పిన నా తండ్రి నాకు రెండవ గురువు కాదంటారా? సరె మంచిది మన చుట్టూ వున్న ప్రకృతి సమాజము, మంచిచెడులు నీ ప్రవర్తనను సరిదిద్దే ఆధ్యాత్మిక జ్ఞానం కావాలంటే దేవుని గూర్చిన అవగాహన విద్యతోపాటు ఆత్మీయ జ్ఞానము నేర్చుకొనే వయస్సు వచ్చింది. అది గురువుల ద్వారాను పాస్టరుగారు, సహవాసము, బైబీలు పఠనము కొరకు కనీస విద్యా పుస్తకాలు చదువుటలోనే లభిస్తాయి. ముఖ్యంగా విద్య తెలియగానే బైబీలును పరిచయం చేయుట ద్వారా దైవభయం జ్ఞానమునకు మూలమన్నారు. వెండి బంగారం కంటె కోరదగినది పిల్లిపిల్లని నోటపట్టి స్థలం మార్చి నడక పరుగు వేట నేర్పుతుంది. అది మార్జాలన్యాయము. తల్లినంటి పట్టుకొని స్థలం మారే కోతిపిల్ల చెట్లు ఎక్కడము, దూకడము తనంతట తానే నేర్చుకుంటుంది. అది మర్కట న్యాయం. యిదే ఉభయన్యాయం. బాలుడు నేర్చుకొను జ్ఞానము దైవభక్తి భవిష్యత్తులో ఎలా జీవించాలో నేర్పిస్తుంది.

సమస్యలు పరిష్కరించుటలో స్వంత జ్ఞానంనకు మించి దేవుని ప్రార్థించగా వాక్యము పాదములకు దీపము త్రోవకు వెలుగుగా నేర్పిస్తుంది. శ్రమలో నున్నప్పుడు శ్రమనొందుట బిడ్డలు నేర్చుకొనుటకు మేలైనవన్న వివేకము కల్గిస్తుంది. జ్ఞానము తెలివి, వివేకము దైవముపట్ల భయము భక్తి, దేవునినుండే కల్గుతాయి. దేవుని గూర్చి తెలుసుకోవాలంటే బైబీలు స్వయంగా చదవాలి. బోధలు ద్వారా వినుటకు చెవులు వాడాలి. విని గ్రహించు కోవాలి. జీవితంలో సరియైన పరిజ్ఞానం కావాలంటే నాలుగు

విషయాలు పాటించాలి. బైబీలులో ఆశ్చర్యకరమైన విషయాలు చూడాలంటే కన్నులు తెరువబడాలి, చెవులతో శ్రద్ధగా వినాలి, గ్రహించాలంటే మనస్సు తెరువబడాలి. నేర్చుకోవాలంటే దేవుని సంపూర్ణ చిత్తం కావాలి. యిదే మానవుని మనస్సు వికసించే మెళకువలు. అబద్దాలు చెప్పరాదని చెప్పుట తేలికేగానీ అనుభవం కష్టము.

రాజు అనే చిన్నవాడు తన దగ్గరున్న దాచుకున్న డబ్బుతో తల్లికి పుట్టినరోజు పండుకకు బహుమతి కొనాలని ఆశించి అమ్మా నాదగ్గర 100 రూపాయిలతో నీకేమైనా కొనాలని ఉందిఅని తెల్పాడు. నాకు డబ్బుతో పనిలేదు గాని ఒక చిన్నపని చేయగలవా అన్నది. వాడు ప్రతి చిన్నదానికి అబద్ధాలు చెప్పేవాడు. అబద్ధాలాడే పెదవులు యెహోవాకు హేయములు అని కంఠతావాక్యం చెప్పించింది. అయినా రోజూ ఆలస్యంగా బడినుండి వస్తూ ఏదో కారణం చెప్పేవాడు. చిల్లరడబ్బులు తీసుకొని కొనుక్కొని చెల్లి తీసిందని చెప్పేవాడు. యీ సారి బుద్ధి చెప్పాలని తల్లి ఆలోచించింది. నా పుట్టినరోజు ఒక్కరోజైనా ఒక్క అబద్ధం కూడా చెప్పరాదు. నా మాట నిలబెట్టు అని చెప్పింది. రాజు, ఓస్, అదెంతపని తప్పక చేస్తానన్నాడు. ఆరోజు అతని స్నేహితుడు రవి కనిపించి "రాజూ, అర్జంటుగా 10 రూపాయలిస్తావా? నీ దగ్గర 100రూ॥ దాచుకొన్నానని నిన్న చెప్పావు కదా! అన్నాడు. లేవని అబద్ధము చెప్పలేక, యిస్తే ఆ డబ్బు యిస్తాడని నమ్మకం లేక, మాట మార్చేసి పనుంది, ఇదిగో ఈలడ్డూ తిను అని యిచ్చి పరిగెత్తాడు. హమ్మయ్య ఒక అబద్ధం తప్పిందని సంతోషించాడు.

యింటికి రాగానే వాళ్ళచెల్లి స్నేహితురాలు వచ్చి రాణి ఎక్కడుంది? అని అడిగింది. రాణి మంచము క్రింద దాక్కుని తన స్నేహితురాలు వస్తే లేదని చెప్పమంది. రాణికి జ్వరం వచ్చి ఆరోజే తగ్గింది. నాకు తెలియదు అని రాణి స్నేహితురాలికి అబద్ధము చెప్పలేక ఏంచెయ్యాలి? ప్రభువా, నన్ను కాపాడు అని ప్రార్థించుకున్నాడు. అప్పుడే మంచము క్రింద వున్న డబ్బామూత తగిలి చప్పుడయింది. వెంటనే రాణి స్నేహితురాలు "అమ్మ దొంగా యిక్కడున్నావా రాణీ అని నవ్వుతూ పట్టుకొంది. ప్రభువా వందనాలు అబద్ధమాడకుండా తప్పించావు అని స్తుతించాడు. అంతలో ప్రక్కింటి ఆంటీ కొన్ని అరిసెలు తెచ్చి అరిసెలు వండాను రాజూ, నీవు రాణి తింటారని కొన్నితెచ్చానని డబ్బాయిచ్చి వెళ్ళింది. రాణికి జ్వరంగా ఉన్నందున అరిసెలు తింటే జబ్బు చేస్తుందని ఏరీతిగా తప్పించాలో అర్ధంకాక మరలా ప్రార్ధించాడు. అమ్మమాట నిలబెట్టాలి. అంతో బయట బొమ్మలు అమ్మేకుర్రాడి స్వరం విన్పించింది. రాణీ, నీకుబొమ్మలిష్టం కదా ! కుందేలు బొమ్మ చాలా బాగుంటుంది. నీకు కొని పెడ్తాను. నా దగ్గర డబ్బులున్నాయి రా అని బయటకు పిలిచి రెండుబొమ్మలు తెల్లగా ముద్దుగా నున్నవి కొనిపెట్టాడు. ఆ

బొమ్మల సందడిలో అరిసెలడబ్బా సంగతి మర్చిపోయింది. అన్నా, అంటీయిచ్చిన డబ్బాలో ఏమున్నాయంది?

అన్న ప్రశ్నకు జవాబుగా బొమ్మలవాడి కేక కలిసిపోయింది. మరొకసారి అరిసెలున్నాయని నిజం చెప్పలేక అబద్ధము చెప్పే అవకాశము తప్పించుకొనే అవకాశం కల్గింది. ఈ రీతిగా రాజు అమ్మకిచ్చిన మాట తప్పించుకొని అబద్ధము చెప్పే అవకాశాలున్నను ప్రార్ధన ద్వారా రక్షింపబడ్డాడు. రాజు ఈ పరిస్థితులన్నీ ఎదుర్కొనుటకు ఎంత కష్టపడాలో మనస్సులో క్షోభ అర్ధంచేసుకున్నాడు. తేలిగ్గా అబద్ధం చెప్పి సర్దాగా తప్పించుకొన్నప్పుడు ఏబాధ రాలేదు. అందుకే అమ్మ చెప్పిన కథలలో హరిశ్చంద్రుడు, ధర్మరాజు మహాత్మాగాంధీ సత్యవాదులుగా చరిత్రలో పేరుపొందారు. అంతేకాదు క్రీస్తు బోధనలలో నేనే మార్గం సత్యము జీవము అన్నారు. అబద్ధాలాడేవారు దేవునికిష్టము లేనివారని అమ్మ చెప్పింది. నిజమే యికనుండి ఈరోజేకాదు ప్రతిరోజూ దేవుని ప్రార్ధించి అబద్ధము చెప్పకుండా వుంటే అమ్మ చాలా ఆనందిస్తుంది. నాకుకూడా మనస్సులో నిజమైన శాంతి ఆనందం కల్గిందని రాజు నిర్ణయించుకున్నాడు. జరిగిన అనుభవాలన్నీ అమ్మతో చెప్పాడు.

అమ్మ చాలా సంతోషించి దేవుడు నిన్నుబట్టి ఆనందిస్తాడంది. బాబూ నీన్నో తమాషా అయిన ప్రశ్న అడగనా అంది. కారము అంటే మిరపకాయి గుర్తుకొస్తుంది. యింకా చాలా కారాలున్నాయి. చెప్పగలవా? నీవే చెప్పు అమ్మా అన్నాడు. బైబిలులో చాలా సత్యాలున్నాయి. యితరులకు కీడు చేసిన వారికి కూడా  ఉపకారము చేయాలి. కీడుచేస్తే అపకారం అంటారు. చేసిన అపకారము మనస్సులో ఉంచుకోరాదు. క్షమించాలి. క్షమ క్రీస్తు నేర్పారు. సిలువలో కూడా వీరేమి చేస్తున్నారో వీరికి తెలియదు క్షమించమని ప్రార్ధించాడు. ప్రేమ ముఖ్యమైనది. స్వంతవారిని మమకారముతో చూచుకోవాలి. లోకం మీద ప్రేమ పెంచుకోరాదు అంటే మమకారము ఎక్కువ పెట్టుకోరాదు. దైవ చింతన కావాలి. పై రూపము అనగా దేవుడు పై ఆ “కారము” లక్ష్య పెట్టడు. హృదయంలో ఆలోచనల్ని గ్రహిస్తాడని గమనించుకో. రాజు తల్లి సలహాలన్నీ విలువైనవని గ్రహించి మంచి బాలుడుగా జీవించసాగాడు.

యీ అనుభవాలన్నీ గ్రహిస్తే జీవితంలో దైవజ్ఞానంతో వివేకంతో, యదార్ధంగా అబద్ధాలకు దూరంగా నీతినియమాలతో జీవించుట ప్రతివ్యక్తి కర్తవ్యంగా గ్రహించుట అవసరము. యిదే జీవితశైలిగా అలవర్చుకుందామా?

# 66. లారీడ్రైవర్ సువార్త

– డాక్టరు. ఎన్. జయరావు

సామెతలు 27:12 – జ్ఞానము లేని వారు యోచింపక ఆపదలో పడుదురు. బైబిలు గ్రంథములో అతిక్రమములు దాచి పెట్టువాడు వర్ధిల్లడు వాడు ఒప్పుకొని విడిచి పెట్టినచో కనికరము పొందుతారు. ఒక డ్రైవరు అనుభవములు వివరణ.

ఒక ఊరిలో రామ్‌గోపాల్ బుక్ షాప్ అని చాలా పేరుప్రఖ్యాతులున్న ఒక పుస్తకాల షాపు వుంది. ఒకరోజు క్యాష్ టేబుల్ మీద పెట్టిన వెయ్యి రూపాయల నోటు కనబడలేదు. అన్నయ్య తమ్ముడిని అడిగాడు. అతడు 'నాకు తెలియదు' అని చెప్పాడు. 'అవసరమైతే నన్ను అడగక పోయావా, ఇచ్చేవాడిని కదా?' 'అదేమిటి? ఆ నోటు ఏమయ్యిందో నాకు తెలియదు అని చెప్పాను కదా' కోపంగా అన్నాడు తమ్ముడు. 'నువ్వు తియ్యకపోతే అంత ఉక్రోషం ఎందుకు? అన్నాడు అన్నయ్య. 'నన్ను అనుమానిస్తావా? ఇక నేను నీ దగ్గర పనిచేయను' అన్నాడు తమ్ముడు. 'అయితే మనం విడిపోదాం' అన్నాడు అన్నయ్య. మాటా మాటా పెరిగింది. అదే కొట్టు రెండు ముక్కలయింది. ఒకటి రామ్ బుక్ షాపు, రెండవది గోపాల్ బుక్ షాప్. ప్రక్క ప్రక్కనే రెండు బోర్డులు. పదేళ్ళు గడిచాయి. అన్నదమ్ములు ఒకరికొకరు శత్రువులైయారు. కుటుంబాల మధ్య కలతలు రేగాయి. అన్న పిల్లలు తమ్ముడి పిల్లలు కూడా బద్ధ శత్రువులయ్యారు.

ఒకరోజు అకస్మాత్తుగా ఒక లారీ డ్రైవర్ తమ్ముడి షాప్‌కు వెళ్ళి రెండువేల రూపాయలు బల్లమీద పెట్టాడు. 'ఎవరు నువ్వు, ఏమిటి ఈ డబ్బు'? బదులుగా ఆ లారీ డ్రైవర్ కొన్ని బైబిల్ పుస్తకాలు కూడా ఇచ్చాడు. తమ్ముడికి వొళ్లు మండింది. లారీడ్రైవర్‌ని గట్టిగా కసురుకున్నాడు. అప్పుడు లారీ డ్రైవర్ జవాబు: "అయ్యా, పదేళ్ళ క్రితం నేను ఈ దారిన వెళుతూ ఉండగా లారీ చెడిపోయింది. ఉన్న డబ్బులన్నీ పెట్టి బాగుచేయించాను. అప్పటికి భయంకరమైన ఆకలివేస్తూ ఉంది. ఏదైనా తినాలంటే డబ్బు లేదు. నీ దగ్గర సహాయం కోరాలని క్యాష్ టేబుల్ వద్దకు వచ్చాను. దానిమీద వెయ్యిరూపాయల నోటు పెట్టి ఉంది. ఎవరూ దానిని గమనించడం లేదు. దానిని తీసుకొని వడివడిగా వెళ్ళిపోయాను. ఆ దొంగ డబ్బుతో కడుపు నిండా భోజనంచేసి మిగతాడబ్బు జేబులో పెట్టుకున్నాను. ఇటీవల నా కళ్ళు తెరుచుకున్నాయి. అందుకే మీ డబ్బు మీకు ఇస్తున్నాను. నన్ను క్షమించండి".

తమ్ముడి గారికి కళ్ళు తిరిగినట్టయింది. కడుపులో నుండి ఎవరో కత్తులు దూసినట్టయింది. "కొంప ముంచావు గదయ్యా, ఇద్దరు సహోదరుల మధ్య నిప్పు

పెట్టావు. దొంగతనం తప్పు అని నీకు ముందే తెలియదా? ఇప్పుడు కళ్ళు తెరుచుకోవడం ఏమిటి? అప్పుడే తెచ్చి ఇవ్వవచ్చు గదా".

డ్రైవర్ జవాబు: "తప్పు అని తెలిసినా, ఆకలితీరడానికి అని నాకు నేను సమర్థించి చెప్పుకున్నాను. అయితే ఇటీవల ఒక సంఘటన జరిగింది. నేను లారీ తీసుకుని (ఇది ఆ లారీ కాదు, మరొక ఓనరుగారి లారీ) ఒక మార్గాన వెళుతూ

ఉండగా అక్కడ ఒక క్రైస్తవ సువార్త సభ జరుగుతూ వుంది. చాలామంది జనం నేలమీద కూర్చున్నారు. మార్గానికి అడ్డంగా చాలామంది నిలబడ్డారు. హారన్ కొట్టినా తొలిగే పరిస్థితి కనబడలేదు. లారీ ఇంజను ఆపక తప్పలేదు. సువార్త వినే అదృష్టం దక్కింది. తరువాత ఆ సభ నిర్వాహకులను కలవడం జరిగింది. నేను యేసుప్రభువును నా స్వంత రక్షకుడిగా అంగీకరించాను. నా బ్రతుకు మారింది. అబద్ధాలు, మోసాలు, దొంగతనాలు, మందుకొట్టడం అన్నీ మానేశాను. చేయగలిగినంతవరకూ నా పాపాలకు నివృత్తి చేసుకోవాలని ప్రయత్నిస్తూ వున్నాను. అందుకే మళ్ళీ ఈ దారినపోతూ బండి ఆపి నీ దగ్గరకు వచ్చాను. నన్ను క్షమించండి సార్." నివ్వెరపోయిన తమ్ముడు "ఈ విషయం మా అన్నయ్యతో కూడా చెప్పు." అన్నాడు.

విడిపోయిన అన్నదమ్ములు, శత్రువులుగా మారిన అన్నదమ్ములు ఒకరిని ఒకరు కౌగలించుకొని భోరున ఏడ్చారు. ఒకరిని ఒకరు అపార్థం చేసుకున్నందుకు సిగ్గుపడ్డారు. రెండు కుటుంబాలు ఒకటయ్యాయి. రెండు పుస్తకాల షాపులు మళ్ళీ ఒక పుస్తకాల షాపు అయింది. రెండు బోర్డులు పోయి, మళ్ళీ ఒకే బోర్డు వచ్చింది. దాని మీద ఇప్పుడు "క్రిస్టియన్ బుక్ షాప్" అని వ్రాయించారు. వారి తప్పులు తెలుసుకుని ఇరుకుటుంబాలు ప్రభువును అంగీకరించడం జరిగింది.

సువార్త విన్న లారీ డ్రైవరు తాను చెప్పిన సువార్త ద్వారా రెండు కుటుంబాలను కలిపాడు. అలా ఒకరి నుండి ఒకరికి సువార్త క్రియాపూర్వకంగా సాగిపోవాలి. ప్రభువు నామానికి మహిమ కలగాలి. మిత్రమా, నువ్వు కుటుంబాలను విడదీస్తున్నావా? భార్యాభర్తలను దూరం చేస్తున్నావా? కొడుకును కోడల్ని వేరు చేస్తున్నావా? నీ స్వార్థం కోసం నీ కడుపుమంట చల్లారడం కోసం ఇతరుల మధ్య చిచ్చు పెడుతున్నావా? ప్రభువు పేరు పెట్టుకున్న బిడ్డలు అలా ప్రవర్తించ కూడదు. అది సువార్తకు ఆటంకం. క్రైస్తవేతరులకు నీవు ఆదర్శంగా మారాలి. క్రైస్తవులు క్రీస్తును పోలి జీవించాలి. అట్టి ధన్యత పొందుకో నేస్తమా!

# 67. తండ్రిపై భక్తి

– క్లుప్త సాక్ష్యము A B అబ్రహాము లింకన్ గారు

సామెతలు 15:1 – మృధువైన మాట క్రోధమును చల్లార్చును.

అబ్రహాం లింకన్ అమెరికా అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత మొదటి రోజు ఉపన్యసించడానికి వేదిక మీదకు వస్తూండగా సభ మధ్యలో నుండి ఒక వ్యక్తి లేచి నిలబడ్డాడు. అతడు పాలక మండలిలో చాలాధనవంతు డైన సభ్యుడు. అతడు అబ్రహాం లింకన్‌ను ఉద్దేశిస్తూ, "మిస్టర్ లింకన్ మీ తండ్రి మా యింటివారికొరకు చెప్పులు తయారు చేసేవాడని నీవు మరచిపోకు" అన్నాడు. ఆ సెనేట్ (మన లోక్ సభలాంటిది) లోని వారంతా ఫక్కున నవ్వారు.. అబ్రహాం లింకన్‌ను భలే ఆటపట్టించామని వారు మురిసిపోయారు.

కాని లింకన్ మరియు అక్కడవున్న అతనిలాంటి చాలామంది వ్యక్తులు వీరికి భిన్నమైన స్వభావాన్ని పుణికి పుచ్చుకున్నారు. లింకన్ నిలబడి ఆధనవంతునివైపు చూస్తూ "అయ్యా మా తండ్రి, మీ యింటివారికి, మరియు ఈ సభలో నున్న మరికొందరి యిండ్లవారికి కూడా చెప్పులు తయారు చేసేవారని నాకు తెలుసు. ఎందుకంటే ఆయనలాగా ఎవరూ చెప్పులు తయారుచేయలేరు. ఆయన ప్రత్యేకమైన సృజనాత్మకత కలిగినవారు. ఆయన తయారుచేసిన చెప్పులు కేవలం చెప్పులు మాత్రమే కాదు. వాటిలో తన ఆత్మనంతటిని కుమ్మరించేవారు. నేను మిమ్ములను ఒక ప్రశ్న అడుగుతాను. ఆయన తయారు చేసిన చెప్పుల విషయంలో మీకేమైన పిర్యాదు ఉన్నదా! ఎందుకంటే నా మట్టుకు నేను చెప్పులు తయారుచేయడం నేర్చుకున్నాను. ఆయన చేసిన చెప్పుల విషయంలో ఏదైనా తేడా వుంటే నాతో చెప్పండి. నేను మీ కొరకు క్రొత్త చెప్పులను తయారుచేసి యివ్వగలను."

"నాకు తెలిసినంతమట్టుకు మా నాన్న తయారు చేసిన చెప్పులు (బూట్లు) విషయం యిప్పటివరకు ఎవ్వరూ ఎలాంటి ఫిర్యాదుచేయలేదు. అతడు చాలా గొప్ప పనివాడు. ఎంతో సృజనాత్మకత కలవాడు గనుక ఆయనను బట్టి నేను చాలా గర్వపడుతున్నాను" అన్నాడు.

సభలోనివారంతా అవాక్కయిపోయారు. అబ్రహాం లింకన్ వ్యక్తిత్వం ఎవరికీ అర్థంకాలేదు. తన తండ్రి అంతమంచిపనివాడు కనుక, ఆయన తయారు చేసిన చెప్పుల విషయంలో ఏ ఒక్కరూ అభియోగం చేయలేదు గనుక అతడిని బట్టి లింకన్ గర్వపడుతూ చెప్పాడు.

నీతి ఏమంటే: నీ తండ్రి జీవనోపాధి కొరకు నిర్వహించిన వృత్తినిబట్టి నీవు గర్వపడుతున్నావా లేక సిగ్గుపడుతున్నావా!

నీ ప్రమేయంలేకుండా ఎవరూ నిన్ను గాయపరచలేరు (బాధపెట్టలేరు). మనకు జరిగిన సంఘటన మనకు బాధ కలిగించదు దానికి మనం స్పందించిన విధమే మన బాధకు కారణం.

“ఒక చిన్ని హృదయానికి జరిగించిన దయగల ఒక చిన్నకార్యం వేలాది వ్యక్తులు కలిసి ప్రార్థించిన దానికంటె గొప్పది!

# 68. నిజమైన ప్రేమ ఎక్కడ ఉందనే అన్వేషణ ద్వారా క్రీస్తు సజీవుడని తెలుసు కొన్నాను



యోహాను 15:16 “మీరు నన్ను ఏర్పరచు కొనలేదు. మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదులో అది ఆయన మీకనుగ్రహించునట్లు మీరు వెళ్ళి ఫలించుటకును మీ ఫలము నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని”.

క్రీస్తుప్రభుని నీమములో మీకు నా శుభములు. సర్వ శక్తిమంతుడైన ప్రభువునకే సదా స్తుతి మహిమ చెందును గాక. నేను కాన్పూరు ప్రాంతములో ఉన్నవ్ జిల్లాలో పూజారుల వంశంలో జన్మించాను. సనాతనాచారాలు పాటించే తల్లిదండ్రులగుటచే పూజలు చేయుట పరిపాటి. మా తాతగారు బన్వారిలాల్ దీక్షత్ రాయివంటి హృదయం గల కోపిష్టిగా ఉండేవారు. నా తల్లి దండ్రులు శ్రీ వీరేంద్ర కిషోర్ దీక్షిత్, తల్లి రాజకిషోరి దీక్షిత్.

నా తల్లి న్ను గర్భంలో మోసే రోజుల్లో, నేను భూమిపై కన్ను తెరిచి చూడని రోజుల్లో భయంకర రోడ్డు ప్రమాదంలో మా నాన్న మరణించారు. మా అమ్మ అతి చిన్న వయస్సులో విధవగా మిగిలింది. ఆమె భవిష్యత్తు అగమ్య గోచరంగా తోచి కన్నీరు అన్నపానీయాలుగా మిగిలింది. అగ్నికి ఆజ్యము పోసిన రీతిగా అత్తమామలు మాత్రమే కాదు కన్నవారు కూడా అతి నీచంగా చూచుట భరించరాని బాధగా మిగిలింది. మా

అమ్మ అన్నగారైన రామకిషోర్ బాజ్‌పాయ్ యింటికి పెద్ద వాడయినందున ఆయన చిన్న చెల్లెలి భారం భరించవలసి వచ్చింది. అప్పటికే బహు సంతానాన్ని కుటుంబ భారాన్ని భరించే అన్న చదివించి పెండ్లి చేసాక జీవితాంతం అమ్మను కడుపులో శిశువుని పోషించుట సాధ్యమా? అప్పటికే 4 మంది కుమార్తెలకు కట్నం యిచ్చి వివాహాలు జరిగించాలి. ఇక మా నాన్న బంధువులంతా చాలా స్వార్థపరులు లోకస్తులు. పేరాశ గలవారు. మా నాన్న అమ్మలను లక్ష్యపెట్టే వారు కారు.

నా తల్లిని పలుకరించడానికి వచ్చిన స్నేహితులు, బంధువుల ముందు ఏడ్చుట వల్ల సొమ్మసిల్లి పడిపోయేది. జీవితం విరక్తితో ఆత్మహత్య ప్రయత్నం చేసేది. దేవుడే మా అమ్మను రక్షించి నన్ను తన బిడ్డగా సేవ చేయించుటకై నిలిపాడని నేడు నమ్ముతాను. ఆహార లోపము మరియు దు:ఖ భారం వల్ల అమ్మ ప్రసవ దినాల్లో కష్టమయింది. మా తాతగారి అనుమతితో ఏమి సంభవించినను తాతగారి బాధ్యతగా సంతకం చేయించారు. ఆ తర్వాత నేను పుట్టాను. దేవుని కృపతో తాత వ్యతిరేకించిననూ అమ్మ విద్యావంతురాలై నందున నాన్న గారి స్నేహితుల సహకారంతో ఉద్యోగం లభించింది.

నేను పసిపాపగా నుండగా నా పాల ఖర్చుకై కూడ లెక్కలు వేసి జీతమంతా తాతయ్య తీసివేసుకొని అమ్మను శ్రమపెట్టేవాడు. స్వాతంత్ర్య పోరాటములో జైలుకు వెళ్ళిన దేశ భక్తుడు. స్వకీయుల పట్ల అతి క్రూరంగా ఎందుకున్నాడో అర్థం కాలేదు. మా తల్లి తన పుట్టింటికి వచ్చి నన్ను పెంచుచుండగా మా అత్త నాన్న అక్క కూడా విధవగా యిద్దరి పిల్లల తల్లిగా నుండి, మా తాత సలహా మేరకు నన్ను చంపాలని యోచించి అమ్మను తెచ్చుకొని ఆమె జీతం సొమ్ము ఆశించగా ప్రభువు మా చిన్న మామయ్య రూపంలో దయకల్గి తాతను బ్రతిమిలాడి నన్ను అమ్మను తిరిగి పుట్టింటికి చేర్చారు.

కీర్తనలు 17:13 "యెహోవా లెమ్ము వారిని ఎదుర్కొని వానిని పడగొట్టుము. దుష్టుని చేతిలో నుండి నీ ఖడ్గము చేత నన్ను రక్షింపుము."

చాలా కాలము పుట్టింటిలో యితరులపై ఆధారపడి జీవించుట కన్న అద్దెకు యిల్లు తీసుకొని మా అమ్మ మా అమ్మమ్మతో నాతో నివసిస్తూ ఉద్యోగం చేసి బ్రతికేది. తాత వికృతమైన పన్నాగాలతో పిస్టలు జేబులో నుంచుకొని మా చుట్టూ తిరుగుచూ బెదిరించేవాడు. చాల భయంతో కాలం గడిపాము.

కీర్తనలు 91:4 "ఆయన తన రెక్కలతో నిన్ను కప్పును. తన రెక్కల క్రింద నీకు ఆశ్రయము కలుగును."

ఆ రోజుల్లో క్రీస్తు, ఆయన ప్రేమను గూర్చి తెలియని వారమైనను మమ్ములను కనురెప్పగా కాపాడుచూ స్నేహితులు సన్నిహితులు దేవుని దూతల రూపంలో ఆదరించి ప్రేమించగా అతి క్లిష్టపరిస్థితులలో మా అమ్మ నేను సంరక్షింపబడ్డాము.

తండ్రి లేని వారిని, విధవలను దేవుడే కాపాడగలరని మేము నమ్మాము. అమ్మమ్మ హిందూ పూజలలో దిట్ట. రామాయణము, మహాభారతము, ముక్కోటి దేవతల గూర్చి వింత గాధలెన్నో వివరించేది. అమ్మమ్మ కథలను అంత తేలిగ్గా నమ్మే దాన్నికాదు. ఎదురు ప్రశ్నించగా చివాట్లు పెట్టేది. అగ్ర కులంలో జన్మించినందుకు మా అమ్మమ్మ చాల అతిశయించేది. శంకరుడు దేవుడే కదా! గణపతి ముఖం అంత వికారంగా ఉండగా మార్చలేడా అని అడిగేదాన్ని. నిజదేవుడు ఎవరు అని తెలుసుకోవాలన్న తపన ఉండేది.

2 కొరింథీ 6:14 "మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమిపొంతన?

తెలియని అజ్ఞానముతో పూజించిన దేవతలు కొందరు జంతువు రూపంలో నుండే సింహము, వరాహం మొదలగు వాటికి మనిషి మ్రొక్కుటెందుకు? వాళ్ళకు అదనంగా ఎన్నో చేతులు వుంటే మన పిల్లల కెందుకు లేవు? రిజర్వేషన్ల తేడాలెందుకు? తపస్సుతో ఇంద్రుని కదిలించగలరా? పరలోకము పరిశుద్ధమైనది అపవిత్రత చేరలేదు.

నా మనస్సులో అనేక ప్రశ్నలకు సరియైన జవాబు లేదు. పిల్లి ఎదురైతే అపశకున మంటూ అమ్మమ్మ అరిచేది. మూఢ నమ్మకాలెందుకు? దేవుడు అబద్ధాలాడరాదు అని ఆశించేదాన్ని. అమ్మ జీవిత పాఠాలెన్నో నేర్పేది. "అమ్మా, నిజాయితీగా జీవిస్తే తలెత్తి తిరుగ గలవు" అనేది.

కాలము గడుస్తూనే ఉంది. మా నాన్నగారి నాన్నకు వ్యాధి సంభవించి, అవసాన కాలంలో నన్ను అమ్మను చూడాలని ఆశించాడు. పెద్ద మనస్సుతో అమ్మ క్షమించి వెళ్ళింది. నాకయితే బాల్యమంతా భయము, బెదిరింపులతో నలిగిపోయింది. అమ్మను క్షమించమని కష్టంతో చేతులు జోడించి చెప్పాడు. నా చిన్న మనస్సులో ఏహ్య భావం వల్ల తాతను క్షమించాలనిపించలేదు. నన్ను బలవంతంగా రిక్షా ఎక్కించి తాత దగ్గరకు తెచ్చి చూపారు. తాత మరణించాక అత్త బాబాయిల పెత్తనం ఆరంభమైంద.తీఇ చాలా మంది బంధువులమని ముసుగు వేసి ప్రేమనటిస్తే అమ్మతోడి కోడలు ప్రేమగా చూచేది. నన్ను అనాధ అని తలస్తే చాలా కోపమొచ్చేది. నాతోటి వారికి మంచి తండ్రులు గలవారై ఆనందిస్తే నన్ను దేవుడు అన్యాయం చేసేసాడా! అని ఏడ్చేదాన్ని.

నోరు లేని శిలావిగ్రహాలను మా నాన్న ఎక్కడ? అని ప్రశ్నించగా జవాబులేదు. నేను సత్యాన్వేషణ బాల్యం నుండి కొనసాగించాను. నిజమైన ప్రేమ, నిజ దేవుడు కావాలి అంతే.

1998 ఏప్రిల్ నెల నాటికి నేను కాలేజీ పూర్తి చేసుకొని కంప్యూటరు క్లాసులు నిర్వహించే స్థలంలో ఖాన్ పేరుగల ఆంటీ క్రీస్తును నమ్మిన విశ్వాసి అదే ఆఫీసులో ఉద్యోగిగా ఉండేవారు. ఒకరోజు ఆలస్యంగా ఆఫీసుకు చేరింది. ఆ ఖంగారులో ఆఫీసరు పిలువగానే తన చేతిలో వస్తువులు నా బల్లపై నుంచింది. ఆమె వదిలిన మూడు వస్తువులలో పర్స్, టిఫిన్‌బాక్స్ మరియు యేసు పిలుచుచున్నాడు అనే దినకరన్ గారి మాస పత్రిక కన్పించాయి. ఆసక్తితో ఫొటోలతో నిండిన పుస్తకాన్ని చూచాను. కొందరి వ్యక్తుల సాక్షాలు చదివాను. పరిశుద్ధాత్మ వారిపై దిగి వచ్చింది అనే మాటలు చాలా ఆశ్చర్యం కల్గించాయి.

రెండవదిగా అన్య భాషలు మాట్లాడు అనుభవం సరిక్రొత్తగా తోచింది. అగ్ని దహించుట దినకరన్ గారు ప్రార్థించుట క్రొత్తగా పరిశుద్ధాత్మ అనే పదం నా గతంలో వినలేదు. ఆ పత్రికలో క్రొత్తగా తెలిసికొన్న విషయమేమనగా దినకరన్ గారు ప్రార్థించగా పేర్లు పెట్టి పిలుచుట, పశ్చాత్తాప పడమని హెచ్చరించగా ఎవరు లోబడి ప్రార్థిస్తే వారు మారుమనస్సు అనుభవం కల్గియుండుట నన్ను ఆశ్చర్య పర్చింది.

మా అమ్మమ్మ చెప్పిన కథలలో దొంగలు, రాజులు, రాణులు, దయ్యాలు, భూతాలున్నాయి. పరిశుద్ధాత్మ లేదు అని తలంచాను. నేను పూజలు చేసాను గంట కొట్టి అగ్ని మండించి ఎన్నో చేస్తే పరిశుద్ధాత్మ దిగిరాలేదేమి? ఎన్నో ప్రశ్నలతో నున్నపుడు ఖాన్ ఆంటీ రాగానే నా ప్రశ్నలన్నీ అడుగగా ఎవరీ దినకరన్, ఈ పుస్తకం ఎలా లభిస్తుంది? పరిశుద్ధాత్మ నాకు కావాలాంటీ అన్నాను. అది దేవునిచే స్పష్టంగా నడిపించబడే ఆత్మ అనియు అందరికీ సహకారిగా నుండి సర్వ సత్యంలోనికి నడిపిస్తుందనియు నిత్య జీవాన్ని అందరూ పొందాలని క్రీస్తు సిలువ త్యాగము గూర్చి, మరణం జయించిన రీతి మనకై విజ్ఞాపన చేస్తున్నాడని వివరించారు.


ఈ లోక మంటే మోసము అసత్యముతో నిండినదై బాధించగా నాకెందుకీ మంచి దేవుని గూర్చి చెప్పలేదేమి అని నిలదీసి ప్రశ్నించాను. ప్రసంగీ 3:1 "అన్నిటికి సమయము గలదు. పరలోకం క్రింద నున్న ప్రతి సంఘతునకు దేవుని సమయం రావాలని గ్రహించాను. ఆ ఒక్క మాగజీన్ ద్వారా ప్రభువు నా జీవితాన్ని సంపూర్ణంగా మార్చివేసారు. నా తపన ఫలితముగా నిజదేవుని ఔనత్యాన్ని గ్రహించగల్గాను. యేసు

నామంలో దివ్యశక్తి సైతాను శక్తులను పటాపంచలు చేయుననియు పాపులకై రెండవ అవకాశమిచ్చి క్షమించి రక్షించు దేవుడని, తెలిసికోగల్గి స్తుతించాను.

మత్తయి 23:9 "భూమి మీద ఎవరి కైనను తండ్రి అని పేరు పెట్టవద్దు. ఒక్కడే మీ తండ్రి పరలోకంలో నున్నాడు.

- - -

**తండ్రి రూపం తెలియని నాకు స్వంత తండ్రి ప్రేమ చూపారు.**



సదాకాలం నాతో ఉంటానన్న వాగ్దానం నమ్మాను. ఖాన్ ఆంటీ యిచ్చిన క్రొత్త నిబంధన గ్రంధాన్ని చదువుటకారంభించాను. ఆయనే మొదటిగా నన్ను ప్రేమించారు, మనము పాపులమై యుండగా క్రీస్తు బ్రతికించారు. క్రీస్తును గూర్చి మరింత ఎక్కువగా తెలుసుకోవాలని ఆశించి ఖాన్ ఆంటీ సహాయంతో చర్చికి వెళ్ళాలని కోరాను. మా అమ్మమ్మ క్రైస్తవులకు బద్ధ శత్రువు. మా బంధువులను భ్రమపర్చి వెళ్ళలేని స్థితిలో నలిగిపోయాను. అమ్మ "నిధీ, నీకు మతం పిచ్చి పట్టిందా? మనము అనాధలము. అన్నయ్యకు మీ నాన్న బంధువులకు నీ నమ్మకం గూర్చి తెలిస్తే మనగతి ఏమి? సరేగానీ, ఒక్కసారి మాత్రమే వెళ్ళాలని శాసించింది.

**ప్రప్రథమంగా చర్చిని దర్శించుట**

ఒక ఆదివారం ఎప్పుడు తెల్లవారుతుందా! అని కనిపెట్టిన రోజు ఉదయాన్నే ఎవరూ గమనించక ముందే ఖాన్ ఆంటీ యిల్లు చాలా దూరంగా నున్ననూ చేరుకొని ఆమె ఆశ్చర్య పడిన రీతిగా నేను చర్చి చేరాను.

చర్చి ప్రాంగణం చేరగానే గొప్ప ప్రశాంతత నా గుండెల్లో చేరింది. అందరూ భక్తి పరవశంతో చేతులెత్తి శ్రావ్యంగా అర్ధవంతమైన పాటల్ని పాడసాగారు. అందరూ కళ్ళు మూసుకొని ప్రార్థించే వేళల్లో వింత సంభవించింది. వాక్యము అర్థం కాలేదు గానీ దర్శనములో మెట్లు కన్పించగా ఎక్కి వెళ్ళుచుండగా ధవళ వస్త్రధారుడై తేజోవంతంగా అంగీతో ఒక వ్యక్తి నిలిచాడు. 10 సంవత్సరాల బాలిక వ్రేలును పట్టుకున్నాడు. ఆ అమ్మాయి అతి ఉత్సాహంతో పరమానంద భరితురాలిగా కన్పించింది. యీ అనుభవాన్ని నా గుండెల్లో దాచుకున్నాను. ఎవరితో చెప్పలేదు.

1కోరింథీ 112:8-10 "కృపావరాలు 12 ఉంటాయని, భాష వరం ఒక ప్రత్యేకమైన ఆత్మ వరమని గ్రహించాను. చర్చి ముగింపులో అంతా ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించారు. మా అమ్మమ్మ నా విశ్వాసం గూర్చి గ్రహించి పెద్దగా అరుస్తూ పెద్ధల మాటలు లెక్కలేకుండా గౌరవం మంట కలిపిందని ఏడ్చింది. మా మామయ్య కుమారుడు నాపై సి.ఐ.డి. పోస్టు చేస్తూ నా రాకపోకలు పరీక్షించి అందరికీ రిపోర్టు యిస్తూ బాధించుటతో ఆనందించేవాడు.

"ప్రభువా గోవింద్ బారినుండి తప్పించు" అన్న ప్రార్ధన ఫలితంగా అతని వివాహము జరిగినందున నన్ను పట్టించు కొనుట కాస్త తగ్గించాడు. అది దేవుని కార్యము. ఖాన్ ఆంటీ నుండి పూర్తి బైబీలు పొంది చదువసాగాను. బైబీలు అద్దం వలె మన పాపాల్ని చూపుతుందని నమ్మాను.

హెబ్రీ 4:12 "రెండంచుల ఖడ్గమైన బైబీలు నాలో చాలా ఆత్మీయ మార్పునిచ్చి బాప్తీస్మంకై సిద్ధపర్చింది. అమ్మకు తెలిస్తే ఎముకలు విరిచేస్తుందనే భయం కల్గింది.

ఎఫిసీలు 6:1 "తల్లిదండ్రులకు లోబడాలని బైబీలులో ఉంది గనుక ముదిమిలో తల్లిని దు:ఖ పెట్టరాదు చదివాను. ఆ తర్వాత గది తలుపులు మూసి బిగ్గరగా ఏడ్చి ప్రార్థించాను. ప్రభువా "అమ్మను నన్ను లోకం ద్వేషించింది. అందరినీ ప్రేమిస్తాను. ధైర్యంగా ఉండాలని మాట్లాడారు. విలాప వాక్యము 2:19 "నా హృదయాన్ని కన్నీటితో కృమ్మరించాను.

## నా విశ్వాసాన్ని బలపర్చునట్లు ఒక సిక్కు వ్యక్తి సాక్షము

సి.బి.యన్ వారి ద్వారా టి.వీ.లో విన్నాను. పాకిస్తాన్ ఆంటీ గారి సాక్షము గుల్షన్ ఎస్తేరు జీవిత అనుభవాలు నన్ను తాకింది. నాకు తెలిసిన అనుభవాలు. యోహాను 1:1-18 "ఆదియందు వాక్యముండుట వెలుగై యుండుట చదివి ఆశర్య పడ్డాను.

## యేసుతో సన్నిహితంగా జీవించుట

నా విద్యానంతరము నా వివాహ ప్రయత్నాలు ఆరంభమయ్యాయి. రమేష్ మామయ్య కోడలి తమ్ముడైన రమణ్ ఎయిర్ ఫోర్సులో ఉద్యోగి, వుత్తముడని నాకు భర్తగా తగిన వాడని పరిచయం చేసారు. మా అమ్మకు చాలా నచ్చాడు. 1999 మార్చి 25న మా ప్రధానము జరిగింది.నేను ఏకాంతంగా నాకాబోయే భర్తతో నా క్రీస్తుపట్ల విశ్వాస జీవితాన్ని వివరించాను. నా భర్త "యేసు మంచి దేవుడని తెలుసు. నీ విశ్వాసాన్ని ఆటంకపర్చనని అభయమిచ్చారు. ఆ రోజుల్లో నా విశ్వాస పరీక్షలో 2 రాజులు 5:18 వాక్యం ద్వారా అరున్ మైఖేల్ ఆదరించి ధైర్యపర్చారు. దినకరన్ గారి సాక్షము నాకు

చాలా దగ్గర అనుభవంగా నాన్న ప్రమాదంతో మరణం ఆయన కుమార్తె మరణం నన్ను మరింత సన్నిహితురాలిగా గొప్పగా నేర్చుకున్నాను.

ఆ తర్వాత రామణ్‌తో నా వివాహ ప్రధానం జరిగే రోజులలో చాలా ఒడుదుడుకుల నెదుర్కొన్న నేను ఆత్మ అభిషేకం పొందాను. అన్య భాషలలో మాట్లాడు అనుభవం కల్గింది. ఆ రోజుల్లో స్వీడన్ నుండి ఒక బృందము దైవసేవ జరిగించారు. వారి ప్రసంగాలలో గ్రుడ్డివాడైన భర్తతోమయి కేకలువేసి ఫలితము పొందుట.

మార్కు 10:47 "దావీదు కుమారుడా యేసూ, బర్తలోమయి నన్ను కరుణింపుమని కేకలు వేసెను."

## హైదరాబాద్‌లో వివాహజీవితం

నేను నమ్మిన క్రీస్తు ఎంతో మహోన్నతుడు ప్రేమా మయుడయినప్పుడు అన్యమతస్తుల దేవుడని ఎందుకంటారు? అని బాధ పడేదాన్ని. మా వివాహానంతరము హైదరాబాద్ హకిమ్‌పేట ఎయిర్‌ఫోర్సులో నా భర్త ఉద్యోగాన్ని ఆరంభించారు. నా భర్త తండ్రి ప్రేమలేనివాడై ఆయన నా భర్త సంపాదన తీసుకొని యిబ్బందులు పాలు చేసేవాడు. కట్నం సొమ్ము ఆయన తీసుకొనగా మాకేమీ డబ్బు ఉండేది కాదు. కానీస వస్తువులను పొందలేక పోయాము. తల్లిదండ్రులు విడనాడిన దేవుడు హత్తుకొనేవాడు. ఆ రోజుల్లో దినకరన్ గారిని దర్శించి దీవెనలు పొందాము. చాలా ఆర్థిక యిబ్బందులలో నా కడుపులో కణితి ఉందో గర్భమో తెలియని స్థితిలో స్కానింగు తీసారు. ఇది సైతాను శోధన అని నమ్మాను. డాక్టరు నా కడుపులో బిడ్డ సరిలేదని గర్భస్రావం చేయదలిచారు. నేను చర్చికి వెళ్ళి ప్రార్థించేదాన్ని. జాన్సన్ అంకుల్ ధైర్యపర్చేవారు. దినకరన్‌గారు దేవుని చిత్తానికి లోబడి డాక్టర్లు చెప్పినది చేయమన్నారు. చాలా ఆందోళనతో కనిపెట్టి రెండవ డాక్టరు దగ్గరకు రిపోర్టులు తీసుకొని వెళ్ళగా తిరిగి స్కానింగు చేసారు. అద్భుతంగా నీవు రెండు నెలల గర్భవతివిగా నున్నావు. ఏ రోగం లేదు అన్నారు హల్లెలూయ. నా భర్త నన్ను గమనించి నా పట్ల జరిగిన అద్భుతం ఫలితంగా క్రీస్తుపట్ల నమ్మకమారంభ మయింది.

యెషయా 66:9 "గర్భము నిచ్చిన నేను కనింపించక మానెదనా"

నేను ప్రసవ దినాల్లో కాన్పూరు వెళ్ళినపుడు దినకరన్ గారికి ఫోను చేసాను. సవ్యంగా నార్మల్ డెలివరీ యిచ్చి దీవించమని అడిగాను. మా అమ్మ తెలియకుండా యేసూ, నా బిడ్డవిశ్వాసం బలపర్చి కాపాడు అని ప్రార్థించింది. చాలా ప్రమాదమని నమ్మిన డాక్టర్లు బంధువులు ఆశ్చర్య పడు రీతిగా మంచి బాబును దేవుడిచ్చారు.

Devendra + smriti

= Div + it

Divit

అనగా Heavenly blessings

పరలోక ఆశీర్వాదం అనే పేరు అర్థం గల పేరు మా బాబుకు పెట్టాము.

## జై సాల్మర్ అడవిలో జీవనం

భారతి ఆంటీ సాంబయ్య గారి పరిచయము

నా భర్త ఉద్యోగరీత్యా క్రొత్త ప్రాంతంలో చేరాము. బాబుకు 8 నెలలు. మిలటరీ ఆస్పత్రిలో నుండగా భారతి ఆంటీగారి భర్త సాంబయ్య గారు తెలుగు ప్రాంతం వారు. పాస్టర్ డేవిడ్ సుధాకర్ గారు మా కోసం ఇంగ్లీషు ఆరాధన ఆరంభించారు. ఆ ప్రార్థనలలో భాష వరంతో ప్రభువు ఆత్మతో అభిషేకించారు. 22 మే 2002లో నేను నా భర్త బాప్తీస్మం పొందాము. భారతీ ఆంటీ మమ్ములను నీటి బాప్తీస్మం ఆవశ్యకత తెల్పి చాలా ప్రోత్రాహించారు. విగ్రహాలన్నీ దూరం చేయాలని వారే ప్రార్థన ద్వారా హెచ్చరించారు. అమ్మకు పంజాబు బదిలీ అయింది. అమ్మమ్మ అనారోగ్య కొరకు ప్రార్థించాను. బాధకల్గింది. ఉద్యోగంలో మార్పు హైదరాబాద్ నుండి రాజస్థాన్ బదిలీ అయినప్పుడు భారతీ ఆంటీ సాంబయ్య అంకులు గారు మమ్ములను ధైర్యపర్చి తిరిగా యీ ప్రాంతం ప్రభువే తెస్తారని చెప్పి వాక్యము వాగ్దానమిచ్చారు.

యెషయా 55:8,9................

ఆదికా 28:15 ..................

ఆ క్రొత్త ప్రాంతంలో దినకరన్ మీటింగ్స్ జరిగాయి. దీపక్ శర్మ కవిత శర్మాంగంతో పరిచయం కల్గింది. ఆ రోజుల్లో అమ్మకు గుండె జబ్బు వచ్చింది. ఆమెలో యేసుపట్ల నమ్మకం కల్గింది. ఆ ప్రమాద సమయంలో అమ్మ అమ్మమ్మ రహస్య విశ్వాసులను తెలిసి ఆశ్చర్యపడి దేవుని స్తుతించాము.

## బీదర్‌లో జీవనం

అమ్మ అమ్మమ్మ విశ్వాసంలో స్థిరపడ్డారు. నేను ఒక స్కూలులో ఉద్యోగంలో చేరాను. రిచా అనే విశ్వాసితో పరిచయం కల్గింది. రోమా 8:31 "యేసు మీ పక్షాన ఉ ండే విరోధి ఎవరు?"

మా విశ్వాసము బలపడి అనేకులకై ప్రార్థించుట, వాక్యం బోధించుట

కారంభించాము. అనేక ప్రాంతాలలో సేవను ఆరంభించాము. సాక్షము ద్వారా అనేకులు ఆకర్షింపబడేవారు. ఒకసారి పెద్ద పైతాన్ పాము కన్పించింది. యేసునామంలో ప్రార్థించగా అది నీర్సంగా నిరుత్సాహంగా మారింది. ఆ పరిస్థితులు రిచా రక్షణ పొంది బాప్తీస్మం తీసుకొన్నది.

అనేక మంది అవిశ్వాసులను విశ్వాసంలోకి నడిపించే ధన్యత లభించింది. మా నాన్న బంధువులు మా విజయవంతమైన క్రైస్తవ జీవితాన్ని గమనించి ప్రార్ధనా విజ్ఞాపనలను కోరేవారు. ప్రభువు ద్వారాలు తెరిచారు.


నేడు క్రీస్తు అడుగు జాడల్లో నడిచి సేవ చేయు భాగ్యమిచ్చారు. ప్రతి వ్యక్తి క్రీస్తు సిలువ శక్తిని ఆశ్రయించాలనేది నా ఆశయం. ఒక పెద్ద సంఘము విశాలమైన వేదిక పరలోకాన్ని చేర్చదు గానీ, నిజమైన క్రీస్తుతో సన్నిహిత సహవాసము, రక్షణ స్థిరత సాక్షి జీవితం పరలోక వారసుల్ని చేస్తుందని ఎలుగెత్తి చెప్పగలను. కాలము సద్వినియోగం చేస్తూ విశ్వాస వీరులుగా సాగిపోదామా? ప్రియ ప్రభూ, యీ చదువరులందరికీ సమృద్ధియైన ఆశీర్వాదాలు అద్భుతాలు అందించండి" ఆమెన్.

ఏ మంచి నాలో లేకున్న వేళ నన్నెంతో ప్రేమించినో ప్రేమించి నాకై మరణించి యేసు మృతిని ఓడించెను. సర్వాధికారి పరమోపకారి ప్రభువే సజీవుడని చాటెదన్.

# 69. ప్రధమ స్థాన మందుకున్న నీనా ఆటోమెన్

**జీవిత సంగ్రహము**

రచన: దైవ జనుడు బ్రదర్ ప్రసన్న కుమార్ చౌదరి గారు (ఒరిస్సా)



కీర్తనలు 48:10 "దేవా నీ నామము ఎంత గొప్పదో నీ కీర్తియు భూ దిగంతముల వరకు అంత గొప్పది"

1. పుస్తకము ఉనికి:- ఆత్మీయ జీవితంలో అత్యున్నత శికరాగ్రాలను అధిరోహించి, తన జీవితంలో దేవుని చిత్తానికి అత్యంత ప్రాధాన్యత నిచ్చింది. ఆమె నీనా పేరుగల క్రైస్తవ మిషనెరీ.

వృత్తిరీత్యా డాక్టరు అయినను సౌఖ్యాన్ని వదలి మారుమూల గ్రామంలో పేదల సేవలో తరించింది. ఉజ్జీవ జ్వాలలు గల పరిచర్యకు మూలాధారము అనేక గంటలు ప్రార్థించుటయే ఆమె జీవితాన్ని అతి సన్నిహితంగా ఆమె భక్తిని గమనించి గుర్తించి

వ్రాసిన ప్రసన్న కుమార్ చౌదరిగారు మనకు సుపరిచితులై నిత్యము పాటలు పాడే గొప్ప గీతాల రచయిత కవి గారైన పురుషోత్తమ చౌదరి గారి మనుమడు అనేకుల మోకాళ్ళు వంచడానికి ఆత్మీయ పాఠాలు నేర్పిన అసమాన భక్తి గల దైవజనుడు.

నీనా ఆత్మీయ జీవితంలో మెళకువలు అనుభవాలు అనేకులకు స్ఫూర్తినిచ్చి గొప్ప విశ్వాస వీరుల్ని చేయగలదని దృఢ నమ్మికం. విజయశ్రీ గారు అశ్రీనువదించగా డా॥ విజయకుమార్ కాకినాడ గారు, పాస్టరు పి.ఎ. శ్రీనివాస్ గార్లు ముందు మాట గల పుస్తకాన్ని ఆసక్తితో తప్పక చదవాలనే పట్టుదల కల్గించింది.

2. పరిచయము:- నీనా ఆట్‌మన్ గారి జీవితమును పరిశీలిస్తే జార్జి ముల్లరు గారు నివసించిన బోస్టను నగరము గుర్తుకు వచ్చినట్లు ఒరిస్సాలో బరంపురము గుర్తుకు వస్తుంది. 20వ శతాబ్ధపు పరిశుద్ధుల కోవకు చెందిన ప్రవచన వరం కల్గిన మిషనెరీగా ప్రజ్ఞతో ప్రభుసేవ చేసారు. జాతి కులాల కతీతమై, దేవుని ప్రేమతో ప్రకాశిస్తూ నశించు ఆత్మలపై భారముతో వాగ్దానాల పట్ల బలమైన విశ్వాసంతో అనేకుల జీవితాలను ప్రభావితం చేసిన గొప్ప సాక్షి. దాతృత్వం గల నిరాడంబర జీవి.

3. బాల్యము సేవారంభము:- నీనా మిషనెరీ కుటుంబములో 1873వ సంవత్సరము సెప్టెంబరు 4వ తేదీ మద్రాసులో ఆంగ్లేయ కుటుంబంలో జన్మించింది. తండ్రి ఒక ప్రముఖ యింజనీరు. మగపిల్లలు ఎక్కువ గల కుటుంబమైనందున ఏ కైక పుత్రిక అయినందునను, అందంగా మెరిసే కళ్ళతో ఆకర్షణీయంగా నున్నందున ప్రేమతో పెంచుకున్నారు. విద్యలో తెలివిలో అత్యంత సమర్ధత ప్రజ్ఞ చూపేది. ఎన్నో బహుమతులు పొందేది. అమెను డాక్టరు చేయాలన్న తండ్రి ఆశయాలను బట్టి డాక్టరు కోర్సులో చేరింది. ఆమె హృదయంలో ఏదో సాధించాలన్న తపన, ఏదో తెలిసికోవాలన్న కలవరముండేది. సన్నిహితులైన దైవ జనుల ప్రేరణతో రక్షణ మార్గం కనుగొని మారుమనస్సు పొందింది. ఆత్మ దాహం తీర్చబడుటతో పాటు వాగ్దానాలపై స్థిరవిశ్వాసంతో నిలుచుట నేర్చుకున్నది. వైద్య విద్యలో పట్టా పొందింది. ఆమె సత్ప్రవర్తన ద్వారా తన జీవితాన్ని పరిమళ సువాసనగా ప్రభువు పాదాల వద్ద సమర్పించింది.

1984వ సంవత్సరము ఆత్మ పడిపింపుతో నీటి బాప్తీస్మము పొందింది. నిశ్చల ప్రకృతితో సంగీతము వినబడకున్నను సంగీత సౌందర్యాలు రూపుదిద్దుకోవాలంటే వైవికుని స్పర్శ శిల్ప కారుని ఉలి అత్యవసరము. ప్రభూ, మాలోనున్న సంగీతము మరణించకుండా నీ నైపుణ్యపు హస్తాలతో మమ్ము తాకుము. ఓ మహాశిల్పీ మాలోనున్న నీ రూపం మరుగున పడిపోకుండా మమ్మును మలచి మెరుగు పెట్టండి. ఆమెన్

4. సేవకై పిలుపు :- 1900 సంవత్సరములో బాప్టిస్టు వారు వారి సంస్థలో వైద్యం చేయాలని కోరారు. మరొక మిషనెరీ డాక్టరుతో సేవ చేస్తూ ఆత్మల జాలరిగా అనేక ఆత్మలను క్రీస్తుకై సంపాదించింది.

బరంపురానికి యాభై మైళ్ళ దూరంలో రస్సెలు కొండ అనే చిన్న పట్టణము ఉంది. దాని చుట్టూ వలయాకారంలో నున్న కొండల మధ్య స్థలాన్ని కృత్రిమ సరస్సుగా మార్చారు. ఆ ప్రాంతంలో ఒరిస్సా, రాజుల భార్యలైన రాణులకు సువార్త నందించేది.

దొంగిలించబడిన దేవుడు అనే పుస్తకంలో వివరాలు వ్రాసింది. ఆ ప్రాంత ప్రజలలో అజ్ఞానము, మూఢ నమ్మకాలు, అపరిశుద్ధత, అనాగరికత, అనారోగ్య పరిస్థితులు, వైద్యమంటే అవగాహన లేని అవివేకము, యివన్నీ చూచి దు:ఖంతో ఆమె గుండె పగిలిపోగా రోదించి ప్రార్థించే త్యాగ శీలి.

ఈ వైద్య సేవను విస్తరించాలని ఆమె ఇంగ్లండు వెళ్ళి ప్రార్థించింది. ఒరియా భాష నేర్చుకోగల్గింది. ఆమెకు ఆత్మల వివేచన వరాన్ని ప్రభువిచ్చారు. ఇంగ్లాండు ప్రయాణంలో ఒక వృద్ధురాలితో మాట్లాడాలని ప్రభువు ప్రేరేపించారు. ఆమె చాలా కోపగించుకొని తిట్టుట కారంభించింది. నీనా చాటుకు వెళ్ళి కన్నీటితో ప్రార్థించింది. నీనా ముఖంలో ప్రేమ ఓర్పు సహనాన్ని గుర్తించిన వృద్ధురాలు వెంటనే పశ్చాత్తాపంతో నీనాను చేరింది. నీనా ఒకే గురి కల్గి యుండుటచే విశ్వాసం ద్వారా సద్గుణము తద్వార జ్ఞానము నుండి ఆశా నిగ్రహము, సహనము భక్తి, సహోదర ప్రేమ దయ లభిస్తుందని బైబిలు బోధిస్తుంది.

దేవుడు ప్రేమించే స్థలాలు ఎట్లుంటాయనగా ఎక్కడ అవమానము, దుష్టత్వము, నేరాలు పుట్టునో, అంధకారమున్న స్థలాలలో ఎక్కడ గొర్రెలు త్రోవతప్పి సాయం సంధ్యా నీలి ఛాయలతో దిక్కు తెలియక తిరుగాడునో ఎక్కడ ఆత్మలు దేవునికోసము తపిస్తాయో అక్కడ తేజరిల్లు అని ప్రభువు ప్రోత్సహిస్తూ ఆయనను మహిమ పర్చుటకై జీవిత జ్వాలగా ప్రకాశిస్తానని నీనా నిర్ణయించు కొన్నది.

మూడవ సారి ఇంగ్లాండు దర్శించింది. అనుకోని రీతిగా రెండు కండ్లు మసకలు ద్వారా చూపు తగ్గింది. వైద్యులు అసహాయత తెల్పగా 3 రోజులు కన్నీటి ప్రార్థన చేసిన నీనాతో ప్రభువు మెల్లని స్వరంతో మాట్లాడారు. “అమ్మా, నీనా నేను నిన్ను తప్పక స్వస్థపరుస్తాను అయితే నీ ఉద్యోగమునకు రాజీనామా చేసి నీ అవసరతలు ఎవరికో చెప్పుకోరాదు. నాపై ఆధారపడి నందుకు నిన్ను విడువను ఎడబాయను” యీ రీతిగా వాగ్ధానాన్ని పొంది ఇండియా చేరి విశ్వాసమనే లోతైన నీటిలో ప్రయాణము

కొనసాగించింది. ఉద్యోగానికి రాజీనామా చేసింది. ఎక్కువ విజ్ఞాన ప్రార్థనలో కాలం గడిపేది. కండ్లు పూర్తిగా స్వస్థత పొందాయి. ఆమె ప్రార్థనలకు త్వరిత రీతిగా జవాబు లభించేది.

ఆమె యిల్లు ప్రశాంతతతో నిండినందున ఆమెను దర్శించిన వారు హృదయపూర్వకంగా భక్తితో ఉజ్జీవంతో తిరిగి వెళ్ళి విశ్వాసం కాపాడుకొనేవారు. ప్రేమ పరిశుద్ధతతో నిండిన ఆమె ఆత్మీయ జీవితము ప్రతి తుఫాను వరద తాకిడికి తట్టుకొని స్థిరముగా నిలబడి అనేకులకు ఆశ్రయాన్ని కల్గించింది.

సాధు సుందర సింగ్ గార్ని దర్శించుట

1918వ సంవత్సరంలో ఆమె ఆత్మీయస్థితి ఉన్నత శిఖరాలుకు చేరింది. గొప్ప దైవ జనుడైన సాధు సుందర సింగ్ గారికి ఆతిధ్యాన్నిచ్చి దైవ శక్తిని గ్రహించి లోతైన ఆత్మీయ సత్యాలు నేర్చుకోగల్గింది. ఆయన నిరాడంబర తత్వం దీనత్వము ఆమెను కదిలించాయి. ప్రకటన గ్రంథ వ్యాఖ్యానాలతో హతసాక్షి కిరీటాన్ని అభిలషించిన వానిగా ఆయనను ప్రశంసిస్తూ మంచి మాటలు వ్రాసింది. పీటర్ సన్ అనే స్త్రీ, నీనాతో కలిసి గణనీయ సేవలందించింది. నీనా సోదరి మర్కార్‌తో పాటు మెస్. పి. జోసెఫ్ ఆమెతో మరణ పర్యంతం నిలిచి నమ్మకంతో సేవచేసారు. ఆ ప్రాంతంలో ప్రముఖ వ్యక్తులైన లాల్ మోహన్ పట్నాయక్, ప్రజానంద మహంతి అను లాయర్లు ఎ.సి పాత్రో వంటి వారంతా సేవకు సహకరించేవారు. డా.యల్ లాజరన్ సతీమణి విశాఖ పట్నం నుండి, ఆమె ఇశ్రాయేలీయుల తల్లిగా అతిధి సత్కారంలో దిట్టగా పేరున్న ఆమె నీనాకు మంచి స్నేహితురాలు.

రెవ. డిక్సన్ స్మీత్ అనే సి.బి.యం సంస్థలో దైవ జనుడు నీనాను కలిసాడు. నీనా భక్తికి ప్రభావితుడయ్యాడు. బాబూలాల్ మోహన్ పట్నాయక్ అనే లాయరు దైవాన్వేషణలో నుండగా నీనాతో పరిచయము ద్వారా రక్షణ మార్గంలో ప్రవేశించి సాక్షిగా నిలిచారు. ఆయన ఒరిస్సా శాసన సభ స్పీకరయ్యాడు. దేవుడు మన ద్వారాలు బంధించిన దెందుకనగా నిట్టూర్పులలో బాధలలో మనతో సంప్రదించుటకును ప్రశస్థమైన తలంపులను మృదువుగా తెల్పుటకేనని విశ్వాసి గుర్తించగలడు.

నీనా సేవా ఫలితాలు:- నీనా పాపంలో చీకటిలో, వివిధ వ్యాధి బాధలతో నిండిన లోకంలో జ్యోతివలె ప్రకాశించింది. ఆమె మద్రాసులో నుండగా క్షయ వ్యాధి గల విద్యార్థికి పరిచర్య చేయ వలసి వచ్చింది. అద్భుతంగా ప్రార్థన చేసిన వెంటనే స్వస్థత లభించింది.

ఒకసారి 102 సంవత్సరాల వృద్ధుని వినికిడికై చికిత్స చేయుకాలంలో ప్రార్థించింది ఆయనకు సువార్త బోధించగా ఒక చెవికి స్వస్థత చాలనే ప్రభు సంకేతం అందింది. సువార్త వినుటకు ఒక చెవి చాలునని సంతోషించి వెళ్ళాడు.

ఒకసారి కూనూరులో నుండగా ఒక స్త్రీ స్వస్థతకై ప్రార్థించినపుడు ఆత్మల వివేచన వరంతో ఆమె నీవు క్షమించలేని వ్యక్తితో ఉత్తరము ద్వారా సమాధాన పడాలని తెలుపగా ఆశ్చర్యపడింది. దేవుని మాటలకు లోబడి ఆయన చిత్తాన్ని జరిగిస్తే అశేషమైన దీవెనలు పొందగలము.

1929వ సంవత్సరంలో గాబ్రియేలు సోదరి కీళ్ళవాతంతో బాధ పడగా నూనె వ్రాసి నీనా ప్రార్థించింది. నీనా రోగులకై ప్రార్థించక ముందు ఆ వ్యాధికి గల కారణాలు ప్రభువును అడిగేది. ఆమె డాక్టరయిననూ మందుల చికిత్స కన్నా ప్రార్థనను మిన్నగా పాటించి సత్ఫలితాలు పొందేది. నీతి మంతుడు విశ్వాస మూలముగా జీవించుననేది మృతతుల్యమైన సిద్ధాంతము కానేరదు. అది ఋజువైనది క్రియాత్మక మైనది. నాడు నేడు నిత్య సత్యము .

ఒకసారి నీనా బెంగుళూరులో వాక్య పరిచర్య చేసింది. ఆమె ప్రయాణానికి పైసా కూడా లేదు. ఆమె ఎవరితో తన అవసరత గూర్చి చెప్పలేదు. ఎవరో స్టేషనులో అపరిచిత స్త్రీ 60 రూపాయలు నీనా కందించి "ప్రభువు మీరు కలకత్తా వెళ్ళుటకై మీ కిమ్మన్నారండి" అని చెప్పి యిచ్చింది. ఆ తర్వాత తినుటకు నీనాకు భోజనం లేదు. అంతలో ఒక పాత స్నేహితురాలు తన భోజనాన్ని పంచుకొన్నది.

ఒకరోజు ఒక ఆంగ్లేయ స్త్రీ ఆమెను సమీపించి "అమ్మా మీరు మిషనెరీయేనా అని అడిగింది. ఆమెను గూర్చి ప్రభువు ఆత్మలో వివరించగా భర్త బాధితురాలనియు ఆత్మహత్య ప్రయత్నంలో నున్నదని గ్రహించి ఆదరించి ప్రార్థించింది. ఆ తర్వాత అద్భుతంగా భర్త మారాడని తెలియజేసింది. నీనా అనేక ఆత్మీయ బిడ్డలను సంపాదించింది.

నీనాకు నీలగిరి కోండల ప్రాంతంలో నున్న క్రైస్తవుల ఉజ్జీవం కొరకు సభలు ఏర్పాటు చేయబడగా ఒక స్త్రీ తన కుమార్తెకై ప్రార్థించమని కోరింది. నీనా ఆ పాపను పలుకరించగా చాలా చిరాకు అయిష్టత కనపర్చింది. నీనా వెంటనే "గొర్రెపిల్ల రక్తంలో శక్తి గలదు. అద్భుత శక్తి అనే పాట పాడడము మొదలు పెట్టింది.

ఆ పాప యీ పాట వినగానే ఆమెలో చీకటి పోయింది. నీనా మోకరించి ప్రార్థించింది. నీనా ప్రార్థన ముగించగానే చీకటి పోయి నెమ్మది పొందింది. ఆ పాప స్వస్థత తర్వాత స్వయంగా వంట చేసి భక్తులకు వడ్డించి అందరినీ ఆశ్చర్య పర్చింది. ఈ

అద్భుతాన్ని చూచి నిర్జీవమైన భక్తి వదలి కాథలిక్కులు వాక్యంలో లోతైన సంగతులు తెలిసికొని పరిశుద్ధాత్మను పొంది బలమైన సాక్షులుగా జీవించారు. నీనా అభిప్రాయంలో మనము చేసే గొప్ప పనులు చూచి దేవుడు సంతోషించడు గానీ మనము సంపాదించే ఆత్మలను చూచి సంతోషించును. మన హృదయాలను ఆయన తట్టి తెరిస్తే ఆయన తన సిలువ అనుభవాల్ని మనకు దయ చేస్తాడు.

సిలువను భరించడమంటే మన స్వంత సమస్యల కోసం శ్రమ పడుట కాదు గానీ నశించిపోతున్న వారిలో రక్షణ కొరకు శ్రమపడుట యితరుల రక్షణకై మనము సంపూర్ణంగా సమర్పించు కొనుట. అవిధేయులైన బాలికలను రక్షణకై మార్చే అవకాశం నీనాకు లభంచింది. ఒక హాస్టలు వార్డెను పిల్లల ఆత్మీయ జ్ఞానం కొరకై నీనాను ప్రసంగించమని చెప్పింది. మీటింగు సమయము నిర్ణమైంది. సరిగ్గా అదే సమయములో రిక్షాలు వచ్చి పార్టీకి వెళ్ళాలని పిల్లలంతా ఆశించారు. ప్రభువు శక్తి పరిస్థితులను మార్చి రిక్షాలు మరొక పార్టీకి వెళ్ళగా చేసేది లేక పిల్లలంతా మీటింగుకు వచ్చి వాక్యం విన్నారు. గొప్ప ఉజ్జీవంతో గొప్ప సంతోషము వెల్లివిరిసింది. విశ్వాసంలో స్థిరులై సాక్షులుగా నిలిచారు. నీనా తన సేవా ఫలితాలన్నీ ప్రభువు మహిమార్థం ఘనపరుస్తూ ఆనందంతో సేవ చేసేది. నీనా ఒక రోజు దర్శనంలో పులిగాంఢ్రించి క్రింద పడుట చూచింది.

ఒక మీటింగులో డబ్బు దొంగిలించిన వారు దేవునికి 10వ వంతు దేవునికివ్వ వలసినది యివ్వని వారు సొమ్ము చెల్లించి పశ్చాత్తాప పడ్డారు. ఒక నాయకుడు తప్పులు ఒప్పుకొని మారిపోయి విందు ఏర్పాటు చేసాడు.

ఒకసారి నీనాకు డబ్బు అవసరమై యుండగా ప్రార్థించింది. ఎదురుగా రెండు కాకులు ఒక కాగితం కోసం కీచులాడు చుండగా ఆశ్చర్యంగా చూచుచుండగా అది 100 రూపాయల నోటుగా చూచింది. ప్రభువా యిది ఎవరికి? అని అడుగగా నీ కొరకే నీనా అని ప్రభువు చెప్పగా స్తుతించి అవసరాలు తీర్చుకొన్నది. మరొక సారి ప్రకటన గ్రంథం మీద వ్రాసిన పుస్తకము అచ్చువేయించుటకు సొమ్ము కావాలని ప్రార్థించింది. అద్భుతంగా ఒక విశ్వాసి దేవునిచే ప్రేరేపించబడగా సొమ్ము పంపించాడు. 300 పేజీలు గల అందమైన పుస్తకాన్ని ముద్రించగల్గి స్తుతించింది. ప్రతి చిన్న విషయంలో ప్రార్థన ద్వారా దేవుని చిత్తము కనుక్కొని జీవించుట నీనా ఆశీర్వాద కరంగా నడిపే విశ్వాస జీవితంగా ఎందరో గుర్తించారు. ఒక వ్యక్తి 3 రూపాయలు అడిగినపుడు ప్రభువు 7 రూపాయలు యివ్వమని చెప్పగా ఆయన నాకు సరిగ్గా అంతే అవసరమయ్యా అని ఆశ్చర్యపడ్డారు.

మరొక పర్యాయము కాంట్రాక్టరు గారు బావి త్రవ్వించగా నీరు పడనందున నీనాను ప్రార్థన కోరారు. అడుగు నుండి అడ్డంగా త్రవ్వమని ప్రార్థించి చెప్పింది. నీనా సేవకు అవసరమైన కారు బహుమతిగా అందించారు. ఒక మందిరము కూడా విశ్వాసుల విరాళాలతో నిర్మించి ఆత్మల విశ్వాసాన్ని బలపర్చి ప్రతిష్టమైన పవిత్రాలయాన్ని ప్రభువు దయచేసారు. అంతా దేవుని స్తుతించారు.

## దేవునితో ముందుకు సాగుట

దేవునితో కలిసి ముందుకు సాగాలంటే దానికి పరిశుద్ధమైన ధైర్యము కావాలి. మనం ముళ్ళబాట అనుకునేది నిజానికి మన ప్రభువు పరిశుద్ధులు, సాక్షి సమూహము మన కంటి ముందుగా నడిచిన మార్గమే.

రోమా 4:17 తన వాటిని ఉన్నట్లుగా నడిపించు వాడు.

ఒకసారి నీనా కళింగ పట్నంలో సముద్ర తీరాన జాలరులకు సువార్త బోధించాలని కోరింది. ఒకసారి నీనా తుఫాను సమయంలో భీభత్స స్థితిలో కలవరంగా నున్న వారికి సహాయపడాలని వెళ్ళి చేతులెత్తి ప్రార్థించింది. జాలరులీ అద్భుతాన్ని చూచి ఆమె కాళ్ళపై పడి నమస్కరించగా ఆమె వారించి అద్భుతంగా గాలిని గద్దించిన క్రీస్తును కీర్తించింది.

నీనాకు దేవుడిచ్చిన వివేచనా వరంతో రైలులో రాబోయే బంధువుల రాకను, వారి హృదయాలోచనలన్నీ తెల్పుట అనేకులను ఆశ్చర్య పర్చేది. ఆమెకు అద్భుత గ్రహణ శక్తి ఉండేది. యితర ప్రాంతాలలో నీనా స్వరాన్ని స్నేహితులు వినగల్గేవారు. ప్రభువుతో నిత్య సహవాసం చేసేది. ఒక యవ్వనుడు నీనాను వ్యతిరేఖిస్తూ మాట్లాడుట గ్రహిచి అడిగినపుడు అబద్ధం చెప్పాడు. "నీవు నీ స్నేహితునితో మాట్లాడినపుడు నా ఆత్మ మీతో లేదా? నీనా ప్రేమతో అతని తప్పులు క్షమించింది. రోగులకు చాలా సార్లు సలహాలనిచ్చి ఆపరేషను అవసరమైనపుడు తెల్పుచు లేనిచో ప్రార్థన ద్వారా స్వస్థత లభించునట్లుగా హెచ్చరించేది.

## వృద్ధాప్యము – ముగింపు

నీనా అద్భుతమైన సేవ కొనసాగించి, విశ్వాస జీవిత యానంలో గమ్యాన్ని సమీపిస్తున్న కొద్దీ నీనా పరలోకాన్ని గూర్చి ఎక్కువ ఆలోచించేది. ఆమె ముఖం పరమ తండ్రి దివ్య సాన్నిధ్యంతో నిత్యము ప్రకాశిస్తూ ఉండేది. చివరి దినాల్లో తన బంగ్లాలోనె ఎక్కువ సమయం తన స్నేహితులతో గడిపేది.

శరీరము క్షీణించినను రెట్టింపు ఉత్సాహంతో దేవుని సేవ చేసేది. నీలి కాలువ యెరను నాటబడి ఆకు వాడక తన కాల మందు ఫలమిచ్చు చెట్టువలె నీనా ఎప్పుడూ సంతోషంతో దేవుని గూర్చి యితరులకు చెప్పేది. వ్యక్తిగత పరిచర్య విశ్వాసులను హెచ్చరించడం, ఉజ్జీవ సభలను నిర్వహించడము రోగుల కొరకు ప్రార్థించడము ప్రార్థన కోరి వచ్చే వారి కొరకు విజ్ఞాపన చేయుట అసంఖ్యాకంగా వచ్చే ఉత్తరాలకు జవాబు వ్రాయుట, యితర సేవా కేంద్రాలలో వారి యోగ క్షేమాలు విచారించుట సువార్తికులను బోధకురాండ్రను ప్రోత్సహించి, వారు సేవ చేస్తున్న కేంద్రాలను దర్శించడం దేవుడిచ్చిన నడిపింపు ప్రకారము అతిథి సత్కార్యాలు చెయ్యడము, పేద వారిని, అవసరతలో నున్న వారిని ఆదుకోవడము యివన్నీ వృద్ధాప్యంలో నున్న నీనా నిత్య కృత్యాలు. ఆమె సేవలో మిసెస్ లాజరస్ తోడుగా నుండేవారు.

నీనా హెూమ్ మిషనరీ సొసైటీ అనే సంస్థను కానూరులో స్థాపించింది. ఒక ఆంగ్లేయ పాఠశాలను కూడా స్థాపించింది. స్టేట్స్‌మేన్ అనే పత్రికకు 30 సంవత్సరాలుగా చందా దారుగా ఉండేది. జాతి కుల మతాలకు అతీతంగా ఉండేది. చివరిగా సంఘ పెద్దలకు వీడ్కోలు తెల్పుచూ "మీరు నన్ను చూడడం యిదే చివరి సారి" అన్నది. చివరిగా ఆమె పడకపై నిలిచిన అంత్య ఘడియలో ఒరియా సంఘ కాపరి నాయక్ గారితో మాట్లాడింది. ఆమె ముందు వేలాది దూతలు పరిశుద్ధులు సిద్ధంగా నుండగా ఆ రాత్రి వెలుగుచున్న అఖండ జ్యోతి ఆరిపోయింది. 1940వ సంవత్సరము జనవరి 26వ తేదీన నీనా జీవిత ప్రయాణం దిగ్విజయంగా ముగిసింది. ఆమె జీవితం నిత్యమూ ఊరే నీటి ఊటగా అనేకులను సిలువ చెంతకు ఆహ్వానించింది.

ఆమె నడిచిన చోట దేవుని ప్రేమ విరబూసింది.

వింత కాంతులతో అత్యంత సౌందర్యంతో నిత్య వెలుగు నిత్యం వికసించింది.

ప్రియ చదువరీ, నీనా వలె శ్రమించి ఆత్మలను సంపాదిస్తే ప్రభువుతో కూడా యుగయుగముల వరకూ ప్రకాశిస్తూనే వుంటాము. అందుకే ప్రభువు పాదాల చెంత కూర్చొని ఆయన మనకు నేర్పించింది యితరులకు ప్రకటిస్తూ ఆయన కొరకు కొంతైనా నమ్మికతో సేవ చేసి ప్రభువుతో సన్నిహితంగా జీవించి మంచి సాక్షులముగా నిలవాలని నా దీన ప్రార్థన. ఆమెన్.

"ప్రతి చోట నీ సాక్షిగా ప్రభువా.... నే నుండునట్లు ఆత్మాభిషేకము నిమ్ము ఆత్మీయరూపుండా"

# 70. దేవదూతల రెక్కల స్పర్శ లేదా సవ్వడి

## *Brush of an Angel*

దేవదూత రెక్కల స్పర్శ దేవుడు తన సృష్టిలో మానవులను దూతల్ని సృష్టించాడు. కానీ దేవదూతలను మానవుని కంటె కొంచెము తక్కువ స్థాయిలో నుంచి మనకు సహాయకులుగా సిద్ధపర్చారు. పవిత్రమైన చిన్న స్వరంతో గానీ దూతల ఉనికితో ఎన్నో ఊహించని ఆశ్చర్యకరమైన అనుకోని ఊహించని అనుభవాల్ని సిద్ధపరుస్తారు.

చార్లిషెడ్ అనే భక్తుని అనుభవంలో దూతల ద్వారా అజ్ఞాత సంఘటనలన్నీ పుస్తకాలుగా రచించుట, తన ప్రసంగాలలో వివరించుట పరిపాటి. అనేక ప్రాంతాలలో పాస్టరుగా పనిచేసారు. ఆయన దృక్పదంలో బహిరంగంగా ప్రదర్శించుటక దూతలెన్నడూ ఆసక్తి కనపర్చరు. వాళ్ళ కర్తవ్య నిర్వాహణలో జాగరూకతతో వ్యహరించుట, సంపూర్ణంగా పనిముగించుట తెరవెనుకగా నిలిచి సహాయపడుట దూతల కర్తవ్యము. కొన్నిసార్లు దూతలు ఎంత సన్నిహితంగా నిలిచి సహాయం చేయగలరో స్పష్టంగా ఊపిరి సవ్వడంత స్పష్టంగా విన్పిస్తుంది. చాలాసార్లు ఆశీర్వాదాలన్నీ దూరం నుండి ఆందజేస్తారు. పట్టణ పొలిమేరలనుండి, అన్ని ఖండాల అంతరాల నుండి మెరుపు వేగంతో కొన్నిసార్లు అతి నిదానంగా పనిచేస్తారు. కొన్నిసార్లు మనకు లభించే దూతల పరిచర్యలో ఫలితాలు సరిగ్గా అవసరమైన ఫోన్‌కాల్ రూపంలో వస్తాయి. ఎన్నడో అందవలసిన సొమ్ము చెక్ రూపంలో పోస్టురావచ్చు. కొన్నిసార్లు ప్రమాదంలో జాగ్రత్త సూచనగా అందవచ్చు. చాలాసార్లు యాదృచ్ఛికంగా జరిగిన సంఘటనల కొరకు ఆశ్చర్యవంతులమయి పోతాము అదంతా మన దూతల రెక్కల స్పర్శగా గుర్తించాలి.

### వారి స్వీయ సాక్ష్యము

60 సంవత్సరాలనుండి అందరూ ప్రేమించే పాస్టరుగా తర్వాత రచయితగా ప్రజలు గుర్తించుకోగల్గారు. ప్రతి అనుభవంలో దూతల పరిచర్య గూర్చి ప్రస్థావించుటకు నిర్లక్ష్యము చేయను.

నా కుటుంబీకులకు, సన్నిహితులకు, స్నేహితులకు పదేపదే దూతలతో నాకున్న వినూత్నానుభవాలు చెప్పగల్గినప్పుడు నేటి ఆధునిక సమాజంలో వైజ్ఞాన పరంగా ఆలోచించే వారిమధ్య దేవుని అద్భుత ఆశ్చర్య కార్యాలనుగూర్చి నమ్మలేని నిజాలను ఎందుకు నమ్మలేరని నా మనస్సులో క్షోభ కల్గుతుంది. బైబీలు కాలంలో జరిగే అనుభవాలు సూటిగా నేడు జరుగుచూనే ఉన్నాయి. ఆరోజుల్లో జరిగిన సంఘటనలను నమ్మిన

ప్రజలవలె నేటి సమాజము కూడా క్రీస్తు సజీవుడు గనుక అన్ని సంఘటనలను నమ్మాలని నా ఆకాంక్ష.

నేడుకూడా ఎక్కడైనా ఎప్పుడైనా మన జీవితంలో అద్భుతంగా సంభవించే సంఘటనలు దేవుడే జరిగిస్తున్నాడనియు, అవన్నీ దూతల రెక్కల స్పర్శ లేదా సవ్వడిగా గ్రహించి దేవుడిచ్చిన ఆజ్ఞ మేరకు దూతల సహాయంలో జరిగించే అద్భుత కార్యాలని అంగీకరించాలి. నా జీవితంలో ప్రాముఖ్యమైన మూడు సంఘటనలలో దేవుడు దూతలద్వారా అందించిన సహాయం అతి ప్రాముఖ్యమైనవని గుర్తుగా ఉంచుకోగలను.

(లూకా 10:10) “దేవుడు తన దూతలను ఆజ్ఞాపించి శ్రద్ధవహించునట్లు మనలను సంరక్షిస్తారు.

నా జీవితంలో జరిగిన పవిత్రమైన దేవుని సన్నిధి నిండిన అద్భుత ఘట్టాలు నా జీవితంలో గణనీయమైన గౌరవం కల్గించాయి.

## *Chapter - 1*

## చార్లీ బాల్యము - నీటి ప్రమాదము నుండి రక్షణ.

1. నా జీవిత ఘట్టాలలో ప్రప్రథమైనది మరువలేను. నేను కేదారు నదీ ప్రాంతంలో నా బాల్యాన్ని గడిపాను. అది అమెరికాలో అత్యంత సుందరమైన ప్రాంతము. ఆ ప్రాంతంలో పగిలిపోయిన ఓడలు పెద్ద టైర్లు, అతిపెద్ద పైపులు చేర్చబడి వుంటాయి. ఆ నదీప్రాంతంలో నీటి ఒత్తిడి తగ్గించేరీతిగా పైపులనుపయోగిస్తారు. అదే ప్రాంతంలో మొక్కలు పెంపకము, ఫ్యాక్టరీలు కూడా నున్నాయి. అది వ్యాపారము చేయు ప్రాంతము. అనేక వ్యాపారంగల స్థలం సందడితో ఆ నిర్మాణాలకై వుపయోగించే అధిక సంఖ్యలో యిటుకలు, కలప పైపుకు దగ్గరగా అతిపెద్ద తెరలు పైపుకు అమర్చి ఉంటాయి.

అనేక ప్రమాదాలు తప్పించుకొనుటకు పైపుతో పాటు తెరలు ఉ పయోగపడ్తాయి. ఆ తెరలు మార్చి శుభ్రపరుస్తూ వుంటారు. ఆ ప్రాంతంలో బాలురంతా నదిలో ఈతకొట్టుటకు అత్యంత ఆసిక్తి కనపర్చేవారు. బాలురంతా ఈత కొట్టుటలో నేర్పరులుగా నుండేవారు. ప్రమాదాలకు భయపడి పరిమిత ప్రాంతంలోనే ఈత కొట్టుకొని కొన్ని ప్రత్యేక ప్రాంతాలు ఈతకొట్టుటకు బాలురు ప్రవేశము నిలిపివేసి కట్టుదిట్టము చేసి ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తపడేవారు. చార్లీ అనే నేను 13 సంవత్సరాల వయస్సులో నుండగా తోటి స్నేహితులతో కలిసి నదీతీరానికి ఈతకొట్టే ప్రాంతం చేరాము. పెద్ద పైపుకు సమీపంలో ఈతకొట్టే ప్రాంతం కానప్పటికీ సాహసం చేయరా ఢింబకా

అని చెప్పుకొని ఎవరు ఆ పైపు ప్రాంతం చేరి ఈతకొట్టి వస్తారో చెప్పుకోండి! అని సవాలు విసిరారు.

నేను కాస్త ధైర్యంగా నేనున్నాను అని అరుస్తూ తీవ్రంగా ప్రవాహం గల వడిగల నదీనీటిలో చొరబడి పోయాను. నేను నీటిలో ఈతకొడ్తూ కాస్త అతిశయంతో గర్వంతో నా స్నేహితులను చూడసాగాను. ఆక్షణంలో అకస్మాత్తుగా ప్రమాదంలో ప్రవేశిస్తూ దగ్గరలో నున్న సొరంగములోకి (Tunnel) లోకి జారిపోయాను.

ఒక వీడియో ఫాస్ట్ ఫార్వర్డ్ పెడ్తే ఉండు ఉత్కంఠతో నేనున్నాను. మరణం చేరువైనదని గ్రహించాను. ఆ వయస్సులో మరణము చేరువగుట చాలా కష్టతరమగు అనుభవమే. మానసికంగా మరణానికి సిద్ధంగాలేను. ఆపత్కాలములో దేవుడు నమ్మదగిన సహాయకుడు, గాఢాంధకారపు లోయలో సంచరించాను. నీవే నాదిక్కు. ఏ ఆధారము లేని అసహాయతలో నమ్మదగిన సహాయకుని రెక్కల నీడ ఆశ్రయించి ఎలుగెత్తి మొఱ్ఱపెట్టాలని బాల్యంలో అమ్మ నేర్పిన వాక్యాలు సండేస్కూలులో నేర్చుకున్న వాగ్దానాలన్నీ జ్ఞాపకం వచ్చాయి. ఆ సంకల్పత ప్రతీకార చర్యగా ప్రార్థన జోరుగా కొనసాగించాను.

ఆక్షణంలో అద్భుతం జరిగింది. ఒక బలమైన హస్తము నన్ను ఆదుకున్నది. పురుగు వంటి యాకోబూ భయపడకు నీకు తోడుగా నుంటాను. నాకుడిచేయి నిన్ను ఆదుకుంటుంది అన్న అభయం నాకు కల్గింది. నా గుండెల నిండా నీరుంది. వెనక్కు తిరిగి వెళ్ళాలంటే నాకు చేతకాలేదు. నాలో పోరాటం ఎక్కువైంది. బరువైన స్క్రీను తగిలింది. మరొకసారి అదే హస్తము మరలా అలలతోపాటు తాకింది. అది గాలిలోకి నన్ను ఈడ్చుకొని పోవుట గమనించాను.

యీ రీతిగా 3 లేదా 4 సార్లు అదృశ్య హస్త స్పర్శను అనుభవించాను. బయటి ప్రపంచం చేరాలని విశ్వప్రయత్నాలు చేయసాగాను. ఆక్షణం నా కొక వింతైన స్వరం విన్పించింది. "నీవు తాకిన తెర (Screen) గూర్చి మర్చిపో. బయటకు రావాలని ప్రయత్నించు" వెనువెంటనే అదే బలమైన హస్తం నన్ను చేరి, స్క్రీను చివరిగా పెద్ద వూపుతో సొరంగం నుండి నన్ను త్రోసుకొని లాగి గాలిలో తేలుచు నన్ను బయటకు పడవేసింది. మరొకసారి స్వరం విన్నాను. "చార్లీ, నీదగ్గరలో నున్న చెక్క ఫెన్సు (ఖీవఅషవ) చూడు. దానికై ప్రయత్నించి గట్టిగా పట్టుకో. త్వరలో లైఫ్‌గార్డ్స్ (ూఱటవ స్త్రబబతీసం) వస్తారు. వారికై కనిపెట్టు" ఈ స్వరం నన్ను ధైర్యపర్చి హెచ్చరించింది.

ఆ స్వరము చెప్పిన రీతిగా చేయగా, ఆక్షణంలో రక్షణ బృందం నన్ను చేరి

నన్ను పూర్తిగా రక్షించింది. "బాబూ, నీవు చాలా అదృష్టవంతుడివి. స్క్రీన్ అమరిక నిన్ననె మార్చారు. అది నీకు ప్రమాదం తప్పించింది. నీవు బ్రతికిన రీతి చాలా అద్భుతము. ఎవరికీ సాధ్యము కాని ఘటన" అన్నారు.

అంతేకాదు, "నీపేరేమి? ఎక్కడ నివసిస్తున్నావు? ఈతకొట్టుట ప్రమాదమని తెలిసి  ఎందుకీ సాహసం చేసావు? ఈ ప్రమాదం నీకెట్టి అనుభవాన్నిచ్చింది? నీ కొక్కడికే బయటకు వచ్చుట అసాధ్యం, నీతోపాటు రెండవవ్యక్తి నిన్ను బయటకు తెప్పించుటలో రక్షించారని గమనించాము. ఆవ్యక్తి ఎవరు? ఈప్రశ్నలకు నాదగ్గర జవాబు ఒక్కటే నాదీన ప్రార్ధనలకు జవాబుగా దేవుడు తన దూతను సహాయకునిగా రెండవ వ్యక్తిగా పంపారు. నాతో మాట్లాడి హెచ్చరించి చేయూత నిచ్చి ఒడ్డుకు చేర్చారు. యిప్పుడు నాతోలేరు. ఎందుకంటె నావలె ప్రార్థించుచున్న మరొకరికి సహాయం చేయడానికి అదృశ్యమయ్యాడు.

నేను పెద్దవాడనయి సంఘ పాస్టరుగా నుండగా అనేకులతో ఈ సాక్ష్యాన్ని పంచుకున్నాను. నా స్నేహితులలో ఒకరు అవిశ్వాసిగా, గొప్ప జ్ఞానిగా, ప్రొఫెసరుగా పనిచేసేవాడు. "చార్లీ, నీవు యీ సంఘటన జరిగినప్పుడు చాలా చిన్నవాడివి. శక్తి నిండుగా ఉత్సాహంతో ఉండిన రోజుల్లో, ఆపత్కాలంలో గొప్పశక్తి ఉత్పత్తి కాగలదు గనుక నీవే స్వయంగా త్రోసుకుంటూ పైకి వచ్చేసి వుంటావు సుమా దేవుడు కూడా నీలాంటి బుద్ధి హీనుడి కోసం తన సమయాన్ని వినియోగించలేడు అని నా భావన అని నా మాటల్ని నమ్మలేదు. వెంటనే అక్కడే నున్న ఒక వృద్ధురాలు లేచి దేవుడు తన సహాయకులుగా తన దూతలను నియమిస్తారు.

(కీర్తనలు 91:11) "నీ మార్గములలో నన్ను కాపాడుటకు ఆయన నిన్నుగూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును"

(కీర్తనలు 18:6,16) ఆమె జవాబు సరియైనది. దేవుడే తన దూతల హస్తంతోనే చేయిపట్టి లేపి రక్షించి ఆపత్కాలంలో మొఱ్ఱ ఆలకిస్తానన్న మాట ప్రకారము చేసారు. నన్ను మరణిం నుంచి కాపాడిన చేతిస్పర్శను నేటికి నేను మరువలేను. నేను అనుభవంతో ఆ స్పర్శను తాకాను. నా దేవుడు సజీవుడు అని ఎరుగుదును. హల్లెలూయ.

# *Chapter - 2*

# వేడినూనె నుండి రక్షించిన హస్తము

– చార్లీ, అమెరికా

(లూకా 4:10) “నిన్ను కాపాడుటకు నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును.

నేను బాల్యం నుండి దైవభక్తితో జీవించేవాడిని. నా 13వ ఏట అద్భుతంగా నీటిగండం నుండి దూతల సహాయంతో మరణము నుండి తప్పించబడి మరింత విశ్వాస జీవితంలో కొనసాగుతూ నా పేద స్థితిలో ఫుట్‌బాల్ ఆటగాడిగా ఆ సంబంధించిన స్కాలర్ షిప్ ద్వారా చదువుకొనేవాడిని. సెలవులలో చాలా క్లిష్టమైన పనులు చేసి డబ్బు సమకూర్చుకొని చదువుకై వినియోగించేవాడిని. అది ట్యూషన్ ఫీజుకై వాడుచు ఒక పెద్ద హాలులో వసతి కల్గియుండి కొందరు విద్యార్థులతో కలిసి నూనె కార్ఖానాలో పనిచేసేవాడిని. బట్టలన్నీ జిడ్డుతో నిండిపోగా యితర స్నేహితులు దగ్గరకు చేరేవారు కారు. తల శరీరము బట్టలు నూనె మరకలుతో నిండి దుర్వాసన కల్గించేది. నాకు ఒకే ఒక స్నేహితుడుండేవాడు.

నా గదిలో నాతో భోజనము చేస్తూ నిద్రించేవాడు. పెద్దగా నున్న నూనె పాత్రలు బాగా జిడ్డుగా నుండగా శుభ్రపరిచే పని యిచ్చారు. ట్యాంకులలోనికి చొరబడి వెళ్ళుటకు నిచ్చెనలుంటాయి. లోనికి దిగి అవి శుభ్రపరిచేపని వంతుల వారీగా చేసేవారం.

ఒకరోజు నేను పెద్ద డ్రమ్ము అంచుకు చేరాను. చిన్న నిచ్చెన సహాయంతో లోనికి వెళ్ళగా అపరిచితుడెవలో తెలియకనె నిచ్చెన తీసివేసాడు. నేను గ్రహించలేదు. అట్లు చేయుట కంపెనీ పనికి విరుద్ధము. క్రొత్తపనివారి పనిగా తెలిసింది. ఒక తప్పు మరొక తప్పు చేయుటకు దారితీస్తుందన్న సత్యాన్ని బట్టి మరొక ప్రమాదము ఎదుర్కొన్నాను. నేను పని చేసే ఖాళీ ట్యాంకులోనికి క్రొత్తపనివాడు నియమాన్ని అధిగమిస్తూ నూనె ప్రవహించే వాలును వదిలేసాడు. అధిక వేడిమిగల నూనె ప్రవహించసాగింది. నా తలపై నూనె పడకుండా వంచాను. అది సన్నని పైపు గనుక బాధ కల్గించింది. మరొక ఆపద నాపై పడినందున దిక్కులేని స్థితిలో దేవుని జ్ఞాపకముంచుకొని మొఱ్ఱపెట్టాలనే ఆలోచన కల్గింది. బాల్యంలో నీటిప్రమాదంలో ఆశ్చర్యంగా చేవుని హస్తము రక్షించిన అనుభవం నా కళ్ళముందు నిలిచింది.

“ప్రభూ, నీవే నన్ను రక్షించాలి. నా తప్పులన్నీ మన్నించి నన్ను కాపాడండి” అని ఎలుగెత్తి ప్రార్థించాను. ఆక్షణంలో గతం వలె మెల్లని మృదుమధుర స్వరం

విన్పించింది. "చార్లీ, నీకే ఆధారం లేదు గనుక ఆ వేడినూనె ప్రవహించే పైపును ఆధారము చేసుకొని పైకి రావడానికి గట్టి ప్రయత్నం చేస్తే బ్రతుకుతావు". ఆ క్షణంలో గొప్ప శక్తి నా చేతులను తాకింది. అంతవేడిగా నున్న పైపును రెండు చేతులతో పట్టుకొని గబగబా పైకి ఎగబ్రాకుటకు ప్రయత్నించి అధిక వేడిని తట్టుకొని పైకి క్షణంలో వచ్చేసాను. హల్లెలూయ. ప్రబుని ఆలోచనలన్నీ అతిగంభీరములు. ఆశ్చర్యం కల్గించేవి. దైవ స్వరాన్ని వినే భాగ్యము కల్గియుండుట, వినయము విధేయత ద్వారా అద్భుత ఆశ్చర్య కార్యాలను చవిచూస్తాము. దేవుని స్తుతించి ఘనపర్చగలము.

నేను పైపు ద్వారా పైకి వచ్చిన రీతిని బట్టి నాతో పనిచేసిన వారంతా చాలా ఆశ్చర్యపడ్డారు. నీ ప్రార్థన నిన్ను బ్రతికించిందని ఆనందించారు. నీవుకాక మరొకరు నీ స్థానంలో నుంటే మరణం చవిచూచేవారని చెప్పారు. ఈ అనుభవాన్ని "దాగిన రహస్య శక్తి" అనే పేరు పెట్టారు. యిది నా అనుభవంలో దేవుని దూత రెక్కల స్పర్శ, సవ్వడి అని తప్పక చెప్పగలను.

దేవదూతలు బంధువలు ద్వారా సహాయము ప్రేమ అందించగలరనేది నా అమ్మమ్మ ద్వారా తెలిసికోగల్లాను. నా బాల్యంలో నేను క్రమంగా వెళ్ళిన చర్చిపేరు ( Sugear Greek Church ) షుగర్ క్రీక్ చర్చి. అది పల్లెటూరి వాతావరణంలో నుండగా పొలము పని చేయువారంతా ఆరాధనలో పాల్గొనేవారు. ఆ రైతుల ప్రధాన పంటగా మొక్కజొన్నలు, సోయాబీన్స్ విరివిగా లభించేవి. వీటిని నిర్వహించుటకు పశు సంపద, గడ్డిమేట్లు అధికంగా ఉండేవి. పాలు కొరకు ఆవుల కొట్టాలు నిర్మించేవారు.

గొఱ్ఱెలు, పందులు, గుఱ్ఱాలు, కోడి పిల్లలు ఆ ప్రాంతంలో సందడిగా సంచరించేవి. ఆ ప్రాంతంలో నివసించే వారంతా నన్ను ముద్దుగా ప్రీచర్‌బోయ్ (గ్రాతీమ్ఘఎష్ట్రవతీ దీశీఎ) అని పిలిచేవారు. అనగా "కుఱ్ఱ ప్రసంగీకుడు". ఆ రోజుల్లో యింకా విద్యార్థిగానే ఉండేవాడిని. పల్లె వాతావరణాన్ని అధికంగా ప్రేమించేవాడిని. ఫుట్‌బాల్ ఆటను చాలా శ్రద్ధగా నేర్పరిగా నుండి ప్రావీణ్యత పొందాను. నేను చిన్నవాడినయినా సంఘంలో ప్రసంగించాలని స్థానికి పాస్టరుగారు చాలా కోరుకొనేవారు. నా అమ్మమ్మ యింటికి వెళ్ళి ఆమె ప్రత్యేక వంటకం కోడి వేపుడు తింటూ ఉల్లాసంగా కబుర్లెన్నో చెప్పుకొనే వారము. ఆమె నాతో చెప్పిన మాటలు నా బోధలకు స్ఫూర్తినిచ్చేవి. ఆమె ఆశయమే నాసేవా జీవితానికి గొప్ప పునాధిగా నిలిచింది

"చిన్నారి చార్లీ, నీవీ వయస్సులోనే నీ బైబీలు చేతపట్టి ఒక కథను ఎన్నుకొని చెప్పుట కారంభించు. ఆ కథలో నీకు ఎంతవరకు భావం అర్థమయిందో అదే చెప్పు.

హాయిగా నవ్వు. నీవు సర్దాగా చెప్పే కొన్ని జోకులు కూడా చెప్పి నవ్వించి వాతావరణము ఆహ్లాదకరంగా మార్చు. నీకే యీ అనుభవం ఆనందం కల్గిస్తుంది. మా అమ్మమ్మ పొట్టిగా తెల్లని జుట్టుతో ఎప్పుడూ సంతోషంగా వుండేది. ఆమె స్వరంలో క్రొత్త ఉత్సాహం నిత్యమూ దాగి వుండేది. ఆత్మతో పాడుట ఆమెనుండి నేర్చుకున్నాను. ఆమె చాలా భక్తిగలది. పెద్దవారికి బైబిలు క్లాసులు బోధించేది. బైబిలు భావాలన్నీ ఆమె హృదయపు లోతుల్లోంచి మాట్లాడేది. ఆమె చెప్పదలచిన విషయం సూటిగా తెల్పేది. ఆమెతో నేను చాలా సన్నిహితంగా మెలిగేవాడిని. ఆమె భర్త కూడా చాలా భక్తిగలవాడు. ఎంతో హుందాగా ఉంటూ ఆనందంగా నవ్వుతూ కన్పించి మాట్లాడేవాడు. ఆయన పేరు హెూవర్డ్. ఆయన అందరికీ మంచి సలహాలనందించేవారు. వారిద్దరి అభిప్రాయంలో నేను చిన్న పాస్టరుగారిగా వాక్యం బోధించాలని చాలా ప్రోత్సాహించే వారు. బాబూచార్లీ, మేము యింతవరకు పెద్దవారి సుదీర్ఘ ప్రసంగాలు విని విసుగ్గా వున్నాము. పదే పదే నరకం గూర్చి హెచ్చరిస్తూ కంగారు పెడ్తున్నారు. నీలాంటి చిన్న ప్రసంగీకులు సర్దాగా చెప్పే మాటలు విని ఆనందించాలని ఆధ్యాత్మికంగా ఉత్సాహభరితంగా సలహాలు అందగలవని, ఆశతో ఉన్నాము. నీ అందమైన చిరునవ్వుతో చెప్పే బైబిలు సత్యాలు మాకు, మాతో చెప్పే మంచి మాటలు అందరితో కూడా చెప్పుటకు ధైర్యము తెచ్చుకో" అనేవారు.

నేను వారి మాటలను మన్నించి నాకు తెలిసిన బైబిలు కథల్ని చాలా ఆసక్తికరంగా చిరునవ్వుతో చెప్పుచూ జోకులు కూడా జతచేర్చి చెప్పగా చాలా ఆనందంతో చప్పట్లు కొట్టి ప్రశంసించేవారు. వారి ముఖాల్లో ఆనందం నాకు చాలా తృప్తిని ఉత్సాహాన్ని కల్గించేది. నిజంగా సువార్త చాలా విలువైనది. శక్తిగలది. అది మంచి వార్త, ఎవరెంత వినిననూ తనివి తీరదు. బాబూ చార్లీ నీకు మరి ఎక్కువ కోడి దేవుడు తినిపిస్తాడు. నీవు యింకా బాగా చెప్పు. నీ మాటలన్నీ శ్రద్ధగా వింటాను. నీవు భవిష్యత్‌లో చాలా పెద్ద చర్చికి పాస్టరుగా వుంటావు. నేను పరలోకంలో నుండి నిన్ను చూస్తూ ప్రోత్సాహిస్తూ ఆనందంతో చిరునవ్వుతో నిన్ను మనస్ఫూర్తిగా దీవిస్తాను అని ప్రోత్సహించేది. నా జీవితంలో నన్ను దైవసేవకునిగా తగిన తర్ఫీదునిచ్చి ప్రేమతో హెచ్చరించి నన్ను గుర్తుంచుకోగల దైవసేవకునిగా రచయితగా మారుటకు స్ఫూర్తినిచ్చినది అమ్మమ్మ గనుక నా జీవితంలో దేవుడు పంపిన దేవదూత రెక్కల స్పర్శ మా అమ్మమ్మ ప్రేమయే. మంచి అమ్మమ్మకై దేవునికి వందనాలు.

## *Chapter - 3*

# లీ ప్రభుని వాక్యము వినుట

– చార్లీ

నేను సంఘములో కాపరిగా నుండగా అనేక సమస్యలు, అనేక సంఘటనలన్నీ నన్ను చేరేవి. ప్రభుని కృపలో అందరికీ తగిన జవాబు లందిస్తూ చాలా సంతోషించి దేవుని ప్రార్థించేవాడిని. నేను యిటీవల విన్న అనుభవం ద్వారా “లీ” అనే విశ్వాసి వింతైన స్వరం విన్నానని తెల్పాడు. అది వెనుక నుండి గానీ, ముందు నుండి గానీ, పైనుండి గానీ వచ్చినదని తలంచాను. స్పష్టంగా గుర్తించలేదు అన్నాడు.

ఒకరోజు చర్చి ప్రసంగములో సమూయేలు దేవుని స్వరము గుర్తించుట వివరించాను. ఆ తర్వాత లీ నన్ను చేరాడు. చాలా ఖంగారుగా నున్నాడు. లీ చాలా మంచి మర్యాద గలవ్యక్తి కానీ అతనితో మరొక వ్యక్తి కాస్త గొడవ పడినందున కలత చెందాడు. నేనొక వ్యక్తితో అసమాధానంగా వున్నాను. నీవు నాతో వస్తావా? అని చెప్పి తిన్నగా ఒక ప్రత్యేక కట్టడము నిర్మించిన స్థలమునకు నన్ను తీసుకొని వెళ్లాడు.

“చార్లీ, సరిగ్గా ఒక సంవత్సరము క్రితము ఈ మెట్ల దగ్గర నిలబడి ఆలోచిస్తున్న సమయంలో ఈ దగ్గరగా నున్న గడ్డి మేటు చాటుగా నాకొక స్వరం వినిపించింది.

నా పేరు పిలిచాడు. “లీ, దేవుడు నీ కొక సందేశాన్ని పంపాడు. నీవు నీ జంతువులుండే శాలను ప్రత్యేక కొలతలతో నిర్మించాలని దేవుడు కోరుచున్నాడు. అది ఎన్నడూ ఎవరూ గతంలో నిర్మించలేదు. ప్రత్యేకమైన పశువుల శాల నిర్మాణమునకై యోనా ఓడ నిర్మాణంలో యోనాతో చెప్పిన రీతిగా ఈ చిన్న శాల నిర్మాణము కొలతలన్నీ సరిగ్గా వివరించి చెప్పారు. ఆ ప్రత్యేక పశువులశాల ఎంత ఎత్తుగా ఉండాలో, ఎంత వెడల్పు, పొడవు, కొలతలతో పాటు నిర్మాణంలో మెళకువలన్నీ వివరింగా తెల్పారు. నాకు ప్రసంగాలు చేయుట తెలియును గానీ పశువుల పెంపకం గూర్చిన అవగాహన లేదు. కానీ అత్యంత కళాత్మకంగా నిర్మించిన ఆ పశువుల శాలను చూస్తే ఆశ్చర్యం వినోదం ఆనందం కల్గింది.

అందమైన రంగులు పూయబడ్డాయి. ముదురు పచ్చని రంగు, మంచి పసుపురంగు కలబోసి వింత అందం కన్పించింది. ఆ శాలలో ప్రతి పశువు తగిన మేత తీసుకొనే ప్రత్యేక పద్ధతి ఉంది. ప్రతి పశువు తన మేత తీసుకొనుట ముగించగానే తలుపులు మూసుకొనిపోతాయి. మరొక జంతువు ప్రవేశించి తగిన మేత అందుకొనే ప్రత్యేక సదుపాయం కల్గించారు. ఈ రీతిగా నిర్మించిన శాలను గతంలో ఎవరూ

నిర్మించలేదు. అట్లు చేయలేరని నమ్మాను. కేవలము దేవుని ఆజ్ఞ ప్రకారము నిర్మించబడినది. లీ తన అనుభవం చెప్పి, చార్లీ, నేను విన్న స్వరము దేవుడు సిద్ధపరచిన దూత స్వరమేనా? అని ప్రశ్నించాడు.

నా గత జీవితంలో బాల్యము నుండి అద్భుతాలను అనుభవించాను. నేను నీటి ప్రమాదమునకు గురైనప్పుడు అద్భుత హస్తము నన్ను తాకి నన్ను పైకి తీసింది. వేడినూనె గల పైపు ద్వారా నన్ను రక్షించుకొనుటకు దారి స్వరం ద్వారా చెప్పింది. ఈ గొప్ప అనుభవాలను చదిచూచిన నేను లీ తో చెప్పిన దేమనగా "లీ, నేను పూర్తిగా నీ మాటల్ని నమ్ముచున్నాను. స్పష్టంగా అది దేవదూత ద్వారా దేవుడు నీకందించిన సందేశముగా సంశయము లేకుండా నమ్ముకో. లీ తన మనస్సులో మాటని తెల్పాడు.

"అయితే చార్లీ, అసలు దేవదూతలు ఎలా పనిచేస్తారు? తరచుగా కన్పించరెందుకని? అత్యవసర సమయంలోనే వస్తారు ఎందువల్ల? లీ తన గొప్ప అనుభవం ద్వారా దేవుని ప్రేమ సందేశాన్ని అందుకొని చాలా ఉపయోగ కరమైన అద్భుత నిర్మాణం చేయగల్గి తన వ్యాపారంలో గొప్పగా రాణించి దేవునికి తగిన రీతిగా పదవవంతు సొమ్ము చెల్లించి దేవుని ఆజ్ఞలను పాటిస్తూ విశ్వాసాన్ని అధికం చేసుకోగల్గాడు. అతని సృజనాత్మక కళానైపుణ్యము పొందిన వైనం దేవుని స్వరం వినుట వలననే కదా! అని నేను గమనించి చాలా ఆనందించాను. లీ నాతో భోజనం చేయాలని పట్టుపట్టాడు. తన భార్య వంట చాలారుచిగా చేస్తుందని కూడా తెల్పాడు. మేము చాలా ఉత్సాహంతో లీ యిల్లు చేరాము.

అందరము కలిసి దేవుని ప్రార్థించాము. "ప్రభువా, నాకు, లీకు నీవు పంపిన దూతల ద్వారా అద్భుత అనుభవాలనందించావు. మేమిద్దరము నీవు మమ్ములను ప్రేమించి గుర్తించి మాకు సహాయము చేయుటకిష్టపడి నీ పరిచారకులైన దూతల సహాయంతో తగిన సందేశాలను అందించావు, తగిన అద్భుత సలహాలద్వారా సంరక్షించావు. మేము నిన్ను, నీ దూతల ఉనికిని పూర్తిగా నమ్ముచున్నాము. నీ సన్నిధి సదా మాతో ఉన్నందులకై వందనాలు. మేము నీవు పంపిన దూతల రెక్కల సవ్వడిని స్పర్శించే ధన్యతనీయండి. మా కుటుంబాలను ప్రత్యేకంగా దీవించండి. ఆమెన్ అని ప్రార్థించి భోజనం చేసాము. లీ చెప్పిన మరొక మాట నన్ను ఆశ్చర్యంలో ముంచింది.

చార్లీ, ఈ రోజు మనమీరీతిగా దూతలను గూర్చి దేవుని ప్రేమను గూర్చి కలుసుకొనే ధన్యత నిచ్చింది దేవదూతల సహాయమేనని నమ్మగలవా? వెంటనే ఔనని తెల్పాను. లీ చెప్పినట్లుగా అతని భార్య వంట చాలా రుచిగా ఉంది. దేవుడు మమ్ములను

ఆనందింపజేసాడు. యీ అనుభవాలన్నీ దూతల ఉనికి చాల వాస్తవాలు అని సాక్ష్యము చెప్పగలను. మీకు కూడా అట్టి అనుభవాలు తప్పక సంభవించగలవు. దేవుని ప్రేమించండి, ఆరాధించండి. మనకందరకూ దేవుని దీవెనలు మెండుగా ఉండునుగాక. ఆమెన్.

## *Chapter - 4*

# దూతల అద్భుత ఉనికి - పరిచర్య

– చార్లీ

దూతలు దేవుని ప్రతినిధులు, పరిచారకులని తెలిసిననూ చాలా మంది కనుబొమ్మలు పైకి ఎగురవేసి ఆశ్చర్యపడతారు. దూతల ప్రస్తావన చాలామంది నామకార్ధ క్రైస్తవులకు చాలా వింతగా అప్రస్తుత అంశముగా తీసి పారవేస్తారు.

నేను వేదాంత విద్య అభ్యసించే దినాల్లో నాకున్న దైవభక్తి విశ్వాస అనుభవాల్ని పేపరుపై వ్రాయమని మా బైబీలు కాలేజీ ప్రొఫెసర్లు తెల్పారు. మా ప్రొఫెసరు గారు ఒక దేవదూత వలె నన్ను సంరక్షించి కనిపెట్టి నడిపంచేవారు. అది చికాగోలో సెమినారీలో విద్యాభ్యాసంలో నున్న రోజులు.

ఆ ప్రాంతంలో చాలా ప్రమాదాలు జరిగేవి. నాకు ఆర్థికంగా చాలా యిబ్బంది లోటులతో భయంతో గడిపేరోజులు. సినిమాహాలు సమీపంగా ఉండేది. నాకు చిన్నపని అప్పగించారు. కొంత జీతం నియమించారు. అవి రాత్రి వాచ్‌మేన్‌గా కాపలా కాసేపని యిచ్చారు. అదికూడా ఒకపెద్ద వాడైన వాచ్‌మెన్ దగ్గర అసిస్టెంటుగా ఉండేవాడిని. నా చేతిలో ఫ్లాష్ దీపముండేది. ఆ ప్రాంతమంతా కలయదిరిగి కాపలా కాసేవాడిని. ఆ సమీపమంతా పచ్చని మైదానాలుండేవి. త్రాగుబోతులు, పేదవారు యిల్లులేని అనాధలు ఆప్రాంతంలో పండుకొనేవాడు. మేముండేది ఒక పెద్ద హాలు గనుక చాలామందికి ఆశ్రయము లభించేది. అదే హాలులో మంచి పుస్తకాలు గల గ్రంధాలయముండేది. అదే గదిలో నా పడక ఉండగా తుపాకీ తలక్రిందపెట్టుకొని నిద్రపోయేవాడిని. నేను చాలా నమ్మకంగా కాపలా కాస్తాననే నమ్మకముతో మిగిలిన వారంతా “చార్లీ మనమధ్య ఉండగా ఏ భయమూ అవసరత లేదు. ఎందుకనగా చాలా శ్రద్ధగా కాపలా కాస్తాడు. మంచి దైవ విశ్వాసి అని సాక్ష్యమిచ్చేవారు. నేనెన్నడూ గన్‌వుపయోగించలేదు.

నేను చాలా చిన్న గ్రామములో బాల్యం గడిపినవాడినైనను చికాగో వంటి గొప్ప పెద్దపట్టణములో నివసించే ధన్యతకై దేవుని స్తుతించి కేవలము దేవుని దూతలు కృపాక్షేమాలు నా వెంట నుంచుచున్నారని నమ్మి ప్రార్థించుకొనేవాడిని.

(కీర్తనలు 91:11) "దేవుడు తన దూతల కాజ్ఞాపించి మన మార్గమంతటిలో తోడుగా ఉంటారనే ధైర్యం నిత్యమూ వెంటాడేది. గతంలో ప్రస్తావించిన రీతిగా గ్రీకు ప్రొఫెసరుగారు 50 పేజీల వ్యాసాన్ని వ్రాయమని మాకు యింటి పనిగా యిచ్చారు. క్రొత్త నిబంధన ఆధారముగా వ్రాయుట సులువని మెళుకువలు తెల్పారు. మరొక ప్రాముఖ్యమైన విషయమేమనగా మా వ్యాసములో దేవదూతల ప్రమేయమేమీ వుండరాదని నిర్భందించాడు. నా జీవితమంతా కేవలము దేవదూతల స్పర్శానుభంతో పాటు స్వరం వినే ధన్యత కల్గిఉన్నాను.

దేవదూతల ఉనికి గూర్చి వివరించకుండా నేను ఏ ప్రసంగాన్ని ముగించలేను. బైబీలు కూడా అందరికీ గైడుగా ఉంటుంది. అది గొప్ప చరిత్ర గనుక నాకెవరైనా బైబీలు కథ వివరిస్తే అది దేవదూతల రెక్కల సవ్వడిగా తలుస్తాను. నాలో రెండు ప్రశ్నలు తలఎత్తుతాయి. బైబీలు చరిత్రలో దూతలున్నారనే ఆధారముందా? నా చరిత్రలో దూతల ఉనికి గల చరిత్ర కనీసము ఒకరికైనా సహాయకారిగా వుండగలదా? బిల్లీగ్రహం అనే గొప్ప ప్రపంచ ఖ్యాతి గడించిన వ్యక్తి రచనలలో దేవదూతలు అనే పుస్తకము రచించగా మా ప్రొఫెసరు గారు దూతలగూర్చి ఉపేక్షించుట నన్ను బాధపర్చింది. గైడ్‌పోస్టు ద్వారా ధనాత్మక ఆలోచనలు పెంపొందించేవారు.

Angels on earth భూమిపై దూతలు అనే మంచి మ్యాగజైన్ ప్రచురించగా అనేకులు ఆసక్తితో చదివి మేలుపొందుచున్నారు. ఎఱం ఎఎర్‌శీతీఱశీబం దేవుని వింతైన మార్గాలు వ్యాసాలు చాలా మంచి పేరు తెచ్చాయి. మన హృదయ కవాట సమీపంలో నిత్యము దూతలు మనకు అండగా ఉండి సంరక్షించగలరని తప్పక గ్రహించాలి. నా అనుభవములో దూతల గూర్చి బాగా ఆలోచించి సేకరించిన అనుభవాలన్నీ ప్రసంగాల్లో, పుస్తకాల్లో బహిరంగ పర్చుటలో ఎక్కువ ఆనందిస్తాను. దూతలనగా ఎవరు?

(కీర్తనలు 148:1-2) "దూతలారా, అందరూ స్తుతించండి అని దావీదు తెల్పాడు.

శతాబ్ధాలుగా దూతల పరిచర్యలు చాలా గుప్తంగానే ఉన్నాయి. మన ఊహలకందని రీతిలో దూతల సహాయం లభిస్తూనే వుండుట ప్రతి వ్యక్తికి తెలిసినను గుర్తించరు. దేవుని అపార ప్రేమను బట్టి దూతలు మనకు సహాయకులై సేవలు చేస్తూ ఎన్నో అద్భుతాలను కనపర్చుచూ ఆయన ఉనికిని ప్రసన్నతను ప్రదర్శించుట సాక్షాలుగా వింటాము. దేవుని బిడ్డలకు నిత్యము సహాయకులుగా వుంటారు. దూతల

ఉనికి బైబీలు గ్రంథములో స్పష్టంగా వివరించారు.

1) లూకా శిష్యుడు క్రీస్తు జన్మము గూర్చి చాలా స్పష్టంగా వివరణలో దూతలు మరియతో సందేశాన్ని అందించుట వివరంగా ఉంది. (లూకా 26:33)

2) దూతలు భద్రతను గూర్చి సందేశమందించారు. (మత్తయి 2:13)

3) దూతలు సలహాలనందిస్తారు (మత్తయి 1:18-23)

4) దూతలు స్తుతి గానాలు చేయుట పరిపాటి (లూకా 2:13-14)

5) దూతలు భుజించగలవు (కీర్తన 78:27)

6) దూతలు రెక్కలతో పైకి ఎగురగలవు ఆరోహణ అవరోహణము చేయుట ( ఆది 28:12, యోహాను 1:51)

7) దూతలు సంరక్షణ నిస్తాయి (కీర్తన 34:7)

8) దూతలు భద్రతనిస్తాయి (జకర్యా 3:4)

9) దూతలు ఆదరణ నివ్వగలవు (అపొస్తులు 27:23)

10) దూతలు స్వస్థతనందిస్తాయి (యోబు 33:20-24

11) దూతలు సత్యము పలుకుతాయి (హెబ్రీ 2:2)

12) దూతలు సంప్రదింపులు జరిగిస్తాయి సందేశాలందిస్తాయి. (జకర్యా 1:9, లూకా 1:34-35)

13) దూతలు ప్రసంగిస్తారు ( ప్రకటన 5:2)

14) దూతలు పోగొట్టుకున్న వారిని వెదుకుటకు సహాయపడతారు (ఆది 16:7)

15) దూతలు ఆకలిగొన్నవారికి ఆహారం అందిస్తాయి (1 రాజులు 19:5-7)

16) దూతలు క్రీస్తుకు పరిచర్య చేస్తాయి (మత్తయి 4:11, మార్కు 1:15)

17) దూతలు మనుష్యులకు ఉపచారం చేస్తారు (హెబ్రీ 1:-14)

18) దూతలు స్వేచ్ఛ ప్రసాదిస్తాయి జైలునుండి విడుదలకు సహకరిస్తాయి. (అపొస్తలు 5:19, అపొస్త 12:7-9)

19) దూతలు మార్గం చూపిస్తాయి (అపొస్తలు 8:26)

20) దూతలు మరణం నుండి సంరక్షిస్తాయి (దానియేలు 6:20)

21) దూతలు యుద్ధం చేసి విజయమందిస్తాయి (నిర్గమ 33:2)

22) దూతలు స్వస్థతకు నీటిని కదిలిస్తాయి (యోహాను 5:4)

23) దూతలు ఆరాధిస్తాయి (యెషయా 6:2)

24) క్రీస్తు రాకడలో దూతలు ప్రముఖ పాత్రవహిస్తాయి. ప్రకటన గ్రంథంలో చాలా సందర్భాలున్నాయి 24 ప్రత్యేక పనులు సేకరించి వివరించుటను బట్టి దూతలు

క్రైస్తవ జీవితంలో ప్రధాన పాత్ర వహించగలవని నేను అనుభవం ద్వారా చెప్పగల్గుచున్నాను. దూతలు మార్గం చూపి సహాయం చేస్తూ మనకు అతి సన్నిహితంగా ఉంటాయి.

## దూతల ఉనికి అద్భుత కార్యాలు

ఒకరోజు నేను నివసించే ప్రాంతంలో ఒక ఫుట్‌బాల్ ఆటగాడు ఉదయాన్నే జాగింగ్ చేస్తూ రోడ్డుపై పరుగెత్తే సమయంలో అకస్మాత్తుగా రోడ్డుమీద మంటలు కన్పించాయి. ఆ మయంలో ఒక స్త్రీ మంటల సమీపంలో ప్రమాదంలో నుండగా వెంటనే రక్షించాడు. నిజానికి ఆమె ఒంటరిగా తెల్లవారిన వేళ నిద్రమత్తులో ప్రయాణం చేయువేళలో తన పనిచేయు స్థలము చేరాలనే తొందరలో కారును తెలియకుండానే టెలిఫోను స్థంభానికి గుద్దింది. వెంటనే కారులో మంటలు వ్యాపించాయి. బయటకు రావాలని ప్రయత్నించగ ఒకకాలు బయటక వచ్చింది. కాని రెండవ కాలు కారుతలుపులో చిక్కుకొని పోయింది. మంటలను చూచిన ఆటగాడు ఆ కారును సమీపించి ఆస్త్రీ వున్న ప్రాంతంలో ఆమెను ఎత్తుకొని కారునుండి బయటకు తెచ్చి ఆమె ప్రాణం కాపాడాడు. అతను మంచి క్రైస్తవ విశ్వాసి. యితరులకు సహాయ పడాలనే ఆకాంక్ష గలవాడు. బాల్యము నుండి అతని తల్లి దేవుని ప్రేమను గూర్చి వివరించేది. దేవునితో అతిసన్నిహితంగా జీవిస్తే ఆత్మీయంగా బలపడతామని యితరులకు చేతనైన సహాయం చేయుటకు ఎల్లప్పుడూ సంసిద్ధంగా

ఉండాలని తెల్పింది.

తల్లి మాటల్ని పాటిస్తూ ఆక్షణంలో అతని బలమైన చేతులు ఉపయోగించి కారు డోరును సరిచేసి ఆస్త్రీ కాలును యిరుకునుండి తప్పించి ప్రమాదం నుండి ఆమె ప్రాణాన్ని ఆక్షణంలో కాపాడాడు. ఆక్షణంలో రోడ్డు ప్రమాదమును బట్టి పోలీసులు తరలివచ్చారు. వెంటనే ఆటగాడిని చుట్టుముట్టారు. "బాబూ, నీవు చూపిన సాహసము చాలాగొప్పది. చాలా మంచిపని చేశావు. ఒకనిండు ప్రాణాన్ని కాపాడావు. నీ పేరేమిటి? ఏమి చేస్తావు? అని ప్రశ్నించారు. నీవు చేసిన మంచిపనిని గూర్చి మాతోగానీ ఎవరితోగానీ చెప్పలేదేమి? అనగానే నేను నా క్రియలు గొప్ప చెప్పుకోడానికి కాదుగానీ దేవుడే నాకీ గొప్ప అవకాశమిచ్చారని ఆయనకు కృతజ్ఞత చెప్పుకుంటున్నాను. ఆ సమయంలో నేనున్నాను. సహాయం చేయు మనస్సు తల్లి నేర్పింది. అని అతివినయంతో భక్తితో సాక్ష్యాన్ని తెలుపగా అందరూ ఆనందించారు. బాబూ, దేవుడు నీతో ఏమి చెప్పి చేయిస్తారో అది చేయుటకు ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండు. మంచి సలహాయిచ్చిన తల్లిపట్ల కృతజ్ఞత

కల్గియుండు. ఆమె నేర్పిన ఆదర్శాలు చాలాఉత్తమమైనవి. నీ జీవితంతో దేవుని మహిమ పర్చు అని దీవించారు.

ఆ ఆటగాడు ఆ తర్వాత తన ఆటలో నుండగా ఆటీమ్ లీడరుకు ఒక ప్రాణాన్ని రక్షించిన వివరాలు తెలిసాయి. వెంటనే ఆటగాడిని ప్రశంసించి ఆ సాహసం గూర్చి తోటివారికి వివరించి అభినందించాడు. ఈ ఆటగాని తల్లివలె యీ ఆట ఆడేవారందరికీ మంచి తల్లులుండి మంచి ఆదర్శాలు నేర్పించగల్గితే ఎంతో గొప్ప సమాజముగా నిలుస్తుందని తెల్పి దేవుని ప్రార్థించాడు.

# *Chapter - 5*

## వృద్ధులతో నా అనుభవాలు - చార్లీ

నేను పనిచేస్తున్న సంఘములోని వృద్ధులు నన్ను చాలా ప్రేమించేవారు. కష్టసుఖాలన్నీ చెప్పుకొని సంప్రదించేవారు. వెవ్‌కింగ్ అనే వృద్ధమహిళ నాతో చాలా చనువుగా నుండేది. నేను కూడా నా కష్టసుఖాలన్నీ చెప్పుకొని ఆదరణ పొందేవాడిని. ఆమె వయస్సు 83 సంవత్సరాలు. ఆమె గుండె చాలా బలహీనముగానుండి, ఆపరేషన్ చేయుటకు డాక్టర్లు సాహసించేవారు కాదు. ఆపరేషన్ చేయుటకిష్టపడితేనే చేయాలని డాక్టర్లు నిర్ణయించారు.

ఆమె కుమారుడు, కోడలు వారి పిల్లలు చాలా అండగా నుండి ప్రేమించిననూ, నన్ను వారికంటే ఎక్కువగా ప్రేమించి నా సలహా కొరకు ఎదురుచూచేది. నాకు సాధారణంగా చర్చివారు ఇమెయిల్స్, ఫోన్‌కాల్స్, అవసరంతో వారిని దర్శించుటలో నా జీవితమంతా చాలా బిజీగా ఉండేది. ఒకరోజు నేను నా పనిలోనుండగా నన్ను ప్రేమించే వృద్ధురాలు గుండె జబ్బుతో నుండగా ఆమెను దర్శించాలనే తపన ఎక్కువ కాగా, పనులన్నీ దూరంగా ఉంచి వెళ్ళి తప్పక చూడాలి అనిపించింది. చాలాసేపు వెళ్ళాలా వద్దా? అని నాలో నేను తర్జన భర్జన చేసుకొని, ఏమైనా సరే ఒకసారి ఆమెను చూచి పలుకరించి ప్రార్థించి ప్రేమచూపాలని నిర్ణయిచుకుని వెంటనే నాకారు దారిమార్చుకొని వెళ్ళి దర్శించాను.

"చార్లీ, వచ్చేసావా? ఈ రోజునిన్ను ఎలాగైనా చూడాలని ఆశించాను. నీవెక్కడ వున్ననూ నా దగ్గరకు రమ్మని కోడలిద్వారా నీకు కబురు అందాలని విశ్వప్రయత్నాలు చేసాను. ఎలాగైనా సరే నీవు నాకు కన్పించావు అంతేచాలు" అని ఆప్యాయంగా తెల్పింది. నేను నా గుండె ఆపరేషన్ గురించి డాక్టరుతో సంప్రదించక ముందుగా నీతో

మాట్లాడాలని ఆశించాను. తీరిగ్గా మాట్లాడుకుందామా? అని చెప్పగా ఆశ్చర్యపడ్డాను.

ఆమె తన కోడలితో నాకు చెప్పిన కబురు నాకందలేదు. నేను ఆస్పత్రిలో రోగులను విజిట్ చేసే సమయంలో బిజీగా నున్నానని ఆమెకోడలు నన్ను కలుసుకోలేకపోయింది. నేను ఆమెను దర్శించుట కేవలము ఆమె చేసిన ప్రార్ధనా ఫలితమే. ఆమె ప్రార్ధించి తలుపు తీయగానే నేనే కన్పించాలని దేవుని ప్రార్ధించగానే, సరిగ్గా ప్రార్ధన ముగించి తలుపు తీయగానే నేను ఆమె ముందుగా నిలిచాను. నేనే స్వయంగా ఎవరి కబురూ అందకపోయినా నా స్వంత ఆలోచన ద్వారా ఆమెను దర్శించుట దేవుని సంకల్పమే కదా!

ఇదే నేను తలంచిన దేవుని దూతలద్వారా ఆలోచనలను కల్గించి నేను ఆమెను తప్పక దర్శించాలని నడిపించి చేర్చుట ప్రభుని చిత్తమని దీనినే దేవుని పరిచారకులైన దూతల రెక్కల సవ్వడి లేదా స్పర్శగా సంపూర్ణంగా నమ్ముతాను. దేవుని సన్నిధి మా యిద్దరి మధ్యవున్నదని నమ్మి స్తుతించాము.

## *Chapter - 6*

# అవసరంలో రాయ్‌గారిని దర్శించుట

(కీర్తనలు 34:4) "చాలాసార్లు దేవుని హస్తము మనలను నడిపిస్తూ దేవుని సన్నిధిని అనుభవంలోకి తెస్తుంది.

(యెహెజ్కేలు 3:13-14) భక్తుడు, ప్రవక్త యెహెజ్కేలు అనుభవంలో దేవుని దూత రెక్కల చప్పుడు నాపై బలంగా నిలిచిందని తెల్పాడు.

ఒకసారి నేను కారు ఎక్కి నడిపించాలనే పనిమీద తాళాలు తీయుసమయంలో అకస్మాత్తుగా నాగుండె లోతుల్లోనుండి మెల్లని స్వరం విన్పించింది. "నీ స్నేహితుడైన (Roy) రాయ్ గారిని వెళ్ళి తక్షణం చూడాలి" నాకు రాయ్‌గారు చర్చిలో చాలా సన్నిహితంగా నుండే సభ్యుడయినందున ఆకలిగా నున్నను లక్ష్యపెట్టక వెంటనే వెళ్ళి చూడాలని బయలుదేరాను. ఆయన నిన్ననె చర్చికి వచ్చాడు. నాతో చాలాసేపు చాలా విషయాలు ముచ్చటించాడు. ఆయన ఏదో ప్రమాదంలో నున్నాడేమోనన్న ఆలోచన నన్ను చాలా ఖంగారు పెట్టగా భోజనం గూర్చి మర్చిపోయి వెంటనే రాయ్‌గారి యిల్లుచేరాను. ఆయన గొప్ప వ్యాపారస్తుడు. పశుసంపద చాలా ఉంది. పొలాలు కూడా ఉన్నాయి.

చాలా పెద్ద గృహంలో నివసించేవాడు. నా కారులో నేనుండి రాయ్‌గారి

యింటికి వెళ్ళు దారిలో మెల్లని స్వరం వినిపించింది. "చార్లీ, వెంటనే రామ్‌గారిని చేరాలి. చాలా ప్రమాదస్థితిలో నున్నాడు."

నేను చాలా వేగంగా యిల్లుచేరి చూడగా చాలా ప్రమాదకరమైన స్థితిలో సన్నని మూలుగుచున్న వ్యక్తి స్వరం విన్నాను. అది రాయ్‌గారే. నేలపై అవ్యస్థంగా పడివున్నాడు. ముఖంపై గాట్లుతో పాటుగా రక్తము కారుచూ కన్పించాడు. చాలా బాధ నొప్పి అనుభవిస్తున్నాడని గ్రహించాను.

నేను తక్షణం చార్లీని చేరి ఆయన గాయాలు కడిగి ప్రథమచికిత్స చేయగల్గాను. నెమ్మదిగా ఆయన పరిస్థితికి కారణము వివరించాడు. "చార్లీ, నేను పొలము పనిలోనుండా ఇనుపతొట్టిమీద పడిపోయాను. నా కళ్ళద్దాలు పగిలిపోయి, ఆ గాజుముక్కలు నా ముఖాన్ని గాయము చేయగా రక్తము కారసాగింది. అద్దాలు లేకపోతే చత్వారము వల్ల కంటిచూపు లేనందున లేవలేకపోయాను. కాసేపటికి తేరుకొని నా కారుచేరి ఏ రీతిగా డ్రయివింగు చేసానో నాకే తెలియదు. అద్భుత రీతిగా యిల్లుచేరి పడిపోయి వున్నాను.

నీవు వస్తే బాగుండును అని చాలా తలంచాను" అన్నాడు. మేము మాట్లాడు కొనేసమయంలోనే రాయ్‌గారి భార్య యిల్లు చేరింది. పరిస్థితి మొత్తము వివరంగా తెలుసుకొన్నది. దేవుడే ఒంటరిగా నున్న రాయ్‌కు కళ్ళు సరిగా నుండుటను బట్టి తీవ్ర పరిణామాలు లేకుండా దేవుడు సంరక్షించిన రీతిని బట్టి రాయ్ భార్య నేను రాయ్‌తో కలిసి దేవునికి కృతజ్ఞతతో ప్రార్థించి స్తుతించి ఘనపర్చాము. నీతిమంతునికి కల్గు ఆపదలు అనేకములు.

అన్ని పరిస్థితులలో దేవుడే రక్షించి, తగిన శక్తినిచ్చి కాపాడు దేవుడని విశ్వాసముతో ముందంజ వేసాము. నేను ఒంటరిగా భోజన సమయంలో ఆఫీసునుండి నా యిల్లు చేరునప్పుడు నాలో రాయ్‌ని దర్శించాలనే తపనతో పాటు, ప్రమాదంలో నున్నాడు వెంటనే చేరమన్న హెచ్చరిక స్వరం దేవుడు తన దూతల ద్వారా అందించిన సందేశమని నేను దృఢంగా నమ్ముతాను. దేవుడు తనను ప్రేమించే వారికి తన చిత్తము తెలియపర్చుటయే యీ అనుభవం. హల్లెలూయ.

దేవుని ఉద్దేశ్య ప్రకారము జీవించుటకాశిస్తే సమస్తము సాధ్యము కాగలదు. దేవుని దూతల సహాయము కూడా, మనకు లభ్యము కాగలదు. యిదే దేవుని అవధులు లేని ప్రేమతో అందించే గొప్ప అనుభవాలని నా జీవితంలో అనేక సంఘటనల ద్వారా

గ్రహించాను. దేవదూతల రెక్కల స్పర్శ, అనుభవాలు మరపురాని అపురూప సంఘటనలు నా జీవితంలో చాలా వున్నాయి. కొన్ని అనుభవాల తర్వాత దేవదూతల సహాయము అందే అవకాశం కొరకు వేచియుండుటలో నా కెంతో ఆనందం ఉంటుంది. మన ఆత్మలో నిలిచిన కలుషితమైనవి, మత్తుకల్గించేవి, దుష్టప్రభావాలన్నీ పూర్తిగా పరిశుభ్రపరచుటకు దేవుని చిత్తంలో పరలోక సంబంధమైన వాక్యూమ్‌క్లీనర్లు వలె ఆత్మశుద్ధికి దూతల రెక్కలు ప్రయోగించి పరిశుద్ధ పరచుటకు ప్రణాళిక దేవుడు సిద్ధపరుస్తాడు. దేవుడు అట్టి సిద్ధపాటుతో మనదరికి చేరి మనలను అతి పరిశుద్ధతలో యోగ్యులుగా తీర్చి దిద్దుటకు ఆహ్వానిస్తూ దేవుని ప్రార్థించుట మన నిరంతర కర్తవ్యము. దూతల సహాయము అదృశ్యమైనవి. అవి మన శరీరాన్ని మన వస్తువులను దాపరికం లేకుండా చూడగలవు.

(యెషయా 61:30) “దేవుడెన్నడూ మన జీవితాల పట్ల శ్రద్ధకల్గి ఉంటారు.”

(యోబు 12:7,9) “అడవిలో నుండే ప్రాణులు కూడా జీవిత విధానాన్ని బోధిస్తాయి. పెద్ద పర్వతాలపై నివసించే గుఱ్ఱాలు, గాడిదలు మాట్లాడగలవు. నక్కల బొరియల గూర్చి చేప కడుపులో యోనా జీవితగాథలు, బోటు నిండిన చేపలు, 5 వేలమందికి ఆహారంగా మారిన చేప వివరాలు, నోవాచే పంపబడిన పావురము, ప్రవక్త కడుపునింపిన కాకి యివన్నీ బైబిలులో మానవులకు సహాయపడే జంతుకీటకాలు పక్షులు వలె దూతలు కూడా మనకొరకు సహాయకులని నమ్మాలి. పిచ్చుకను కూడా కనిపెట్టి పోషించగలనని దేవుడు తెల్పాడు.

ప్రపంచంలో కనిపించే ప్రతిప్రాణి, సముద్రములోని ప్రాణులను గమనిస్తే విలువైన సందేశాన్ని అందిస్తాయి. ప్రతి ప్రాణినిని దేవుడు ఒక మంచి ఉద్దేశ్యముతో సృష్టించారు. కొన్ని ప్రాణులు మనకు సహకారులుగా నియమించారు. అందుకే దావీదు 150 కీర్తనలో సర్వప్రాణులు దేవుని స్తుతించాలి. దూతలారా స్తుతించాలి అని తెల్పాడు. సృష్టియావత్తు దేవుని స్తుతించుట ఆరాధించుట కృతజ్ఞత కల్గియుండుట దేవుని చిత్తము.

చివరిగా నా ప్రార్థన ఏమనగా “ప్రభువా, నీ సృష్టియైన మేము సర్వదా యీ జీవితంలో ఎదుర్కొనే సవాళ్ళను ఎదుర్కొనుటకు తగిన సామర్థ్యాన్ని తలాంతులను, దాగిన శక్తులను ఉపయోగించి నిన్ను ఘనపర్చే ధన్యత నీయండి.

నీ జీవితంలో దూతల సహాయంతో నీటిలో ప్రమాదాన్ని, బాల్యంలో ఎదుర్కోగల్గాను. వేడి నూనెలో మరణించకుండా నీ స్వరం ద్వారా సంరక్షింపబడ్డాను. ఎందరికో

సహకారిగా సమయోచిత సలహాలను పొందాను. నీకే నా నిండుకృతజ్ఞత. నీ కొరకు జీవించే ధన్యత నీ ద్వారా నీ దూతల ద్వారా నాకు నిత్యము సహాయము అందించండి. పరిశుద్ధ జీవితమియ్యండి. ఆమెన్.

# ప్రభువునకు స్తుతి కృతజ్ఞతలు



ప్రభుని దర్శనమును బట్టి కొనసాగించిన

పుస్తక పరిచర్యసేవలో మీ అందరి ఆదరాభిమానాలు,

ప్రోత్సాహము నన్ను ఆనందింపచేస్తున్నాయి.

మీకు నా నిండు కృతజ్ఞతలు దైవాశీస్సులు..

మీకు నిత్యము ఉండుగాక...

మా కుటుంబము కొరకు ప్రార్థించమనవి

సదా మీ సేవలో... గ్రేస్ విజయ



*In Loving Memory of*

**David Ravi Tsappidi**



## నా మాట

దేవుని అపారప్రేమకై నిండుహృదయంతో ప్రణమిల్లి కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాను. నాయీ పుస్తకములో ఆద్యాత్మిక సత్యాల ఆణిముత్యాల సంపద నన్ను ఆధ్యాత్మిక సంపన్నురాల్ని చేసి నా హృదయములో ఆనంద తరంగాలతో తేలియాడు ధన్యతనిచ్చింది. రుచి చూచి యేసుప్రేమను ఎరిగిన నేను, బెల్లం తిని రుచి చెప్పలేని మూగదాన్నిగా వంటింటికి పరిమితం కాలేక మీతో పంచుకొని, సంతోషించి దేవుని మహిమ పర్చాలనే నా ఆకాంక్ష.

అమెరికా జీవనంలో సహ విశ్వాసులు స్వకీయులు ఎక్కువమంది లేనందున నా విరామ సమయాల్లో పుస్తకపఠనంలో లీనమైనపుడు, యాదృచ్ఛికంగా www.hisprayerhouse.org వెబ్‌సైట్ ద్వారా పరిచయమైన విశ్వాసాన్ని పెంచె కథలు నన్ను ప్రభావితం చేశాయి. నాయీ క్రొత్త ప్రయోగ శాలలో వ్రాసిన ఆత్మీయసత్యాలు నన్ను విశ్వాసంలో బలపర్చాయి. వినయము, విలువ, దేవుని స్వరం ఎలా వినగలము ? అవరోధలెట్లు సోపానాలు కాగలవు?, క్షమవిలువ, ప్రేమ, ప్రార్థనల గొప్ప విలువలు, పేదలపై దయ, చిరునవ్వు విలువ, మంచి స్నేహం ఎట్టిది ?, నిధానమే ప్రధానము, అతిక్రమాలు ఒప్పుకొనుటలో పొందగలశాంతి, జీవితయాత్రలో గురిక్రీస్తే, పరలోకం, నరకం వాస్తవమనియు చివరగా నిత్యత్వానికి చేరుట, విశ్వాసి గమ్యమని నేర్పు కథలు అనేకులకు కనువిప్పు కల్గించగలవని నా దృఢవిశ్వాసం, పెద్దమనస్సుతో గొప్ప ఉజ్జీవ సత్యాల నీతికథలను ఆదరించి ఆదరించి స్వీకరించగలరని నా విశ్వాసం. ప్రభువు దీవెనలు మెండుగా మనతో ఉండుగాక, ఆమెన్.

సదా మీ సేవలో

**సోదరి గ్రేస్ విజయ టి. ఎస్**